తాత్పర్యము. సకలభూతములందును జీవస్వరూపముగా నుండునదియు; మోక్ష లక్ష్మీస్వరూపమైనదియు సచ్చిదానందలక్షణములు గలదియునగు ఏ బ్రహ్మకళ, ఏకధా=ఏకాకారముగాను; శ్రు. 'ఏకమేవాఽద్వితీయం బ్రహ్మ', 'సర్వం ఖల్విదం బ్రహ్మ' తనే శ్రుతులచేతను ఏకాకారముగాను; ద్విధా=ప్రకృతిపురుషలనియు; శివశక్తులనియు ప్రకాశవిమర్శలనియు భోగ్యభోక్తలనియు మాతాపితరులనియు, కార్యకారణములనియు, ద్వంద్వరూపమును ఏకళ పొందినదో; త్రిధా=గుణత్రయము; మూర్తిత్రయము, బీజత్రయము; జ్ఞాతృజ్ఞానజ్ఞేయములు, మన్త్ర, దేవతోపాసకులు; మాతృమానమేయములు, దేవత, భక్తానుగ్రహములు మొదలగు త్రిపుటీస్వరూపముగా ఏకళ సకల నిగమాగమములందు ప్రసిద్ధముగ నున్నదో; ఏది షోడశధా=పదియాఱుకళలుగా చంద్రునియం దున్నదో కామేశ్వర్యాది చిత్రాన్తము పంచదశనిత్యలు, బిందుస్థానమం దున్న కళ మహానిత్య మహాకామేశ్వరీదేవితో షోడశనిత్యలుగను. అట్టి నిత్యాస్వ

రూపముగా ఏకళ చెప్పబడుచున్నదో బహుధా ఏది అణిమాదిదేవతలుగాను అనంత కోటి బ్రహ్మాండములుగాను అనంతకోటిజీవరాసులుగాను అనంతదేవతానామములుగాను విశ్వమయందు ఉన్నవని నిగమాగమములు చెప్పుచున్నవో అట్టి శ్రీలలితారూపము కామకళా స్వరూపమైన శ్రీరాజరాజేశ్వరీదేవి మమ్ములను సర్వదా రక్షించుగాక అని ప్రఖ్యాత ఇష్టదేవతను ప్రార్థించుచున్నాడు.

పారాయణక్రమః.

అగస్త్య ఉవాచ.—

అశ్వాననమహాబుద్ధే సర్వశాస్త్రవిశారద,
కథితం లలితాదేవ్యాశ్చరితం పరమాద్భుతమ్. ౧

అవ:—తమగురువైన హయగ్రీవులను గుఱించి అగస్త్యులవారు ప్రశ్నచేయుచున్నారు.—

తా. పూర్వకాలమందు నైమిశారణ్యమందు మహాసత్రయాగమందు బ్రహ్మాండపురాణశ్రవణకాలమందు శౌనకాదిఋషులకు సూతులు హయగ్రీవ అగస్త్యసంవాదమును ఉపదేశించుచున్నారు. సకలశాస్త్రములు తెలిసిన మహాబుద్ధిశాలివైన హయగ్రీవస్వామీ! తమరు అత్యద్భుతమైన లలితాదేవియొక్క చరిత్రమును సెలవిచ్చినారు.

పూర్వంప్రాదుర్భవోమాతుస్తతఃపట్టాభిషేచనం,
భండాసురవధశ్చైవ విస్తరేణ త్వయోదితః. ౨

తా. శ్రీదేవి ప్రాదుర్భావమునుచెప్పినారు. తరువాత శ్రీదేవికి దేవతలు ఋషులు లోక్యసామ్రాజ్యపట్టాభిషేకమునొనర్చుట చెప్పినారు. భండాసురయుద్ధమును భండాసురసంహారమును జెప్పినారు.

వర్ణితం శ్రీపురంచాపి మహావిభవవిస్తరం,
శ్రీమత్పంచదశాక్షర్యాః మహిమాపి వర్ణితస్తథా. 3

తా. సకలైశ్వర్యయుక్తమైన శ్రీపురము వర్ణింపబడినది; శ్రీవిద్యాపంచదశాక్షరీ మంత్రమహిమ వర్ణింపబడినది.

షోఢాన్యాసాదయోదేవ్యాః న్యాసఖండేప్రకీర్తితాః,
అంతర్యాగక్రమశ్చైవ బహిర్యాగక్రమస్తథా. ౪

తా. న్యాసఖండమందు షోఢాన్యాసాదులు చెప్పబడినవి. అన్తర్యాగక్రమము బహిర్యాగక్రమమును సెలవిచ్చినారు.

మహాయాగక్రమశ్చాపి పూజాఖండేసమీరితః,
పురశ్చరణఖండేతు జపలక్షణమీరితమ్. ౫

తా. పూజాఖండమందు మహాయాగక్రమమును చెప్పినారు. పురశ్చరణఖండమందు జపలక్షణము చెప్పబడినది.

హోమఖండే త్వయాప్రోక్తో హోమద్రవ్యవిధిక్రమః,

తా. హోమఖండమందు హోమద్రవ్యభేదములు చేయువిధానము చెప్పిరి.

చక్రరాజస్య విద్యాయాః శ్రీదేవ్యా దేశికాన్నయోః,
రహస్యఖండే తాదాత్మ్యం పరస్పరముదీరితం,
స్తోత్రఖండే బహువిధాస్తుతయః పరికీర్తితాః. ౮

తా. రహస్యఖండమందు శ్రీచక్రమునకు శ్రీవిద్యకు శ్రీదేవికి గురుశిష్యులకు అన్యోన్యతాదాత్మ్యమును సెలవిచ్చినారు. స్తోత్రఖండమందు అనేకస్తోత్రములు చెప్పబడినవి.

మంత్రిణీదండినీదేవ్యోః ప్రోక్తే నామసహస్రకే,
నతు శ్రీలలితాదేవ్యాః ప్రోక్తం నామసహస్రకమ్. ౯

తా. మంత్రిణీదేవియగు శ్యామలాంబాసహస్రనామమును దండినీదేవి యగు వారాహీదేవి సహస్రనామములను సెలవిచ్చిరి. గాని లలితాదేవి సహస్రనామములను మాత్రము నా కుపదేశించ లేదు.

తత్ర మే సంశయోజాతో హయగ్రీవదయానిధే,
కిం వా త్వయావిస్మృతం తత్ జ్ఞాతాన్వా సముపేక్షితమ్. ౯౯

తా. దయాసముద్రులైన ఓహయగ్రీవస్వామీ! ఈవిషయమై మీరు పరాకు చిత్తగించినారా? లేక జ్ఞాపకమున్నను ఉపేక్షించినారా? అని సంశయము కలిగినది.

మనువాయోగ్యతానాస్తి శ్రోతుంనామసహస్రకం,
కిమర్థం భవతానోక్తం తత్రమేకారణం వద. ౧౦

తా. లలితాసహస్రనామము వినడానికి నాకు యోగ్యతలేదా? వేల తమరు సెలవియ్యలేదు. దానికిఁ గారణము సెలవియ్యవలెనని అగస్త్యుఁడడిగెను.

సూత ఉవాచ:—

ఇతిపృష్టో హయగ్రీవో మునినాకుంభజన్మనా,
ప్రహృష్టో వచనం ప్రాహ తాపసం కుంభసంభవమ్. ౧౧

తా. అగస్త్యులచేత హయగ్రీవుఁ లీలతిని అడుగఁబడినవారై సంతోషించి అగస్త్యులను గుఱించి వచనమును పలుకుచున్నారు.

హయగ్రీవ ఉవాచ:—

లోపాముద్రాపతేఽగస్త్య సావధానమనాశ్శృణు,
నామ్నాం సహస్రం యన్నోక్తం కారణం తద్వదామి తే. ౧౨

తా. శ్రీదేవీభక్తులలో ముఖ్యురాలయిన లోపాముద్రకు భర్తవైన ఓ అగస్త్య మహర్షీ! లలితాసహస్రనామములను నీకు ఇదివరలో చెప్పకపోవుటకుఁ గారణమును చెప్పెదను సావధానమైన మనస్సు కలవాఁడవై నినుము.

రహస్యమితి మత్వాఽహం నోక్తవాఁ స్తే నచాస్యథా,
పునశ్చ పృచ్ఛతే భక్త్యా తస్మాత్తత్తే వదామ్యహమ్. ౧౩

తా. ఆలలితాసహస్రనామములు రహస్యములని నీకు చెప్పలేదు. కాని మఱి కారణమునులేదు అయినను నీవు భక్తిశ్రద్ధలుంకలిగి ఆడిగితివి గనుక నీకు ఇప్పుడు ఉపదేశించుచున్నాను.

బ్రూయాచ్ఛిష్యాయ భక్తాయ రహస్యమపి దేశికః,
భవతా నప్రదేయం స్యాదభక్తాయ కదాచన. ౧౪

తా. గురువు ఎట్టి మంత్రరహస్యమునైనను భక్తిగలశిష్యునకుఁ జెప్పవలెను. నేను చెప్పఁబోవు లలితాసహస్రనామములను నీవు భక్తిలేనివారికి యెన్నఁడు నుపదేశింపకూడదు.

నశఠాయ నదుష్టాయ నావిశ్వాసాయ కర్హిచిత్,
శ్రీమాత్రభక్తియుక్తాయ శ్రీవిద్యారాజవేదినే. ౧౫
ఉపాసకాయ శుద్ధాయ దేయం నామసహస్రకం,

తా. శఠుఁడనఁగా గురువుచెప్పినరహస్యార్థమును తెలిసికొని ఇదివఱకే నాకుఁ దెలిసినది గాని, తెలిసియు తెలియలేదని గాని గురువున్ను తిరస్కరించెడివాఁడు. దుష్టుఁడు గురూపదేశమువలన గలిగిన నిశ్చయమును తాను తెల్లఁజేసి చానిని హేళనచేయువాఁడు. అవిశ్వాసుఁడనఁగా చెప్పినరహస్యమును దాను తెలిసికొని యారహస్యమందును, గురువునందును విశ్వాసము లేనివాఁడు. ఇట్టివారికి రహస్యము నుపదేశింపరాదు. శ్రీదేవియందుఁ భక్తిగలిగి గురుముఖముగా పంచదశీమంత్రరాజమును పొంది శ్రీవిద్యోపాసకులుమాత్రమే నీవు ఉపదేశింపవలెను.

యాని నామసహస్రాణి సద్య స్సిద్ధిప్రదానివై; ౧౬
తంత్రేషు లలితాదేవ్యా స్తేషు ముఖ్య మిదం మునే,

తా. కోటిసంఖ్యలుగల దేవీసహస్రనామముల సముదాయమునందు బాలా, గంగా, శ్యామలాది దశవిధసహస్రనామములు మాత్రము తత్తత్కాలమునందే సిద్ధినిచ్చునవియని ప్రసిద్ధిగలవి యని శ్రీవిద్యాతంత్రములందు పరిగ్రహింపబడినవి. వానిలో ఈలలితాసహస్రనామములు ముఖ్యతమములు.

శ్రీవిద్యైవతు మంత్రాణాం తత్ర కాది ర్యథాపరా. ౧౭
పురాణాంశ్రీపురమివ శక్తీనాం లలితాయథా;
శ్రీవిద్యోపాసకానాంచ యథా దేవః పరశ్శివః. ౧౮
తథా నామసహస్రేషు పరమేతత్ ప్రకీర్తితం,

తా. మంత్రములలో శ్రీవిద్య ఏరీతిని ముఖ్యమో, శ్రీవిద్యలలో కాదివిద్య ఏలాగు ముఖ్యమైనదో, పురములలోపల శ్రీపురము ఏలాగ శ్రేష్ఠమైనదో, శక్తులలోపల లలితాదేవి యేప్రకారము శ్రేష్ఠమైనదో శ్రీవిద్యోపాసకులలోపల పరమశివుడెట్లు శ్రేష్ఠుడో అదేవిధముగా దేవీసహస్రనామములలోపల యీలలితాసహస్రనామములు శ్రేష్ఠములయినవని భావము.

యథాఽస్య పఠనాద్దేవీ ప్రీయతే లలితాంబికా. ౧౯
అన్యనామసహస్రస్య పాఠాన్నప్రీయతేతథా,
శ్రీమాతుః ప్రీతయే తస్తా దనిశం కీర్తయేదిదమ్. ౨౦

తా. ఈలలితాసహస్రనామపాఠమువలన శ్రీలలితాదేవి యేవిధముగా సంతోషించునో ఆవిధముగా ఇతరసహస్రనామముల పఠించుటవలన లలితాదేవి సంతోషింపదుకనుక శ్రీలలితాంబికయొక్కప్రీతికొఱకు నిత్యము ఈలలితాసహస్రనామపారాయణము చేయవలయును.

బిల్వపత్త్రైశ్చక్రరాజే యోఽర్చయేల్లలితాంబికాం,
పద్మైర్వాతులసీపత్త్రై రభిర్నామ సహస్రకైః. ౨౧
సద్యః ప్రసాదంకురుతే తస్యసింహాసనేశ్వరీ,

తా. శ్రీచక్రమునందు లలితాంబను బిల్వదళములచేతను పద్మములచేతను తులసీదళములచేతను ఈలలితాసహస్రనామములతో యెవ్వడు పూజించునో వానియందు శ్రీమద్రాజరాజేశ్వరీదేవి తత్తత్కాలమునందే అనుగ్రహము కలదియగును.

చక్రాధిరాజమభ్యర్చ్య జప్త్వాపంచదశాక్షరీమ్. ౨౨

జపాంతే కీర్తయేన్నిత్య మిదంనామ సహస్రకం,
జపపూజాదశక్తశ్చే త్పఠేన్నామసహస్రకమ్. ౨౩

తా. శ్రీచక్రార్చనచేసి పంచదశాక్షరీ జపముచేసి తరువాత సహస్రనామపారాయణముచేయవలెను. పూజయం జపమును చేయుటకు అశక్తుడైనపుడు ఈసహస్రనామపారాయణమును మాత్రము చేయవలెను.

సాంగార్చనే సాంగజపే యత్ఫలం తదవాప్నుయాత్,
ఉపాసనే స్తుతీ రస్యాఃపఠే దభ్యుదయో హి సః. ౨౪

తా. ఈనామపారాయణమాత్రము చేత సంపూర్ణపూజవలనను సంపూర్ణజపఫలమును కలిగేఫలమును పొందుదురనియు, పూజా జపములను చేస్తి ఈస్తోత్రమును పఠించినపుడు, విశేషశ్రేయస్సనియం భావము.

ఇంద నామసహస్రంతు కీర్తయే న్నిత్యకర్మవత్,
చక్రరాజార్చనం దేవ్యాః జపో నామ్నాం చ కీర్తనమ్. ౨౫

తా. శ్రీచక్రార్చనము, శ్రీవిద్యాజపము, సహస్రనామపారాయణము, సంధ్యావందనాదినిత్యకృత్యములవలె ముఖ్యముగా చేయవలెను. నామపారాయణమును ఉపాసనలు తప్పక చేయవలెను.

భక్తస్య కృత్య మేతావ దన్యదభ్యుదయం విదుః,
భక్తస్యావశ్యక మిదం నామసాహస్రకీర్తనమ్. ౨౬

తా. శ్రీవిద్యోపాసకులైన భక్తులకు పూజా, జప, నామపారాయణములు ఆవశ్యకములు. తక్కినన్యాసస్తోత్రాదులు చేసినయెడల క్షేమమే. భక్తునకు సహస్రనామపారాయణము ముఖ్యముగా చేయవలసినదని భావము.

తత్ర హేతుం ప్రవక్ష్యామి శృణు త్వం కుంభసంభవ,
పురా శ్రీలలితాదేవీ భక్తానాం హితకామ్యయా. ౨౭

తా. నామసహస్రపారాయణము అత్యావశ్యకమైనందులకు కారణమును అడిగినాము. ఓ అగస్త్యబుషీ వినుము. పూర్వమందు శ్రీదేవి, భక్తులకు శ్రేయస్సును కలుగఁజేయం కోరికచేతను;

హాగ్దేవీవశినీముఖ్యా స్సమాహూయేద మబ్రవీత్,
వాగ్దేవతావశిన్యాద్యా శ్శృణుధ్వం వచనం మమ. ౨౮

తా. వశిన్యాదివాగ్దేవతలను పిలిపించి ఈప్రకారము నెలవిచ్చెను. ఓవశిన్యాదివాగ్దేవతలారా! మావాక్యమును వినవలసినది.

భవంత్యో మత్ప్రసాదేన ప్రోల్లసద్వాగ్విభూతయః,
మద్భక్తానాం వాగ్విభూతి ప్రదానే వినియోజితాః. 29

తా. మీరు మాయందు గ్రహముచేత పొందిన సకలవిద్యాసంపత్తిగలవారు గనుక మాభక్తులకు సకలవిద్యాసంపత్తికొఱకు మాచేత ఆజ్ఞాపింపఁబడుచున్నారు.

మచ్చక్రస్యరహస్యజ్ఞా మమ నామపరాయణాః,
మమస్తోత్రవిధానాయ తస్మా దాజ్ఞాపయామి వః. 30

తా. మీరు మాశ్రీచక్రరహస్యమును తెలిసినవారును మానామపారాయణమందాసక్తిగలవారును గనుక స్తోత్రమును చేయుటకు మీకాజ్ఞాపించుచున్నాము.

కురుధ్వ మంకితం స్తోత్రం మమ నామసహస్రకైః,
యేన భక్తైః స్తుతాయా మే సద్యః ప్రీతిః పరా భవేత్. 31

తా. మారహస్యార్థములతోఁ గూడిన సహస్రనామస్తోత్రమును మీరు రచింపవలెను. ఎట్టిస్తోత్రమును భక్తులు పఠించిన మాకు తత్కాలమందే ప్రీతిగలుగుచున్నదో అట్టిస్తోత్రమును చేయవలెను.

ఇత్యాజ్ఞప్తా వచోదేవ్యో శ్రీదేవ్యా లలితాంబయా,
రహస్యైర్నామభిర్దివ్యై శ్చక్రుః స్తోత్ర మనుత్తమమ్. 32

తా. శ్రీలలితాదేవిచేత ఈరీతిని వశిన్యాది వాగ్దేవతలు ఆజ్ఞాపింపఁబడినవారై శ్రీదేవియొక్క రహస్యనామములచేతను శ్రీదేవీస్తోత్రమును రచించిరి.

రహస్యనామసాహస్ర మితి తద్విశ్రుతం పరం,
తతఃకదాచి త్సదసి స్థిత్వా సింహాసనేఽంబికా. 33

తా. ఆస్తోత్రము రహస్యనామసాహస్ర మని అతివ్యాపకమును పొందినది. తరువాత ఒకసమయమందు లలితాంబ సభలో సింహాసనమందుఁ గూర్చుండి;

స్వసేవావసరం ప్రాదా త్సర్వేషాం కుంభసంభవ!,
సేవార్థ మాగతా స్తత్ర బ్రహ్మణో బ్రహ్మకోటయః. 34

తా. శ్రీదేవీసేవానిమిత్తము దర్శనము నిరీక్షించుచున్న దేవతలనందఱను దర్శనమున కనుజ్ఞనిచ్చెను. శ్రీదేవియొక్క సేవకొఱకు అనేకకోట్ల సంఖ్యగల బ్రహ్మ సరస్వతులు నిరీక్షించుచున్నారు.

లక్ష్మీనారాయణానాంచ కోటయ స్సముపాగతాః,
గౌరీకోటిసమేతానాం రుద్రాణామపికోటయః. 35

తా. కోట్లు సంఖ్యగల లక్ష్మీనారాయణులు, కోట్లు సంఖ్యగల గౌరీరుద్రులు సేవార్థము వచ్చియున్నారు.

మంత్రిణీదండినీముఖ్యా స్సేవార్థం చ సమాగతాః,
శక్తయో వివిధాకారా స్తేషాం సంఖ్యా నవిద్యతే. 36

తా. మంత్రిణీదేవియగు శ్యామలాంబయు, దండనాయికయగు వారాహీదేవియు, మఱియు నసంఖ్యాతములు అనేకనామములుగల అనేక శక్తిసముదాయములు దర్శనము నిమిత్తము నిరీక్షించుచున్నారు. ఆశక్తులసంఖ్య చెప్ప శక్యము కాదు.

దివ్యౌఘా మానవౌఘాశ్చ సిద్ధౌఘాశ్చ సమాగతాః,
తత్ర శ్రీలలితాదేవీ స్సర్వేషాం దర్శనం దదౌ. 37

తా. దివ్యౌఘమయిన బ్రహ్మాదులును, సిద్ధౌఘమైన సనకాదులును, మానవౌఘమైన వ్యాసాదులును వచ్చియుండఁగా, ఆసభలో నందఱకును శ్రీదేవిదర్శనము నిచ్చెను.

తేషు దృష్టేషువిష్టేషు స్వేస్వే స్థానే యథాక్రమం,
తత్ర శ్రీలలితాదేవీ కటాక్షాన్వేక్షణోదితాః. 38

తా. వచ్చినదేవతలందఱు శ్రీదేవిదర్శనమునుచేసి వారివారిస్థానములందు యథాక్రమముగా గూర్చొని యుండఁగా శ్రీలలితాదేవియొక్క కటాక్షముతోఁ గూడిన నేత్రసంజ్ఞచేత ప్రేరితలయిన;

ఉత్థాయ వశినీముఖ్యా బద్ధాంజలిపుటా స్తదా,
అస్తువ న్నామసాహస్రై స్సర్వకృత్తైర్లలితాంబికామ్. 39

తా. వశిన్యాదివాగ్దేవతలు లేచినిలువఁబడి జోడించిన అంజలికలవారలయి సర్వకృత్తమును రచించిన సహస్రనామములచేతను లలితాదేవిని స్తోత్రముచేసిరి.

శ్రుత్వా స్తవం ప్రసన్నా ఽభూ ల్లలితా పరమేశ్వరీ,
తే సర్వే విస్మయం జగ్ము ర్యే తత్ర సదసి స్థితాః. 40

తా. లలితాపరమేశ్వరి, ఆస్తోత్రమును విని చాల సంతోషపడెను. ఆసభలో నున్నవారందఱును ఆశ్చర్యమును పొందిరి.

తతః ప్రోవాచ లలితా సదస్యాన్ దేవతాగణాన్,
మమాజ్ఞయైవ వాగ్దేవ్య శ్చక్రుస్తోత్ర మనుత్తమమ్.
అంకితం నామభి ర్దివ్యై ర్మమ ప్రీతివిధాయకైః,
తచ్ఛృణుధ్వం సదా యూయం స్తోత్రం మత్ప్రీతివృద్ధయే. 43

తా. తరువాత ఆసభలోపలనున్న దేవతాసమూహమును గాంచి శ్రీలలితాదేవి ఓదేవతలారా! వినుడు. ఈ ఉత్తమమైన స్తవమును వశిన్యాదివాగ్దేవతలు మా ఆజ్ఞచేతనే చేసినారు. మాకు సంతోషమును కలుగఁజేయు నానానానుములతో మీరు పఠించిన నామసహస్రస్తోత్రపారాయణమును మీరు సర్వదామాప్రీతికొఱకు చేయవలెను. ఇది మాఆజ్ఞ మీరు అందఱు వినవలసినది. అని శ్రీదేవి దేవతలకు తెలిపెను.

ప్రవర్తయధ్వం భక్తేషు మమ నామసహస్రకమ్. ౪౩

తా. ఓ సభ్యులారా! వినుడు. మీరు మాభక్తులయందు మానామములతోఁ గూడిన ఈసహస్రనామస్తోత్రమును, ఉపదేశించి వృద్ధిచేయవలయును.

ఇదం నామసహస్రం మే యోభక్తః పఠతేసకృత్, ౪౩
స మేప్రియతమో జ్ఞేయస్తస్మై కామాన్దదామ్యహం,

తా. మాయొక్క ఈనామసహస్రమును విభక్తుడు ఒకమాఱైనను పఠించునో వాఁడు మా అనుగ్రహమునకు పాత్రుఁడువానికి, అన్ని కోరికలను ఇచ్చుచున్నాను.

శ్రీచక్రేమాం సమభ్యర్చ్యజప్త్వా పంచదశాక్షరీమ్. ౪౪
పశ్చాన్నామసహస్రం మే కీర్తయేన్మమ తుష్టయే,

తా. శ్రీచక్రమందు నన్ను పూజించి, పంచదశాక్షరీమంత్రమును జపించి తరువాత సహస్రనామపారాయణ చేయవలెను.

మా మర్చయతు వా మావా విద్యాంజపతువానవా. ౪౫
కీర్తయేన్నామసాహస్ర మిదం మత్ప్రీతయే సదా,
మత్ప్రీత్యా సకలాన్ కామాన్ లభతే నాత్ర సంశయః. ౪౬

తా. శ్రీచక్రార్చనమునుచేసినను చేయకపోయినను మంత్రజపముచేసినను లేకపోయినను నాప్రీతికొఱకు సహస్రనామపాఠమును సదాచేయవలెను. వారు మాప్రీతిచే నెల్లకోరికల బొందఁగలరు. దీనికి సంశయము లేదు.

తస్మాన్నామసహస్రం మే కీర్తయధ్వం సదాఽఽదరాత్,

తా. దానివలన మాయొక్క సహస్రనామమును ప్రేమగలవారై సదా పఠారాయణచేయవలెను.

శ్రీ హయగ్రీవఉవాచ—

ఇతి శ్రీలలితేశానీ శాస్తి దేవాన్ సహానుగాన్. ౪౭

తా. ఇట్లు పరిహారములతోఁగూడిన సకలదేవతలకును లలితాపరమేశ్వరి ఆజ్ఞాపించెను.

తదాజ్ఞయాతదాఽఽరభ్య బ్రహ్మవిష్ణుమహేశ్వరాః,
శక్తయోమంత్రిణీముఖ్యా ఇదం నామసహస్రకమ్. ౪౮

తా. శ్రీదేవి ఆజ్ఞాప్రకారము అదిమొదలు బ్రహ్మవిష్ణురుద్రులు శ్యామలాంబాది శక్తులును ఈలలితాసహస్రనామస్తోత్రమును,

పఠంతి భక్త్యా సతతం లలితాపరితుష్టయే,
తస్మాదవశ్యం భక్తేన కీర్తనీయ మిదం మునే. ౪౯

తా. లలితాప్రీతికొఱకు సంతతమ పఠించుచున్నారు. దానివలన ఓ అగస్త్యమునీ! భక్తునిచేత ముఖ్యముగా ఈసహస్రనామస్తోత్రము పఠింపవలసినది.

ఆవశ్యకత్వే హేతుస్తే మయా ప్రోక్తో మునీశ్వర,
ఇదానీం నామసాహస్రం వక్ష్యామి శ్రద్ధయా శృణు. ౫౦

తా. ఈసహస్రనామపారాయణము అత్యావశ్యకమైనందులకు కారణమును నీకు చెప్పినాను. ఈపైని సహస్రనామములను చెప్పుచున్నాను. సావధానుఁడవై వినుమని అగస్త్యునకు హయగ్రీవులు నామావళిని ఉపదేశించుచున్నారని భావము.

ఇతి శ్రీబ్రహ్మాండపురాణే, హయగ్రీవాగస్త్యసంవాదే,
శ్రీలలితాసహస్రనామస్తోత్ర పూర్వభాగే నామ
ప్రథమోఽధ్యాయః.

ఇతి శ్రీమత్పదవాక్యప్రమాణ పారావారపారీణధురీణసర్వతంత్ర స్వతంత్ర శ్రీమద్దక్షిణామ్నాయ శృంగేరీదేశసమయాచార జీర్ణోద్ధారక దక్షిణాచార్యప్రవర్తక ప్రకాశానందనాథ చరణారవింద సేవాపరాయణ, సత్యానందనాథకరకమలసంజాతాంతేవాసియు, కాళికస్తోత్రాదిభవభాగీరథీరాయద్వితీయపుత్రులును, జ్ఞానానందనాథ దీక్షానామవిరాజమానులును, కామకళాసూత్ర, మాతృకావర్ణ వివేకాద్యనేక తత్త్వగ్రంథరహస్యార్థ ప్రకాశకులునగు బ్రహ్మశ్రీసింహంభట్ల రామమూర్తిశాస్త్రులవారిచేత శ్రీలలితాసహస్రనామస్తోత్ర పూర్వభాగమునకు పరిమళమను తాత్పర్యము సంపూర్ణముగా రచింపఁబడినది.

శ్రీ లలితాంబా పరదేవతార్పణమస్తు.

లమిత్యాది పంచపూజాం విభావయేత్; తద్యథాః—

లం-పృథివీతత్త్వాత్మికాయై, శ్రీలలితాదేవ్యై గంధంపరికల్పయామి.
హం-ఆకాశతత్త్వాత్మికాయై, శ్రీలలితాదేవ్యై పుష్పంపరికల్పయామి.
యం-వాయు తత్త్వాత్మికాయై, శ్రీలలితాదేవ్యై ధూపం పరికల్పయామి.
రం-వహ్ని తత్త్వాత్మికాయై, శ్రీలలితాదేవ్యై దీపం పరికల్పయామి.
వం-అమృతతత్త్వాత్మికాయై, శ్రీలలితాదేవ్యై అమృతనైవేద్యం సరికల్పయామి.
సం-సర్వ తత్త్వాత్మికాయై, శ్రీలలితాదేవ్యై తాంబూలాది సరోపచారాన్ పరికల్పయామి.

ఇతి స్తోత్రాదౌ ఋష్యాదిన్యాసపంచపూజాన్తం కృత్వా సహస్రనామస్తోత్ర పాఠాయణం శ్రీదేవ్యాదక్షిణహస్తే జలధారా పూర్వకం సమర్పణం కుర్యాత్; శ్రీదేవీం స్మృత్వా నామ్నాం ఫలశ్రుతిం ధ్యాత్వా విరమేత్.

సర్వత్ర విజయః.

ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రే నమః.

శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరీ,
చిదగ్నికుండసమ్భూతా దేవకార్యసముద్యతా. 1

ఉద్యద్భానుసహస్రాభా చతుర్బాహుసమన్వితా,
రాగస్వరూపపాశాఢ్యా క్రోధాకారాఙ్కుశోజ్జ్వలా. 2

మనోరూపేక్షుకోదండా పంచతన్మాత్ర సాయకా,
నిజారుణప్రభాపూర మజ్జద్బ్రహ్మాండమండలా. 3

చంపకాశోకపున్నాగ సౌగన్ధికలసత్కచా,
కురువిందమణిశ్రేణీ కనత్కోటీరమండితా. 4

అష్టమీచన్ద్రవిభ్రాజదళికస్థలశోభితా,
ముఖచన్ద్రకళంకాభమృగనాభివిశేషకా. 5

శ్రీ రస్తు.

శ్రీ లలితా సహస్రనామ స్తోత్రమ్.

న్యాసః.

అస్య శ్రీలలితాసహస్రనామస్తోత్రమాలామన్త్రస్య, వశిన్యాది వాగ్దేవతా ఋషయః, అనుష్టుప్ఛన్దః, శ్రీలలితాపరాభట్టారికామహా త్రిపురసున్దరీ దేవతా, ఐం-బీజం, సౌః-శక్తిః, క్లీం-కీలకం మమచతుర్విధపురుషార్థసిద్ధ్యర్థే జపే వినియోగః. ఐం-అంగుష్ఠాభ్యాం నమః, క్లీం-తర్జనీభ్యాం నమః, సౌః - మధ్యమాభ్యాం నమః, సౌః - అనామికాభ్యాం నమః, క్లీం కనిష్ఠికాభ్యాం నమః, ఐం-కరతలకరపృష్ఠాభ్యాం నమః, ఐం-హృదయాయ నమః, క్లీం-శిరసేస్వాహా, సౌః-శిఖాయైవషట్, సౌః-కవచాయహుం, క్లీం-నేత్రత్రయాయవౌషట్, ఐం-అస్త్రాయఫట్ భూర్భువస్సువరోమితి దిగ్బంధః.

ధ్యానమ్.

అరుణాం కరుణాతరఙ్గితాక్షీం
ధృతపాశాఙ్కుశ పుష్పబాణచాపామ్,
అణిమాదిభిరావృతాం మయూఖైః
అహమిత్యేవ విభావయే మహేశీమ్. 1

ధ్యాయేత్పద్మాసనస్థాం వికసితవదనాం పద్మపత్రాయతాక్షీం
హేమాభాం పీతవస్త్రాం కరకలితలసద్ధేమపద్మాం వరాఙ్గీమ్,
సర్వాలంకారయుక్తాం సకలమభయదాం భక్తనమ్రాంభవానీం
శ్రీవిద్యాం శాన్తమూర్తిం సకలసురనుతాం సర్వసంపత్ప్రదాత్రీమ్.

సకుఙ్కుమవిలేపనా మళికచుమ్బికస్తూరికాం
సమన్దహసితేక్షణాం సశరచాపపాశాఙ్కుశామ్,
అశేషజనమోహినీ మరుణమాల్యభూషోజ్జ్వలాం
జపాకుసుమభాసురాం జపవిధౌ స్మరేదమ్బికామ్. 3

భవనస్థమాంగళ్యగృహతోరణచిల్లికా,
పక్త్రలక్ష్మీపరీవాహచలన్మీనాభలోచనా. ౫
నవచంపకపుష్పాభనాసాదండవిరాజితా,
తారాకాంతితిరస్కారినాసాభరణభాసురా. ౬
కదంబమంజరీక్లృప్తకర్ణపూరమనోహరా,
తాటంకయుగళీభూతతపనోడుపమండలా. ౭
పద్మరాగశిలాదర్శపరిభావికపోలభూః,
నవవిద్రుమబింబశ్రీన్యక్కారిరదనచ్ఛదా. ౮
శుద్ధవిద్యాంకురాకారద్విజపంక్తిద్వయోజ్జ్వలా,
కర్పూరవీటికామోదసమాకర్షద్దిగంతరా. ౯
నిజసల్లాపమాధుర్యవినిర్భర్త్సితకచ్ఛపీ,
మందస్మితప్రభాపూరమజ్జత్కామేశమానసా. ౧౦
అనాకలితసాదృశ్యచుబుకశ్రీవిరాజితా,
కామేశబద్ధమాంగల్యసూత్రశోభితకంధరా. ౧౧
కనకాంగదకేయూరకమనీయభుజాన్వితా,
రత్నగ్రైవేయచింతాకలోలముక్తాఫలాన్వితా. ౧౨
కామేశ్వరప్రేమరత్నమణిప్రతిపణస్తనీ,
నాభ్యాలవాలరోమాళిలతాఫలకుచద్వయీ. ౧౩
లక్ష్యరోమలతాధారతాసమున్నేయమధ్యమా,
స్తనభారదళన్మధ్యపట్టబంధవలిత్రయా. ౧౪
అరుణారుణకౌసుంభవస్త్రభాస్వత్కటీతటీ,
రత్నకింకిణికారమ్యరశనాదామభూషితా. ౧౫
కామేశజ్ఞాతసౌభాగ్యమార్దవోరుద్వయాన్వితా,
మాణిక్యమకుటాకార జానుద్వయవిరాజితా. ౧౬
ఇంద్రగోపపరిక్షిప్తస్మరతూణాభజంఘికా,
గూఢగుల్ఫా కూర్మపృష్ఠజయిష్ణుప్రపదాన్వితా. ౧౭
నఖదీధితిసంఛన్ననమజ్జనతమోగుణా,
పదద్వయప్రభాజాలపరాకృతసరోరుహా. ౧౮

శింజానమణిమంజీరమండితశ్రీపదాంబుజా,
మరాళీమందగమనా మహాలావణ్యశేవధిః. ౨౦
సర్వారుణాఽనవద్యాంగీ సర్వాభరణభూషితా,
శివకామేశ్వరాంకస్థా శివా స్వాధీనవల్లభా. ౨౧
సుమేరుమధ్యశృంగస్థా శ్రీమన్నగరనాయికా,
చింతామణిగృహాంతస్థా పంచబ్రహ్మాసనస్థితా. ౨౨
మహాపద్మాటవీసంస్థా కదంబవనవాసినీ,
సుధాసాగరమధ్యస్థా కామాక్షీ కామదాయినీ. ౨౩
దేవర్షిగణసంఘాతస్తూయమానాత్మవైభవా,
భండాసురవధోద్యుక్తశక్తిసేనాసమన్వితా. ౨౪
సంపత్కరీసమారూఢసింధురవ్రజసేవితా,
అశ్వారూఢాధిష్ఠితాశ్వకోటికోటిభిరావృతా. ౨౫
చక్రరాజరథారూఢసర్వాయుధపరిష్కృతా,
గేయచక్రరథారూఢమంత్రిణీపరిసేవితా. ౨౬
కిరిచక్రరథారూఢదండనాథపురస్కృతా,
జ్వాలామాలినికాక్షిప్తవహ్నిప్రాకారమధ్యగా. ౨౭
భండసైన్యవధోద్యుక్తశక్తివిక్రమహర్షితా,
నిత్యాపరాక్రమాటోపనిరీక్షణసముత్సుకా. ౨౮
భండపుత్రవధోద్యుక్తబాలావిక్రమనందితా,
మంత్రిణ్యంబావిరచిత విషంగవధతోషితా. ౨౯
విశుక్రప్రాణహరణవారాహీవీర్యనందితా,
కామేశ్వరముఖాలోకకల్పిత శ్రీగణేశ్వరా. ౩౦
మహాగణేశనిర్భిన్నవిఘ్నయంత్రప్రహర్షితా,
భండాసురేంద్రనిర్ముక్తశస్త్రప్రత్యస్త్రవర్షిణీ. ౩౧
కరాంగులినఖోత్పన్ననారాయణదశాకృతిః,
మహాపాశుపతాస్త్రాగ్నినిర్దగ్ధాసురసైనికా. ౩౨
కామేశ్వరాస్త్రనిర్దగ్ధసభండాసురశూన్యకా,
బ్రహ్మోపేంద్రమహేంద్రాదిదేవసంస్తుతవైభవా. ౩౩

హరనేత్రాగ్ని సందగ్ధ కామసంజీవనౌషధిః,
శ్రీమద్వాగ్భవకూటైక స్వరూపముఖపంకజా. ౩౪
కంఠాధఃకటిపర్యంత మధ్యకూటస్వరూపిణీ,
శక్తికూటైకతాపన్న కట్యధోభాగధారిణీ. ౩౫
మూలమంత్రాత్మికా మూలకూటత్రయకళేబరా,
కుళామృతైకరసికా కుళసంకేతపాలినీ. ౩౬
కుళాంగనా కుళాంతస్థా కౌళినీ కుళయోగినీ,
అకుళా సమయాంతస్థా సమయాచారతత్పరా. ౩౭
మూలాధారైకనిలయా బ్రహ్మగ్రంథివిభేదినీ,
మణిపూరాంతరుదితా విష్ణుగ్రంథివిభేదినీ. ౩౮
ఆజ్ఞాచక్రాంతరాళస్థా రుద్రగ్రంథివిభేదినీ,
సహస్రారాంబుజారూఢా సుధాసారాభివర్షిణీ. ౩౯
తటిల్లతాసమరుచి షట్చక్రోపరిసంస్థితా,
మహాశక్తిః కుండలినీ బిసతంతుతనీయసీ. ౪౦
భవానీ భావనాగమ్యా భవారణ్యకుఠారికా,
భద్రప్రియా భద్రమూర్తి ర్భక్తసౌభాగ్యదాయినీ. ౪౧
భక్తప్రియా భక్తిగమ్యా భక్తివశ్యా భయాపహా,
శాంభవీ శారదారాధ్యా శర్వాణీ శర్మదాయినీ. ౪౨
శాంకరీ శ్రీకరీ సాధ్వీ శరచ్చంద్రనిభాననా,
శాతోదరీ శాంతిమతీ నిరాధారా నిరంజనా. ౪౩
నిర్లేపా నిర్మలా నిత్యా నిరాకారా నిరాకులా,
నిర్గుణా నిష్కళా శాంతా నిష్కామా నిరుపప్లవా. ౪౪
నిత్యముక్తా నిర్వికారా నిష్ప్రపంచా నిరాశ్రయా,
నిత్యశుద్ధా నిత్యబుద్ధా నిరవద్యా నిరంతరా. ౪౫
నిష్కారణా నిష్కళంకా నిరుపాధి ర్నిరీశ్వరా,
నీరాగా రాగమథనీ నిర్మదా మదనాశినీ. ౪౬
నిశ్చింతా నిరహంకారా నిర్మోహా మోహనాశినీ,
నిర్మమా మమతాహంత్రీ నిష్పాపా పాపనాశినీ. ౪౭

నిష్క్రోధాక్రోధశమనీ నిర్లోభా లోభనాశినీ,
నిస్సంశయా సంశయఘ్నీ నిర్భవా భవనాశినీ. ౪౮
నిర్వికల్పా నిరాబాధా నిర్భేదా భేదనాశినీ,
నిర్నాశా మృత్యుమథనీ నిష్క్రియా నిష్పరిగ్రహా. ౪౯
నిస్తులా నీలచికురా నిరపాయా నిరత్యయా,
దుర్లభా దుర్గమా దుర్గా దుఃఖహంత్రీ సుఖప్రదా. ౫౦
దుష్టదూరా దురాచారశమనీ దోషవర్జితా,
సర్వజ్ఞా సాంద్రకరుణా సమానాధికవర్జితా. ౫౧
సర్వశక్తిమయీ సర్వమంగళా సద్గతిప్రదా,
సర్వేశ్వరీ సర్వమయీ సర్వమంత్రస్వరూపిణీ. ౫౨
సర్వయంత్రాత్మికా సర్వతంత్రరూపా మనోన్మనీ,
మాహేశ్వరీ మహాదేవీ మహాలక్ష్మీ ర్మృడప్రియా. ౫౩
మహారూపా మహాపూజ్యా మహాపాతకనాశినీ,
మహామాయా మహాసత్త్వా మహాశక్తి ర్మహారతిః. ౫౪
మహాభోగా మహైశ్వర్యా మహావీర్యా మహాబలా,
మహాబుద్ధి ర్మహాసిద్ధి ర్మహాయోగేశ్వరేశ్వరీ. ౫౫
మహాతంత్రా మహామంత్రా మహాయంత్రా మహాసనా,
మహాయాగక్రమారాధ్యా మహాభైరవపూజితా. ౫౬
మహేశ్వరమహాకల్పమహాతాండవసాక్షిణీ,
మహాకామేశమహిషీ మహాత్రిపురసుందరీ. ౫౭
చతుష్షష్ట్యుపచారాఢ్యా చతుష్షష్టికళామయీ,
మహాచతుష్షష్టికోటియోగినీగణసేవితా. ౫౮
మనువిద్యా చంద్రవిద్యా చంద్రమండలమధ్యగా,
చారురూపా చారుహాసా చారుచంద్రకళాధరా. ౫౯
చరాచరజగన్నాథా చక్రరాజనికేతనా,
పార్వతీ పద్మనయనా పద్మరాగసమప్రభా. ౬౦
పంచప్రేతాసనాసీనా పంచబ్రహ్మస్వరూపిణీ,
చిన్మయీ పరమానందా విజ్ఞానఘనరూపిణీ. ౬౧

థాన్యసథాన్యతృథ్యేయరూపా ధర్మాధర్మవివర్జితా,
విశ్వరూపా జాగరిణీ స్వపంతీ తైజసాత్మికా. ౯౯
సుప్తా ప్రాజ్ఞాత్మికా తుర్యా సర్వావస్థావివర్జితా,
సృష్టికర్త్రీ బ్రహ్మరూపా గోప్త్రీ గోవిందరూపిణీ. ౯౩
సంహారిణీ రుద్రరూపా తిరోధానకరీశ్వరీ,
సదాశివాఽనుగ్రహదా పంచకృత్య పరాయణా. ౯౪
భానుమండలమధ్యస్థా భైరవీ భగమాలినీ,
పద్మాసనా భగవతీ పద్మనాభసహోదరీ. ౯౫
ఉన్మేషనిమిషోత్పన్నవిపన్నభువనావలిః,
సహస్రశీర్షవదనా సహస్రాక్షీ సహస్రపాత్. ౯౬
ఆబ్రహ్మకీటజననీ వర్ణాశ్రమవిధాయినీ,
నిజాజ్ఞారూపనిగమా పుణ్యాపుణ్యఫలప్రదా. ౯౭
శ్రుతిసీమంతసిందూరీకృతపాదాబ్జధూళికా,
సకలాగమసందోహశుక్తిసంపుటమౌక్తికా. ౯౮
పురుషార్థప్రదాపూర్ణా భోగినీ భువనేశ్వరీ,
అంబికాఽనాదినిధనా హరిబ్రహ్మేంద్రసేవితా. ౯౯
నారాయణీ నాదరూపా నామరూపవివర్జితా,
హ్రీంకారీ హ్రీమతీ హృద్యా హేయోపాదేయవర్జితా. ౧౦౦
రాజరాజార్చితా రాజ్ఞీ రమ్యా రాజీవలోచనా,
రంజనీ రమణీ రస్యా రణత్కింకిణిమేఖలా. ౧౦౧
రమా రాకేందువదనా రతిరూపా రతిప్రియా,
రక్షాకరీ రాక్షసఘ్నీ రామా రమణలంపటా. ౧౦౨
కాంక్ష్యా కామకలారూపా కదంబకుసుమప్రియా,
కల్యాణీ జగతీకందా కరుణారససాగరా. ౧౦౩
కళావతీ కళాలాపా కాంతా కాందబరీప్రియా,
వరదా వామనయనా వారుణీమదవిహ్వలా. ౧౦౪
విశ్వాధికా వేదవేద్యా వింధ్యాచలనివాసినీ,
విధాత్రీ వేదజననీ విష్ణుమాయావిలాసినీ. ౧౦౫

క్షేత్రస్వరూపా క్షేత్రేశీ క్షేత్రక్షేత్రజ్ఞపాలినీ,
క్షయవృద్ధివినిర్ముక్తా క్షేత్రపాలసమర్చితా. ౧౦౬
విజయా విమలా వంద్యా వందారుజనవత్సలా,
వాగ్వాదినీ వామకేశీ వహ్నిమండలవాసినీ. ౧౦౭
భక్తిమత్కల్పలతికా పశుపాశవిమోచినీ,
సంహృతాశేషపాషండా సదాచారప్రవర్తికా. ౧౦౮
తాపత్రయాగ్నిసంతప్తసమాహ్లాదనచంద్రికా,
తరుణీ తాపసారాధ్యా తనుమధ్యా తమోఽపహా. ౧౦౯
చితిస్తత్పదలక్ష్యార్థా చిదేకరసరూపిణీ,
స్వాత్మానందలవీభూత బ్రహ్మాద్యానందసంతతిః. ౧౧౦
పరా ప్రత్యక్చితీరూపా పశ్యంతీ పరదేవతా,
మధ్యమా వైఖరీరూపా భక్తమానసహంసికా. ౧౧౧
కామేశ్వరప్రాణనాడీ కృతజ్ఞా కామపూజితా,
శృంగారరససంపూర్ణా జయా జాలంధరస్థితా. ౧౧౨
ఓడ్యాణపీఠనిలయా బిందుమండలవాసినీ,
రహోయాగక్రమారాధ్యా రహస్తర్పణతర్పితా. ౧౧౩
సద్యఃప్రసాదినీ విశ్వసాక్షిణీ సాక్షివర్జితా,
షడంగదేవతాయుక్తా షాడ్గుణ్యపరిపూరితా. ౧౧౪
నిత్యక్లిన్నా నిరుపమా నిర్వాణసుఖదాయినీ,
నిత్యాషోడశికారూపా శ్రీకంఠార్ధశరీరిణీ. ౧౧౫
ప్రభావతీ ప్రభారూపా ప్రసిద్ధా పరమేశ్వరీ,
మూలప్రకృతి రవ్యక్తా వ్యక్తావ్యక్తస్వరూపిణీ. ౧౧౬
వ్యాపినీ వివిధాకారా విద్యాఽవిద్యాస్వరూపిణీ,
మహాకామేశనయన కుముదాహ్లాదకౌముదీ. ౧౧౭
భక్తహార్దతమోభేదభానుమద్భానుసంతతిః,

శివదూతీ శివారాధ్యా శివమూర్తిశ్శివంకరీ. ౯౮
శివప్రియా శివపరా శిష్టేష్టా శిష్టపూజితా, ౯౯
అప్రమేయా స్వప్రకాశా మనోవాచామగోచరా. ౧౦౦
చిచ్ఛక్తిశ్చేతనారూపా జడశక్తిర్జడాత్మికా, ౧౦౧
గాయత్రీ వ్యాహృతిస్సంధ్యా ద్విజబృందనిషేవితా. ౧౦౨
తత్త్వాసనా తత్త్వమయీ పంచకోశాంతరస్థితా, ౧౦౩
నిస్సీమమహిమా నిత్యయౌవనామదశాలినీ. ౧౦౪
మదఘూర్ణితరక్తాక్షీ మదపాటలగండభూః, ౧౦౫
చందనద్రవదిగ్ధాంగీ చాంపేయకుసుమప్రియా. ౧౦౬
కుశలా కోమలాకారా కురుకుల్లా కులేశ్వరీ, ౧౦౭
కులకుండాలయా కౌళమార్గతత్పరసేవితా. ౧౦౮
కుమారగణనాథాంబా తుష్టిః పుష్టిర్మతిర్ధృతిః, ౧౦౯
శాంతిస్స్వస్తిమతీ కాంతిర్నందినీ విఘ్ననాశినీ. ౧౧౦
తేజోవతీ త్రినయనా లోలాక్షీ కామరూపిణీ, ౧౧౧
మాలినీ హంసినీ మాతా మలయాచలవాసినీ. ౧౧౨
సుముఖీ నళినీ సుభ్రూ శోభనా సురనాయికా, ౧౧౩
కాలకంఠీ కాంతిమతీ క్షోభిణీ సూక్ష్మరూపిణీ. ౧౧౪
వజ్రేశ్వరీ వామదేవీ వయోఽవస్థావివర్జితా, ౧౧౫
సిద్ధేశ్వరీ సిద్ధవిద్యా సిద్ధమాతా యశస్వినీ. ౧౧౬
విశుద్ధిచక్రనిలయా రక్తవర్ణా త్రిలోచనా, ౧౧౭
ఖట్వాంగాదిప్రహరణా వదనైకసమన్వితా. ౧౧౮
పాయసాన్నప్రియా త్వక్స్థా పశులోకభయంకరీ, ౧౧౯
అమృతాదిమహాశక్తిసంవృతా డాకినీశ్వరీ. ౧౨౦
అనాహతాబ్జనిలయా శ్యామాభా వదనద్వయా, ౧౨౧
దంష్ట్రోజ్జ్వలాఽక్షమాలాదిధరారుధిరసంస్థితా. ౧౨౨

కాళరాత్ర్యాదిశక్త్యౌఘవృతా స్నిగ్ధౌదనప్రియా, ౧౨౩
మహావీరేంద్రవరదా రాకిణ్యంబాస్వరూపిణీ. ౧౨౪
మణిపూరాబ్జనిలయా వదనత్రయసంయుతా, ౧౨౫
వజ్రాదికాయుధోపేతా డామర్యాదిభిరావృతా. ౧౨౬
రక్తవర్ణా మాంసనిష్ఠా గుడాన్నప్రీతమానసా, ౧౨౭
సమస్తభక్తసుఖదా లాకిణ్యంబాస్వరూపిణీ. ౧౨౮
స్వాధిష్ఠానాంబుజగతా చతుర్వక్త్రమనోహరా, ౧౨౯
శూలాద్యాయుధసంపన్నా పీతవర్ణాఽతిగర్వితా. ౧౩౦
మేదోనిష్ఠా మధుప్రీతా బందిన్యాదిసమన్వితా, ౧౩౧
దధ్యన్నాసక్తహృదయా కాకినీరూపధారిణీ. ౧౩౨
మూలాధారాంబుజారూఢా పంచవక్త్రాఽస్థిసంస్థితా, ౧౩౩
అంకుశాదిప్రహరణా వరదాదినిషేవితా. ౧౩౪
ముద్గౌదనాసక్తచిత్తా సాకిణ్యంబాస్వరూపిణీ, ౧౩౫
ఆజ్ఞాచక్రాబ్జనిలయా శుక్లవర్ణా షడాననా. ౧౩౬
మజ్జాసంస్థా హంసవతీముఖ్యశక్తిసమన్వితా, ౧౩౭
హరిద్రాన్నైకరసికా హాకినీరూపధారిణీ. ౧౩౮
సహస్రదళపద్మస్థా సర్వవర్ణోపశోభితా, ౧౩౯
సర్వాయుధధరా శుక్లసంస్థితా సర్వతోముఖీ. ౧౪౦
సర్వౌదనప్రీతచిత్తా యాకిణ్యంబాస్వరూపిణీ, ౧౪౧
స్వాహా స్వధా మతిర్మేధా శ్రుతిస్స్మృతిరనుత్తమా. ౧౪౨
పుణ్యకీర్తిః పుణ్యలభ్యా పుణ్యశ్రవణకీర్తనా, ౧౪౩
పులోమజార్చితా బంధమోచనీ బంధురాలకా. ౧౪౪
విమర్శరూపిణీ విద్యా వియదాదిజగత్ప్రసూః, ౧౪౫
సర్వవ్యాధిప్రశమనీ సర్వమృత్యునివారిణీ. ౧౪౬
అగ్రగణ్యాఽచింత్యరూపా కలికల్మషనాశినీ,

కాత్యాయనీ కాలహంత్రీ కమలాక్షనిషేవితా, ౧౧౩
తాంబూలపూరితముఖీ దాడిమీకుసుమప్రభా,
మృగాక్షీ మోహినీ ముఖ్యా మృడానీ మిత్రరూపిణీ, ౧౧౪
నిత్యతృప్తా భక్తనిధి ర్నియంత్రీ నిఖిలేశ్వరీ,
మైత్ర్యాదివాసనాలభ్యా మహాప్రళయసాక్షిణీ, ౧౧౫
పరాశక్తిః పరానిష్ఠా ప్రజ్ఞానఘనరూపిణీ,
మాధ్వీపానాలసా మత్తా మాతృకావర్ణరూపిణీ, ౧౧౬
మహాకైలాసనిలయా మృణాళమృదుదోర్లతా,
మహనీయా దయామూర్తి ర్మహాసామ్రాజ్యశాలినీ, ౧౧౭
ఆత్మవిద్యా మహావిద్యా శ్రీవిద్యా కామసేవితా,
శ్రీషోడశాక్షరీవిద్యా త్రికూటా కామకోటికా, ౧౧౮
కటాక్షకింకరీభూతకమలాకోటిసేవితా,
శిరస్థితా చంద్రనిభా ఫాలస్థేంద్రధనుఃప్రభా, ౧౧౯
హృదయస్థా రవిప్రఖ్యా త్రికోణాంతరదీపికా,
దాక్షాయణీ దైత్యహంత్రీ దక్షయజ్ఞవినాశినీ, ౧౨౦
దరాందోళితదీర్ఘాక్షీ దరహాసోజ్జ్వలన్ముఖీ,
గురుమూర్తి ర్గుణనిధి ర్గోమాతా గుహజన్మభూః, ౧౨౧
దేవేశీ దండనీతిస్థా దహరాకాశరూపిణీ,
ప్రతిపన్ముఖ్యరాకాంత తిథిమండలపూజితా, ౧౨౨
కళాత్మికా కళానాథా కావ్యాలాపవినోదినీ,
సచామరరమావాణీసవ్యదక్షిణసేవితా, ౧౨౩
ఆదిశక్తి రమేయాత్మా పరమా పావనాకృతిః,
అనేకకోటిబ్రహ్మాండజననీ దివ్యవిగ్రహా, ౧౨౪
క్లీంకారీ కేవలా గుహ్యా కైవల్యపదదాయినీ,
త్రిపురా త్రిజగద్వంద్యా త్రిమూర్తి స్త్రిదశేశ్వరీ, ౧౨౫

త్ర్యక్షరీ దివ్యగంధాఢ్యా సిందూరతిలకాంచితా, ౧౨౬
ఉమా శైలేంద్రతనయా గౌరీ గంధర్వసేవితా,
విశ్వగర్భా స్వర్ణగర్భా వరదా వాగధీశ్వరీ, ౧౨౭
ధ్యానగమ్యా పరిచ్ఛేద్యా జ్ఞానదా జ్ఞానవిగ్రహా, ౧౨౮
సర్వవేదాంతసంవేద్యా సత్యానందస్వరూపిణీ,
లోపాముద్రార్చితా లీలాక్లృప్తబ్రహ్మాండమండలా, ౧౨౯
అదృశ్యా దృశ్యరహితా విజ్ఞాత్రీ వేద్యవర్జితా,
యోగినీ యోగదా యోగ్యా యోగానందా యుగంధరా, ౧౩౦
ఇచ్ఛాశక్తిజ్ఞానశక్తిక్రియాశక్తిస్వరూపిణీ,
సర్వాధారా సుప్రతిష్ఠా సదసద్రూపధారిణీ, ౧౩౧
అష్టమూర్తి రజాజైత్రీ లోకయాత్రావిధాయినీ,
ఏకాకినీ భూమరూపా నిర్ద్వైతా ద్వైతవర్జితా, ౧౩౨
అన్నదా వసుదా వృద్ధా బ్రహ్మాత్మైక్యస్వరూపిణీ,
బృహతీ బ్రాహ్మణీ బ్రాహ్మీ బ్రహ్మానందా బలిప్రియా, ౧౩౩
భాషారూపా బృహత్సేనా భావాభావవివర్జితా,
సుఖారాధ్యా శుభకరీ శోభనాసులభాగతిః, ౧౩౪
రాజరాజేశ్వరీ రాజ్యదాయినీ రాజ్యవల్లభా,
రాజత్కృపా రాజపీఠనివేశితనిజాశ్రితా, ౧౩౫
రాజ్యలక్ష్మీ ఖోశనాథా చతురంగబలేశ్వరీ,
సామ్రాజ్యదాయినీ సత్యసంధా సాగరమేఖలా, ౧౩౬
దీక్షితా దైత్యశమనీ సర్వలోకవశంకరీ,
సర్వార్థదాత్రీ సావిత్రీ సచ్చిదానందరూపిణీ, ౧౩౭
దేశకాలాపరిచ్ఛిన్నా సర్వగా సర్వమోహినీ,
సరస్వతీ శాస్త్రమయీ గుహాంబా గుహ్యరూపిణీ, ౧౩౮
సర్వోపాధినిర్ముక్తా సదాశివపతివ్రతా,

సంప్రదాయేశ్వరీ సాధ్వీ గురుమండలరూపిణీ. ౧౩౮
కులోత్తీర్ణా భగారాధ్యా మాయా మధుమతీ మహీ,
గణాంబా గుహ్యకారాధ్యా కోమలాంగీ గురుప్రియా. ౧౩౯
స్వతంత్రా సర్వతంత్రేశీ దక్షిణామూర్తిరూపిణీ,
సనకాదిసమారాధ్యా శివజ్ఞానప్రదాయినీ. ౧౪౦
చిత్కళాఽఽనందకలికా ప్రేమరూపా ప్రియంకరీ,
నామపారాయణప్రీతా నందివిద్యానటేశ్వరీ. ౧౪౧
మిథ్యాజగదధిష్ఠానా ముక్తిదా ముక్తిరూపిణీ,
లాస్యప్రియా లయకరీ లజ్జా రంభాదివందితా. ౧౪౨
భవదావసుధావృష్టిః పాపారణ్యదవానలా,
దౌర్భాగ్యతూలవాతూలా జరాధ్వాంతరవిప్రభా. ౧౪౩
భాగ్యాబ్ధిచంద్రికా భక్తచిత్తకేకిఘనాఘనా,
రోగపర్వతదంభోళిర్మృత్యుదారుకుఠారికా. ౧౪౪
మహేశ్వరీ మహాకాళీ మహాగ్రాసా మహాశనా,
అపర్ణా చండికా చండముండాసురనిషూదినీ. ౧౪౫
క్షరాక్షరాత్మికా సర్వలోకేశీ విశ్వధారిణీ,
త్రివర్గదాత్రీ సుభగా త్ర్యంబకా త్రిగుణాత్మికా. ౧౪౬
స్వర్గాపవర్గదా శుద్ధా జపాపుష్పనిభాకృతిః,
ఓజోవతీ ద్యుతిధరా యజ్ఞరూపా ప్రియవ్రతా. ౧౪౭
దురారాధ్యా దురాధర్షా పాటలీకుసుమప్రియా,
మహతీ మేరునిలయా మందారకుసుమప్రియా. ౧౪౮
వీరారాధ్యా విరాడ్రూపా విరజా విశ్వతోముఖీ,
ప్రత్యగ్రూపా పరాకాశా ప్రాణదా ప్రాణరూపిణీ. ౧౪౯
మార్తాండభైరవారాధ్యా మంత్రిణీన్యస్తరాజ్యధూః,
త్రిపురేశీ జయత్సేనా నిస్త్రైగుణ్యా పరాపరా. ౧౫౦

సత్యజ్ఞానానందరూపా సామరస్యపరాయణా,
కపర్దినీ కళామాలా కామధుక్కామరూపిణీ. ౧౫౧
కళానిధిః కావ్యకళా రసజ్ఞా రసశేవధిః,
పుష్టా పురాతనా పూజ్యా పుష్కరా పుష్కరేక్షణా. ౧౫౨
పరంజ్యోతిః పరంధామ పరమాణుః పరాత్పరా,
పాశహస్తా పాశహంత్రీ పరమంత్రవిభేదినీ. ౧౫౩
మూర్తామూర్తా నిత్యతృప్తా మునిమానసహంసికా,
సత్యవ్రతా సత్యరూపా సర్వాంతర్యామినీ సతీ. ౧౫౪
బ్రహ్మణీ బ్రహ్మజననీ బహురూపా బుధార్చితా,
ప్రసవిత్రీ ప్రచండాఽఽజ్ఞా ప్రతిష్ఠా ప్రకటాకృతిః. ౧౫౫
ప్రాణేశ్వరీ ప్రాణదాత్రీ పంచాశత్పీఠరూపిణీ,
విశృంఖలా వివిక్తస్థా వీరమాతా వియత్ప్రసూః. ౧౫౬
ముకుందా ముక్తినిలయా మూలవిగ్రహరూపిణీ,
భావజ్ఞా భవరోగఘ్నీ భవచక్రప్రవర్తినీ. ౧౫౭
ఛందస్సారా శాస్త్రసారా మంత్రసారా తలోదరీ,
ఉదారకీర్తిరుద్దామవైభవా వర్ణరూపిణీ. ౧౫౮
జన్మమృత్యుజరాతప్త జనవిశ్రాంతిదాయినీ,
సర్వోపనిషదుద్ఘుష్టా శాంత్యతీతకళాత్మికా. ౧౫౯
గంభీరా గగనాంతస్థా గర్వితా గానలోలుపా,
కల్పనారహితా కాష్ఠా కాంతాఽకాంతార్ధవిగ్రహా. ౧౬౦
కార్యకారణనిర్ముక్తా కామకేళితరంగితా,
కనత్కనకతాటంకా లీలావిగ్రహధారిణీ. ౧౬౧
అజా క్షయవినిర్ముక్తా ముగ్ధా క్షిప్రప్రసాదినీ,
అంతర్ముఖసమారాధ్యా బహిర్ముఖసుదుర్లభా. ౧౬౨
త్రయీ త్రివర్గనిలయా త్రిస్థా త్రిపురమాలినీ,

నిరామయా నిరాలంబా స్వాత్మారామా సుధాసృతిః. ౧౬౩
సంసారపంకనిర్మగ్నసముద్ధరణపండితా,
యజ్ఞప్రియా యజ్ఞకర్త్రీ యజమానస్వరూపిణీ. ౧౬౪
ధర్మాధారా ధనాధ్యక్షా ధనధాన్యవివర్ధినీ,
విప్రప్రియా విప్రరూపా విశ్వభ్రమణకారిణీ. ౧౬౫
విశ్వగ్రాసా విద్రుమాభా వైష్ణవీ విష్ణురూపిణీ,
అయోనిర్యోనినిలయా కూటస్థా కులరూపిణీ. ౧౬౬
వీరగోష్ఠీప్రియా వీరా నైష్కర్మ్యా నాదరూపిణీ,
విజ్ఞానకలనా కల్యా విదగ్ధా బైందవాసనా. ౧౬౭
తత్త్వాధికా తత్త్వమయీ తత్త్వమర్థస్వరూపిణీ,
సామగానప్రియా సౌమ్యా సదాశివకుటుంబినీ. ౧౬౮
సవ్యాపసవ్యమార్గస్థా సర్వాపద్వినివారిణీ,
స్వస్థా స్వభావమధురా ధీరా ధీరసమర్చితా. ౧౬౯
చైతన్యార్ఘ్యసమారాధ్యా చైతన్యకుసుమప్రియా,
సదోదితా సదాతుష్టా తరుణాదిత్యపాటలా. ౧౭౦
దక్షిణా దక్షిణారాధ్యా దరస్మేరముఖాంబుజా,
కౌలినీకేవలానర్ఘ్యకైవల్యపదదాయినీ. ౧౭౧
స్తోత్రప్రియా స్తుతిమతీ శ్రుతిసంస్తుతవైభవా,
మనస్వినీ మానవతీ మహేశీ మంగళాకృతిః. ౧౭౨
విశ్వమాతా జగద్ధాత్రీ విశాలాక్షీ విరాగిణీ,
ప్రగల్భా పరమోదారా పరామోదా మనోమయీ. ౧౭౩
వ్యోమకేశీ విమానస్థా వజ్రిణీ వామకేశ్వరీ,
పంచయజ్ఞప్రియా పంచప్రేతమంచాధిశాయినీ. ౧౭౪
పంచమీ పంచభూతేశీ పంచసంఖ్యోపచారిణీ,
శాశ్వతీ శాశ్వతైశ్వర్యా శర్మదా శంభుమోహినీ. ౧౭౫

ధరా ధరసుతా ధన్యా ధర్మిణీ ధర్మవర్ధినీ,
లోకాతీతా గుణాతీతా సర్వాతీతా శమాత్మికా. ౧౭౬
బంధూకకుసుమప్రఖ్యా బాలా లీలావినోదినీ,
సుమంగలీ సుఖకరీ సువేషాఢ్యా సువాసినీ. ౧౭౭
సువాసిన్యర్చనప్రీతా శోభనా శుద్ధమానసా,
బిందుతర్పణసంతుష్టా పూర్వజా త్రిపురాంబికా. ౧౭౮
దశముద్రాసమారాధ్యా త్రిపురాశ్రీవశంకరీ,
జ్ఞానముద్రా జ్ఞానగమ్యా జ్ఞానజ్ఞేయస్వరూపిణీ. ౧౭౯
యోనిముద్రా త్రిఖండేశీ త్రిగుణాంబా త్రికోణగా,
అనఘాద్భుతచారిత్రా వాంఛితార్థప్రదాయినీ. ౧౮౦
అభ్యాసాతిశయజ్ఞాతా షడధ్వాతీతరూపిణీ,
అవ్యాజకరుణామూర్తిరజ్ఞానధ్వాంతదీపికా. ౧౮౧
ఆబాలగోపవిదితా సర్వానుల్లంఘ్యశాసనా,
శ్రీచక్రరాజనిలయా శ్రీమత్త్రిపురసుందరీ ౧౮౨
శ్రీశివా శివశక్త్యైక్యరూపిణీ లలితాంబికా,
ఏవం శ్రీలలితాదేవ్యా నామ్నాం సాహస్రకం జగుః. ౧౮౩

ఇతి శ్రీబ్రహ్మాండపురాణే, ఉత్తరఖండే, శ్రీహయగ్రీవాగస్త్యసంవాదే
శ్రీ లలితారహస్యనామసాహస్రస్తోత్రకథనం నామ
ద్వితీయోఽధ్యాయః.

శ్రీ రస్తు.

శ్రీ లలితాసహస్రనామావళి

ప్రథమశతకము.

ఉపోద్ఘాతము.

శ్రీరాజరాజేశ్వరీపరాభట్టారికాదేవి భక్తబృందమును తరింపఁ జేయవలయునను ఇచ్ఛ ప్రాదుర్భవించినవెంటనే వశిన్యాదివాగ్దేవతలఁ జూచి మాయొక్కనామములచే నొప్పుచున్న రహస్యనామసహస్రమును మాప్రీతికొఱకు రచింపవలసినదని ఆజ్ఞాపించెను. అంతట వశిన్యాదివాగ్దేవతలు శ్రీలలితాసహస్రనామముల నొనర్చి యొకసమయమున దేవీసన్నిధానమందుఁ బ్రహ్మాది దేవతలందఱున్న సమయమునందు జేతులు జోడించినవారై యీరీతిని స్తోత్రముచేసిరి.

౧. శ్రీమాత్రే నమః.

తాత్పర్యము. ౧. సర్వసులక్షణములు గల్గి ప్రకాశించుచున్న ఆదిలక్ష్మీస్వరూపురాలు గనుక 'శ్రీమాతా' అని పేరుగల్గె.

౨. సకలసంపదలను బ్రహ్మపదప్రాప్తిని భక్తులకుఁ గలుగఁజేయునది గనుక 'శ్రీమాతా' అని.

3. శ్రీశబ్దము వాక్పరముగావున వాక్కులను కలుగఁజేయుటకు వీరితో సమానులు ఏదేవతలు లేరుగాన 'శ్రీమాతా' అని.

౪. శ్రీబీజము వైఖరీరూపమందు గలదైనందున దానికిఁ దల్లిగనుక పరాశక్తిస్వరూపురాలని భావము. శబ్దబ్రహ్మము నాదాత్మకముగాను వర్ణాత్మకముగాను రెండు ఆకారములు గలదియగుచున్నది. నాదము సప్తస్వరములు అకారాది క్షాంతవర్ణములుగలది అందుకు సర్వకారణము బిందువుపరావస్థ, దానివికసనము పశ్యంతి, అష్టవర్గులు మధ్యమ, ఏఁబదివర్ణములు వైఖరి, దీనికి ఆదికారణము పరావస్థగాన 'శ్రీమాతా' అని.

౫. శ్రీబీజమందున్న శవర్ణశేషతురీయస్వరనులు సత్వరజస్తమోగుణవాచకములు వీనిమేళనము గుణత్రయసంవలితమైన అవ్యక్త మనఁబడును. శబలబ్రహ్మస్వరూపురాలుగనుక శ్రీబీజము అవ్యక్తస్వరూపమనియు, అవ్యక్తమునకు జన్మస్థానమగు బిందుపరాశక్తియే 'శ్రీమాతా' అనిపించుకొనును.

౬. మాతా అనుపదముచేత మాతృపదమున్నచోట మానమేయములు గలవనే నియమమునుసరించి మాతృమానమేయములనే త్రిపుటి చెప్పఁబడుచున్నది. ఈత్రిపుటి అధిదేవతగా త్రిపుట్యాకారమైన త్రికోణచక్రాధిదేవతగాన అవ్యక్తస్వరూపిణియు సకలవర్ణవయోవిశిష్టయు నగు బాలాత్రిపురసుందరీదేవి అని మాతృశబ్దముచేత లెలియగున్నది. ఈబాలాదేవికి జననియగు బిందుమండలమందున్న కామేశ్వరీదేవి శ్రీశబ్దవాచ్యురాలగాన "శ్రీమాతా"యని, కామేశ్వరీదేవిని స్తుతించినారు.

౭. పూజనీయులయిన మాతాపితృగురువులు మొదలగువారిపేరులు "శ్రీగురు, శ్రీకర, శ్రీరామ"యని పలుకుట లోకప్రసిద్ధము. కావున "శ్రీమాత"యని వ్యవహరింపఁబడినది.

౮. ఓయీ! శ్రీభట్టారికాదేవికి సార్థకములయిన, అనేకనామములుండఁగా, 'అమ్మా' అని ఏహేతువుచే నందురనిన వినుము. లోకమందు సమస్తజనులును ఆపత్కాలమందు 'అమ్మా' అని తల్లిని తలఁచుట ప్రసిద్ధముగా నున్నది. తనను కనిన తల్లియు, గురుపత్నియు, తన అన్నగారిభార్యయు మున్నగువారు తల్లులనేవాడుకఁగలదు. వీరికిఁ బ్రసవాదిదుఃఖరూపమయిన దుఃఖములను భోగించుట సామర్థ్యములేదు. అందువలన నిర్వ్యాజమయినదియు, సకలజగత్తులకుఁ దల్లియునయిన శ్రీదేవియే దాటుటకు శక్యము గాని దుఃఖములను భోగించుటసామర్థ్యము కలది గాన ముందుగా 'శ్రీమాతా' అని స్తోత్రం చేసినారు. శ్రు. తై త్తిరీయే:— "యస్తా దూఁ బ్భాతాని జాయన్తే." ఇంకను నీశ్రీబీజమందుఁగరహస్యార్థము లున్నవి. అవి ముందు వివరింపఁబడుచున్నవి. (త్ర్యక్షరము.)

౯. శ్రీమహారాజ్ఞైనమః.

తా. ౧. షోడశకలాపరిపూర్ణము సకలప్రపంచపాలనసామర్థ్యము కలిగిన సామ్రాజ్యలక్ష్మీస్వరూపురాలు గనుక 'శ్రీమహారాజ్ఞీ' అని నామముగలదని తాత్పర్యము. శ్రు. తై త్తిరీయే:—"యస్తా దూఁ బ్భాతాని జాయన్తే, యేన జాతాని జీవన్తి." ఏ బ్రహ్మశక్తివలన సకలభూతములు పుట్టుచున్నవో అది 'శ్రీమాత' అనియం సకలప్రపంచపాలనసామర్థ్యముకలది "శ్రీమహారాజ్ఞీ" అనియు శ్రుత్యర్థము. (పంచాక్షరము.)

3. శ్రీమత్సింహాసనేశ్వర్యై నమః.

తా. ఇ. సామ్రాజ్యాధిపతు లగు రాజులకుఁ దగినట్లు ప్రకాశించుచున్న సింహాసనము కలది.

ఎ. సర్వదా సింహమే వాహనముగాఁ గలది.

3. సింహశబ్దము వర్ణవ్యత్యయమయినపుడు వ్యాకరణమతముచేతను హింసాశబ్దమయినందునఁ బ్రపంచలయకాలమందుఁ గాలాగ్నిరూపము గల కాళీస్వరూపురాలయి సర్వజగత్సంహారమందు సమర్థ గలది. (అష్టాక్షరము.)

ఆవ. ఈరీతిని మూఁడునామములచేతను బ్రహ్మస్వరూపిణి యగు పరాశక్తి సృష్టిస్థితిలయములకుఁ గర్త్రిగానున్నదని చెప్పఁబడినది. శ్రీవ్యాసులవారిచే జేయఁబడిన బ్రహ్మాండాదిపురాణములలోనున్న పరాశక్తి లలితాస్వరూపముగా నవతరించుట మొదలగు కథాక్రమమును ఆశ్రయించియే తిరోధానానుగ్రహములు, బంధమోక్షస్వరూపాదిసకలమును జూపింప నారంభించుచున్నారు:—

4. చిదగ్నికుండసంభూతాయై నమః.

తా. ఇ. 'చిత్' అనగా పరబ్రహ్మస్వరూపము, ఆప్రకాశరూపము, బ్రహ్మతేజస్సని చెప్పఁబడుచున్నది. అదియే అగ్నికుండము, దానియందుఁ బుట్టినది. శ్రు. "ఏకమేవాద్వితీయం బ్రహ్మ, న ద్వితీయోఽస్తి." సృష్ట్యాదిని అఖండాకారమైన బ్రహ్మతేజస్సుమాత్రమున్నదనియు, రెండవపదార్థము లేదనియు శ్రుత్యర్థము. శ్రు. "సోఽకామయత బహుస్యాం ప్రజాయేయేతి." సృష్ట్యావిర్భావకాలమందు సముద్రమం దలలవలె చిద్రూపమైన బ్రహ్మతేజస్సు ఇచ్ఛాశక్తిరూపముగా ప్రత్యక్షమైనదని ఈశ్రుత్యర్థము.

ఎ. అగ్నికుండమనే చిత్=బ్రహ్మతేజస్సు దానియందుఁ బుట్టినది అని తెలియుచున్నది. (అష్టాక్షరము.)

గ్రంథాదియందు శ్రీదేవి జననమరణప్రవాహమందుఁబడి ప్రకృతివశులై తమతమ నిజరూపములను మరచి ఆధ్యాత్మికాదితాపత్రయదుఃఖములను అనుభవించుచున్న జనులను చూచి దయాపరాలై యాలోచించి అట్టిజనులను సులభమయిన ఉపాయముచేత మరల వారి నిజస్వరూపపరిజ్ఞానము కలవారినిగాఁ జేయవలయుననను సంకల్పముకలదియై లలితాంబికయను మహానామముచివర కలసిన రహస్యార్థముగల సహస్రనామస్తోత్రమునుఁ జిరపుమని వశిన్యాదివాగ్దేవతలకు ఆజ్ఞాపింపఁగా వారిస్తోత్రమును

ఇం. ఇందుఁగలనామములు గర్భీకృతముగానున్న ప్రకాశవిమర్శశక్తులను జ్ఞానాజ్ఞానకలప్రపంచమునఁగల చిద్బిందురూపములును ఆనామార్థవిచారణగాను విమృశ్యగాను వికసనముగానున్నది యీవ్యాఖ్యానము. అందువలన పరిమళమనే ఫలమును లభింపఁజేయును. అదియే బోధయనితాత్పర్యము. అట్టి ఫలప్రాప్తికొఱకు ఆంధ్రభాషలో నీ తాత్పర్యము వ్రాయఁబడుచున్నది.

ఆవ. నిత్యసత్యస్వరూప యగుదేవికి అవతరించుట అసంభవమను శంకకు సమాధానము చెప్పఁబడుచున్నది:—

5. దేవకార్యసముద్యతాయై నమః.

తా. బ్రహ్మేంద్రాదిదేవతల కార్యము లనగా భండాసురవధ, మహిషాసురవధ మొదలగునవి. అందునిమిత్తమై ఆవిర్భవించినది. నిత్యస్వరూపురాలుగా నున్న దేవికి అగ్నికుండమందు పుట్టుకను చెప్పుట అసందర్భ మనుశంకను పోగొట్టుటకుగాను దేవకార్యార్థము ఆవిర్భవించినదని చెప్పఁబడెను. బ్రహ్మాండమార్కండేయాదిపురాణముల యందును, బ్రహ్మ ఇంద్రుఁడు మొదలగుదేవతలు భండాసురమహిషాసురాదిరాక్షసులచేత బాధలపాలై లోకమాతయగు పరదేవతను ప్రార్థింపఁగా వారికెదురుగా దేవకార్యము కొఱకు లలితారూపమును ధరించి శ్రీచక్రమందున్న బిందుమండలమం దుండి తమ తమయందు కలిగిన కిరణసమూహ మనే అణిమాద్యావరణదేవతలతోఁ గూడ శ్రీఘ్రముగా నావిర్భవించి ప్రత్యక్షమైనది. ఇందుకు, శ్రుతిస్మృతిపురాణేతిహాసము లనేకప్రమాణవచనములు గలవు. గ్రంథవిస్తరభయముచేత ఇచట చూపింపలేదు. ఇంచి వ్రాయఁబడిన కామకళావిలాససూత్రవ్యాఖ్యానమందును మాతృకావిలాసవ్యాఖ్యానావసరమందును, ప్రమాణములు, రహస్యార్థములు, అనేకములుగా వెల్లడింపఁబడినది. (అష్టాక్షరము.)

ఆవ. ఈరీతిని చిద్రూపమయిన ప్రకాశాంశను జెప్పి, విమర్శాంశను వర్ణించుచున్నారు.—

6. ఉదయద్భానుసహస్రాభాయై నమః.

తా. ఇ. తనయందు వేయికిరణములుకలవాఁడు సూర్యుఁడు. అనేకసూర్యులు ప్రళయమందు ఉదయించినపుడు కలిగిన రక్తకాంతితో సమానమైన రక్తకాంతికలది.

౬. లలితాదేవి వేయిమందిసూర్యులతో సమానమైన ఎఱ్ఱనికాంతి కలదనియు, శ్రీదేవియందు ఎరుపురంగు సుప్రసిద్ధమనియు వాడుక కలదు. దేవతాకారము ప్రకాశమనియు, అట్టి ఆకారమందుఁగల లౌహిత్యము విమర్శాంశమనియు ఉభయమేళనము పరాశక్తి అనియు రహస్యార్థము. (అష్టాక్షరము.)

ఆప. ఇట్టిప్రకాశవిమర్శల సామరస్యస్వరూపము గల శ్రీదేవికి స్థూలమనియు, సూక్ష్మమనియు, పరమనియు మూఁడురూపములు గలవు. వానియందు కరచరణాదులు కలది స్థూలరూపము. మంత్రమయమయినది సూక్ష్మరూపము. వాసనామయమయినది పరరూపము. వానిలో స్థూలరూపమును ఇచట వివరించుచున్నాఁడ.—

౭. చతుర్బాహుసమన్వితాయై నమః.

తా. నాలుగుకరములు గలదిగాఁ బరదేవత ప్రత్యక్షమైనది. మీఁదుగా రెండు హస్తములును క్రిందుగా రెండుహస్తములును కలది. (అష్టాక్షరము.)

౮. రాగస్వరూపపాశాఢ్యాయై నమః.

తా. దేనియందు సత్యగుణత్రయము కలిగినదో అట్టిబ్రహ్మతేజస్సు, భక్తసంరక్షణార్థము కరచరణాదులు గలరూపము ధరించి, లలితాకారముగాఁ బ్రత్యక్షమైనది. అట్టి ఆకారమందు ఆయుధములతోఁగూడిన నాలుగుభుజములు కలదిగా, ధ్యానింపఁదగినది. ఎడమవైపు మీఁదిహస్తమందు పాశముకలది. దేవతయొక్క ఆసక్తియే పాశాకారమును బొందినది. (అష్టాక్షరము.)

౯. క్రోధాకారాంకుశోజ్జ్వలాయై నమః.

తా. కుడివైపున ఉన్న మీఁదిహస్తమందు అంకుశము గలది. అమ్మవారికోపమే అంకుశాకారమును బొందినది. అంకుశముచేతఁ బ్రకాశించుచున్న హస్తముకలది. (అష్టాక్షరము.)

౧౦. మనోరూపేక్షుకోదండాయై నమః.

తా. శ్రీదేవియొక్క క్రిందివామహస్తమందు, ఎఱ్ఱచెఱకు అను ధనుస్సుకలది. సంకల్పవికల్పములకే మనస్సని సంజ్ఞ కలదు. పరదేవతకు మనస్సే చెఱుకువిల్లుగా నున్నది. (అష్టాక్షరము.)

౧౧. పంచతన్మాత్రసాయకాయై నమః.

తా. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు పృథివి మొదలగు పంచభూతముల అంశములు. వానివానిగుణములు ధర్మములు. ఆతన్మాత్రలు అయిదును పాశాకారములను బొంది, శ్రీదేవి కుడిభాగమందున్న క్రిందిబాహువును అలంకరింపఁజేయుచున్నవి. (అష్టాక్షరము.)

౧౨. నిజారుణప్రభాపూరమజ్జద్బ్రహ్మాండమండలాయై నమః.

తా. శ్రీదేవియొక్క ఎఱ్ఱనికాంతిసముదాయమందు లీనమైన బ్రహ్మాండమండలములుకలది. సూర్యచంద్రులకాంతివలె శ్రీదేవి శరీరమునుండి ఎఱ్ఱని కిరణసమూహము బయలుదేరఁగా ఆకాంతిలో అనేకబ్రహ్మాండములు మేళనమై అన్నియు ఎఱ్ఱనికాంతి గలవైనవనియు, ఈరూపమును ధ్యానించువారికి సర్వజనవశ్యము సర్వజగద్వశ్యమగునని భావము. (షోడశాక్షరము.)

౧౩. చంపకాశోకపున్నాగసౌగంధికలసత్కచాయై నమః.

తా. ఈ ప్రకరణమందు అగ్నికుండమందు శ్రీదేవి ప్రాదుర్భావము శిరస్సు మొదలుకొని క్రమముగా ప్రత్యక్షమైనందున సృష్టిక్రమము ననుసరించి శిరస్సునుండి పాద పద్మాంతమువఱకు వర్ణింప నారంభించినారు. చంపకము, అశోకము, పున్నాగము మొదలగు వృక్షముల పుష్పములే ప్రధానములుగా నున్నందున ఆపుష్పముల సుగంధము బాగ ప్రకాశించుచున్న కొప్పుకలది. ఈపుష్పపరిమళమువంటి పరిమళము అమ్మవారి కొప్పునందు స్వతస్సిద్ధముగా నున్నది. (షోడశాక్షరము.)

౧౪. కురువిందమణిశ్రేణీ కనత్కోటీరమండితాయై నమః.

తా. ఎఱ్ఱనికాంతియు, కామానురాగాద్యనేకసుగుణములు గల కురువింద శిలల గర్భము లందు పుట్టిన పద్మరాగమణిగణఖచితమయి వెలుఁగుచున్న కిరీటముచేతఁ బ్రకాశించుచున్నది. (షోడశాక్షరము.)

౧౫. అష్టమీచంద్రవిభ్రాజదళికస్థలశోభితాయై నమః.

తా. శ్రీదేవి అర్ధచంద్రాకారమై ప్రకాశించుచున్న ఫాలప్రదేశము కలది. (షోడశాక్షరము.)

౧౬. ముఖచంద్రకళంకాభమృగనాభివిశేషకాయై నమః.

తా. ముఖమనే చంద్రబింబమందున్న కలంకమువంటి కస్తూరితిలకముగలది. (షోడశాక్షరము.)

౧౭. వదనస్మరమాంగళ్యగృహతోరణచిల్లికాయై నమః.

తా. అమ్మవారిముఖమనే మన్మథునిమాంగళ్యగృహమయొక్క మొదటిద్వారము. భ్రూలత, కనుబొమలు తోరణముగా నున్నవి. (షోడశాక్షరము.)

౧౮. వక్త్రలక్ష్మీపరీవాహచలన్మీనాభలోచనాయై నమః.

తా. ముఖకాంతి యనుప్రవాహమునందు సంచలించుచున్న మత్స్యములవంటి నేత్రములు గలది. (షోడశాక్షరము.)

౧౯. నవచంపకపుష్పాభనాసాదండవిరాజితాయై నమః.

తా. నూతనమైన; లేక అప్పుడే వికసించిన; లేక సగమువికసించిన సంపెంగ మొగ్గతో సమానమైన నాసికాదండముచేత ప్రకాశించుచున్నది. సంపెంగ మొగ్గవంటి నాసికము కలది. (షోడశాక్షరము.)

౨౦. తారాకాంతితిరస్కారినాసాభరణభాసురాయై నమః.

తా. శుక్రాంగారకులనే నక్షత్రములకాంతులను తిరస్కరించుచున్న మాణిక్య మౌక్తికములచేత కూర్చబడిన నాసాభరణము (అనగా బులాకు) కలది. (షోడశాక్షరము.)

౨౧. కదంబమంజరీక్లృప్తకర్ణపూరమనోహరాయై నమః.

తా. కర్ణోపరిభాగమందుగల చిన్న కదంబపూగుత్తిచేత ప్రకాశించుచున్నది. (షోడశాక్షరము.)

౨౨. తాటంకయుగళీభూతతపనోడుపమండలాయై నమః.

తా. సూర్యచంద్రమండలములనే తాటంకద్వయము (అనగా చెవులయందు ధరించుకమ్మలు) అను ఆభరణవిశేషము గాగలది. బ్రహ్మాండాకారమైన పరాశక్తియొక్క

మండలమందని కమ్మలు అను ఆభరణములు చంద్రసూర్యమండలములుగా నున్నవని భావము. భట్టిసంపద మఱి ఏదేవతలకు లేదు. (షోడశాక్షరము.)

౨౩. పద్మరాగశిలాదర్శపరిభావికపోలభువే నమః.

తా. శాంభవేశ్వరీదేవి గండస్థలములు(అనగా చెక్కిళ్లు)అతినిర్మలముగానున్నపు డు, ఎఱ్ఱనికాంతిగలవిగాను ఉన్నందున, దగ్గరను, ఎదుటగాను ఉన్న తనభర్తయైన కామేశ్వరుని స్వరూపము, ఆచెక్కిళ్లయందు ప్రతిఫలించుచున్నది గాన, అద్దమందు పద్మరాగమువలె బ్రతిబింబ మనుపడదనియు, పద్మరాగఫలకములకు ఇంత నునుపు ఎఱ్ఱని కాంతి లేదనియు, కనుక ఆరెంటిని అమ్మవారి చెక్కిళ్లు ఆక్షేపించుచున్నవనియు, ఆచెక్కిళ్లు అద్దమునకన్న నునుపును పద్మరాగమునకన్న ఎఱ్ఱనికాంతియు గలవని భావము. (షోడశాక్షరము.)

౨౪. నవవిద్రుమబింబశ్రీన్యక్కారిరదనచ్ఛదాయై నమః.

తా. శ్రీదేవి ఓష్ఠద్వయము (రెండుపెదవులును) ఉన్నతనుగాను, అధికమైన ఎఱ్ఱదనమును కలిగాను ఉన్నందున నూతనముగాఁ బుట్టిన పగడపుదీఁగెయొక్క శోభను మిక్కిలిగర్వమును బాగుగాపండిన దొండపండువంటి ఎఱ్ఱదనమును పగడపుదీఁగెవంటి నునుపును ఉన్నతమును గలది. (షోడశాక్షరము.)

౨౫. శుద్ధవిద్యాంకురాకార ద్విజపంక్తిద్వయోజ్జ్వలాయై నమః.

తా. ౧. శ్రీవిద్యాపూర్ణదీక్షయందు, ప్రధానవిద్య షోడశాక్షరీవిద్య శుద్ధవిద్య అనుమూడుబీజములుకలదని ప్రసిద్ధిగానున్నది. షోడశాక్షరీవిద్యకును శుద్ధవిద్య అనేపదము గ్రహింపుచున్నది. అందుఁగల పది నఖబీజములు అంకురములు శ్రీదేవిదంతపఙ్క్తియందు సామ్యక్రికలక్షణప్రకారము, పదియాఱుచొప్పున ఉన్నందున శ్రీవిద్యావర్ణములే ఆగృహవారిదంతపఙ్క్తిగా ఉన్నవని చెప్పినారు. ప్రతిబీజమందును, శివశక్తిభాగములు రెండు రెండుదళములుగా ఉన్నందున దంతపఙ్క్తులు రెండుగాఅయినవికలిసి ముప్పదిరెండు అగుచున్నవి. శ్రీరాజరాజేశ్వరీ మంత్రవర్ణములు, ఆమెయొక్క దంతపఙ్క్తులుగా ఉన్నవి.

౨. ద్విజశబ్దము దంతములందును, బ్రాహ్మణులందును వర్తించుచున్నందున వేదాదివిద్యలను,బ్రాహ్మణులను పొందినవనియు వారినుండి ఇతరులకు ఉపదేశపరంపరగా వచ్చినందున, బ్రాహ్మణుల్ విద్యాగురుస్వరూపులనియు, వారును బ్రహ్మస్వరూపిణి

యను పరదేవత ముఖమునుండియే జన్మకలవారు గాన అంబాముఖమందున్న దంతపఙ్క్తి ద్వయము బ్రాహ్మణాకారమనియు ద్విజశబ్దమువలన శ్లేషార్థము.

3. లేక, 'శుద్ధవిద్యాంచ బాలాంచ ద్వాదశార్థామతంగినీ.' ఇత్యాది అనుత్తరా పర్యంతములగు ముప్పదిరెండుదీక్షలు తంత్రశాస్త్రములందు సుప్రసిద్ధములయియున్నవి. అట్టి 32 దీక్షలచేత సంస్కరింపఁబడినవారిచేతనే పొందఁదగినది యని భావము.

[illegible] సమయాచారము, దక్షిణాచారము, కౌళాచారము, వామాచారము అని శ్రీవిద్యోపాసనలో నాలుగు మార్గములున్నవి. అంతర్యాగ బహిర్యాగములు రెండును వీనికి భేదములుగా నున్నవి. సమయదక్షిణములురెండును వేదసమ్మతములు. బ్రాహ్మణార్హములు; తక్కినరెండును శూద్రులకును బైరాసులకుఁ దైర్వర్ణికులకుఁ దంత్రములయందుఁ జెప్పఁబడినవి. వేదబాహ్యములు. ఈకౌలవామాచారములు ముందు కౌళపదనామవ్యాఖ్యానమందు వివరింపఁబడును గాన ఇచట విస్తరింపలేదు. (పోడశాక్షరము.)

28. కర్పూరవీటికామోద సమాకర్ష ద్దిగంతరాయై నమః.

తా. 1. శ్రీదేవియొక్క ముఖమందు కర్పూరాదిసుగంధద్రవ్యసంయుతమగు కర్పూరవీటిక గలదు.

శ్లో. ఏలా లవంగ కర్పూర కస్తూరీ కేసరాదిభిః,
జాతీఫలదలైఃపూగైః లాంగల్యాపణనాగరైః,
చూర్ణైః ఖదిరసారైశ్చ యుక్తా కర్పూరవీటికా.

అను ప్రమాణవచనము ననుసరించి ఏలకులు, లవంగములు, పచ్చకర్పూరము, కస్తూరి, కుంకుమపువ్వు, జాజికాయ, జాపత్రి, చలవమిరియాలు, సొంఠి, కాచు, పోకలు మున్నగు ద్రవ్యములను చూర్ణముచేసి యట్టిచూర్ణముతోడ తాంబూలము సేవించిన కర్పూరవీటిక యనంబడును. అట్టి కర్పూరవీటికను శ్రీదేవి సేవించియుండుటచేత తద్వీటికాపరిమళము పదిదిక్కులందు వ్యాపించి యున్నదని భావము.

2. పరదేవతా ముఖకమలమునుండి బయలుదేరిన తాంబూలకబళనమును గాని పరిమళమును గాని ముందుగా గ్రహించుటయందు దశదిగ్దేవతలుఆ సక్తిగలిగియున్నారు. (ఆమ్మవారి తాంబూలకబళనమును ఆపరిమళమును కోరి దిగ్దేవత లాశ్రయించి యున్నారని భావము.) (పోడశాక్షరము.)

29. నిజసల్లాపమాధుర్యవినిర్భర్త్సితకచ్ఛపై నమః.

తా. శ్రీదేవియొక్క వాక్యములందున్న మాధుర్యముచేత వీణానాదమందున్న మాధుర్యము తిరస్కరింపఁబడుచున్నది. వీణానాదమాధుర్యమందు శుకశారికాదినాదము పలికే స్వరము మాత్రము కొంచెము సోలికకలిగినందున అంబావాక్యములందు వర్ణవిభాగము స్పష్టతరముగా నున్నందున మాధుర్యము అధికముగా నున్నదనియు, దేవీవాక్కులు వీణానాదమును తిరస్కరించుచున్నవనియు భావము. (షోడశాక్షరము.)

30. మన్దస్మిత ప్రభాపూరమజ్జత్కామేశమానసాయై నమః.

తా. 1. శ్రీదేవియొక్కముఖము సర్వదా చిఱునవ్వుతోఁ గూడియున్నందున ఆచిందనాసమయొక్క కాంతిప్రవాహమునందు శ్రీదేవిభర్త అయిన కామేశ్వరుని మనస్సు,మునుఁగుచు తేలుచు అస్వాధీనముగా నున్నది. (షోడశాక్షరము.)

2. శ్రీదేవినామము మోహినీదేవతాస్వరూపము గావున స్వయముగా; శ్రుతి 'ఆనందో బ్రహ్మేతివ్యజానాత్.' అనుశ్రుతిబలన ఈపరాశక్తి ఆనందస్వరూపము గలది గనుగ లాంటులవలెను భర్తను బూర్ణముగా స్వరూపవిస్మృతునిగాఁ జేయలేదని భావము. 'కామేశ' అనే పదమందున్న కామశబ్దము మన్మథవాచకముగాని త్రిమూర్తులలో నున్న రుద్రపరముగాని కాదనియు కామకలారూప పరశివవాచకమనియు గ్రహింపవలెను. కామకలాభేదములు ముందు వివరింపఁబడును. (షోడశాక్షరము.)

31. అనాకలితసాదృశ్యచుబుకశ్రీవిరాజితాయై నమః.

తా. శ్రీదేవి చుబుకమునకు, సమానవస్తువులే దొరకనందున అద్దమునందు గల బింబలక్ష్యము కొంచెము సామ్యముగాఁ జెప్పఁదగినదిగా నున్నది. ఆట్టిశోభచేఁ బ్రకాశించుచున్న చుబుకము కలది. (షోడశాక్షరము.)

32. కామేశబద్ధమాంగళ్య సూత్రశోభితకన్ధరాయై నమః.

తా. (కామేశ్వరుని) అనఁగా పరమశివునిచేఁ గట్టఁబడిన మంగళసూత్రముచేఁ బ్రకాశించుచున్న కంఠము కలది. (ఈమాంగల్యసూత్రము కామోజ్జీవనహేతుభూతమగు సౌభాగ్యాభరణము,)సకలాభరణములకును ఇది ప్రథమాభరణముగా నున్నది. (పోడశాక్షరము.)

33. కనకాంగదకేయూర కమనీయభుజాన్వితాయై నమః.

తా. సువర్ణముచేత నిర్మింపబడిన నాలుగుభుజకీర్తులచే మనోహరమైన భుజములు గలది.

ఈ లేక సువర్ణనిర్మితములగు అంగదము, కేయూరము అను భూషణములచేత అలంకరింపబడిన బాహువులు గలది యనియు చెప్పవచ్చును. (షోడశాక్షరము.)

31. రత్నగ్రైవేయచింతాకలోలముక్తాఫలాన్వితాయై నమః.

తా. శ్రీదేవి కంఠాభరణములు వర్ణింపబడుచున్నవి. నవరత్నములచే గూర్పబడిన కంఠమాలయం, సువర్ణమయమైన చింతాకము, (మెఱుపుదీగె; ఇది ఆంధ్రదేశమందు స్త్రీలచేత ధరింపబడుచున్న ప్రాచీనాభరణము.) ముత్యాలహారమనే మూడు కంఠాభరణములు కలవి. (షోడశాక్షరము.)

32. కామేశ్వరప్రేమరత్నమణిప్రతిపణస్తనాయై నమః.

తా. జగన్నాథ తనభర్తయైన కామేశ్వరునిప్రేమ అనే రత్నమును కొనుటకు జగజ్జీవనభూతములైన, తన స్తనద్వయమునే ప్రతిపణముగా (అనగా మూల్యముగా) నిచ్చినది. ఒక ప్రేమరత్నమునకు రెండురత్నములను మూల్యముగా నిచ్చినందున మూల్యము ద్విగుణమైనది. అట్టి వస్తువునందు నెన్నడును వరాకు (అనగా ఉపేక్ష యు) ఉండదనియు శ్రీకామేశ్వరునియందు లలితాదేవి బద్ధానురాగయై యుండు నని శ్రీదేవియొక్క పాతివ్రత్యాతిశయము సూచితమగుచున్నదని భావము.

(షోడశాక్షరము.)

33. నాభ్యాలవాలరోమాళీలతాఫలకుచద్వయ్యై నమః.

తా. శ్రీమాతయొక్క తుమ్మెదలవంటి రోమరాజి (అనగా నూగారు) అనే లతకుదన్నాభిప్రదేశము ఆలవాలము పాదుగా నున్నది. అట్టి రోమరాజి అనేలతకు గుచద్వయము ఫలముగా ఉన్నది. సాముద్రికశాస్త్రప్రకారము స్థలక్షణములు గలది. (షోడశాక్షరము.)

34. లక్ష్యరోమలతాధారతాసమున్నేయమధ్యమాయై నమః.

తా. శ్రీదేవికి మధ్యప్రదేశము పూర్వకాయ, (అనగా ఉత్తరకాయములకు సంధిస్థలము,) కలదా? లేదా? అని సందేహము కలుగకుండ, ఉన్నదని నిశ్చయించుటకు

వల్లడిగా అగుపడుచున్న నూగారువలన నూగారు మధ్యప్రదేశమందు త్పత్తి గలదిగాన మధ్యప్రదేశము కలదని ఊహించుట కాధారమైనది. సూక్ష్మమధ్యయని భావము. సన్నమైన నడుముకలుగుట స్త్రీలకు శుభలక్షణముగా నున్నది. (షోడశాక్షరము.)

35. స్తనభారదళన్మధ్యపట్టబద్ధవళిత్రయాయై నమః.

తా. శ్రీదేవి మధ్యభాగమందు వళిత్రయమున్నది. ఈవళిత్రయము, నీఁది శరీరమందున్న, స్తనభారముచేత, మధ్యప్రదేశమల్పమైనందున వంగిపోవునేమో అని సువర్ణపట్టముచేత, మధ్యప్రదేశ దార్ఢ్యముకొఱకు మూడుతాళ్ళు కట్టినట్లుగా రూపుచున్నదని భావము. ఇందువలన సూక్ష్మమధ్యవళిత్రయము ఉన్నతకుచములు, పట్టు స్త్రీసాముద్రికశాస్త్రోక్తసులక్షణములన్నియు గలదని అభిప్రాయము. (షోడశాక్షరము.)

36. అరుణారుణకౌసుంభవస్త్రభాస్వత్కటీతటాయై నమః.

తా. శ్రీదేవి అత్యంతము ఎఱ్ఱనైన కుసుంభారంగు చీరచే ప్రకాశించుచున్న కటిప్రదేశము గలది. (కుసుంభారంగు వస్త్రమందు, ప్రీతిగలిగి ధరించిన దని భావము. (షోడశాక్షరము.)

37. రత్నకింకిణికారమ్యరశనాదామభూషితాయై నమః.

తా. శ్రీలలితాదేవి రత్నమయములయిన చిఱుగంటలచే ప్రకాశించుచున్న బంగారు మొలనూలు చేత అలంకృతయై యున్నది. (షోడశాక్షరము.)

38. కామేశజ్ఞాతసౌభాగ్యమార్దవోరుద్వయాన్వితాయై నమః.

తా. కామేశ్వరునిచేత మాత్రమే తెలియఁబడుచున్న సౌభాగ్యమార్దవగుణములు గల ఊరుద్వయము గలది. (షోడశాక్షరము.)

39. మాణిక్యమకుటాకారజానుద్వయవిరాజితాయై నమః.

తా. అఖండమయిన మాణిక్యముచేత నిర్మింపబడిన టోపివలె ప్రకాశించుచున్న జానువులు(అనగా మోకాళ్ళు)చేత ప్రకాశించుచున్నది. (షోడశాక్షరము.)

౪౧. ఇంద్రగోపపరిక్షిప్తస్మరతూణాభజంఘికాయై నమః.

తా. అమ్మవారి జంఘలు వర్షాకాలమందు ఆర్ద్రీపురువులు అను మిక్కిలి యెఱ్ఱని పురుగుల క్రిమిజాలిచే నిర్మింపఁబడిన మన్మథుని అమ్ములపొదివలె నున్నవని భావము. అధికమైన ఎఱ్ఱనిరంగు కలవి. (షోడశాక్షరము.)

౪౨. గూఢగుల్ఫాయై నమః.

తా. శ్రీదేవిగుల్ఫములు పాదపృష్ఠభాగములు. (మిగిలిన) పిక్కలు దట్టముగా మాంసపూరితములుగా నున్నవి. (చతురక్షరము.)

౪౩. కూర్మపృష్ఠజయిష్ణుప్రపదాన్వితాయై నమః.

తా. శ్రీదేవి పాదములు తాఁబేలుపీఁపును జయింప ఇచ్ఛకలవనితోఁచుచున్నది. కూర్మపృష్ఠముకంటె నెత్తుగా నున్న పాదముల ఉపరిభాగము (మిగిలిన) కలది. ఇది సాముద్రికశాస్త్రముప్రకారము శుభకరము. (ద్వాదశాక్షరము.)

౪౪. నఖదీధితిసంచ్ఛన్ననమజ్జనతమోగుణాయై నమః.

తా. జగన్మాత పాదములందుగల చంద్రతుల్యములగు నఖములయొక్క కాంతిచేతను నమస్కరించు భక్తులైన బ్రహ్మవిష్ణుమొదలగు జనులందున్న తమోగుణము నశించుచున్నది. పగలు సూర్యునికాంతిచేతను పూర్ణిమనాటిరాత్రి చంద్రునికాంతిచేతను అంధకారము పూర్తిగా నశించి పోవుచున్నది. అట్టులే, శ్రీదేవినఖచంద్రకాంతిచేత నమస్కరించుభక్తజనుల అజ్ఞానము పూర్తిగానశించుచున్నది. బ్రహ్మాదిదేవతాబృందము భక్తజనులుగనున్నారు. (షోడశాక్షరము.)

౪౫. పదద్వయప్రభాజాలపరాకృతసరోరుహాయై నమః.

తా. ౧. శ్రీదేవియొక్క సౌభాగ్యాదిగుణములుగల చరణయుగలముయొక్క కాంతిసమూహముచేత పద్మములు తిరస్కరింపఁబడినవి. పద్మములకంటె చక్కఁగా శోభించు పాదయుగళములుగలది శ్రీదేవి యని భావము.

౨. శ్రీదేవి పాదద్వంద్వమందు, దక్షిణపాదము ప్రకాశాంశము, శుక్లచరణము; వామము, విమర్శాంశము రక్తచరణము; రెండుకాంతులమేళనము శుక్లశుక్ల

ప్రభామిశ్రకాంతి కమలకాంతిని తిరస్కరించుచున్నది. కమలకాంతియు రక్తశుక్లమేళనముకలది. ఆయినను ఇంతశోభలేదు. (షోడశాక్షరము.)

౪౬. శింజానమణిమంజీరమండితశ్రీపదాంబుజాయై నమః.

తా. మంజీరము లనఁగా 'అందెలు' అనుపాదాభరణవిశేషము. అవి గజ్జలు చేర్పఁబడినయెడల 'గజ్జెలందెలు' అని వ్యవహరింపఁబడును. గజ్జెలకుబదులుగా రత్నములే ఘటనముచూర్పఁబడియున్నవి. ధ్వనిచేయుచున్న మణులుగల అందెలతో అలంకరింపఁబడిన పాదారవిందములు గలదని భావము. (షోడశాక్షరము.)

౪౭. మరాళీమందగమనాయై నమః.

తా. శ్రీదేవి స్త్రీజాతిహంసయొక్క నడకవంటి మందగమనము కలది. హంసల లోనియే మందగమనము కలది. అందులో ఆఁడుహంసలు మిక్కిలి మందమైన నడక కలిగినవి. 'మరాళీ మందగమనా' అని ప్రయోగము. (అష్టాక్షరము.)

౪౮. మహాలావణ్యశేవధయే నమః.

తా. శ్రీదేవి శరీరముయొక్క ఆకారము, విశేషసౌందర్యము కలిగి ఉన్నందును, మృదువుగా నున్నందునను, సౌందర్యనిధివలె నున్నది. శ్రీదేవిశరీరమునుండి సౌందర్యము బయలుదేరి కరచరణాద్యాకారమును పొంది ప్రకాశించుచున్నదని భావము. (అష్టాక్షరము.)

౪౯. సర్వారుణాయై నమః.

తా. శ్రీమాత కుసుంభారంగువస్త్రము, రక్తచందనము, మాణిక్యరచితాభరణములు, మందారపుష్పమాలికలు సహస్రసూర్యకాంతిలగిఁచున్నందువలన, సర్వారుణఅని ప్రసిద్ధిగలిగినది. శ్రీదేవికి ఎఱ్ఱనిరంగునందు అధికప్రీతిగలదని భావము. (చతురక్షరము.)

౫౦. అనవద్యాంగ్యై నమః.

తా. శిరస్సునుంచి పాదనఖములపర్యంతమయిన సకలావయవములు, సులక్షణములుగలది; ఒకటైనను, నింద్యముకాదు. కనుకనే, లలితాంబికయను సార్థకనామ మేర్పడెను. లలితమనఁగా సుందరమని అర్థము. (చతురక్షరము.)

౫౧. సర్వాభరణభూషితాయై నమః.

తా. శ్రీదేవి చూడామణి మొదలుకొని పాదాంగుళీయకపర్యంతము, కల్పసూత్ర మందుచెప్పిన చతుష్షష్ట్యుపచారములందున్న మహాపతకచ్ఛన్న వీరాదిసర్వాభరణముల చేత అలంకరింపఁబడినయున్నందువలన సర్వాభరణభూషిత అని చెప్పఁబడుచున్నది. (స్త్రీల ఆభరణములు ౬౪ అని కాళికాపురాణమునందు పేర్కొనఁబడినవి. కల్పసూత్ర ములందు మఱికొన్ని చెప్పఁబడినవి.) లోకమందున్న స్త్రీలలో వారివారి అధికారానుసా రము, ఆయావస్తువులను ధరించుట శ్రేయస్కరముగా నున్నది. కొన్నివస్తువులు పూజించు టకు మాత్రమేగాని, ధారణాధికారము అందఱికును లేదు. శ్రీదేవికి అన్నివస్తువులను ధరించుటకు సర్వాధికారము గలదు. (అష్టాక్షరము.)

అవ. పైరీతిని శ్రీలలితాదేవి స్థూలరూపమును వర్ణించి ఆలలితాదేవియొక్క ఊనికిస్థానములను వర్ణించుచున్నారు.—

౫౨. శివకామేశ్వరాంకస్థాయై నమః.

తా. పరాశక్తిరూపము లేనిచైతన్య, తేజోమయమైనదర్పణమం దవయవస్ఫూర్తి యు, శ్వేతరక్తనీలాదిరూపభేదమును ప్రత్యక్షముగా నున్నట్లు స్థూలశరీరము గల భండా సుర, మహిషాసురాదులను వధాధికమును కరచరణరూపమును ధరించిగాని చేయుటకు సాధ్యముకాదుగాన ఆరీతిని ప్రత్యక్షమైనది. స్థూలసూక్ష్మపరాభేదములనునవి శ్రీదేవికి యథార్థముగా లేవని భావము. శివ కామ ఈశ్వరశబ్దములు ప్రజ్ఞానస్వరూపబ్రహ్మ పరములు. అట్టి కామేశ్వరుని వామోరువునందు ఊనికిగలది. (అష్టాక్షరము.)

౫౩. శివాయై నమః.

తా. ౧. కామేశ్వరీకామేశ్వరులు సమానధర్మములు గలవారుగనుక వారిరువు రకును భేదములేనందున శ్రీదేవికి శివా అని నామము కలిగినది.

౨. సకలసంపదలను ఇచ్చునట్టిగనుక, శివ అనియును; సర్వసంపదలే స్వరూప ముగా గలదనియును;

౩. ఉత్తమమయిన మోక్షమను బ్రహ్మపదవిని స్వరూపజ్ఞానమును ఇచ్చునది గనుక శివ అనియును;

౪. మంగళప్రదమైన సుగుణములు గలిగి వున్నందున శివ అని వాడుకగలిగినది.

౫. 'శివ' అనఁగా ముక్తిస్వరూపమని త్రిపుటియందు మధ్యమపదము జ్ఞానము, ఱెండవ ప్రజ్ఞానము అట్టి యాకారము కలది. (ద్వ్యక్షరము.)

౫౪. స్వాధీనవల్లభాయై నమః.

తా. తనయందు శక్తిలేనపుడు ఎవరుగాని తమతమ కార్యములయందు సమర్థులు కారనియు, శివశక్తులకు భర్తృభార్యాభావము సహజమనియు తెలియుచున్నది. శ్రీచక్ర మందున్న బిందువు శివరూపము. త్రిభుజాచక్రము శక్తిరూపముగా నున్నందున బిందువు త్రిభుజాచక్రాధీనముగా నున్నందున, ఈనామము సార్థకమైనది. బిందుప్రభయే ఈశ్రీ చక్రాకారముగాఁ బరిణమించినందున, కామేశ్వరీకామేశ్వరులు అన్యోన్యకారణము లైనవారు. కనుక లలితాదేవికి తనభర్తయగు కామేశ్వరుఁడు స్వాధీనుఁడని భావము. (ద్వాదశాక్షరము.)

అవ. శ్రీదేవికి కామేశ్వరుని వామోత్సంగము నివాసస్థానమని ఇదివఱకు చెప్పఁబడినది. ఇఁక ఇతరస్థలముల చెప్ప నారంభించినారు.—

౫౫. సుమేరుశృంగమధ్యస్థాయై నమః.

తా. శ్రీచక్రమం దూర్ధ్వకోణములు నాలుగు శివచక్రములనియు; అధోముఖ కోణములు అయిదు శక్తిచక్రములనియు సంకేతముగలదు. ఆరీతిని మేరుశిఖరమందును మేరుశృంగము లున్నవనియు, వానిమధ్యను ఉన్నతమైన నాలుగవశృంగము నాలు గుపంచదశయోజనములవిస్తీర్ణము గల్గియున్నదనియు, దానియందు భర్తయగుకామేశ్వ రునితోఁగూడ కామేశ్వరీదేవి ఉన్నదనియు భావము. శ్రీచక్రబ్రహ్మాండపిండాండములు ఏకసమానధర్మములు కలవి. (అష్టాక్షరము.)

అవ. శ్రీలలితాదేవి నివసించుపట్టణము నిరూపింపఁబడుచున్నది.—

౫౬. శ్రీమన్నగరనాయికాయై నమః.

తా. ౧. శ్రీమహాలక్ష్మివలెఁ బ్రకాశించునది శ్రీనగరము. అది రెండువిధములుగా ఉన్నది. ఒకటి మేరుపర్వతశిఖరమం దున్నదనియు; రెండవది సకలబ్రహ్మాండములపైని, సుధాసాగరమధ్యనున్న రత్నద్వీపమందు శ్రీదేవి నివాసస్థానమైన శ్రీనగరమున్నదనియు భావము;

౨. నగరశబ్దము శ్రీచక్రపరమని గౌడపాదసూత్రములం దున్నందున శ్రీచక్ర పరముగా చెప్పినందునను ప్రసిద్ధముగానున్నందున శ్రీచక్రమునకు అధ్యక్షురాలు.

3. శ్రీ లలితాసహస్రనామస్తోత్రమందు రహస్యనామములని ఉన్నందున బాహ్యార్థము, రహస్యార్థము అనిరెండర్థము లున్నట్లు స్పష్టమగుచున్నది. అందు శ్రీదేవ్యవతారము, భండాసురయుద్ధము దేవతలు శ్రీదేవినిస్తుతించుట మొదలగు పురాణోక్తమైన కథభాహ్యార్థముగాను; స్వరూపజ్ఞానసాధనము ఆధ్యాత్మికపరముగానున్నది రహస్యార్థముగాను గ్రహింపవలయును. ప్రథమశతకమందు నామములందు తరుచు రహస్యార్థమును అచ్చటచ్చట బాహ్యార్థమును కనబడుచున్నవి. అందువలన శ్రీనగరశబ్దము శ్రీచక్రపరమైనందున బ్రహ్మాండ పిండాండములు, మాతృకా శ్రీచక్రములు సమానధర్మములు కలవైనందున ఈనామలుగును శ్రీనగరప్రభుగానే యున్నవి. ఈనామలిగింటికిని శ్రీదేవి ప్రభువనియు, ఇవి శ్రీదేవికి నివాసస్థానములనియు భావము. (అష్టాక్షరము.)

౫౭. చింతామణిగృహాంతస్థాయై నమః.

తా. ౧ కోరినఫలములను ఇచ్చునదిగనుక చింతామణి యనిపేరు. అట్టిరత్న జాతిశిలలచేత రచింపబడిన ప్రాకారము గలగృహమందు శ్రీదేవి వసించుచున్నందున ఈనామము గలిగినది.

౨. గౌడపాదాచార్యవిరచితసూత్రభాష్యమందు జింతితార్థప్రదములైన మంత్రములకు ఉత్పత్తిస్థానమనియు, అట్టిమంత్రనిర్మాణక్రమము విస్తరింపబడినది. అందు ఫలన శ్రీచక్రము మాతృకాచక్రమని ప్రసిద్ధి గనుక శ్రీచక్ర బ్రహ్మాండపిండాండములు సమానధర్మములు గలవైనందున ఈనాలుగును చింతామణిగృహములుగానే ఉన్నవి. అన్నిటికిని శ్రీదేవి ప్రభువుగా ఉన్నది. (అష్టాక్షరము.)

౫౮. పంచబ్రహ్మాసనస్థితాయై నమః.

తా. ౧. పంచబ్రహ్మలచేత నిర్మింపబడిన మంచాకారమైన ఆసనమందు శ్రీరాజరాజేశ్వరీదేవి ఉన్నదని, రుద్రయామిళాదిగ్రంథములందును, సనకవసిష్ఠాదినంహితలందును సకలాగమసిద్ధముగా నున్నది. బ్రహ్మ, విష్ణు, రుద్రేశ్వరులునలుగురు నాలుగు పాదములుగా నున్న మంచాకారమునను, సదాశివుడు పర్యంకాకారమునను, తదుపరి భాగమందు, రాజరాజేశ్వరీదేవి ఉన్నది గనుక ఈనామము సార్థకముగా నున్నది.

౨. శ్రీచక్రమధ్య భాగమందు, ఆధోముఖముగానున్న. విమర్శాంశకోణపంచకము బ్రహ్మాది సదాశివాంతపంచబ్రహ్మమయమంచకను, సదాశివుడు పర్యంకము. అది రాజరాజేశ్వరీదేవి నివాసస్థానము కావున నిట్లుచెప్పబడినది.

3. శ్రీదేవిస్థూలాకారమందున్న మూలాధారస్వాధిష్ఠానముల ఊపరి బ్రహ్మగ్రంథియు, మణిపూరానాహతములపైని విష్ణుగ్రంథియు విశుద్ధ ఆజ్ఞాకమలములపైని, రుద్రగ్రంథియు, లలాటమునుంచి శిరోమధ్యభాగపర్యంతమందు ఈశ్వరస్థితియు, తదుపరి బ్రహ్మరంధ్రాంతమందు బిందుస్థానమందు సదాశివస్థాన మనియు, ఆపైని చిత్కలారూపముగా శ్రీదేవి ఉన్నది, గనుక పంచబ్రహ్మాకార ఆసనత్వము శ్రీదేవికి సిద్ధించినది. కిందుపనకు కిందుగా బ్రహ్మాదులు ఆయాస్థానములందు గ్రంథిరూపముగా నిమిలి ఉండుటచే శ్రీదేవీధ్యానపరులై, తుర్యతురీయాతీతదశలను బొంది, బ్రహ్మానందానుభవ మందుచున్నందున ఈనామసిద్ధి అని తాత్పర్యము. బ్రహ్మాదిసదాశివాంతపంచబ్రహ్మలు, పృథివ్యాదిపంచభూతమయములు వానియందున్న సత్తా 'శ్రీదేవి' అని రహస్యార్థము.

౪. సద్యోజాతాదిపంచబ్రహ్మమంత్రములు పర్యంక సహితమైన నాలుగు పాదములగల మంచాకారమైన ఆసనరూపముగా ఉన్న వనియు, దానిపైని శ్రీదేవి స్వరూపానుభవము కలిగి ఉన్నది.

౫. పృథివ్యాదిపంచభూతములును పంచబ్రహ్మాకారములు గనుక వీనితోకూడిన బ్రహ్మాండము నాలుగుపాదములు పర్యంకముగల మంచాకారమయిన ఆసనముపైని శ్రీదేవి బ్రహ్మానంద మనుభవించుచున్నదని అందువలన నీ 'పంచబ్రహ్మాసనస్థిత' అను నామము కలిగినది. (అష్టాక్షరము.)

౫౯. మహాపద్మాటవీసంస్థాయై నమః.

తా. ౧. గొప్పపద్మములయొక్క వనమందుగల పద్మమధ్యమం దున్నదని తాత్పర్యము. రుద్రయామిళాదిగ్రంథములందు, మణిపురపర్ణనమందు, బ్రహ్మాండోత్పత్తిగావించుటందు మూడులక్షలయోజనముల విస్తీర్ణముగల పద్మాటవికలదనియు, ఆపద్మాటవియందుగలపద్మములు తాళఫలప్రమాణమైన కేసరములు కలిగి మకరందప్రవాహము స్రవించుచుండుననియు చెప్పబడినది. ఇట్టి గొప్ప పద్మవనమునందు శ్రీదేవి వసించియున్నది.

౨. బ్రహ్మరంధ్రస్థిత సహస్రారకమలమను పద్మాటవి అనియు, అందుగల బిందుస్థానమందు శ్రీదేవి ఉన్నందుననను పిండాండబ్రహ్మాండములు సమానధర్మములు కలవని ఆరుపుట్టినందు చెప్పబడియున్నది గనుక నీనామము కల్గినది. (అష్టాక్షరము.)

ఓం. కదంబవనవాసిన్యై నమః.

తా. కదంబవనమందునున్న సదనమందు శ్రీ దేవి ఉనికిగలది.

వామకేశ్వరవచనము:—

"బిందుస్థానం సుధాసింధుః పంచయోన్యాః సురద్రుమాః." అని.

ఓం. సుధాసాగరమధ్యస్థాయై నమః.

తా. ఏ. బ్రహ్మాండోపరిభాగమందు సుధాసముద్రము కలదు. తన్మధ్యప్రదేశమందు రత్నద్వీపమున్నది, ఆరత్నద్వీప మధ్యభాగమునందుగల చింతామణిగృహమందు శ్రీదేవి యున్నది.

ఏ. పిండాండమందు సహస్రారకమలకర్ణికారూపచంద్రమండలమే అమృతసరస్సనియు; రత్నద్వీపము, చింతామణిగృహము, పద్మవనము, నీపవనము మున్నగునవి యన్నియు అచ్చటనే యున్నవనియు అచట శ్రీదేవి నివసించుచున్నది. అని యర్థము.

3. రుద్రయామిళాదిగ్రంథములందు శ్రీచక్రమధ్యబిందువు సుధాసింధువనియు, పంచయోనులు నీపశ్రేణియనియు, అష్టదళపోడశదశదళాది మహాపద్మవనమనియు, రత్నద్వీపము చింతామణిగృహమం దున్నదనియు భావము. (అష్టోత్తరము.)

ఓం. కామాక్ష్యై నమః.

తా. ఏ. శ్రీదేవికి చంద్రసూర్యాగ్నిమండలములు నేత్రములుగా నున్నవి. పునోహరమైనట్టి సుందరమైనట్టి నేత్రములు కలది. (శ్రీదేవి యొక్క కటాక్షమే భక్తులకు సకలకోరికలను ఇచ్చుచున్నదని భావము. (త్యోత్తరము.)

ఏ. కాంచీపీఠము నధిష్ఠించియున్న శ్రీ కామాక్షీదేవతాస్వరూప యని భావము.

ఓం. కామదాయిన్యై నమః.

తా. భక్తజనులకు కోరికలను ఇచ్చునదియనిగాని, తమభక్తులకు, కామేశ్వర రూప సాక్షాత్కారమును కలుగఁజేయునదియనిగాని, ఈశ్వరాభేదజ్ఞానమును కలుగఁ జేయునదియనిగాని చెప్పవచ్చును. (పంచాశత్తరము.)

ఓం. దేవర్షిగణసంఘాత స్తూయమానాత్మవైభవాయై నమః.

తా. ఏ. శ్రీదేవి సర్వలక్షణసంపన్నయు, సర్వాలంకారభూషితయు, స్వాయుధయు, సకలపరివారచతురంగ సేనాసహితయునయి, బ్రహ్మాదిదేవతల ప్రార్థనల నంగీకరించి, చిదగ్నికుండములోనుండి శ్రీచక్రమధ్యమందుండి, ప్రత్యక్షమైన స్వరూపమును, బ్రహ్మాదిదేవతలు వసిష్ఠాదిమహర్షులు నారదాదిదేవఋషులు జయజయధ్వనులతో పరాశక్తివైభవమును, అనంతశక్తిసామర్థ్యమును వర్ణించుచు స్తోత్రము చేసిరి.

ఏ. శ్రీదేవి స్థూలరూపకార్యములను స్పష్టముగా వర్ణించుచు, పరరూపపక్షపుందు, దేవఋషిసంఘముచేత స్తుతింపఁబడినదని, విశేషణమువలన ఆత్మపరమందు జీవాదిసకలప్రాణులయం దుండునదియు, అందఱను పరిచయముగలదియు, సకలప్రేమలన ఆస్పదమైన తమతమ ఆత్మయే దేవతగా ఉన్నదని రహస్యార్థము. లలితాదేవి ప్రపంచమే శరీరముగా కలదని సనత్కుమారసంహితప్రమాణము. "స్వాత్మైక్యరూపాథీ శ్వేవలేతి" భావనోపనిషత్. ఈరీతిని కొన్ని నామములు ఉభయార్థములుగలవి గలవు. (పంచాశత్తరము.)

అవ. శ్రీదేవి దేవకార్యమందు ఉద్యుక్తురాలని, ఏస్థూలశరీరకార్యములు చెప్పఁబడినవో వానిని స్పష్టపఱచుచున్నారు.—

ఓం. భండాసురవధోద్యుక్తశక్తిసేనాసమన్వితాయై నమః.

తా. ఏ. భండుఁడను రాక్షసుని యుద్ధము మొదలగునవి లలితోపాఖ్యానమందు నిరూపంపఁబడినవి. రుద్రకోపాగ్నిచే మన్మథదహనానంతరమందు ఆభస్మమును చిత్రకర్మ అనుప్రమథుఁడు విగ్రహాకారముగా రచించెను. దానిని బ్రహ్మచూచి 'భండ భండ' అని నిషేధవాక్యమును పలికెను. అంతట ఆవిగ్రహము సప్రాణమై, భండుఁడను నామము కలవాఁడై, రుద్రకోపానలముచేఁ బుట్టినందున ఉగ్రకర్మకలవాఁడై రాక్షసులకు రాజై బీదతల బాధించుచుండెనని పురాణగాథ. ఆభండ రాక్షసవధయందు ఉద్యుక్తమైన బ్రాహ్మ్యాదిశక్తిసేనాసమూహముతోఁగూడి లలితాదేవి ప్రకాశించుచున్నది.

ఏ. రహస్యార్థముగ తన స్థూలశరీరమే నేనని లేక సూక్ష్మమైన జీవత్వమే నేనను అజ్ఞానసహితమైన జీవభావమే భండాసురుఁడు. స్వాత్మయే లలితాదేవి. శమదమవైరాగ్యబోధోపరమములు శక్తిసేనాసమూహము. తన నిజరూపమును మరచి ఆత్మయందు అనాత్మబుద్ధియు, అనాత్మలైన దేహేంద్రియాదులందు ఆత్మమనెడి బుద్ధికలుగుట ఆణవమలము, అట్టి అజ్ఞానమే బంధము. అట్టి బంధకారణమైన జీవభావమును సమూలముగా జయింపుటయం దుద్యుక్తులైన భక్తసముదాయము కలదని తాత్పర్యము. బాల్యమందు పుంస్త్వ

శక్తిలీనమైయుండి యీపనమందు వికసించినట్లు సకలశక్తులు ఆత్మయందు లీనమై యున్నవి. మోక్షేచ్ఛగలిగినపుడు ఆశక్తులన్నియు స్ఫుటమగుచున్నవి. అంతర్ముఖయందు దేవసేనలు రాక్షససేనలు రెండుబలములు, ఆన్యోన్యజయకాంక్షకలిగి ఉన్నవనియు, సద్వృత్తులు దేవసేనగాను దుర్వృత్తులు రాక్షససేనగాను సర్వవృత్తి సాక్షిగా శ్రీదేవి యున్నదని భావము. (షోడశాక్షరము.)

౬౬. సంపత్కరీ సమారూఢ సింధుర వ్రజసేవితాయై నమః.

తా. ౧. సంపత్కరీ అనేదేవతకలదు. ఆదేవత శ్రీదేవి అంకుశముపలనఁ గల్గినది. గజసేనలయం దధికారిణిగానుండి రణకోలాహలమనే గజము నధిష్ఠించి, కోటి సంఖ్యగల భద్ర మన్ద మృగాదిభేదములుగల గజసేనాసమూహముతోఁగూడి సన్నద్ధయై శ్రీదేవిని సేవించుచున్నది.

౨. రహస్యార్థము, సుఖసంపన్నయియగు చిత్తవృత్తి, సంపత్కరీదేవతగా నున్నది. ధానియం దధిష్ఠించిన గజసమూహరూపవిషయసముదాయముచేత సేవింపఁబడుచున్నదని భావము. (షోడశాక్షరము.)

౬౭. అశ్వారూఢాధిష్ఠితాశ్వకోటికోటిభిరావృతాయై నమః.

తా. ౧. ఆగమములందు 'అశ్వారూఢ' అనేదేవతయు మంత్రమును కలవు. ఆదేవత ఆపదాజితా' అనే అశ్వము నధిష్ఠించి, వాయువేగముగల కోటికోట్లు అశ్వారూఢులైన శక్తిసేనల కధికారిణిగానుండి ఆసేనలతోకూడ శ్రీదేవిని సేవించుచున్నది.

౨. ఇంద్రియములే అశ్వములు, మనస్సే అశ్వారూఢ అను దేవత. ఆట్టి ఇంద్రియాశ్వముల నధిష్ఠించిన మనస్సు, మనస్సునకు ఇంద్రియముల ద్వారా వృత్తినిర్దమువలన ఒకమనస్సుచేతనే అనేక ఇంద్రియముల నధిష్ఠించుము అనేకవృత్తుల ననుభవించుచున్నది. ఇన్ద్రియాధిష్ఠితమైన మనశ్శక్తి ఆత్మదేవతను సేవించుచున్నదని భావము. (షోడశాక్షరము.)

౬౮. చక్రరాజరథారూఢ సర్వాయుధపరిష్కృతాయై నమః.

తా. చక్రరాజమనఁగా శ్రీచక్రము. మంత్రిణియగు శ్యామలాంబరథము మేరుచక్రము; దండనాయికయగు వారాహీరథము కిరిచక్రము; ఆనందధ్వజము నవపర్వములు నవావరణములు పదియోజనముల ఉన్నతము నాలుగుయోజనముల విస్తీర్ణము

గలది; మంత్రిణీరథము వారాహీరథము సప్తపర్వములు నాలుగుయోజనములు గలది. దేవీరథమున కుభయపార్శ్వములయందును ఈరెండురథము లుండును. ఈ మూడును అనపాయములుగా సర్వదా కలసియుండును. ఇట్టి చక్రరాజము, శ్రీదేవి యధిష్ఠితములను సకలాస్త్రములును కలిగిఉన్నందున ఆయుధములచే, అలంకరింపఁబడిన రథమునకలది శ్రీదేవి యనిభావము.

౨. ఆత్మపరము.—చిత్కలారూపము ఆత్మశక్తికి, స్థూలసూక్ష్మకారణములనే శరీరత్రయము, రథత్రయముగా నున్నది. మనస్సు మంత్రిణీదేవి, బుద్ధి వారాహీదేవి, జ్ఞానసాధనములు, సత్యధర్మములు, ఆత్మానాత్మవిచారణయు, మంత్రములు ఆయుధములుగా నున్నవి. బాహ్యదృష్టిచే జగత్తును చిన్మయముగా చూచుట, ఈశ్వరత్వము సర్వమును చిన్మయముగా చూచుట సదాశివత్వము. త్రిపుటీరహితమైన చిన్మయాను భవస్థితి, శుద్ధవిద్యగా నున్నది. ఇదియే తురీయాతీత మనఁబడును. (షోడశాక్షరము.)

౬౯. గేయచక్రరథారూఢ మంత్రిణీపరిసేవితాయై నమః.

తా. ౧. గేయచక్రమను రథమందున్న మంత్రిణీస్వరూపమైన శ్యామలాదేవిచేత సేవింపఁబడుచున్నది.

౨. రహస్యము.—శ్రీచక్రమందు బిందువు నాశ్రయించియున్న త్రికోణచక్రము గేయచక్రము, త్రిపురామంత్రిణీశక్తి, మంత్రార్థమును క్రమప్రభువైన ఆత్మను బోధించునది. ఆత్మాభిముఖమైన బుద్ధియే మంత్రిణీశక్తి శరీరపక్షము సూక్ష్మశరీరాభిమానియని భావము. (షోడశాక్షరము.)

౭౦. కిరిచక్రరథారూఢ దండనాథపురస్కృతాయై నమః.

తా. ౧. కిరి అనఁగా వరాహము. ఆట్టి ఆకారముగాని, లేక వరాహాముఖచేత లాగబడునట్టి రథము నధిష్ఠించిన దండనాథయగు వారాహీదేవిచేత సేవింపఁబడుచున్నది.

౨. శ్రీచక్రము దృష్టకోణాది చక్రములు, స్థూలశరీరములు, వారాహీరథము, ఆత్మపరమైన విచారణ గలమనస్సే దండనాయిక. సృష్టిలయములు ఆత్మదేవత నిమేషోన్మేషములు బంధమోక్షములు వీరి ఆధీనములుగా నున్నవని గ్రహింపవలెను. (షోడశాక్షరము.)

౭౧. జ్వాలామాలినికాక్షిప్త వహ్నిప్రాకారమధ్యగాయై నమః.

తా. ఁ. చంద్రకళలు (౧౫) పదిహైదును నిత్యాశక్తులుగా నున్నవి. పూడశకల మహానిత్యగా నిత్యలు పదియాఱుగా నున్నవి. అదియే శ్రీదేవిస్వరూపము పదునాలగ వది జ్వాలామాలిని శ్రీదేవిచేత ఆజ్ఞాపింపఁబడి, నూఱుయోజనములు విస్తీర్ణము, ముప్పదియోజనములు ఉన్నతముగా అగ్నిప్రాకారము శుద్ధభూమియందు నిర్మింపఁబడి నది. ఆమధ్యను చతురంగసేనాసహితముగా శ్రీదేవి ఉన్నదని భావము.

ం. వహ్నిశబ్దము దినరూపము. ప్రాకారశబ్దము రాత్రిరూపము. ఈదినము రాత్రియును ప్రపంచముయొక్క సృష్టిలయములను దెలుపుచున్నవి. పరాశక్తి ఈరెం టిమధ్యను వీనిలో సంబంధము లేనిదై సాక్షిస్వరూపముగా నున్నది. చిదానందస్వరూపిణి అని భావము. (పోడశాక్షరము.)

౭౨. భండసైన్యవధోద్యుక్త శక్తివిక్రమహర్షితాయై నమః.

తా. ఁ. భండాసురుని చతురంగబలముయొక్కవధయం దుద్యుక్తులైన బ్రాహ్మ్యాది అఱువదినాలుగుకోట్ల శక్తిసేనల పరాక్రమము చూచి సంతోషించుచున్నది.

ం. భండుఁడనఁగా జీవభావము. వానిసైన్యము దైవతవృత్తులు వాని పరాక్రమము చూచి ఆట్టి దైవతవృత్తులను వధించుటయం దాసక్తిగల తమసేనలను అదైవతవృత్తు లను చూచి, ఆత్మదేవత ఆనందించుచున్నది అని భావము. (పోడశాక్షరము.)

౭౩. నిత్యాపరాక్రమాటోప నిరీక్షణసముత్సుకాయై నమః.

తా. ఁ. నిత్యలనఁగా కామేశ్వర్యాది చిత్రాంతమైన పంచదశ నిత్యాధిదేవతలు. ఆనిత్యాధిదేవతలు దమనకుఁడు మున్నగు పదునైదుగురు భండాసుర సేనానాయకులను వారివారి సేనలతోఁగూడ వధించిరి. ఆట్టివారి పరాక్రమాటోపము చూచుటకు ఉత్సాహము గలది అని భావము.

ం. అనాదిసిద్ధమైన ఆత్మశక్తులు వానిపరాక్రమము చూడఁగా, ప్రతిక్షణమం దును సంతోషము కలుగుచున్నది. స్వస్వరూపమైన చిత్కల ఒకమారు స్ఫురించిన యెడల ఇతరదైవతవృత్తులు కలుగవు. క్రమముగా జ్ఞానము వృద్ధియగుచున్నది. (పోడ శాక్షరము.)

౭౪. భండపుత్రవధోద్యుక్త బాలావిక్రమనందితాయై నమః.

తా. ఁ. భండాసురునికుమారులు చతుర్బాహుఁడు మొదలు ఉపమాయుఁడు మువ్వురు మువ్వదిమంది. వారిని శ్రీలలితాదేవి తమకై అయిన తొమ్మిదిసంవత్సరములు వయస్సుగల బాలాత్రిపురసుందరి వధించినది. ఆవృత్తాంతమును విని శ్రీదేవి సంతో షించినది.

ం. విమర్శశక్తి బాలాస్వరూపము. అట్టి విమర్శవలన మోక్షమునకు ముఖ్య ప్రతిబంధరూపము లగు దైవతవృత్తులు, అవిద్యావృత్తులు నశించుచున్నవి. అందువలన ఆత్మకు ఆనందము కలుగుచున్నది అని రహస్యార్థము. (పోడశాక్షరము.)

౭౫. మంత్రిణ్యంబావిరచిత విషంగవధతోషితాయై నమః.

తా. ఁ. విషంగుఁడని విశుక్రుఁడని భండాసురుని భ్రాతలు. విషంగునిపైకి మంత్రిణీ దేవిని విశుక్రునితో దండినీదేవిని యుద్ధముచేయుటకు శ్రీదేవి ఆజ్ఞాపించెను. శ్యామ యగు బాల విషంగుని వధించినదని విని లలితాంబ సంతోషించినది.

ం. రహస్యార్థము.—వాక్యార్థవిచారయుక్తబుద్ధివలన దైవతవృత్తిభేదజ్ఞానము కలిగినదని భావము. (పోడశాక్షరము.)

౭౬. విశుక్రప్రాణహరణ వారాహీవీర్యనందితాయై నమః.

తా. ఁ. విశుక్రుఁడనురాక్షసుని దండిని యను వారాహీదేవి వధించినది. ఆదండి నీదేవి పరాక్రమము విని శ్రీదేవి సంతోషము కలదైనది.

ం. బాలాంబచేత హతులైన భండపుత్రులు ఆణవాదిమలస్వరూపులు, విషం గుఁడు విషయాభిలాషి, విశుక్రుఁడు అహంకారస్వరూపుఁడు, బాలాంబత్రిణీదండినీలు కర్మవృత్తివిశేషములుగా నున్నారు అని రహస్యార్థము. సద్వృత్తులవలన విషయాభి లాషయమగుటచేత స్వాత్మదేవత ఆనందమును బొందుచున్నది. (పోడశాక్షరము.)

౭౭. కామేశ్వరముఖాలోక కల్పిత శ్రీగణేశ్వరాయై నమః.

తా. ఁ. పూర్వనామమం దుదహరించిన విశుక్రుఁడు దేవతలకు జయవిఘ్నము లగునట్లు గర్గ్యోక్తి (రెండుకొసలు) వెడల్పుగల శిలాపట్టమందు అలసాది దేవతాపట్టకసంపుటి తమున (అష్టకోణనామకం యంత్రంవిలిఖ్య దేవీసేనామధ్యేస్థాపితం) అష్టకోణములు గల జయవిఘ్నమను యన్త్రమును శ్రీదేవియొక్క సేనామధ్యభాగమునందు స్థాపించి నాఁడు. శ్రీదేవి విఘ్నబాహుళ్యమును చూచి, ఆశ్చర్యపడి అపాంగదృష్టిచేత

కామేశ్వరముఖచంద్రుని చూడఁగానే, ఉభయముఖచంద్రకిరణమేళనముచేత మహా గణపతి ప్రాదుర్భవించెను.

౨. ఆత్మపరమందు గూఢమైన విమర్శ మొదలగు ఆత్మవృత్తులచేత ప్రపంచ దేహజీవాదులందు: గల సత్యత్వజ్ఞానము నశింపఁగా స్వాత్మదేవతకు ఆనందముకలుగు చున్నదని పూర్వము చెప్పఁబడినది. ప్రపంచాది సత్యత్వవృత్తులు తిరిగి ఉత్పన్నము కాకుండ నశించుటకు శివసూత్రమునందు చెప్పినరీతి భావింపవలెను. ప్రపంచము పుర్యష్ట కాత్మకము. ప్రపంచ దేహజీవాదులు చిన్మయములు గాన విశ్వాన్తర్యామి గణపతి. చిత్కలాస్వరూపుఁడు కామేశ్వరుఁడు సర్వము చిన్మయముగా అఖండాకారజ్ఞానము వలన జీవత్వసంక్షయమపుటని జీవరూపచిత్ప్రతిబింబము నిత్యము గాన జీవునకు నాశ నము చెప్పఁగూడదు. కాన నేను జీవస్వరూపుఁడ నను జీవత్వ మజ్ఞాననాశనము చెప్పఁ బడినది. ఆత్మప్రతిబింబమనుజ్ఞానోదయమే జీవత్వసంక్షయము. జీవత్వసత్యజ్ఞానమే పున ర్జన్మకారణము గాన చిద్రూపనిశ్చయజ్ఞానోదయమువలన అవిద్యానివృత్తివలన దేహేం ద్రియాదులు ఉన్నపుడే జీవన్ముక్తావస్థను బొందుచున్నారు.

౭౮. మహాగణేశనిర్భిన్న విఘ్నయంత్రప్రహర్షితాయై నమః.

తా. ౧. మహాగణపతిచేతను పూర్తిగా అసురప్రయుక్తమగు విఘ్నయంత్రము చూర్ణముగా చేయఁబడినందున శ్రీదేవి సంతోషించినది.

౨. రహస్యార్థము:—ప్రపంచజీవాదులయందు చిద్రూపజ్ఞానము కలిగినను మరల సంశయజ్ఞానము కలుగుచున్నందున తన్నివృత్తికి ఉపాయము చూపించుచున్నారు. పుర్యష్టకాధిపతి గణపతి యదయించినందున విఘ్నయంత్రము చూర్ణమైనది. అందు వలన శ్రీదేవి సంతోషించినదని చెప్పినందున పుర్యష్టకము చిన్మయము గాన సర్వమును చిన్మయముగా భావనాధార్ఢ్యముగా నున్నపుడు చిదానందలాభము కలుగునని దానికి మధ్యవికాసహేతువని మధ్యవికాస మనఁగా వికల్పక్షయరూపమైన చిదాత్మభావన యని. త్రిపుటియందు జ్ఞానము మధ్యపదము. అది విస్తృతమును పొందఁగా,పూర్వోత్తరములం దున్నజ్ఞాతృజ్ఞేయములు జ్ఞానమందు లీనమగుచున్నవి. కాన అది చిదానందలాభకరము.

3: మఱియు తురీయావస్థ జాగ్రత్సుషుప్తుల మధ్యవర్తిగాన, అది వృద్ధినిపొంది నపుడు జాగ్రత్సుషుప్తులు తన్మయమగుచున్నవి. తురీయులు శివస్వరూపులు. తురీయా తీతమును పొందినవారు సదాశివులు అని భావము. వీరు జీవన్ముక్తులుగా నున్నారు. (షోడశాక్షరము.)

౭౯. భండాసురేంద్రనిర్ముక్తశస్త్రప్రత్యస్త్రవర్షిణ్యై నమః.

తా. ౧. భండాసురుని మహాస్త్ర, భ్రాతలు, సేనానాయకులు, సేనలు శక్తి మహిమచేత నశింపఁజేయఁబడిరి. తరువాత భండాసురుఁడే శ్రీదేవితో యుద్ధము చేయుచు అస్త్రములు శస్త్రములు ప్రయోగింపఁగా శ్రీదేవి వానికి ప్రతికూలమైన ప్రత్యస్త్రములను వర్షముగా వర్షించుచు విజృంభించుచున్నది.

౨. విమర్శజ్ఞానము కలవారికి శూన్యభావము ప్రపంచదేహజీవాదులందు దృఢములను ద్వైతవృత్తులు కలిగినను సర్వము బ్రహ్మస్వరూపమని చిన్మయజ్ఞానము పుటిగొనుటగానుండి వానిని నశింపచేసి, ఆత్మను సచ్చిదానందమయముగాఁ జేయును. (షోడశాక్షరము.)

౮౦. కరాంగుళినఖోత్పన్న నారాయణదశాకృతయే నమః.

తా. ౧. భండాసురుఁడు సకల రాక్షసరాజులను పుట్టించు సర్వాసురాస్త్రము ప్రయోగింపఁగా సోమకాసుర బలి రావణ హిరణ్యాక్షాది రాక్షసులు పుట్టి యుద్ధము మిక్కుటముగా పచ్చియుండఁగా శ్రీదేవి తన దశసంఖ్యగల తనచేతివ్రేలిగోళ్లనుండి మత్స్య, కూర్మ, వరాహ, నృసింహ, రామాది దశావతారము విష్ణ్వంశచేత పుట్టింపఁగా వారు ఆయారాక్షసులను వధించిరని భావము.

౨. జీవసంబంధమైన సుషుప్త్యాద్యవస్థాపంచకమును ఈశ్వరసంబంధమైన సృష్ట్యాది పంచకృత్యములును శ్రీదేవి నఖాగ్రములవలన కలిగినవి. (అనఁగా నిరాయా సముగా సృజించినదని తాత్పర్యము.) ఈ రెండుపంచకములు ముక్తికిప్రతిబన్ధకములు. చిన్మయభావన ప్రతిబన్ధరాహిత్యమని భావము. (షోడశాక్షరము).

౮౧. మహాపాశుపతాస్త్రాగ్ని నిర్దగ్ధాసురసైనికాయై నమః.

తా. ౧. పాశుపతాస్త్రము వైది మహాపాశుపతాస్త్రము సదాశివదైవతము. శ్రీదేవి దానిని ప్రయోగింపఁగా మిగిలిన రాక్షససేనానాయకులందఱును ఆ యస్త్రము నుండి బుట్టిన అగ్నివలన దగ్ధమైరి.

౨. అభ్యాస తారతమ్యముచేత కలిగిన శ్రేష్ఠమైన అద్వైతవృత్తులనే మహాపా శుపతాస్త్రాగ్నిచేత ద్వైతవృత్తులు నశించి భస్మావశేషమైనవని రహస్యము. ఆత్మానాత్మ వివారణయే మహాపాశుపతాస్త్రాగ్నిగా నున్నది. దుర్వాసనాక్షయమైనదని రహస్యము. దుర్వాసనాక్షయము కానిది స్వరూపజ్ఞానము తురీయము స్థిరపడదు. (షోడశాక్షరము.)

ఓం. కామేశ్వరాస్త్రనిర్దగ్ధ సభండాసురశూన్యకాయై నమః.

తా. ఁ. సదాశివాస్త్రముకంటె ఉత్తమమైన కామేశ్వరాస్త్రమును కామేశ్వరీ దేవి భండాసురునిమీఁదికి ప్రయోగింపఁగా ఆయస్త్రాగ్నిచేత శూన్యకమను పేరుగల యతని నగరముతోఁడ జనసహితముగా భండాసురుఁడు దహింపఁబడినాఁడు. (షోడశాక్షరము.)

ఁ. ఆత్మపరము.—ఇంతవఱకు చెప్పిన అర్థమువలన, జీవభావములైన దేహత్రయ వాసనాత్రయ రూపద్వైతవృత్తులు అను భండమంత్రులను, పుత్రులను కుమారీ మంత్రిణీదండినులను త్రిపుటీ విమర్శరూపాద్వైతవృత్తులచేత హతులైరనియు, రాజైన జీవభావమనే భండుఁడుమాత్రము ఉన్నట్టు చెప్పఁబడినది. పాశుపత మహాపాశుపతములు ప్రయోగింపఁబడినవి. నీనిపైది కామేశ్వరాస్త్రమును భండవధకోరి కామేశ్వరీదేవి ప్రయోగింపఁగా శూన్యకమనుపట్టణము జనసహితముగా వాఁడును నశించినాఁడని, స్వాత్మశక్తి స్వస్వరూపజ్ఞానయుక్తమైనపుడు దేహత్రయాభిమానసహితముగా జీవభావము జ్ఞానాగ్నిచే దగ్ధమగుచున్నదని, అందువలన ఆత్మకు చిదానంద లాభమైనదనియు, జన్మకారణమైన మూలాజ్ఞాననాశమువలన మోక్షలాభమనియుఁ దాత్పర్యము. జీవుఁడు నిత్యుఁడు చిత్కళయే గాన ఆతనికి నాశములేదు. జీవభావము నశించును.

(షోడశాక్షరాత్మికము.)

ఓం3. బ్రహ్మోపేంద్ర మహేంద్రాది దేవసంస్తుత వైభవాయై నమః.

తా. ఁ. బ్రహ్మ విష్ణు రుద్రాది దేవతలు భండాసురపీడితులై పరాశక్తిని స్తుతింపఁగా దేవకార్యార్థము, చిదగ్నికుండమందు శ్రీదేవి ప్రత్యక్షమైనది. ఆశక్తి దేవతలు స్తుతించి తమబాధలను విన్నపముచేయఁగా దేవతాసేనాసహితయై శ్రీదేవి భండాసురునితో యుద్ధముచేసి సకలసేనలతోను ప్రజాసహితమైన వానిపట్టణముతోను భండాసురుని వధించి దేవకార్యము జరిపినదై కృతకృత్యతను పొందియున్న శ్రీదేవిపరాక్రమమును బ్రహ్మాది విష్ణురుద్రాదిదేవతలు మరల స్తుతించి శ్రీదేవివలన వరములను పొంది స్వస్థానమందు బద్ధాంజలులై యున్నారని భావము.

ఁ. రహస్యార్థము.—పైని చెప్పినరీతిని సకలమైన ద్వైతవృత్తులతోఁగూడ జీవభావను అద్వైతజ్ఞానమను అఖండాకారచిదానందోదయమువలన భేదవృత్తి నశించినపుడు జీవుఁడు నిత్యుఁడు సాక్షిరూపి గాన జీవభావనాశమైనపుడు ప్రత్యగాత్మయగుసాక్షికి చిన్మయత్వసిద్ధి కలుగుచున్నది, ఇదియే తురీయావస్థగా నున్నది. సకలవృత్తిరాహిత్యమై చిదానందానుభవముతో నుండుట తురీయాతీత మనఁబడును. వీరు పరశివులు, సర్వదేవపరిచితులు, జీవన్ముక్తులు, దేహేంద్రియాదు లున్నను దగ్ధపటము అగుట, వీరికి పునర్జన్మకారణములు కానేరవు. వీరిప్రవృత్తి నివృత్తిరూపమని రహస్యార్థము. (షోడశాక్షరము.)

ఓం4. హరనేత్రాగ్నిసందగ్ధ కామసంజీవనౌషధయే నమః.

తా. ఁ. ఈశ్వరుని మూఁడవనేత్రరూపమై అగ్నిచేత దగ్ధమైన భస్మావశేషమైన మన్మథుని మరలఁ బ్రతికింపుమని బ్రహ్మాదిదేవతలును మన్మథునిభార్య యగు రతీదేవియును, శ్రీపరాశక్తిని ప్రార్థింపఁగా, విరక్తుఁడైన కామేశ్వరుని స్వాభిముఖునిగా చేయుటవలన భండాసురవధానంతరమందు, లలితాంబచేత మరల మన్మథుఁడు జీవించినాఁడనియు, శరీర్వము శరీరముకలవాఁడనియు, ఇపుడు శరీరహితుఁడనియు, అట్టి మన్మథజీవనము కను బరదేవతాకటాక్షము సంజీవనమౌషధివంటిదనియు భావము.

ఁ. రహస్యార్థము:—స్వస్వరూపమును హరించునది గనుక 'హర' అని. హర నేత్రాగ్ని అనఁగా మూలజ్ఞానము. దానిచేత పూర్తిగా దహింపఁబడిన కామేశ్వరరూపమైన ఆత్మయే అవిద్యావరణముచే స్వస్వరూపవిస్మృతి కలిగి జీవభావమును పొందినది. శ్రీవిద్యోపాసనవలన అవిద్యామలరూప ఆవరణరహితమై తన పూర్వరూపమును, బ్రహ్మస్వరూపమును, మోక్షమును పొందినదనియు, జీవునకు బ్రహ్మత్వము కొత్తగా రాలేదనియు, ఇట్టి భ్రమనివృత్తికి శ్రీదేవికటాక్షము పునర్జీవనమునకు వనౌషధివంటిది. (షోడశాక్షరము.)

అవ. ఇంతవఱకు శ్రీదేవి స్థూలరూపముచేత జేయఁదగిన భండాసురయుద్ధాదికర్మను ద్వంద్వార్థశ్లేషగా వర్ణించి, ఇచట స్థూలాభిన్నమైన సూక్ష్మరూపమును స్థూలరూపాభిన్నముగా వర్ణింప నారంభించినారు.—

ఓం4. శ్రీమద్వాగ్భవకూటైక స్వరూపముఖపంకజాయై నమః.

తా. స్థూలము కర్మచరణాదులు కలది. సూక్ష్మము మంత్రమయము. ఆసూక్ష్మరూపము మూఁడువిధములుగా నున్నది. సూక్ష్మము సూక్ష్మతరము. సూక్ష్మతమము. స్థూలము త్రిపదాగాయత్రి. సూక్ష్మము పంచదశీవిద్య. సూక్ష్మతరము కామకలాబీజము. సూక్ష్మతమము సహస్రారాంతర చంద్రమండలాకారము. ఆదియే చిత్కల. పరమాత్మజ్ఞానప్రదమైనదియు, వాక్కులను పుట్టించునదియుం గనుక శ్రీవిద్యారూపపంచదశీవిద్యలకు మొదటికూటము. అయిదుబీజములుగలది వాగ్భవకూటము. అదియే శ్రీదేవి స్థూలరూపమందు ముఖముగా నున్నది. (షోడశాక్షరము.)

ఓఁ. కంఠాధఃకటిపర్యంత మధ్యకూటస్వరూపిణ్యై నమః.

తా. కంఠమునుండి కటిపర్యంతముగల ప్రదేశమునకు "శరీరమధ్యమ"ని సంజ్ఞ కలదు. పంచదశీమంత్రమందున్న కామరాజమను మధ్యమకూటము శ్రీదేవిశరీరమందు మధ్యప్రదేశముగా ఉన్నది. (షోడశాక్షరము.)

ఓఁ. శక్తికూటైకతాపన్న కట్యధోభాగధారిణ్యై నమః.

తా. పంచదశీమంత్రమందుగల నాలుగుబీజములుగల శక్తికూటమే కటిప్రదేశమునకుఁ గ్రిందిభాగమగు శ్రీ లలితాదేవిశరీరము. శ్రీవిద్యాపంచదశీ మంత్రస్వరూపమని, మంత్రమే శరీరమని చెప్పినందున ఇది సూక్ష్మరూపము. (షోడశాక్షరము.)

ఓఁ. మూలమంత్రాత్మికాయై నమః.

తా. చతుర్విధపురుషార్థములకు మూలకారణమగుటచేత మూలమనఁబడియెడి పంచదశీమూలమంత్రమే స్వరూపముగా నున్నది. (షడక్షరము).

ఓఁ. మూలకూటత్రయకళేబరాయై నమః.

తా. ౧. మూలమంత్రమందున్న కూటత్రయమే శరీరముగా కలదని తాత్పర్యము. ఈబీజమే ఆత్మగా కలదని చిద్రూపమని భావము. మూలమంత్రమనఁగా "శ్రీం" అనే కామకలాబీజము. వర్ణరేఫ తురీయస్వరబిందువులు నాలుగు అవయవములు. ఈఅంశమును ముందు విస్తరింతుము.

౨. రహస్యార్థము.—పై రెండునామములకు వీరార్థము చూపింపఁబడుచున్నది. ద్విజత్వ సాధనభూతమైన వేదమాతయగు గాయత్రీమంత్రము త్రిపదా అనితురీయపాద మని అధికారి తారతమ్యముగా ఉపాసనలో నున్నది. సమష్టిని గాయత్రీమంత్రము బ్రహ్మస్వరూపమైన శ్రీదేవికి స్థూలశరీరముగాను శ్రీవిద్య సూక్ష్మకారము పంచదశీబీజ ములు గాయత్రివలన త్రిపురోపనిషత్తునందు ఉద్ధారమైనవి. శ్రీబీజప్రధానమైనది కావున శ్రీవిద్యా అనువాదకయందు వ్యవహారము కలిగినది. చిత్కళాస్వరూపమని భావము. (దశాక్షరము.)

పంచదశీవిద్య కూటత్రయము. షోడశీవిద్య కూటచతుష్టయము. మూర్తివిద్య ఒకబీజమందే పాదచతుష్టయము ఇమిడియున్నందున ఆబీజము కామకలాస్వరూపమని సంకేతము. దానికి మూలము లేనందున అదియె మూలమంత్రము. వీరాక్షరీవిద్య పంచద

శీవిద్య వృద్ధిక్షయములుగల పదిఅయిదు చంద్రకలలస్వరూపము. అవి షోడశీకలవలన తాత్పన్నమగుచున్నవి. దానియందు లీనమగుచున్నవి గాన ఆకల నిత్యకలగా నున్నది. దానియందున్న బీజములు శ్రీదేవికి అవయవములు. ఆ మూలమంత్రము ఆత్మస్వరూపము అని ముందు కామకలానామవ్యాఖ్యానమందు విస్తరింపగలము.

ఓఁ. కులామృతైకరసికాయై నమః.

తా. ఈనామమునుండి ఆఱునామములును, మఱియును అచ్చటచ్చట రూఢిలో కాళాచారపరములుగా నున్నవి. అంతరంగబహిరంగములచేతను కౌళమని, దక్షిణమని అద్వైతస్వరూపమైన బ్రహ్మశక్తికి ఈభేదకల్పన. ఎందువల్లననఁగా, సకలజనులు అధికార తారతమ్యముచేత బ్రాహ్మణాది నాలుగువర్ణములుగా అజ్ఞానముచే ఆవరింపఁబడి యున్నారు. దయాళుఁడైన పరమేశ్వరుఁడు త్రైవర్ణికుల నుద్దేశించి వారుతరించుటగు ఆఱువదినాలుగు తంత్రములను నిర్మించెను. బ్రాహ్మణుల నుద్దేశించి స్వతంత్రతంత్రములను నిర్మించెను. త్రైవర్ణికులకు సన్యాసాధికారము ఎట్లు లేదో ఆరీతినే త్రైవర్ణికులకు సమయాచారమం దధికారములేదు. ఆటువలెనే ఉత్తమాధికారులైన బ్రాహ్మణులకు తంత్రమార్గం దధికారము లేదు. బ్రాహ్మణులకు ఆవైదిక తంత్రమార్గప్రవృత్తి అధోగతిప్రాప్తికి హేతువగుచున్నది. అని పూర్వాచార్యులగు శ్రీశంకర గౌడపాదాచార్య విద్యారణ్యాచార్యాదులు తమతమ మతమును ఆయా గ్రంథములందు వెల్లడించిరి. సర్వసముఁడైన పరమేశ్వరుఁడు బ్రాహ్మణులకొఱకు సమయదక్షిణాచారములను త్రైవర్ణికులకు కౌళవామమార్గములను నిర్మించెను. వసిష్ఠాదిసంహితలందు సమయ దక్షిణములును, చతుష్షష్టితంత్రములందు వామమును కౌళమును విస్తరింపఁబడినవి. ఈ మతములకును అంతర్యాగబహిర్యాగములందు అంత్యంతభేదముగలదు. సమయాచారస్వరూపము ముందు వివరింపఁబడును. కౌళవామములు అంతర్యాగబహిర్యాగపరములు. బహిర్యాగమైన వామాచారమందు మాంసాదులతో పూజాకలాపము గలుగును. ఇది వీరి బహిర్యాగక్రమము. అంతర్యాగమందు బ్రహ్మనాడియగు సుషుమ్నానాడి విశుద్ధాది మూలాధారాంతకమలములందు ప్రదక్షిణక్రమముగా గమనము కలిగి మూలాధారమం దునికిఁగలది సర్పాకారమైన వక్రగతి కలిగినందున దానికి కుండలీనామము కలిగినది. వాయుధారణ కుంభకముచేత దానిని విజృంభింపఁజేసినపుడు గమనమట్లుమును భేదించుకొని సహస్రారకర్ణికకు దానివేధ కలుగుననియు, అందు వలన చంద్రమండలమునుండి అమృతస్రావమై పదునాలుగువేల నాడీసముదాయము నకు తృప్తికలుగఁ జేయుననియు, అది కులామృతమనియు కౌళుల అంతర్యాగము. వీరికి

మూలాధారస్వాధిష్ఠానములే లయస్థానములు. పూజాస్థానములు. ప్రకృతము వాయు సాధనము మున్నగు సంప్రదాయానుభవముగల గురుపరంపరయే లోపించినది. వామమనఁగా వెనుకచెప్పిన బాహ్యపూజాకలాపము గనుక అట్టి కులామృతమందు ముఖ్యమైన ఆస్తికలది. (అష్టాక్షరము.)

౮౧. కులసంకేతపాలిన్యై నమః.

తా. కౌలమతప్రతిపాదకగ్రంథములను ఆయాద్రవ్యములందుఁ గలసంకేతములను రహస్యముగా నుంచవలెననిభావము. ఉపాస్యోపాసకులు పూజాపరికరము అంతయు చిద్రూపభావనతో చేయవలెను. బహిర్యాగమందు యవన్నిక తెరలూపల జరిగింపు మని అట్టి తీర్థప్రసాదానుభవములేని భాగ్యహీనులు లోకవ్యగ్రులైనందున అన్యథా భావింతురని తంత్రములందు తెరచాటుపుట్టినది. (అష్టాక్షరము.)

౮౨. కులాంగనాయై నమః.

తా. కులశబ్దము వస్తుసమూహమందును జాతియందును వంశమందును స్వభావమందును వర్తించుచున్నది గాన పాతివ్రత్యాదిసుగుణములు గలవంశమందు పుట్టినదనియు, పతివ్రత అనియు తాత్పర్యము. మతాంతరమందు తంత్రములలో చెప్పిన ఆయాజాతిస్త్రీలయందును పరదేవత ప్రకృతిరూపముగా నున్నది అనియు, సూర్యకిరణప్రసారమువలె భేదములేక సర్వాంతర్యామిని యనియు భావము. (చతురక్షరము.)

౮౩. కులాంతస్థాయై నమః.

తా. ౧. కులమనఁగా ఇంద్రియసమూహము. అందు నివసించునది. మాతృమేయములు. కులము ఆవధ్యను మానరూపముగా నున్నది.

౨. మతాంతరమందు, మూలాధారమందు కుండలినీ ఆకారముగా నున్నదని కులశాస్త్రములు, అరువదినాలుగుతంత్రములు వానియందున్నది గాన 'కులాంతస్థా' అని భావము. మూలాధారస్వాధిష్ఠానములు సమయాచారులకు త్రామిస్రలోకమని వీరినివిడిచి మణిపూరమందు శ్రీదేవియొక్క యుత్పత్తిని భావించిరి. కొందరు స్వాధిష్ఠానపూజాపరులు గాన గాఢప్రాకృతులని గౌడపాదాచార్యులవారు సుభగోదయస్తోత్రమందుదహరించిరి. (చతురక్షరము.)

౮౪. కాళిన్యై నమః.

తా. ప్రతిగృహమందును ప్రతిదేశమందును ప్రతిశరీరమందును ప్రతిగ్రహమందును ప్రతివంశమందును ప్రతివనమందును శ్రీదేవి పూజింపఁబడుచున్నది. భవిష్యత్తరే:—'పూజనీయా జనై ర్దేవీ స్థానేస్థానే పురేపురే,
గృహేగృహే శక్తిపరైః గ్రామేగ్రామే వనేవనేతి'. (త్ర్యక్షరము.)

౮౫. కులయోగిన్యై నమః.

తా. బాహ్యమందు శ్రీచక్రార్చనకులమనియు, అది బాహ్యజాతులచే చేయఁబడినదనియు, బ్రహ్మవేత్తలు అంతరారాధనపరులనియు, వీరిది సమయాచారమనియు చూపిగా నున్నది. కులమార్గము వామాచారమందు పూజింపఁబడుచున్నందున 'కులయోగిని' అని నామసిద్ధి. (పంచాక్షరము.)

౮౬. అకులాయై నమః.

తా. మూలాధారమున్కిందను సహస్రారము కలదని అది రక్తకమలమనియుఁ, బ్రహ్మరంధ్రాధోభాగమందున్న సహస్రారము శుక్లకమలమనియు, దాని కర్ణిక చంద్రమండలమనియు గలదు. అందు నివసించునది గాన, 'అకులా' అని నామముకలిగినది. (త్ర్యక్షరము.)

౮౭. సమయాన్తస్థాయై నమః.

తా. ౧. పూర్వాచార్యులు సమయశబ్దమునకు వేదపరముగా వ్యాఖ్యానమును వ్రాసిరందున, వేదములందు అర్థరూపముగా నున్నదని, శివభక్తులకు పంచవిధసామ్యము లున్నందున సమయనామము కలిగినదనియు, సనకాదిబుషులు అంతర్యాగ బహిర్యాగ విధుల నుద్దేశించి అయిదుసంహితలను రచించినారు గాన ఆసంహితార్థస్వరూపిణి అనియు చెప్పిరి. అంతర్యాగ బహిర్యాగములందు వేదమార్గసమ్మితము సమయాచారమని తాత్పర్యము. బాహ్యమందు శ్రీచక్రార్చన వేదమార్గసమ్మతముగా చేయుటయే దక్షిణాచారమనియు, సహస్రారమందు లయాదులు అంతర్యాగమని సమయాచారమని భావము.

౨. శివశక్తులకు పంచవిధసామ్యములు కలిగినందున సమయా అని; ౧. అధిష్ఠానసామ్యము, శ్రీచక్రవాసము, లేక బ్రహ్మాండపిండాండములు; ౨. అస్తిత్వసామ్యము సృష్ట్యాదికృత్యము; ౩. అవస్థానసామ్యము క్రియాదికము; ౪. నామసామ్యము కామే

శ్వరీకామేశ్వరులు; ౫. రూపసామ్యము ఆరుణ్యాదికము. ఉభయులకు ఈ పంచవిధ సామ్యము కలిగినందున 'సమయా' అని నామము. (పంచాశ్చరము.)

౯౮. సమయాచారతత్పరాయై నమః

తా. ఇదివరకు కాళపరమైననామములను వర్ణించినందున, శ్రీవిద్యోపాసకులకు ఇదియే ఆచరణీయమని బ్రాహ్మణులును మోహముపొందుదురని అట్టి భ్రమనివారణకొఱకు వేదమార్గసమ్మతమైన సమయాచారసంబంధములయిన నామములను చూపించిరి. సమయాచారమందు అత్యంత ప్రీతికలదని భావము. ఈరీతినున్నను అవిద్యాబలముచేతను, గౌతమశాపవశమునను అనేకులు బ్రాహ్మణులును, కాలాచారమందు మోహము పొందుచున్నారు. (అష్టాశ్చరము.)

౯౯. మూలాధారైకనిలయాయై నమః

తా. మూలాధారకమలమందు కుండలినీ రూపముగా సర్వదా నిద్రావస్థ కలిగియున్నది. పరాశక్తి బ్రహ్మనాడియగు సుషుమ్నాస్వరూపముగా ఉన్నదని భావము. (అష్టాశ్చరము.)

౧౦౦. బ్రహ్మగ్రంథివిభేదిన్యై నమః

తా. ౧. ఆరోహణక్రమముచేత శ్రీదేవియొక్క స్థూలాకారమందు మూలాధారాది ఆజ్ఞాకమలముపర్యంతము ఆఱుచక్రము లున్నవి. రెండేసిచక్రములపైని, ఒక్కొక గ్రంథినరుసను మూఁడు గ్రంథులు కలవు. మూలాధారస్వాధిష్ఠానములపైని బ్రహ్మగ్రంథిస్థానము బ్రహ్మయే గ్రంథిగా నున్నాఁడనిగాని బ్రహ్మనిర్మితమైన గ్రంథి అనిగాని కావచ్చును. దానిని విశేషముగా భేదించునది గనుక ఈనామము కలిగినది. "తం, భక్తస్సృష్ట్వా తదేవానుప్రావిశత్" అను శ్రుతిప్రకారము గర్భస్థజంతువందు 3 మాసమందు చిత్కలాప్రవేశ మగును.

౨. రహస్యార్థము—సహస్రారకమలాంతర్గతకర్ణికారూపబిన్దుస్థానము, చిన్మయశ్రీమహేశ్వరీ స్థానము. పిణ్డాణ్డసృష్ట్యాదిని చిద్రూపీ భగవతీ పరానాడీరూపేణ తస్మాన్నిర్గతా సుషుమ్నారూపముగా అధోముఖముగా సర్వగతిగలదై మూలాధారమునుపొంది నిద్రనుపొందిన సర్పమువలెను ఆచట ఉన్నది. సాధకులకు అనేక జన్మార్జిత సత్కర్మాచరణరూపపుణ్యఫలముచేత నీజన్మమందు తాపత్రయబాధలనుండి తరింపవలెనని మోక్షమందు కోరిక గలుగుచున్నది. అట్టి సంకల్పమువలన సద్గురువులనాశ్రయించి వారి

కలన స్వస్వరూపవిచారణ కలిగినపుడు తన నిజరూపమును తెలియును గాన ఇచ్ఛారూపమైన కామేశ్వరి పరానాడీరూపముగా స్వస్థానమైన సహస్రారమందున్న తనభర్తయగు కామేశ్వరుని పొందుటకు ఊర్ధ్వగతికలదై ఆఱుకమలములను మూఁడుగ్రంథులను భేదించుకొని అతిక్రమించి తనభర్తనుపొంది సుఖముగా నుండును. సహస్రారమునుండి పుట్టిన మాయారూపమనస్సు మరల స్వస్థానమందు లయమగుటయే మోక్షము. ఇదంతయు భావన.

3. "గ్రన్థిర్నామ సత్యాసత్య వస్తుద్వయస్యాభేద్యం అన్యోన్యతాదాత్మ్యాపన్నత్వం గ్రన్థిః. థేయంస్వప్రకాశ విమర్శశక్తిం గ్రసతి మాయారూపేణా చ్ఛాద్యగృహ్ణాతీ గ్రన్థిః" ఇచట గ్రంథి అనఁగా సత్యమగు చిత్కల. అసత్యమగు మాయాస్వరూపప్రకృతి ఈరెండును మేళనమునొంది పోట్చుటకు శక్యముకాక, అన్యోన్యము కలిసియుండుటయే. స్వాధిష్ఠాన మణిపూరములమధ్యను వాగ్భవమాయాబీజస్థానము బ్రహ్మసరస్వతులస్థానమని సకలమునకు అధిష్ఠానమైన చిత్కల అనే ఆత్మను అవిద్యారూపముగా ఆవరించి జీవుఁడనుభ్రమను చిత్కలయందు కలుగచేసినందున అన్నమయమయమైన స్థూలదేహమందు నేనను అభిమానముకలిగి జాగ్రదవస్థను పొందిన జీవుఁడనుజీవుఁడు 'బ్రహ్మగ్రంథి' అనిపించుకొనును.

సంవిద్రూపిణియగు జ్ఞానస్వరూప పరాశక్తికృపవలన తన నిజరూపము చిత్కలయేగాని స్థూలశరీరమ, మాత్రము కాదను జ్ఞానము కలుగును. అదియే బ్రహ్మగ్రంథి భేదము అని తాత్పర్యము.

ఇతి శ్రీమత్పదవాక్యప్రమాణ పారావారపారీణధురీణ సర్వతన్త్రస్వతన్త్రశ్రీమదక్షిణామ్నాయశ్రీశృఙ్గేరీ సమయాచారజీర్ణోద్ధారక ప్రకాశానన్దనాథగురుచరణారవిన్దసేవాపరాయణ సచ్చిదానన్దనాథకరకమల సంజాతాన్తేవాసులును, కాశికసగోత్రోద్భవ భాగీరథీతీరాయ శాస్త్రులవారి ద్వితీయపుత్రులును జ్ఞానానన్దనాథదీక్షితనామవిరాజితులును, బ్రహ్మశ్రీ సింహంభట్ల రామమూర్తిశాస్త్రులవారిచేత బ్రహ్మణ్డపురాణాన్తర్గత హయగ్రీవాగస్త్యసంవాదరూప శ్రీలలితాదివ్యనామ సహస్రస్తోత్రమందు ప్రథమశతకము సకు పరిమళమను సంజ్ఞగల ప్రతినామతాత్పర్యము సమాప్తము.

శ్రీ లలితా పరదేవతార్పణమస్తు.

శ్రీ ర స్తు.

శ్రీ లలితాసహస్రనామావళి

ద్వి తీ య శ త క ము.

౧౦౧. మణిపూరాంతరుదితాయై నమః.

తా. ౧. నాభిస్థానమందు దశదళములుగల మణిపూరకమలమందు సమయాచారమందు, శ్రీదేవి సగుణరూపమును, కరచరణాద్యాకారములను ధ్యానించి మణిపూరమం దుత్పత్తియు, మణులను నవరత్నములచేతను అలంకరించి అనాహతమందు,పుష్పధూపదీపోపచారము లిచ్చి, విశుద్ధమందు నైవేద్యతాంబూలము లర్పించి ఆజ్ఞాకమలమందు నీరాజనమిచ్చి సహస్రారమధ్యను పొందించి యవనికాభ్యంతరము భావించి తాను పైనుండి మరల భగవతీనిర్మాపసర సమయమును నిరీక్షించుటయే సమయాచారమని పూర్వాచార్యులు నిర్దేశించిరి. శ్రు. "యోపాంపుష్పం వేద,పుష్పవాన్ప్రజావాన్పశుమాన్భవతి; తంవోగృహ్ణా మ్యుత్తమమితి; యోపునావం ప్రతిష్ఠితాం వేదప్రత్యేవతిష్ఠతీ"తి.

౨. రహస్యార్థము:—లోకమందు నాభికి క్రిందుగానున్న మణిపూరమందు పిండోత్పత్తియు, వృద్ధియు గలుగుచున్నవి. స్థూలాకారమందు, మణిపూరమందు, చంద్రాగ్నిసూర్యాదుల ఉత్పత్తిని అరుణోపనిషచ్ఛ్రుతి చెప్పుచున్నది. సహస్రారకమలమునకు మణిపూరసరస్సు ఉత్తల్పిస్థానము. సుషుమ్నాకారమైన బ్రహ్మనాడి కనకనాళము సహస్రారగతచంద్రుడు జలపుష్పము, అట్టిచంద్రుని తేలుసుకొన్న పుణ్యపురుషుడు,ఆచంద్రాకారమును, అట్టికిరణసముదాయమును కలవాడై, ఈశ్వరుడనిపించుకొనునని శ్రుతితాత్పర్యము. కనుక శ్రీదేవి మణిపూరమధ్యనుండి ఉద్భవించి సాధకులకు ప్రత్యక్షమగును.

3. వెనుక బ్రహ్మగ్రంథి బింబప్రతిబింబోభయాభావమైన తమఃకలుషసత్వము గల స్థూలదేహాభిమానమని చెప్పి ఆగ్రంథిని భేదించి మణిపూరమును పొందినమీదట సాధకులకు చిత్కలాదర్శనమగును. (అష్టోత్తరము.)

౧౦౨. విష్ణుగ్రంథివిభేదినై నమః.

తా. ౧. అనాహతవిశుద్ధి కమలములమధ్యను కామరాజమాయాబీజస్థానమందు లక్ష్మీనారాయణస్థానమందు ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ మైన మూడు కోశములను సూక్ష్మశరీరమం దభిమానముగలవాడై స్వప్నావస్థనుపొంది తైజసుడనే పేరుగల జీవుడు, భావాభావములు బింబప్రతిబింబములతో సమానమైన జీవబ్రహ్మల 'అన్యోన్యాధ్యాస విష్ణుగ్రంథి' అని చెప్పబడుచున్నది.

౨. పరదేవత మణిపూరమం దుత్పన్నమై అనాహతకమలమును పొంది అచట సాధకులచేత పంచోపచారములచేత పూజింపబడి పతిదర్శనకాంక్షతో వైనున్న విష్ణుగ్రంథిని భేదించినదని ఇదివఱకు సాధకులకు బ్రహ్మగ్రంథివిభేదమనఁగా స్థూలశరీర బ్రహ్మాండాదులు అసత్యమని జీవత్వము, నిజమునేజ్ఞానము కలిగినది. అట్టిభ్రమయే విష్ణుగ్రంథి గాన విష్ణుహత్యను తెలుసుకొనుట శక్యముకాదని వాడుక. శ్రీదేవి పరానాదరూపముగా అనాహతమును బొందినది. అనాహతమనఁగా లోకమందు ఘంటలు మొదలగునవి మఱియొకవస్తువుచేత కొట్టఁబడినందున ధ్వనిని ఇచ్చుచున్నవి. ఈకమలమందు నాదము స్వయముగానే కలుగుచున్నది. ఇచట పరాశక్తి పతిదర్శనోత్సాహముచే నాదబ్రహ్మకారమైన మంగళధ్వనులతో బయలుదేరి స్వస్థానమైన సహస్రారకమలమందు కామేశ్వరునిదర్శనమును పొందును గాన, ఈనాదము నాశ్రయించి పుణ్యపురుషులను అనాయాసముగా స్వరూపమును పొందించును. అటుల కామేశ్వరునకు బోధింపును. తరువాతనున్న విష్ణుగ్రంథిని భేదించినది అనఁగా సాధకులకు చిత్కలాదర్శనమై స్థూలదేహప్రపంచములు అసత్యములని తెలిసినపైని జీవత్వము నిజమని నిశ్చయము కలుగును. భావనాదార్ఢ్యము గురుకటాక్షమువలన, విచారణాబలమువలన, జీవత్వము స్వల్పసత్యమని స్థూలమువలెనే సూక్ష్మశరీరముకూడ కల్పితముగాని తన నిజరూపము కాదని నిశ్చయజ్ఞాన ముదయించునని భావము. శ్రు. "పద్మకోశప్రతీకాశం హృదయంచాప్యధోముఖం" ఇత్యారభ్య పరమస్వరాడిత్యస్తం. (అష్టోత్తరము.)

౧౦౩. ఆజ్ఞాచక్రాంతరాళస్థాయై నమః.

తా. భ్రూమధ్యమందు రెండుదళములుగల ఆజ్ఞాచక్రమును పరాభట్టారిక పొంది రెండుదళముల మధ్యకర్ణికయం దున్నదని అచటికి జ్యోత్స్నామయమైన స్వస్థానము దగ్గఱయగుటచేత నిజమైన తత్త్వస్వరూపము తెలిసీ తెలియనట్లుండునని భావము. (అష్టోత్తరము.)

౧౦౪. రుద్రగ్రంథివిభేదిన్యై నమః

తా. రుద్రగ్రంథి అనగా రెండుదళములుగల ఆజ్ఞాకమలము. పైభాగమందు త్రిపుటిరూపమైన మూలప్రకృతిస్థానమందు, ప్రతిబింబానన్దమయకోశరూపసుషుప్త్యవస్థనుపొందిన ప్రాజ్ఞుడనేజీవుడు ప్రతిబింబానందము ననుభవించుచు, కలుషసత్త్వప్రధానమైన ప్రకృతిగలవాడైస్పష్టమైన ప్రతిబింబసమానుడై జీవబ్రహ్మలయొక్క అనోన్యాధ్యాసయే రుద్రగ్రంథి అని చెప్పబడుచున్నది. శ్రు. "ప్రజ్ఞానంబ్రహ్మ" అనే శ్రుతిబలన సాధకుని స్థూలశరీరమందు సూక్ష్మకారణశరీరములు దృగ్గోచరము లేనివై మేళనముగా నున్నవి. వీనిలో నున్నవి స్థూలపరికరము. విమర్శింపగా ఇరువదినాలుగుతత్త్వములని శరీరత్రయమని పంచకోశములని గ్రన్థిత్రయమని సంజ్ఞలు కలిగియున్నవి. ఇట్టి సమూహము స్థూలము. ఈసమూహమునకు సామర్థ్యము లేదు. నేను నాది అనే అహఙ్కారశబ్దము 'అ+హం' అను రెండువర్ణముల మేళనశబ్దము. ఇదియే ఆత్మమంత్రముగా నున్నది. పంచాశద్వర్ణములలో ఆదివర్ణము అకారము, అంత్యవర్ణము, హకారము ఈ రెండిటి యొక్క మేళనమందుశబ్దబ్రహ్మమంతయు ఇమిడియున్నది. శరీరమందు శిరోమధ్యము సహస్రారమని శాస్త్రనియమము. అచట సకల వ్యవహారహేతువైన చిత్కల సాక్షిగా నున్నది. అది ప్రజ్ఞాన మని శ్రుతులవలన చెప్పబడుచున్నది. అహమనేది దానిపేరు, ఆపేరు స్థూలశరీరమందు వాడుక బ్రహ్మగ్రంథి, అని, సూక్ష్మాభిమాని అయిన జీవత్వమందువాడుక విష్ణుగ్రంథి అని కేవల మిథ్యారూపము ఉభయకారణములయందు వాడుక రుద్రగ్రంథిఅని చెప్పబడుచున్నది.అట్టి చిత్కలయొక్క తేజఃపుంజము వికసించి శరీరత్రయమందు లీనమై చైతన్యరూపముగా ఉన్నంతకాలము సకలవ్యవహారనులు జరుగుచున్నవి గాన అట్టిప్రజ్ఞానము పైనిచెప్పిన సముదాయములలో ముఖ్యవస్తువు గాన నేననునది అట్టిసాక్షిగాని దిగువనున్న శరీరత్రయమందు వర్తింపదని విమర్శవలన తెలిసి కొనుటయే గ్రంథిత్రయభేదము. ఆశక్తి మనలోనున్న చిత్కలది గాన చిత్కల పరానాడీరూపముగా నుండి స్వస్థానమును పొందుటకు దగ్గరలైనకొలదీ ఆయాగ్రంథిభేదమని భావము. ముందు స్వస్థానస్వరూపము తెలియుచున్నది. (శ్రు. "భిద్యతే హృదయగ్రన్థిశ్ఛిద్యన్తే సర్వసంశయాః, క్షీయన్తే చాస్యకర్మాణి తస్మిన్ దృష్టే పరావరే. జ్ఞాత్వాదేవం పాశహానిః" ఇత్యాదయో బహవోనిప్రమాణానిస్సన్తి.

౧౦౫. సహస్రాంబుజారూఢాయై నమః

తా. వేయిదళములు గల కమలము పరదేవత శిరస్సునందు ద్వాదశారము సకల సంకేతమై బ్రహ్మరంధ్రమని అచట చంద్రమండలాకారముగా చిత్కల సాక్షీ

భూతముగా నున్నది. ఆస్థానమును పొందినది అని ఈనామార్థము. ప్రకాశరూపబిందు మండలమునుంచి విభాగమై విమర్శశక్తి పరానాడీరూపమును పొంది అధోముఖముగాను సృష్ట్యభిముఖమును మూలాధారమును పొంది అదియే వాసస్థానముగా ఉన్నది. అకమలము మాయారూప మూలరూప ప్రకృతిస్థానమైనందున దానిచే నావరింపబడి మేఘముచే ఆవరింపబడిన సూర్యునివలెను, తన నిజరూపమును స్వస్థానమును మరచి అజ్ఞానమును పొంది ప్రపంచము దేహేంద్రియాదులు సత్యమను జ్ఞానముకలిగి యింతకన్న వేరువస్తువు లేదని స్థూలశరీరాభిమానముగల పామరజనుడు ఉండును. ఇది బ్రహ్మగ్రంథిస్వరూపము జన్మాంతరపుణ్యమువలన జనులకు మోక్షమందు తారకపుట్టును. అపుడు దానికి ముఖ్యసాధనమైన తన నిజరూపవిచారణయందు ఇచ్ఛ కలుగుచున్నది. అదియే పరాశక్తికి ఊర్ధ్వగమనాభిలాషగా నున్నది. అపుడు స్వరూపానుభవము గురుగులను ఉపనిషద్వేదిని ఆశ్రయించి వారు చెప్పినరీతిని విచారింపగా స్థూలశరీరము నేను కానని తెలియును. అదియే బ్రహ్మగ్రంథిభేదన. పిమ్మట సూక్ష్మశరీరము నేననియు తనకు పూర్వోత్తరజన్మలు కలవనియు త్రిగుణాత్మకమైన ద్వైతమును ప్రతిపాదించు వేదశాస్త్రములందు ప్రమాణబుద్ధి కలుగుటయు జీవత్వ సత్యజ్ఞానము విష్ణుగ్రంథి విమర్శవలన నశించును. అపుడు మూలప్రకృతిమాత్రము నిజమనే సగుణవృత్తియే ద్వైతవృత్తి అదికలది కారణశరీరము. స్వాత్మదేవత శరీరత్రయమును నిరసించినపుడు జీవితశాలమవఅకు సాక్షిగా సహస్రారమందుండునని భావము. (అష్టాక్షరము.)

౧౦౬. సుధాసారాభివర్షిణ్యై నమః

తా. అమృతధారలను వర్షించునదిగాన పరాశక్తికి ఈనామము కలిగినది. బ్రహ్మగ్రంథి విభేదమునుండి ఇంతవఅకు చెప్పిననామములవలన ఫలితార్థము సంకేతముగా తెలియుచున్నది. అవిద్యామిశ్రశబలబ్రహ్మము నాలుగుపాదములు కలదనియు, శుద్ధబ్రహ్మమునకు ఎట్టిభేదము లేదనియు శ్రుతులు చెప్పుచున్నవి. శ్రీదేవి స్థూలశరీరమందు మూలాధారాదిఆజ్ఞాంతము, పాదత్రయము భ్రూమధ్యము ఇడా, పింగళా, సుషుమ్నల త్రికూటస్థానము అదియే అవ్యక్తస్థానము. ఆపై విద్యాదశాంతమువఅకు తురీయపాదము బ్యోమాన్నలోకము. అచట అహోరాత్రముల భేదము లేదు. వివిధమైన ద్వైతవృత్తియు అచట లేదు. సహస్రారాంతర్గత చంద్రమండలము సుధామయము. అదియే చిత్కల అనే సాక్షిస్థానము. అదియే ప్రత్యగాత్మ. సృష్ట్యాదిని ఆ చంద్రమండలమందు లీనమైయున్న అగ్నిస్వరూపమైన పరాశక్తి సుషుమ్నారూపముగా, ఉత్పన్నమై అధోముఖముగా విశుద్ధాదికమలములను ప్రదక్షిణక్రమముగా నతిక్రమించి మూలాధారమున

బొంది నిద్రనుబొందిన సర్వమువలెను మూలప్రకృతి అను నామము కలిగిఉన్నది. సాధకజనులకు పుణ్యవిశేషముచేత మోక్షమందు స్వరూపజ్ఞానమందు ఇచ్ఛ కలుగ చున్నది. పిమ్మట ఆత్మానాత్మవిచారణ ప్రారంభమగును. అపుడు ఇచ్ఛాశక్తియగు పరా భట్టారికాదేవి సుషుమ్నామార్గముగా ఊర్ధ్వాభిముఖియయి స్వాధిష్ఠానాదికములగునాఱు కమలములను గ్రన్థిత్రయమును అతిక్రమించి స్వస్థానమైన సహస్రారాంతర్గత చంద్రమండలమును బొందుచున్నది. ఆ చంద్రమండలము శైత్యాధిక్యముచేత ఘనీభవించిన ఆమృతమయము. అందు అగ్నిరూపపరాప్రవేశమువలన సుషుమ్నావేధవలన చన్ద్రమండలము ద్రవించి అమృతధారలు వర్షించును. అట్టి సుధావృష్టిచేత క్రించనున్న పదునాలుగు వేల నాడీసముదాయము తృప్తినిబొందుచుండును. ఆచన్ద్రాగ్నుల సామరస్యము సమానముగా ఉన్నంతకాలము ప్రాణులకు స్వస్థావస్థ కలుగును. ఏమాత్రము వ్యత్యాసమైనను ఆమూలములయిన వ్యాధులుకలిగి శరీరముకు పీడకలుగును. యీ సుధావృష్టియే జీవనకారణముగా నున్నందున సర్వదా మనయందు సుధావృష్టి కలిగియున్నందున సకలప్రపంచమును సకలశరీరములును చంద్రాగ్నిమయముగా నున్నవి. మెనుక చెప్పిన గ్రన్థిత్రయభేదమనఁగా శరీరత్రయసంఘాతరూపభ్రమనివారణము. ఆపైని స్వస్థానమగు సహస్రారప్రాప్తి తదుపరి స్వరూపమైన చిత్కలను జ్ఞానదృష్టిచేత తానని తెలిసికొని శరీరమందుగల చేతనత్వము చిత్కలది గాన సకలమును చిన్మయముగా భావించిన పుణ్యపురుషులు జీవన్ముక్తులనియు భావము. (అష్టాక్షరము.)

౧౦౭. తట్టిల్లతాసమరుచ్యై నమః.

తా. శ్రీదేవి స్థూలశరీరమందున్న నాడీసముదాయమందు 'ఇడా, పింగళ, సుషుమ్న' అనుమూఁడును ప్రధానములు.అందు మధ్యవర్తియు, జీవస్వరూపియు సహస్రారమునుంచి మూలాధారపర్యంతము వ్యాపించియున్న సుషుమ్నానాడి అగ్నిమండలాకారమయిన పరాశక్తిస్వరూపముగా నుండి నీలమేఘములమధ్యనున్న మెరుపుతీగెవలె ప్రకాశించుచున్నది. శ్రు. "నీలతోయదమధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా" ఇతి. (అష్టాక్షరము.)

౧౦౮. షట్చక్రోపరిసంస్థితాయై నమః.

తా. సుషుమ్నారూపముగల పరాశక్తి ఆరోహణక్రమముగా మూలాధార స్వాధిష్ఠాన మణిపూర అనాహత విశుద్ధ ఆజ్ఞాచక్రములపైని బోధాన్నాలోకమైన తురీయకూటమందు సహస్రారాంతర్గత చంద్రమండలమధ్యనున్న కామేశ్వరునితో సామరస్యమును బొందిఉన్నది. (అష్టాక్షరము.)

౧౦౯. మహాసక్తై నమః.

తా. ౧. శ్రీదేవి కామేశ్వరుని సామరహస్యమునుబొందుటయే ఉత్సవరూపము. అట్టి ఉత్సవమందు మిక్కిలి ఆసక్తిగల దని గాని కేవల అభేదభావమం దాసక్తి గల దనిగాని భావము.

౨. ఆత్మపరము:— స్థూలసూక్ష్మశరీరకారణములందుగల సత్యత్వజ్ఞానము మూర్తిగా వాసనామయమై సహస్రారాంతర్గత చంద్రమండలమధ్యస్థమైన సాక్షిస్వరూప చిత్కలాస్వరూపము తన దని సంశయ, విపర్యయ రహితమైనజ్ఞానమం దాసక్తియే మోక్షము గాన దానియం దాసక్తిగలవా రని భావము. (చతురక్షరము.)

౧౧౦. కుండలిన్యై నమః.

తా. పరాస్వరూపమైన సుషుమ్నానాడి సహస్రారమూలాధార మధ్యకమలములఁ బ్రదక్షిణక్రమముగా ఆరోహణావరోహణగమనము కలది గాన వక్రగతిగల భుజంగి, సర్పసామ్యముగలది. (చతురక్షరము.)

౧౧౧. బిసతంతుతనీయస్యై నమః.

తా. పరాస్వరూపమైన సుషుమ్నానాడి శామరతూడు మధ్యనున్న సూక్ష్మతంతుసామ్యము గలది. శ్రు. 'నీలతోయది మధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా-ఇత్యారభ్య షోఢరః పరమస్వరాడితి పర్యంతం' శ్రుతిప్రమాణముగా నున్నది. (అష్టాక్షరము.)

౧౧౨. భవాన్యై నమః.

తా. ౧. భవుఁడనఁగా మహాదేవుని, లేక సంసారమును, లేక మర్త్యుని జీవింపఁజేయునది భవాని. 'భవం మహాదేవం సంసారం కామం వా ఆనయతి=జీవయతీతి భవానీ.' ఆనినిర్వచనము. శ్లో. "రుద్రో భవో భవః కామో భవః సంసారసాగరః, తస్యాణినా దియం దేవీ భవానీ పరికీర్తితా" ఇతి దేవీపురాణే.

౨. భవుని పత్ని భవానియనియు చెప్పవచ్చును.

3. లేక, జలమూర్తియగు పరమేశ్వరునకు భవుఁడనిపేరు. అట్టి జలరూపుఁడగుభవుని జీవింపఁజేయునది. కనుక భవాని యని చెప్పఁబడును. "యస్మాద్భవంతిభూతాని తాభ్యస్తా భావయంతి చ, భవనా ద్భావనా చ్చైవ భూతానాం సంభవఃస్మృతః." వాయుపురాణే.

ర. లేక, శ్రీదేవియొక్క పంచాశత్పీఠములలో స్థానేశ్వర మనుపీఠము నధిష్ఠించియుండుదేవతకు 'భవాని' యనునామము గలదు. (పద్మపురాణమునందుగల అష్టోత్తరశతదేవీతీర్థమాలాధ్యాయమునందు "స్థానేశ్వరే భవానాఖ్యా బిల్వకే నామ పత్రకా" అని చెప్పఁబడియున్నది.)

అవ. ఇంతవఱకు దేవతాస్వరూపమును చెప్పి అట్టిస్వరూపమును పొందుటకు ఉపాయమును నిరూపించుచున్నారు:—

౧౧౩. భావనాగమ్యాయై నమఃll

తా. ౧. దేవతాకారమును ధ్యానించుట అను చిత్తవృత్తిభావన అనఁబడును. అట్టిభావనచేత పొందఁదగినది అని భావన. సాత్వికాదిగుణభేదములు మూఁడువిధములుగానున్నవి. అవి ఎట్లనఁగా:—

1. బాహ్యమందు విగ్రహములు మొదలగు ఉపాధులయందు బుద్ధియుంచి కరచరణాదులతో దేవతాభావనచేయుట తామసము. 2. తన హృదయకమలమందు దేవతాధ్యానపూజాదికములు జరుపుట రాజసము. 3. సాధువని శిరోమధ్యనున్న సాక్షియగు చిత్కలయందు తాననను అహంకారమును లయింపఁజేయుటయే సాత్వికము. ఇది ఉత్తమము.

౨. ప్రకారాంతరము.—ఆజ్ఞాంతము, సగుణధ్యానము, ఉన్మనీపర్యంతము మిశ్రమము నిష్కళము ఉన్మనినుండి బిందు వందు ప్రధానమయము. ప్రజ్ఞానస్వరూప బ్రహ్మజ్ఞానము మూఁడవది అని భావము. 'భావనాదార్ఢ్యాన్నిగ్రహానుగ్రహౌ భవతీతి శ్రుతేః' ఇట్టిసంశయ విపర్యయరహితమైన భావనాదార్ఢ్యమువలన నిగ్రహానుగ్రహ సామర్థ్యము కలుగుచున్నది. (షడక్షరము.)

౧౧౪. భవారణ్యకుఠారికాయై నమఃll

తా. సంసారమను అరణ్యమునకు కుఠారము గండ్రగొడ్డలివంటిది. పుణ్య పురుషులకు శ్రీవిద్యారూపకమైన పంచదశాక్షరీమంత్రోపాసన కలుగుచున్నదో వారికి జీవన్ముక్తి కలుగుచున్నదనియు, లేక జన్మ కలిగినపుడు ఈశ్వరస్వరూపులుగా నుందురు. (షడక్షరము.)

౧౧౫. భద్రప్రియాయై నమఃll

తా. మంగళములందు శుభములందు ప్రీతికలదనియు, శ్రీదేవి మంగళస్వరూపురాలనియు భావము. (చతురక్షరము.)

౧౧౬. భద్రమూర్తయే నమఃll

తా. శ్రీదేవి శ్రేష్ఠమైనస్వరూపము కలదని భావము. (చతురక్షరము.)

౧౧౭. భక్తసౌభాగ్యదాయిన్యై నమఃll

తా. శ్రీదేవి తనభక్తులకు సకలసంపదలను ఇచ్చునదియనియు, లేక సుభగా నామము లలితాంబకే చెల్లును గనుక భక్తులకు సాయుజ్యముక్తిని ఇచ్చునదనియు భావము. (అష్టాక్షరము.)

౧౧౮. భక్తప్రియాయై నమఃll

తా. భక్తికలవానియందు ప్రేమకలది. భక్తి రెండువిధములుగా ఉన్నది. ముఖ్యమని, గౌణమని అంతరంగమందు ఈశ్వరసంబంధమైన చిత్తవృత్తివిశేషమందు గల ప్రీతి ముఖ్యభక్తి. గౌణమనఁగా బాహ్యమందు తనయిష్టదేవతాసేవాభజనా నామస్మరణాదులు. ఇవి అష్టవిధములు అని నవవిధములని దశవిధములని అనేకభేదములున్నవి. అట్టిభక్తిగలవారియందు ప్రేమకలది. (చతురక్షరము.)

౧౧౯. భక్తిగమ్యాయై నమఃll

తా. ౧. భక్తిచేతను పొందఁదగినదని, మోక్షమందు ప్రేమగలవాఁడై అంతరంగ బహిరంగములందు భక్తిగలిగిన ఆత్మానాత్మవిచారపరునకు శ్రీదేవియొక్క నిజరూపము ప్రత్యక్షమగును. అదియే మోక్షమని శ్రుతులవలనఁ జెప్పఁబడుచున్నది.

౨. నిజముగా తనవిగాని శరీరజీవాదులందు 'నాది; నేను' అనేభ్రమయే బంధము. మరల జన్మకారణము. దానినాశమే మోక్షమని శ్రుతుల అభిప్రాయము. (చతురక్షరము.)

౧౨౦. భక్తివశ్యాయై నమఃll

తా. స్వాత్మదేవత భక్తిచేత స్వాధీనమగునని స్వరూపజ్ఞానమం దాసక్తియే భక్తి అని పూర్వము వివరింపఁబడినది. శ్రీదేవియందు భక్తికలిగినపుడు ఆత్మానాత్మ

విచారణకలవానిగాఁ జేయును. ఆ విచారణవలన మధ్యనుకలిగిన దేహేంద్రియాదులే నేననెడి భ్రమ నివారణయైస్వాత్మయే సాక్షి(ప్రత్యగాత్మ)గా చిత్కలయే యున్నదని నిశ్చయజ్ఞానము కలుగును. అదియే జీవన్ముక్తి అనియు, మోక్షమనియు, ప్రసిద్ధి గనుక భక్తిచేత దేవత స్వాధీనము. (చతురశ్రము.)

౧౨౧. భయాపహాయై నమః.

తా. అరణ్యాదిస్థలములందును జలములందును వ్యాధి మొదలగు ఆపదలందును దేవీనామములను స్మరించినయెడల సకలభయములు నివారణమగునని శ్రుతులు స్మృతులు పురాణములు చెప్పుచున్నవి. (చతురశ్రము.)

౧౨౨. శాన్భవ్యై నమః.

తా. శంభునిభార్య శాంభవి. శాంభవీముద్ర అనియు కావచ్చును. తురీయావస్థయందు ఈముద్ర వినియోగము. ముద్రాలక్షణము. దృష్టి ఱెప్పపాటులేక బాహ్యమును చూచినట్లు అంతరంగమందు శిరోమధ్యనున్న చిత్కలయందు లక్ష్యముకలది శాంభవీముద్ర అని భావము. (త్ర్యశ్రము.)

౧౨౩. శారదారాధ్యాయై నమః.

తా. శ్రీదేవి సరస్వతీదేవిచేత పూజింపఁబడుచున్నది. వశిన్యాది వాగ్దేవతలచేతను పండితులచేతను పూజింపఁబడుచున్నందున ఈనామము కలది. (పంచాశ్రము.)

౧౨౪. శర్వాణ్యై నమః.

తా. పరమేశ్వరుని ఎనిమిదిస్వరూపములలోను శర్వనామము గలఈశ్వరుడు జలరూపముగా ప్రత్యక్షముగా నున్నాఁడు. తద్భార్య శర్వాణీరూపముగా శ్రీదేవి ఉన్నందున ఈనామము సిద్ధించినది. (త్ర్యశ్రము.)

౧౨౫. శర్మదాయిన్యై నమః.

తా. శర్మ శబ్దము సుఖమందును, బ్రాహ్మణులయందును వర్తించుచున్నందున భక్తులకు సుఖమును ఇచ్చునదియనియు, బ్రాహ్మణుఁడనఁగా బ్రహ్మను పొందఁగోరుచున్నవాఁడు, లేక బ్రహ్మస్వరూపుఁడు గాన బ్రహ్మపదవిని సాధకులకిచ్చునదియని భావము. (పంచాశ్రము.)

౧౨౬. శాంకర్యై నమః.

తా. భక్తులకు సుఖము కలుగఁజేయువాఁడు గనుక, శంకరుఁడు అని తద్భార్య శాంకరి అని భావము. (త్ర్యశ్రము.)

౧౨౭. శ్రీకర్యై నమః.

తా. భక్తులకు అష్టైశ్వర్యములను ఇచ్చునది యని భావము. (త్ర్యశ్రము.)

౧౨౮. సాధ్వ్యై నమః.

తా. లలితాంబ పాతివ్రత్యము ఇతరస్త్రీలకు పొందశక్యముకాదని కాలత్రయములయందును ప్రతిసృష్టియందును ప్రతికల్పమందును శంకరార్ధశరీరముగా నున్నది. (ద్వ్యశ్రము.)

౧౨౯. శరచ్చంద్రనిభాననాయై నమః.

తా. శ్రీదేవిముఖము శరత్కాలచంద్రునివలె నున్నది. (అష్టాశ్రము.)

౧౩౦. శాతోదర్యై నమః.

తా. శ్రీదేవి సన్నని నడుముకలదనిగాని, అనేకగుహలుగల హిమవంతునికూతురనిగాని సకలజనహృదయములందును చిదగ్నిరూపముగా ఉన్నదనిగాని శాతోదరి అనునామము కలిగినది. (చతురశ్రము.)

౧౩౧. శాన్తిమత్యై నమః.

తా. శ్రీదేవి శాంతమైన మనస్సుకలదని భక్తులయందు బోధ్యత్వము తీక్ష్ణత్వము లేనిదని భావము. శాంతినిపొందిన మనస్సుకలదనగా తురీయావస్థయందు మనోవృత్తులు లయమై బుద్ధిమాత్రము నిశ్చయమందున్నగాన ప్రజ్ఞానఘనమాత్రము శరీరముగా కలదని రహస్యార్థము. (చతురశ్రము.)

౧౩౨. నిరాధారాయై నమః.

తా. పరాశక్తి వివిధమైన ఆధారముగాని లేనిదయి సకలప్రపంచమునకును తానే ఆధారముగా ఉన్నది. దీపమునకు వత్తి తైలము ఆధారములు. అగ్నికి ఇన్ధనములు ఆధారములు. జీవునకు శరీరము ఆధారము. ఇటుల ఆధారములేని వస్తువులేదు. ఆట్లే సకలప్రపంచమునకు పరాశక్తియే ఆధారము. పరాశక్తివిమర్శకవస్తువు ఆధారముగాలేనందున ఆధారాపేక్షలేనిది సంవిద్రూపిణి. అని జ్ఞానమునకే సంవిత్తమని నామాంతరము. ఆదియేసాక్షి. దానియందు పునోలయము మోక్షమనఁబడుచున్నది. (చతురక్షరము.)

౧౩౩. నిరంజనాయై నమః.

తా. అంజనమనఁగా కాళిమ ఆవరణము అదిలేనిది గనుక నిరంజన అని కాళిమ అనఁగా మలత్రయము, స్థూలశరీరాభిమానము, ఆణవమలము, సూక్ష్మమాయికమలము, కార్మికమలము, తదుపరి తురీయకూటము, జ్యోత్స్నాలోకము, మలత్రయరహితము అచటచంద్రమండలమందు చిత్కలారూపముగా శ్రీదేవి యున్నందున నిరంజన అని ప్రసిద్ధికలిగినది. అత్యంతము సంతోషముకలదనియు చెప్పవచ్చును. ఆనందస్వరూపిణి కావున నిట్టియర్థము కలిగియున్నది. (చతురక్షరము.)

౧౩౪. నిర్లేపాయై నమః.

తా. లేపమనఁగా కర్మసంబంధము. అది లేనిదిగాన నిర్లేప అనివాడుక. (త్ర్యక్షరము)

౧౩౫. నిర్మలాయై నమః.

తా. ఆణవాదిమలత్రయము, అవిద్యారూపము, సూర్యసన్నిధియందు అంధకారము లేనటుల, అవిద్యాసంబంధము లేనిదిగాన నిర్మల అని నామము కలిగినది. (త్ర్యక్షరము.)

౧౩౬. నిత్యాయై నమః.

తా. సృష్ట్యాదిని అంతమందును, మధ్యను ఉన్నది. నాశరహిత గనుక నిత్య అని నామము కలిగినది. (ద్వ్యక్షరము.)

౧౩౭. నిరాకారాయై నమః.

తా. ఆకారము లేనిదని కరచరణాదిరూపము గుణత్రయమువలన కలుగుచున్నది. పరాశక్తి గుణములకు పూర్వవర్తినిగాన ఆకారములేని దనియు భావనకు తేజోమయ యనియు భావము. (చతురక్షరము.)

౧౩౮. నిరాకులాయై నమః.

తా. చిత్తచాంచల్యము లేనిది. (చతురక్షరము.)

౧౩౯. నిర్గుణాయై నమః.

తా. ఎట్టిగుణములు లేనిదని శ్రుతులుకూడ చెప్పుచున్నవి. (త్ర్యక్షరము.)

౧౪౦. నిష్కలాయై నమః.

తా. నిష్కలయనఁగా కలారహిత. కల అనఁగా అంశము బిందురూపమైన పూర్ణమునుండిఅంశలు కలుగుచున్నవిగాన నిష్కల అనినందున పూర్ణత్వము ద్యోతమగుచున్నది. (త్ర్యక్షరము.)

౧౪౧. శాన్తాయై నమః.

తా. శాంతమైన స్వభావముకలదని, లేక శవర్ణమునకు ముందుగా నున్న అమృతబీజస్వరూపమని, నిస్తరంగమైన అమృతసరస్సని ఫలితార్థము. (ద్వ్యక్షరము.)

౧౪౨. నిష్కామాయై నమః.

తా. నశించిపోయిన ఇచ్ఛకలది. "సంపూర్ణకామస్యకిమిచ్ఛేతి. శ్రుపూర్ణమదః పూర్ణమిద మితి శ్రుతేః. నిష్కామయతీతివా" నామము. (త్ర్యక్షరము.)

౧౪౩. నిరుపప్లవాయై నమః.

తా. వివిధమైననాశముగాని ఉపద్రవముగాని లేనిదని యిరువదినాలుగుతత్త్వములకును, వృద్ధిక్షయములు, న్యూనాధికములు కలవు. ఇరువదిఅయిదవకల ఆత్మస్వరూపము, దానికి నాశములేదు. (పంచాక్షరము.)

౧౪౪. నిత్యముక్తాయై నమః.

తా. శ్రీదేవిభక్తులు నిత్యముక్తులని, ఆట్టిభక్తులుగలదని భావము.(చతురక్షరము.)

౧౪౫. నిర్వికారాయై నమః.

తా. శ్రీదేవి పరమాత్మస్వరూపము గాన వివిధమైనమార్పులు లేనిది. అవ్యక్త మహదాదులు మార్పుగలవి. వానికి సత్తారూపముగా నున్నదని భావము.
(చతురక్షరము.)

౧౪౬. నిష్ప్రపంచాయై నమః.

తా. పృథివ్యాదిపంచభూతసంబంధము లేనిది, వానికి ఆశ్రయముగా నున్నది. ఆజ్ఞాకమలమునుండి దిగువనున్న కూటత్రయము, పంచభూతమయము,ఆపైది తురీయ కూటము, అచటనున్న చిత్కల ప్రపంచసంబంధము లేనిది, శాంతమైనది, మంగళ స్వరూపము, రెండవవస్తువులేనిది తురీయమని, మాండూక్యకారిక. (చతురక్షరము.)

౧౪౭. నిరాశ్రయాయై నమః.

తా. సకలమునకు బ్రహ్మము ఆశ్రయముగా నున్నందున, బ్రహ్మమునకు మఱి యొకవస్తువు ఆశ్రయాపేక్ష లేదని భావము. బ్రహ్మకు శరీరమాశ్రయముగా ఉన్నదను చార్వాకమతము నిషేధింపఁ బడినది. (చతురక్షరము.)

౧౪౮. నిత్యశుద్ధాయై నమః.

తా. ప్రపంచోత్పత్తికి పూర్వమందును, పరమందును స్థితిలోను, మాలిన్యరహితమైనది ఆణవాదిమలత్రయసంబంధములేనిదని, సాక్షియగు పురుషుఁడు పాదరసము వలెను, దేనిని అంటనివాఁడని శ్రుతి. శ్రు. అస్పర్శశ్చ మహాఁ శుచిః.'(చతురక్షరము.

౧౪౯. నిత్యబుద్ధాయై నమః.

తా. ౧. సుషుప్తి స్వప్న జాగ్రత్తురీయములందు సమముగా ప్రకాశించుచున్న "చిద్రూపిణి"యని భావము. శ్రు. నహి విజ్ఞాతు ర్విజ్ఞాతే ర్విపరిలోపోవిద్యత' ఇతి. శ్రుతి.

౨. షడ్దర్శనపూజయందు జైనదర్శనోపాస్యముగా దేవికి పూజావిధానము నిరూపితమయి యుండుటచేత తదుపాస్యయగు "తారాదేవీస్వరూపిణి" యనియు చెప్పవచ్చును. (చతురక్షరము.)

౧౫౦. నిరవద్యాయై నమః.

తా. తనభక్తులయొక్క అవిద్యారూపమైన పాపమును పోఁగొట్టి రక్షించునదియు, సరవ బాధలను తొలగించునదియు, ఆట్టిజ్ఞానమును కలుగఁజేయునదియు నని భావము. శ్రు. "నిరవద్యం నిరంజన" మిత్యాది శ్రుతేశ్చ "అవద్యా న్నరకా న్నిర్గతా యత్సాదాదితివా." (చతురక్షరము.)

౧౫౧. నిరన్తరాయై నమః.

తా. పృథివ్యాద్యాకాశాంతపంచభూతములును, త్రిపుటియు, స్పష్టమైన భేదధర్మములు కలవి. అటులనే బ్రహ్మయు, ఒకపదార్థముగా భేదబుద్ధితో భావింపఁగూడదనియు, సర్వపరిపూర్ణమనియు భావము. (చతురక్షరము)

౧౫౨. నిష్కారణాయై నమః.

తా. సకలప్రపంచమునకును కారణముగా నున్న బ్రహ్మమునకు కారణాన్తరము లేదు. కారణకార్యభావరహితము నిత్యమనియుభావము. బ్రహ్మమును పుట్టించువాఁడును, ఆతనికి ప్రభువును లేఁడని శ్రుతి. శ్రు. 'నచాస్య కశ్చి జ్జనితానచాధిప ఇతిశ్రుతేః.'
(చతురక్షరము.)

౧౫౩. నిష్కలంకాయై నమః.

తా. కలంకరహితమైనదనియు, ప్రకాశమానమైనదనియు భావము. (చతురక్షరము.)

౧౫౪. నిరుపాధయే నమః.

తా. స్ఫటికమందున్న లోహితత్వమునకు మంకెనపుష్పము ఉపాధిగానున్నది. అటుల బ్రహ్మస్వరూపిణియగు శ్రీదేవికి వస్త్వంతరాపేక్ష లేదనియు, స్వప్రకాశస్వరూపిణియనియు భావము. (చతురక్షరము.)

౧౫౫. నిరీశ్వరాయై నమః.

తా. సకలమునకుఁ దానే ప్రభువై యుండగా, తనకు ప్రభువులేనిది. (చతురక్షరము.)

౧౫౬. నీరాగాయై నమః

తా. అభిలాష లేనిది. పూర్ణత్వమును పొందిన సకలలోకికలు కలది. (త్ర్యక్షరము.)

౧౫౭. రాగమథనాయై నమః.

తా. పరదేవత తనభక్తులకు వైరాగ్యస్వరూపజ్ఞానమును కలుగఁజేసి గ్రామ్య భోగాభిలాషను పోఁగొట్టునది. (పంచాక్షరము.)

౧౫౮. నిర్మదాయై నమః.

తా. మదరహితమైనదనియు, సర్వదా జాగరూకత్వగలదనియు భావము. (త్ర్యక్షరము.)

౧౫౯. మదనాశిన్యై నమః.

తా. భక్తులయొక్క దుర్మదమును, మత్తతను పోఁగొట్టునది. (పంచాక్షరము.)

౧౬౦. నిశ్చింతాయై నమః.

తా. చింత అనఁగా మనస్సునకు విచారమును, దుఃఖమును కలుగఁజేయుం స్మరణము, అట్టివిచారము లేనిది. (త్ర్యక్షరము.)

౧౬౧. నిరహంకారాయై నమః.

తా. అహంకారము సాత్వికాదివిభేదముతో త్రివిధముగానున్నది. స్థూల శరీరమందు నేనను అహంకారము తామసము. సూక్ష్మశరీరాభిమానము రాజసము. కారణ శరీరాభిమానము సాత్వికము. ఈత్రివిధాహంకారములును బంధకారణములే. అట్టియహంకారత్రయములేనిది తననిజరూపము చిత్కల అని తెలియుటయే మోక్షము. (పంచాక్షరము.)

౧౬౨. నిర్మోహాయై నమః.

తా. స్వస్వరూపవిస్మృతి, అసత్యములైన ప్రపంచేంద్రియ స్థూలాదిదేహాదికములందు సత్యత్వజ్ఞానము ఇవి మోహ మనఁబడును. ఇట్టిమోహములేనిది. (త్ర్యక్షరము.)

౧౬౩. మోహనాశిన్యై నమః.

తా. మోహమనఁగా ద్వైతవృత్తి. ఏకత్వజ్ఞానమును భక్తులకుఁ గలుగఁజేయుం నది గాన మోహనాశిని. శ్రు. 'ఏకమేవాద్వితీయం బ్రహ్మ' ఏకత్వజ్ఞానము కల వారికి శోకమోహాదులు లేవని శ్రుతి. (పంచాక్షరము.)

౧౬౪. నిర్మమాయై నమః.

తా. దేహజీవప్రపంచాదులందు సత్యత్వబుద్ధియే మమకారము. అఖండాకార బ్రహ్మజ్ఞానముచేత ద్వైతజ్ఞాననాశము నిర్మమత్వము. అట్టినిర్మమత్వముగలదని భావము. (త్ర్యక్షరము.)

౧౬౫. మమతాహన్యై నమః.

తా. భక్తులయొక్కమమకారమును పోఁగొట్టునది. జీవ శరీరాదులం దహం భావమే మమత. అమమత్వము అద్వైతవృత్తియు, నిజమయిన స్వస్వరూపపరిజ్ఞానము లేనిది పోదుగనుక అట్టిజ్ఞానమును కలుగ చేయునది. (పంచాక్షరము.)

౧౬౬. నిష్పాపాయై నమః.

తా. పాప మనఁగా అజ్ఞానము, అవిద్య, అట్టిది లేనిది "నిష్పాప" యనిచెప్పఁ బడును. వస్తువిమర్శవలన సత్యము తెలియును. అందువలన 'విమర్శరూపిణి' అని భావము. (త్ర్యక్షరము.)

౧౬౭. పాపనాశిన్యై నమః.

తా. శ్రీదేవి స్వమంత్రోపాసనపూజాస్మరణాదులానర్చ భక్తుల పాపములను నశింపచేయును. పాద్మే, పుష్కరఖండే:—"మేరుపర్వతమాత్రోఽపి రాశిః పాపస్య కర్మణాం, కాత్యాయనీం సమాసాద్య నశ్యతి తృణమాత్రకః." దేవీభాగవతే:—"ఛిత్వా ఛిత్వాచ భూతాని హత్వా సర్వమిదం జగత్, ప్రణమ్య శిరసా దేవీం న స పాపైర్విలిప్యతే"తి. బ్రహ్మాండపురాణేఽపి:—"వర్ణాశ్రమవిహీనానాం పాపిష్ఠానాం నృణామపి, యద్యుపహ్వానమాత్రేణ దుష్కృతం సుకృతాయతే" ఇత్యాది బహువచనాని సన్తి. (పంచాక్షరము.)

౧౬౮. నిష్క్రోధాయై నమః.

తా. ఒకరియందు ద్వేషముగాని, ఒకరియందు ప్రియముగాని లేనిది. 'నమే ద్వేష్యోఽస్తినప్రియః' అని భగవద్గీత. (త్ర్యక్షరము.)

౧౮౯. క్రోధశమనైక్య నమః.

తా. భక్తులకు బంధకారణమును, అరిషడ్వర్గాంతర్గతమును అగు క్రోధమును నశింపఁ జేయునది గాన యీనామము కలిగినది. (పంచాక్షరము.)

౧౭౦. నిర్లోభాయై నమః.

తా. గొప్ప ఔదార్యముకలదైనందున లోభగుణము లేనిది. స్వభక్తులకు తన సర్వస్వమును, తనభర్తను, తనస్వరూపమును కూడ ఇచ్చుచున్నది గాన లోభత్వమే లేనిది. (త్ర్యక్షరము.)

౧౭౧. లోభనాశిన్యై నమః.

తా. స్వభక్తులయందున్న సకలసుగుణములను సంహరించునట్టిలోభగుణమును నశింపఁ జేయునది. (పంచాక్షరము.)

౧౭౨. నిస్సంశయాయై నమః.

తా. భోయినసంశయము గలదని చిత్కలను, విచ్ఛిన్నఁగా దేహేంద్రియాదులు మిథ్యలగుచున్నని స్వాత్మసాక్షాత్కార మైనపుడు నిస్సంశయముగా నున్నది. (చతుర్థక్షరము.)

౧౭౩. సంశయఘ్న్యై నమః.

తా. భక్తులయొక్క సర్వసంశయములను పోగొట్టునది. శ్రు. "ఛిద్యంతే సర్వసంశయాః." (చతుర్థక్షరము.)

౧౭౪. నిర్భవాయై నమః.

తా. జననము లేనిది, బ్రహ్మస్వరూపిణిగావున ఆనాది. శ్రు. "అనాదిమత్పరం బ్రహ్మేతి." శ్రుతేః (త్ర్యక్షరము.)

౧౭౫. భవనాశిన్యై నమః.

తా. శ్రీదేవి స్వభక్తులయొక్క బంధకారణమైన సంసారరూపమయినజ్ఞానమను పునర్జన్మ బీజమును నశింపఁ జేయునది. (పంచాక్షరము.)

౧౭౬. నిష్వికల్పాయై నమః.

తా. శూన్యమనేశబ్దజన్యజ్ఞానము, అస్తిఅను శబ్దమువలన పోయినది, గాన వికల్పరహితయనియు, తురీయావస్థయందు వృత్తి శూన్యమగుచున్నందున వికల్పరహితయనియు, తనకంటెవేఱగు వస్తువు లేనందునను సకలము తానే అయినందునను వికల్పరహితయని భావము. (చతుర్థక్షరము.)

౧౭౭. నిరాబాధాయై నమః.

తా. సత్యమైనచిత్కలయందు ద్వైతజ్ఞానముచేత జగజ్జీవాదులు కల్పితములుగానున్నవి. నిజమైన జ్ఞానము కలిగినపుడు ఆ జగదాదులకు బాధ కలుగుచున్నది గాని ఆదియందున్న చిత్కలకు బాధలేదు గాన 'నిరాబాధా' అని చెప్పఁబడుచున్నది. (చతుర్థక్షరము.)

౧౭౮. నిర్భేదాయై నమః.

తా. పరాశక్తి పరశివునితోఁ గొంచెమైనను భేదము లేనిది. ప్రపంచమందుగల భేదజ్ఞానము ప్రకృతిసంబంధము గాన పరాశక్తి అభేదస్వరూపము. సర్వాంతర్యామి సర్వపూర్ణత్వము గలది. తనభక్తులను భేదజ్ఞానహేతులనుగాచేసి మహావాక్యార్థబోధను గలుగఁజేసి బ్రహ్మపరోక్షజ్ఞానము కలవారినిగా చేయునదియని భావము. (త్ర్యక్షరము.)

౧౭౯. భేదనాశిన్యై నమః.

తా. తనభక్తులకు శరీరజీవాదులు నేనను భేదజ్ఞానమును నశింపఁజేసి బ్రహ్మాత్మలకు అభేదమనేజ్ఞానమును కలుగఁజేయునది. (పంచాక్షరము.)

౧౮౦. నిర్నాశాయై నమః.

తా. శ్రీదేవి నాశరహితమైనదని, జననమరణరహితయని భావము. "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" యని శ్రుతి. (త్ర్యక్షరము.)

౧౮౧. మృత్యుమథన్యై నమః.

తా. తమభక్తులకు మృత్యువును మరణభర్తను నశింపఁ జేసి, అమృతత్వమను మోక్షమును ఇచ్చునది యనియు, శ్రీవిద్యోపాసకులను రుద్రస్వరూపులనుగాఁ జేయునదియని భావము. (పంచాక్షరము.)

౧౮౨. నిష్క్రియాయై నమః.

తా. విహితనిషిద్ధక్రియలు లేనిది, త్రిపుటిభేదమును నశింపఁజేసి తానే త్రిపుటిగానుండి భక్తులకు తురీయజ్ఞానమును కలుగఁజేయునది యని భావము.
(త్ర్యక్షరము.)

౧౮౩. నిష్పరిగ్రహాయై నమః.

తా. సర్వకామపరిపూర్తిగలది గనుక ప్రతిగ్రహము త్యాగము అనే ధర్మములు లేనిదనియు, భక్తులనుకూడ అట్టివారినిగానే జేయునది యనియు భావము.
(పంచాక్షరము.)

౧౮౪. నిస్తులాయై నమః.

తా. తనతో సమానమయినట్టిగాని, అధికమయినట్టిగాని, వేఱయినవస్తువు లేనిది.
(త్ర్యక్షరము.)

౧౮౫. నీలచికురాయై నమః.

తా. నల్లని తుంటలములు గలది (సౌందర్యలక్షణము).
(పంచాక్షరము.)

౧౮౬. నిరపాయాయై నమః.

తా. నాశరహితమైన నిత్యవస్తువు. శ్రు. "సత్యంజ్ఞానమనన్తం బ్రహ్మేతి".
(చతురక్షరము.)

౧౮౭. నిరత్యయాయై నమః.

తా. న్యూనాధికధర్మరహిత యనియు, భావాభావధర్మరహితయనియు భావము. (చతురక్షరము.)

౧౮౮. దుర్లభాయై నమః.

తా. యోగులకుకూడ పొందశక్యముకానిది, భాగ్యహీనులకు లభ్యముకానిది.
(త్ర్యక్షరము.)

౧౮౯. దుర్గమాయై నమః.

తా. భాగ్యహీనులకు పొందశక్యముకానిది. (త్ర్యక్షరము.)

౧౯౦. దుర్గాయై నమః.

తా. ౧. దుర్గుఁ (డనేరాక్షసుఁ)డు ఇన్ద్రాదిదేవతలను బాధింపఁగా వారు పరాశక్తిని ప్రార్థింపఁగా ప్రత్యక్షమై ఆరాక్షసుని వధించి దేవతలను శత్రుబాధనుండి రక్షించినది గాన దుర్గానామము శ్రీలలితాంబికకు సిద్ధమైనది. (ద్వ్యక్షరము.)

౨. కాశీక్షేత్రమనందు సుబాహువను రాజునకు వరములొసంగి అతనిచేత సంప్రార్థితయై ఆచ్చట "దుర్గా" దేవియను పేరుతో నివసించునటుల అనుగ్రహించిన శ్రీలలితాంబికయొక్క అవతారనామము.

౩. నవవర్షవయస్సుఁ దొమ్మిదిసంవత్సరముల వయస్సుకలిగి, పెండ్లికాని బాలికకు (కన్యకు) దుర్గయని పారిభాషికనామము. తత్స్వరూపిణియని భావము.

౧౯౧. దుఃఖహన్త్ర్యై నమః.

తా. సంసారదుఃఖములను భక్తులకుఁ బోఁగొట్టినది. ఆధ్యాత్మికములు వ్యాధి మొదలగునవి. ఆధిభౌతికములు మృగాద్యుపద్రవములు. ఆధిదైవికములు అశనిపాతాదులనెఱి తాపత్రయములను భక్తులకు హరింపఁజేయునది.
(చతురక్షరము.)

౧౯౨. సుఖప్రదాయై నమః.

తా. తనభక్తులకు ఐహికసుఖములను, అంతమందు కైవల్యమును ఇచ్చునది.
(చతుర్థక్షరము.)

౧౯౩. దుష్టదూరాయై నమః.

తా. కువాదములుచేయు దుర్జనులకు దూరముగా నున్నది. వారికి పొంద శక్యముకానిది. (చతురక్షరము.)

౧౯౪. దురాచారశమన్యై నమః.

తా. తనభక్తులయొక్క అజ్ఞానకృతశాస్త్రవిరుద్ధమైన దురాచారదోషములను, భూజపస్మరణాదులచేత పోఁగొట్టుచున్నది. (సప్తాక్షరము.)

౧౯౫. దోషవర్జితాయై నమః.

తా. రాగద్వేషాదిదోషములు లేనిది. (పంచాక్షరము.)

౧౯౬. సర్వజ్ఞాయై నమః.

తా. భూతభవిష్యద్వర్తమానజ్ఞానములు కలది. (త్ర్యక్షరము.)

౧౯౭. సాన్ద్రకరుణాయై నమః.

తా. భక్తులయందు విస్తారమైన కరుణకలది. (పంచాక్షరము.)

౧౯౮. సమానాధికవర్జితాయై నమః.

తా. పరదేవతతో సమానులుగాని అధికులుగాని దేవతాన్తరము మటియెవరును లేదని భావము. (అష్టాక్షరము.)

౧౯౯. సర్వశక్తిమయ్యై నమః.

తా. శ్రీచక్రమందుగల అణిమాదిభగమాలిని పర్యంతమయిన శక్తిసముదాయము, బాలాశ్యామలాదిశక్తులు, సకలమంత్రములందున్న శక్తిబీజములు ఇనియన్నియు శ్రీదేవిస్వరూపములే యనిభావము. (షడక్షరము.)

౨౦౦. సర్వమఙ్గలాయై నమః.

తా. శ్రీదేవియందు సకలమంగళములు ఉన్నందున సర్వమంగళ అనియు, సకల శుభములు శ్రీదేవి స్వరూపము లనియు భావము. (పంచాక్షరము.)

ఇతి శ్రీమత్పదవాక్యప్రమాణపారావారపారీణధురీణ సర్వతన్త్రస్వతన్త్ర శ్రీమద్గురుదేశికసమయాచారవిద్యోద్ధారక ప్రకాశానన్దనాథగురు చరణారవిన్దసేవాపరాయణ సత్యానన్దనాథకరకమల సంజాతాస్థైర్యాసులునను, కాశికసగోత్రోద్భవ భాగీరథీరాయశాస్త్రులవారిద్వితీయపుత్రులను జ్ఞానానన్దనాథదీక్షానామవిరాజితులును, ఆగు బ్రహ్మశ్రీ సింహంభట్ల రామమూర్తిశాస్త్రులవారిచేత వ్రాయఁబడిన బ్రహ్మాణ్డపురాణాన్తర్గత హయగ్రీవాగస్త్యసంవాదరూప శ్రీలలితాదివ్యనామ సహస్రస్తోత్రమందు ద్వితీయ శతకమునకు పరిమళమను సంజ్ఞగల ప్రతినామతాత్పర్యము సమాప్తము.

శ్రీ లలితా పరదేవతార్పణమస్తు.

శ్రీ రస్తు.

శ్రీ లలితాసహస్రనామావళి

తృతీయశతకము.

౨౦౧. సద్గతిప్రదాయై నమః.

తా. శ్రీదేవి తనయొక్క పూజా, జప స్మరణాదికృత్యములచే నానాత్వభక్తజనులకు ఇహలోకమందు సర్వసుఖములను, పరమందు స్వర్గాది మోక్షాన్తములగు సద్గతులను, లేక బ్రహ్మము నెఱుంగునట్టిజ్ఞానమును ఇచ్చునదియని భావము. (పంచాక్షరము.)

౨౦౨. సర్వేశ్వర్యై నమః.

తా. నామరూపాత్మకమైన సకలప్రపంచమునకును ప్రభ్వి యనిభావము. (చతురక్షరము.)

౨౦౩. సర్వమయ్యై నమః.

తా. శివాది జీవ్యన్తమైన ప్రపంచము షడధ్వలతో నిండియున్నది. అది పరమేశ్వరుని విద్రూపముగాన శివశక్తులకు భేదము లేనందునను, షడధ్వల ద్వారా సర్వకారణమైన పరాబిన్దువువలన క్రమముగా వికసించినది గాన సకలము పరాస్వరూపమని సువర్ణముచే నిర్మితమైన వస్తుసమూహమంతయు స్వర్ణమయమయినటుల, మృత్తికచే నిర్మితమయిన ద్రవ్యత్రయము మృణ్మయమయినట్లుల పరాశక్తిచేత నిర్మితమయినదంతయు పరాశక్తిమయమే యని భావము. (చతురక్షరము.)

౨౦౪. సర్వమన్త్రస్వరూపిణ్యై నమః.

తా. సప్తకోటిమహామంత్రములును శ్రీదేవియొక్కస్వరూపములు. మంత్రములు పంచాశద్వర్ణమయములు. వర్ణములు వైఖరీరూపములు. వైఖరి పరాబిన్దువులవలన క్రమముగా కలిగినది గాన సకలమంత్రములు పరాశక్తిస్వరూపములని భావము. (అష్టాక్షరము.)

౨౦౫. సర్వయంత్రాత్మికాయై నమః.

తా. లోకమందు దేవత లెందఱో అన్నిమంత్రములును, అన్నియంత్రస్థులును గలవు. సకలమంత్రములు దేవతలు శ్రీదేవీస్వరూపము లెటులనో, అట్లే సకలయంత్రములును శక్తిమయములుగా ఉన్నవి. సకలయంత్రములందును ప్రాణశక్తి ఆత్మగా ఉన్నందున ఈనామము సార్థకమ్ముగా ఉన్నదని భావము. (షడక్షరము.)

౨౦౬. సర్వతంత్రరూపాయై నమః.

తా. వామకేశ్వరాద్యష్టకలతంత్రస్థులును దేవీప్రతిపాదకములే గాన 'సర్వతంత్రరూపా' అనినామము. కేవలవామాచారయుక్తములైన చతుష్షష్టితంత్రములును, బ్రాహ్మణోచ్ఛిష్టమైన స్వతంత్రతంత్రస్థులును అని సర్వశబ్దసార్థకము. స్మృ. "బహుభాషాప్యాగమైర్భిన్నాః పాషండసిద్ధిహేతవః, త్వయ్యేవ నిపతంత్యేతే స్రోతస్వినర్ణవా ఇవే"తి. (షడక్షరము.)

౨౦౭. మనోన్మన్యై నమః.

తా. భ్రూమధ్యమునుండి ఎనిమిదవచక్రము బ్రహ్మరంధ్రమునకు క్రిందుగా మనోన్మనస్థానము, మనోలయస్థానమని, అచట అహోరాత్రభేదము లేదని నిర్వికల్పము, శివశక్తిమేళనరూపము అని, రుద్రయక్రమనిచెప్పఁబడుచున్నది. (స్మృ. "మనోన్మనాయనమ ఇతి - నిరస్తవిషయాసఙ్గం సన్నిరుద్ధం మనోహృది, యదాయాత్యున్మనీభావం తదా తత్పరమం పదమితి. ధ్యానధ్యాతృధ్యేయభావో యథా నశ్యతినిర్భరం, తథోన్మనత్వం భవతి జ్ఞానామృతనిషేవణాత్" ఇతి.)

౨౦౮. మహేశ్వర్యై నమః.

తా. త్రిమూర్తులు సగుణులు, మహేశ్వరుఁడుమాత్రము నిర్గుణుఁడు, ఈత్రిమూర్తులకు కారణస్వరూపుఁడు, నిర్గుణుఁడగు మహేశ్వరునిభార్య మహేశ్వరియు నిర్గుణస్వరూపిణియే గాన తురీయమిశ్రునమని భావము. (చతురక్షరము.)

౨౦౯. మహాదేవ్యై నమః.

తా. ౧. సకలదేవతలకంటె అధికుఁడగు పరమేశ్వరునకు మహాదేవనామము కలవాఁడు. అతనిభార్య స్వశక్తిరూపిణియే గాన మహాదేవి అని నామసిద్ధి కలిగినది. (చతురక్షరము.)

౨. గండకీనదియందుగల చక్రతీర్థము నధిష్ఠించియున్న పీఠదేవికి 'మహాదేవి' యని ప్రసిద్ధి. తత్స్వరూపిణి యని భావము.

౨౧౦. మహాలక్ష్మ్యై నమః.

తా. ౧. సాంబమూర్తి వామోరువునందున్న పరదేవత యొక్క తేజస్సమూహము శక్తిరూపముగా నావిర్భవించినది. ఆపరమేశ్వరియే మహాలక్ష్మి అని భావము.

౨. కరవీర క్షేత్రాధిష్ఠానదేవత 'మహాలక్ష్మి' తత్స్వరూపిణియని భావము. (చతురక్షరము.)

౨౧౧. మృడప్రియాయై నమః.

తా. సకలజనులకు సుఖమును కలుగఁజేయు సత్వగుణాశ్రయుఁడైన ఈశ్వరుఁడు మృడనామముగలవాఁడు. ఆతనిభార్య కనుక 'మృడప్రియ' అని భావము. (చతురక్షరము.)

౨౧౨. మహారూపాయై నమః.

తా. ౧. మూర్తిత్రయము సర్వకారణముగల్ల శివరూపముగల పరాశక్తి, మహారూపా అని బ్రహ్మస్వరూపిణి అని భావము.

౨. ప్రధాన, పురుష, వ్యక్తకాలములను రూపచతుష్టయముకంటె ఉత్కృష్టమయిన రూపముగలది కావున 'మహారూప' యని చెప్పఁబడుచున్నది. (చతురక్షరము.)

౨౧౩. మహాపూజ్యాయై నమః.

తా. సర్వజనపూజ్యులైన త్రిమూర్తులచేత పూజింపఁబడుచున్నది గాన మహాపూజ్యా అని ప్రసిద్ధి. (చతురక్షరము.)

౨౧౪. మహాపాతకనాశిన్యై నమః.

తా. గొప్పవైన బ్రహ్మహత్యాదిమహాపాపములుకూడ పరాశక్తినామస్మరణము వలన నశించుచున్నవి గాన మహాపాతకనాశిని అని నామము కలిగినది. "బహునాత్రకిము క్తేన శ్లోకార్ధేన వదామ్యహం, బ్రహ్మహత్యాశతంవాఽపి శివపూజావినాశయే"దితి. (అష్టాక్షరము.)

౧౧౫. మహామాయాయై నమః.

తా. బ్రహ్మాదులకుఁగూడ మోహమును గలుగఁజేయునది గాన మహామాయ అని పేరు గలిగినది. (చతురక్షరము.)

౧౧౬. మహాసత్త్వాయై నమః.

తా. విశేషమైనబలము గలదని భావము. (చతురక్షరము.)

౧౧౭. మహాశక్త్యై నమః.

తా. గొప్పసామర్థ్యము కలదని భావము. (చతుర్దక్షరము.)

౧౧౮. మహారత్యై నమః.

తా. జ్ఞానులకు విషయపాంచలకంటె నెక్కువ తోరిక పరదేవతయందుఁ గలదు గాన మహారతి అని నామము కలిగినది. (చతురక్షరము.)

౧౧౯. మహాభోగాయై నమః.

తా. నిరతిశయసుఖముగాని, మితిలేనిధనముగాని కలదని భావము. (చతురక్షరము.)

౧౨౦. మహైశ్వర్యాయై నమః.

తా. అధికమైన ప్రభుత్వమును, అత్యంతమైన ఐశ్వర్యమును కలదనిభావము. (చతురక్షరము.)

౧౨౧. మహావీర్యాయై నమః.

తా. గొప్పసామర్థ్యముగాని గొప్పప్రభుత్వముగాని గొప్పతేజస్సుగాని కలది. (చతురక్షరము.)

౧౨౨. మహాబలాయై నమః.

తా. గొప్ప చతురంగసేనలుగాని పరాక్రమసామర్థ్యములుగాని దేవీభక్తులైన భుసుండాదివాయసములుగాని గలదని భావము. యోగవాసిష్ఠరామాయణమందు వసిష్ఠు

నితో భుసుండుఁడనుశాకము స్వవృత్తాంతమును చెప్పుచుఁ దనకు శ్రీదేవిపరమువలన చిరస్థిరాయు దీర్ఘదర్శనము కలిగినదని చెప్పెను. (చతురక్షరము.)

౧౨౩. మహాబుద్ధ్యై నమః.

తా. శ్రీదేవి గొప్పబుద్ధిగలది కనుక 'మహాబుద్ధి' యని చెప్పఁబడును. ఎట్టిబుద్ధిచేత బ్రహ్మజ్ఞానము కలుగుచున్నదో, అదియే మహాబుద్ధి. అదియే స్వస్వరూపజ్ఞానము. ఎవనిచేత బ్రహ్మవస్తువు చిత్కల అని తెలియఁబడుచున్నదో, వాఁడే శక్తులమును తెలిసినవాఁడగును. వాఁడే మహాబుద్ధిగలవాఁడని భావము.

౧౨౪. మహాసిద్ధ్యై నమః.

తా. అణిమాద్యష్టసిద్ధులు గలది 'మహాసిద్ధి' యని భావము. (చతురక్షరము.)

౧౨౫. మహాయోగేశ్వరేశ్వర్యై నమః.

తా. మహాయోగేశ్వరులకు ప్రభ్వి, బ్రహ్మవిష్ణురుద్రులు యోగీశ్వరులు. వారికి ప్రభ్వి యని భావము. (అష్టాక్షరము.)

౧౨౬. మహాతంత్ర్యాయై నమః.

తా. లోకమందు తులార్ణవాద్యనేకతన్త్రములు, అల్పఫలదములు కలవు. శ్రీవిద్యాతన్త్రము స్వతన్త్రతన్త్రమని మహాతంత్రమని శాదివిద్యాతన్త్రము ప్రసిద్ధము. ఆట్టి స్వరూపము గలదని భావము. (చతురక్షరము.)

౧౨౭. మహామన్త్రాయై నమః.

తా. సప్తకోటిమహామన్త్రములను ఆత్మపరముగానే యున్నందున, మహామంత్రస్వరూపిణి అనియు, శాబరములకును మన్త్రసంజ్ఞ కలదు గాని అవి కేవలము ఐహికఫలము నిచ్చునవి. కావున మహామంత్రము లనంబడఁ జాలవు. శ్రీవిద్యాషోడశాక్షరీమన్త్రము మాత్రము మహామన్త్రమనఁబడును. (చతురక్షరము.)

౧౨౮. మహాయన్త్రాయై నమః.

తా. మహాయన్త్రశబ్దము శ్రీచక్రమునందు రూఢి. శ్రీచక్రమునకు సిద్ధవ్రజ మనియు, శ్రీవిద్యయగు కాదివిద్యాతంత్రమునకు స్వతన్త్రతన్త్రమనియు; ఈశ్వరముఖోద్భూతమైన బిరుదులు గలవుగాన శ్రీచక్రరూపమైనది 'మహాయన్త్ర'యని భావము. (చతురక్షరము.)

౨౯. మహాసనాయై నమః.

తా. పృథివిమొదలు ముప్పదియాఱు తత్వములును, ఆసనముగాఁ గలదని సకల తత్వములను ఆశ్రయించియున్నది కనుక 'మహాసన'యని భావము. (చతురక్షరము.)

౩౦. మహాయాగక్రమారాధ్యాయై నమః.

తా. శ్రీచక్రార్చనము బ్రాహ్మణులు. కల్పసూత్రప్రకారము భూపురాదిబిన్దున్యాసము, చతుష్షష్ట్యుపచారములచేత పూజించుట మహాయాగమని, ఇతరయాగములు విలంబకాలమందు ఫలమునిచ్చును కనుక బహిర్యాగము. రెండవది అంతర్యాగము. అదియు సగుణము, నిర్గుణము, సాధారణము, నిరాధారము. ఈ భేదములను తెలిసికొని భావనోపనిషత్ప్రకారము అంతరంగమందు చేయునది అంతర్యాగమని ఉభయమును అధికారభేదముచేత మహాయాగమనఁబడుచున్నది. అట్టి విధిచేత ఆరాధింపఁదగినదని భావము. (అష్టాక్షరము.)

౩౧. మహాభైరవపూజితాయై నమః.

తా: కల్పాంతమందు పరశివుఁడు మహాభైరవాకారమును బొందినాఁడు. అట్టి భైరవునిచేతఁ బూజింపఁబడినదని భావము. (అష్టాక్షరము.)

౩౨. మహేశ్వరమహాకల్పమహాతాణ్డవసాక్షిణ్యై నమః.

తా. మహాప్రళయమందు మహేశ్వరుఁడు మాత్రము ఉండి, మహానందోద్రేకముచేత మహాతాండవమును చేయుచుండఁగా కామేశ్వరీదేవి సకలభూతములను తనయందుంచుకొని ఆ తాండవమునకు సాక్షిగా ఉన్నది. (ద్వాదశాక్షరము.)

౩౩. మహాకామేశమహిష్యై నమః.

తా. కామేశ్వరునితో త్రైలోక్యసామ్రాజ్యపట్టాభిషేకమును బొందిన రాజ్యలక్ష్మీస్వరూపురాలని భావము. (అష్టాక్షరము.)

౩౪. మహాత్రిపురసున్దర్యై నమః.

తా. శ్రీచక్రమందు బిందువు నాకృతించియున్న ప్రగుణత్రికోణము అవ్యక్తస్వరూపము. కోణబిందువులుమూఁడును త్రిపురస్వరూపములు. సత్వరజస్తమోగుణస్వభావులైన బ్రహ్మవిష్ణురుద్రస్వరూపములు. అట్టి శ్రీచక్రమునకు అధిపతిగాన 'మహాత్రిపురసుందరీ' అను సీనామము కలిగినది. (అష్టాక్షరము.)

౩౫. చతుష్షష్ట్యుపచారాఢ్యాయై నమః.

తా. బ్రాహ్మణవర్ణోచితమైన దక్షిణాచారక్రమముగా నిర్మింపఁబడిన కల్పసూత్రప్రకారము శ్రీచక్రార్చనయందు చతుష్షష్ట్యుపచారములచేతను శ్రీచక్రము పూజింపఁదగినది. శ్రీచక్రార్చనావిధి వామదక్షిణాచారములకు భేదముగానున్నందున, బ్రాహ్మణులనుద్దేశించి సనకాదిబుషులు వేదమార్గసమ్మతముగాఁ గల్పసూత్రమును పూజాఖండమును నిర్మించిరి. తదనుసారముగా చతుష్షష్ట్యుపచారములతో శ్రీదేవి ఆరాధింపఁదగినది. కపిల దత్తాత్రేయ దూర్వాస పరశురామాదులు కౌళవామాచారపరులు గాన బ్రాహ్మణేతరత్రైవర్ణికులకొఱకు శ్రీపరశురాములవారు పూజాఖండమును సూత్రములుగా రచించినారు. ఆమార్గమున త్రైవర్ణికులు ఆచరింపుట వారిస్వధర్మమై ఉన్నది. ఇతరదేవతలకు చతుష్షష్ట్యుపచారాధికారము లేదు. వీరిపై అధికారము ఎవరికిని లేదు. (అష్టాక్షరము.)

౩౬. చతుష్షష్టికలామయ్యై నమః.

తా. చతుష్షష్టికల లనఁగా, ఆఱువదినాలుగు విద్యలు, నాలుగు వేదములు, ఆఱు అంగములు, అష్టాదశపురాణములు, షడ్దర్శనములు మున్నగునవి. భగవతియై సకలవిద్యాస్వరూపము గలదని భావము. (అష్టాక్షరము.)

౩౭. మహాచతుష్షష్టికోటియోగినీగణసేవితాయై నమః.

తా. శ్రీదేవి ఉపప్రాణభూతులు, సేనానాయికలు, శ్రీచక్రద్వితీయభూపురాధిష్ఠాతలను బ్రాహ్మ్యాద్యష్టమాతృకలు. వారిలో ఒక్కొకరికి ఎనమండుగురు చొప్పున సైనికులు చతుష్షష్టి కర సంఖ్యగల శక్తిసేనలు గలవారు. సర్వసమిష్టి నాలువేలత్రొం

బదియాఱుకోట్లు (౪౦౯౬ కోట్లు) శక్తిసేనాసమూహముచేత సేవింపఁబడుచున్నదని భావము. (షోడశాక్షరము.)

౩౭౮. మనువిద్యాయై నమః.

తా. శ్రీవిద్యాంతర్గతమైన పంచదశీవిద్యకు మను, చంద్ర, కుబేరాది పండ్రెండుగురు ఉపాసకులు. వారు ప్రత్యేకము. కూటత్రయాత్మకముగా మంత్రోద్ధారణమును చేసి శ్రీదేవిని ఉపాసించిరి గాన 'మనువిద్య' యని చెప్పఁబడినది. (చతురక్షరము.)

౩౭౯. చంద్రవిద్యాయై నమః.

తా. చంద్రునిచేత నిర్మింపఁబడిన పంచదశీవిద్యాస్వరూపిణి అని భావము. (చతురక్షరము.)

౩౮౦. చంద్రమండలమధ్యగాయై నమః.

తా. చంద్రమండల మధ్యస్థమైనదని అచట ధ్యానింపఁదగినది. (అష్టాక్షరము.)

౩౮౧. చారురూపాయై నమః.

తా. సుందరమైన ఆకారము కలదని భావము. (చతురక్షరము.)

౩౮౨. చారుహాసాయై నమః.

తా. సుందరమైన మందహాసము కలదని భావము. (చతురక్షరము.)

౩౮౩. చారుచంద్రకళాధరాయై నమః.

తా. చంద్రకలలు పదునయిదు పృథ్వి మొదలయిన పదునాఱవది నిత్యా సంజ్ఞకలది. ఆకలను ధరించినదని శ్రీవిద్యాషోడశమంత్రస్వరూపురాలని కామకలా వీరాక్షరీవిద్యా నిత్య కలాస్వరూపముగాన తద్రూపిణి అని భావము. (అష్టాక్షరము.)

౩౮౪. చరాచరజగన్నాథాయై నమః.

తా. స్థావరజంగమస్వరూపమైన సకల ప్రపంచమునకు ప్రభ్వి యని భావము. (అష్టాక్షరము.)

౩౮౫. చక్రరాజనికేతనాయై నమః.

తా. శ్రీచక్రమే నివాసస్థానముగాఁ గలదని భావము. (అష్టాక్షరము.)

౩౮౬. పార్వత్యై నమః.

తా. హిమవత్పర్వతుని పుత్రిక అగుటవలన పార్వతి అని నామముకలిగినది. (త్ర్యక్షరము.)

౩౮౭. పద్మనయనాయై నమః.

తా. పద్మములవంటి నేత్రములు గలదని ఈనామము కలిగినది. (పంచాక్షరము.)

౩౮౮. పద్మరాగసమప్రభాయై నమః.

తా. పద్మరాగమణి కాంతివంటి ఎఱ్ఱనికాంతిగలదనిగాని, లేక ఎఱ్ఱకలువవంటి కాంతిగలదని గాని భావము. (అష్టాక్షరము.)

౩౮౯. పంచప్రేతాసనాసీనాయై నమః.

తా. పంచబ్రహ్మలును వామాది నారివారి శక్తిరహితులైనపుడు ప్రేతసంజ్ఞకల వారు కార్యాసమర్థులు గాన వారిచేఁ గల్పింపఁబడిన మంచాకారమైన ఆసనమందు కూర్చున్నదని భావము. (అష్టాక్షరము.)

౩౯౦. పంచబ్రహ్మస్వరూపిణ్యై నమః.

తా. బ్రహ్మాదిసదాశివాంతమైన పంచబ్రహ్మస్వరూపముగాను, సద్యోజాతాది పంచరుద్రులను వారివలన కలిగిన భూతపంచకము స్వరూపముగాఁగలదని భావము. (అష్టాక్షరము.)

౩౯౧. చిన్మయ్యై నమః.

తా. చిత్కలయే ఆకారముగా గలదని భావము. (త్ర్యక్షరము.)

౩౯౨. పరమానన్దాయై నమః.

తా. నిజానందస్వరూపిణియని, అదియే తురీయావస్థగానున్నదని, ఆనంద మే బ్రహ్మాకారమని భావము. (పంచాక్షరము.)

ఓం 3. విజ్ఞానఘనరూపిణ్యై నమః.

తా. సాంద్రమైన చైతన్యస్వరూపురాలని భావము. (అష్టాక్షరము.)

ఓం 4. ధ్యానధ్యాతృధ్యేయరూపాయై నమః.

తా. జ్ఞాత జ్ఞానము జ్ఞేయము అను త్రిపుటి స్వరూపురాలు.

(అష్టాక్షరము.)

ఓం 5. ధర్మాధర్మవివర్జితాయై నమః.

తా. శ్రుతిస్మృతులచే నియమింపఁబడిన ఆచారము ధర్మ మనఁబడును. దానికి విరుద్ధమైనది అధర్మము. ఎంతవఱకు వర్ణాశ్రమధర్మములందు నున్నారో అంతవఱకు ధర్మాధర్మములకు లోఁబడి ఉండవలెను. ధర్మాధర్మశబ్దములు బంధమోక్షపరములు. పురుషప్రకృతిస్వరూపములు. వానితో సంబంధము లేనిది గాన, 'ధర్మాధర్మవివర్జితా' అని నామము కలిగినది. (అష్టాక్షరము.)

అవ. ఈనామమునుండి పందొమ్మిదినామములచేత జీవేశ్వరులకు విభాగమును చూపించుచు వర్ణించుచున్నారు.—

ఓం 6. విశ్వరూపాయై నమః.

తా. బ్రహ్మాండము స్థూలరూపమని సూక్ష్మరూపమని రెండువిధములుగా ఉన్నది. స్థూలము విరాడ్రూపము. సమష్టిజీవసమూహము సూక్ష్మము. ఒకమనుష్యుని శరీరజీవాదులు. ఇదివ్యష్టి. ఈస్థూలసూక్ష్ములు సమానధర్మములు గలవి. ఈఉభయమును వీనియందున్న విభాగసంకేతములును పరదేవతాస్వరూపములని వర్ణించుచున్నారు. వెనుక 'సరోజాధివినిర్ముక్తా' అని వర్ణించినందున దేహజీవబ్రహ్మాండాదులకు అభేద భేదభావనగా ఉన్నదనిభావము. ప్రతిమనుష్యునకు జాగ్రత్స్వప్నసుషుప్తి అనిమూఁడు అవస్థలు గలవు. జాగ్రదవస్థాభిమాని అయిన జీవుఁడు విశ్వుఁడనియు, స్వప్నావస్థాభిమాని తైజసుఁడనియు, సుషుప్త్యవస్థాభిమాని ప్రాజ్ఞుఁడని, ఇదివ్యష్టి. సమష్టిలో వైశ్వానర, హిరణ్యగర్భేశ్వరులు, వీరే స్థూల సూక్ష్మ కారణశరీరత్రయాభిమానులు అని. స్థూలశరీరాభిమానియు, జాగ్రదవస్థాపన్న జీవుఁడు, విశ్వుఁడని నామము గలవాఁడు. పరాశక్తియే విశ్వరూపముగా అభేదముగా ఉన్నదని భావము. (చతురక్షరము.)

ఓం 7. జాగర్యై నమః.

తా. సర్వేంద్రియస్ఫూర్తి జ్ఞానముగల విశ్వుఁడనేజీవుని అవస్థ జాగర మనఁబడును. జీవేశ్వరులకు భేదము లేనందున జాగ్రదవస్థకలది. (చతురక్షరము.)

ఓం 8. స్వప్న్యై నమః.

తా. 'నిద్రావస్థాయా మన్యః, ప్రజ్ఞామాత్రేణ ప్రపంచానుభవో వాసనారూపేణ సస్వప్నః' నిద్రావస్థలో మానసికప్రపంచానుభవము స్వప్న మనఁబడును. సాక్షిరూపముగా పరాశక్తి ఉన్నందున స్వప్నవంతీ నామము కలిగినదని భావము. (త్ర్యక్షరము.)

ఓం 9. తైజసాత్మికాయై నమః.

తా. స్వప్నావస్థయందున్న తైజసుఁడనే సూక్ష్మదేహాభిమానియగు జీవునియందు ఆత్మరూపముగా ఉన్నందున తైజసాత్మిక అని నామము కలిగినది. (పంచాక్షరము.)

ఓం 10. సుప్తాయై నమః.

తా. సుషుప్త్యవస్థకు సమ్యక్సాదావస్థ అని నామాంతరము. అందుకు ప్రాజ్ఞుఁడను సమష్టి ఈశ్వరుఁడే అభిమాని గనుక సుప్తావస్థా స్వరూపిణి అని అభేదభావనఁగా వర్ణించినారని భావము. (ద్వ్యక్షరము.)

ఓం 11. ప్రాజ్ఞాత్మికాయై నమః.

సుషుప్తావస్థయందున్న కారణశరీరాభిమానియైన ప్రాజ్ఞునియందు ఆత్మరూపముగాఉన్నందున ఈనామము కలిగినది. 'ప్రాజ్ఞాత్మిక'యని భావము. (చతురక్షరము.)

ఓం 12. తుర్యాయై నమః.

తా. మనోబుద్ధుల మార్పువలన జాగ్రదాద్యవస్థలు కలుగుచున్నవి. మనోబుద్ధులు నేత్రగోళము నాశ్రయించిఉన్నపుడు జాగ్రదవస్థ, కంఠగతమైనపుడు, స్వప్నము,

హృదయగతమైనపుడు గాఢసుషుప్తి, శిరస్సును సహస్రారమధ్యమును పొందినపుడు తురీయమనఁబడును. తురీయము జాగ్రత్తులోనుండి పొందఁదగినది. జాగ్రత్తులో పద్మాసనాసీనుఁడై పూర్ణమైనదృష్టికలిగి మనోబుద్ధులను సహస్రారమును పొందించి మనస్సును వృత్తిశూన్యముగా లయింపఁజేసి బుద్ధిని లయింపకుండ నిలిపి సకలప్రపంచము చిన్మయముగా భావించుటయే తురీయమనఁబడును. అభ్యాసపాటవముకొలఁది దీర్ఘకాలము సూక్ష్ముగా దోఁచును. శ్రు. 'యత్ర నాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి సభూమా. భూమా త్వేనవిజిజ్ఞాసిత వ్యఇతి'.

భూమైవసుఖం = భూమావస్థయే తురీయ మనఁబడుచున్నది. తురీయ ప్రాప్తియే జీవన్ముక్తి. వారు శివతుల్యులు. పరాశక్తి తురీయావస్థాస్వరూపముగా ఉన్నది గనుక 'తుర్యా'నామము. తురీయదార్ఢ్యమే తురీయాతీతమనిభావము.

(ద్వ్యక్షరము.)

ఓఁ 3. సర్వావస్థావివర్జితాయై నమః

తా. జాగ్రదాదిసర్వావస్థల నతిక్రమించి, సకలప్రపంచమును అఖండాకారచిన్మయముగాఁ గాంచెమైనను ద్వైతబుద్ధిలేకుండ ఉన్నపుడు సచ్చిదానందోదయమగును. వారు అవధూత లనఁబడుదురు. వారికి అవస్థాత్రయమునందు తురీయజ్ఞానమేగాని, యించుకైనను ద్వైతజ్ఞానము లేదు. వారు జీవన్ముక్తులు, శివతుల్యులు. వారిప్రవృత్తినివృత్తిగానున్నది. దేహేంద్రియాదులున్నను వారిక్రియలు దగ్ధపటమువలె దేహారంభకారణములు కానేరవు. వారికి జన్మకారణమైన మాయాబీజము నశించినదని భావము.

(అష్టాక్షరము.)

ఓఁ 4. సృష్టికర్త్ర్యై నమః

తా. సృష్టి అనఁగా జగన్నిర్మాణము. అది రజోగుణప్రధానమైన ఈశ్వరాధీనముగా ఉన్నందున అట్టిసృష్టిని మూలప్రకృతిరూపమును పొంది చేయునదిగాన సృష్టికర్త్రి అని నామము కలిగినది. (చతురక్షరము.)

ఓఁ 5. బ్రహ్మరూపాయై నమః

తా. బ్రహ్మ, చతుర్ముఖబ్రహ్మస్వరూపుఁడైన ఈశ్వరుఁడు, అట్టిరూపము గలదిగాన ఈనామసిద్ధి కలిగినది. (చతురక్షరము.)

ఓఁ 6. గోప్త్ర్యై నమః

తా. గోపనమనఁగా జగత్సంరక్షణము. ఆది సత్త్వగుణప్రధానమయిన ఈశ్వరకృత్యము గాన అట్టిరూపముగలిగినదని భావము. పరిపాలనధర్మము గలదని భావము.

(ద్వ్యక్షరము.)

ఓఁ 7. గోవిన్దరూపిణ్యై నమః

తా. గోవిందనామముగల ఈశ్వరుఁడు. విష్ణుస్వరూపుఁడు. ప్రకృతియొక్క ప్రథమభాగము, మహత్తత్వము. ఉమాస్వరూపము. వ్యాపకత్వముగల విష్ణుశక్తిస్వరూపుఁడని భావము. (షడక్షరము.)

ఓఁ 8. సంహారిణ్యై నమః

తా. సంహారమనఁగా జగత్తును పూర్ణముగా నశింపఁజేయుట. అది తమోగుణప్రధానుఁడైన ఈశ్వరునికృత్యము. దానినిఁ జేయునది గాన ఈనామము కలిగినదని భావము. (చతురక్షరము.)

ఓఁ 9. రుద్రరూపాయై నమః

తా. రుద్రుఁడనఁగా రుజం=సంసారమును, ద్రావయతి = నశింపఁజేయువాఁడు. రోగములను పోఁగొట్టు పరమేశ్వరుఁడే గాన బ్రహ్మశక్తికి ఈనామము కలిగినదని భావము. (చతురక్షరము.)

ఓఁ 10. తిరోధానకర్త్ర్యై నమః

తా. దీపనాశముపలెను సకలపరికరసహితముగా పరమాణువులో జగత్తును నశింపఁజేసి బీజమును తనయం దుంచుకొనునది గాన 'తిరోధానకరీ' అని నామము కలిగినది. (షడక్షరము.)

ఓఁ 11. ఈశ్వర్యై నమః

తా. ముఖ్యమైన శుద్ధసత్త్వప్రధానుఁడు ఈశ్వరుఁడు. పంచబ్రహ్మలలో నాలుగవవాఁడు. ఆతనితో అభేదము గలదిగాన ఈనామము కలిగినది. (త్ర్యక్షరము.)

ఓఁ 12. సదాశివాయై నమః

తా. పంచబ్రహ్మలలో ఆయిదవవాఁడు సదాశివుఁడు ఆతనితో అభేదము గలదిగాన ఈనామము కలిగినది. (చతురక్షరము.)

౨౭౩. అనుగ్రహదాయై నమః.

తా. నిశ్శేషముగా ధ్వంసమైన జగత్తును మరల సృష్టిబీజము ననుగ్రహించు కృత్యను శ్రీదేవి స్వాధీనముగాన, అనుగ్రహము నిచ్చునదియని భావము. (చతురశ్రము.)

౨౭౪. పంచకృత్యపరాయణాయై నమః.

తా. సృష్టి, స్థితి, సంహార, తిరోధానానుగ్రహ:, పంచవిధకృత్యాః ఈ అయిదును పంచవిధకృత్యములు. వీనియందు ఆసక్తిగలదనియు, బంధమోక్షములు పరదేవతాధీనములనియు భావము. (అష్టాశ్రము.)

౨౭౫. భానుమండలమధ్యస్థాయై నమః.

తా. సూర్యమండలమధ్యమనం దున్నదని సూర్యమండలము చంద్రాగ్ని మేళన రూపముగాన బ్రహ్మస్వరూపము. శ్రు. ఉద్యంత మస్తంయంత మాదిత్యమభిధ్యాయన్నితి శ్రుతిచేత సూర్యమండలము బ్రహ్మస్వరూపము గాన అచట ఉన్నదని భావము. (అష్టాశ్రము.)

౨౭౬. భైరవ్యై నమః.

తా. ప్రపంచసంహారకాలమం దీశ్వరుడు భైరవరూపమును ధరించినాడు. తద్భార్య భైరవీనామముకలది గాన భైరవీనామసిద్ధి కలిగినదని భావము. (త్ర్యశ్రము.)

౨౭౭. భగమాలిన్యై నమః.

తా. భగశబ్దమున షడ్గుణైశ్వర్యపరము గాన గుణసంఖ్యారూప మాలకలది. (పంచాశ్రము.)

౨౭౮. పద్మాసనాయై నమః.

తా. బ్రహ్మస్వరూపిణి గాన పద్మాసన అని లక్ష్మిని భక్తులకు నిచ్చునది. కానపద్మాసన అని సామ్యముకలిగినది. మూలాధారాది సహస్రారాంతకమలములం దునికిగలది గాన 'పద్మాసనా' అనియు భావము. (చతురశ్రము.)

౨౭౯. భగవత్యై నమః.

తా. సంపూర్ణైశ్వర్యము ధర్మము యశస్సు శ్రీ లక్ష్మి జ్ఞానము యుక్తాయుక్తము

విజ్ఞానము బ్రహ్మజ్ఞానము ఈమొదలైన సుగుణములుకలదియు భక్తులకుం గలుగఁజేయు నది యనియు భావము. (చతురశ్రము.)

౨౮౦. పద్మనాభసహోదర్యై నమః.

తా. పద్మనాభస్య విష్ణో స్సహోదరీ భగినీతి. సృష్ట్యాదిని విష్ణువును శక్తియు వీకాండమం దున్నమయినందున శక్తి విష్ణుసోదరి అని భావము. నారాయణి అన్న చోటనుకూడ నారాయణస్యభగినీ నారాయణి అని భావము గాన పద్మనాభసహోదరీనామసిద్ధి కలిగినది. (అష్టాశ్రము.)

౨౮౧. ఉన్మేషనిమిషోత్పన్నవిపన్నభువనావల్యై నమః.

తా. పరాశక్తియొక్క నిమేషోన్మేషములు కనుఱెప్పపాటులవలన అనేకకోటి బ్రహ్మాండములు సృష్టిఅగుచున్నవి. దేవతలకు రెప్పపాటు లేదుగదా ఎట్లుచెప్పిరనఁగా వారి ఇచ్ఛామాత్రమునేత సృష్టి స్థితి లయములు అగుచున్నవని భావము. (షోడశాశ్రము.)

౨౮౨. సహస్రశీర్షవదనాయై నమః.

తా. వేలకొలఁది శిరస్సులు ముఖములు కలది. (అష్టాశ్రము.

౨౮౩. సహస్రాక్ష్యై నమః.

తా. వేలకొలఁది నేత్రములు కలది 'సహస్రాక్షి' అని భావము. 'సహస్రాక్ష స్సహస్రపాత్' అని శ్రుతి. (చతురశ్రము.)

౨౮౪. సహస్రపదే నమః.

తా. వేలకొలఁది పాదములు కలదని భావము. పరాశక్తి జగదభేదముగా ఉన్నందున సకలజీవుల శిరస్సులు నేత్రములు పాదములు పరాశక్తివే గాన వేలకొలఁది పాదములు గలదని భావము. (పంచాశ్రము.)

౨౮౫. ఆబ్రహ్మకీటజనన్యై నమః.

తా. బ్రహ్మాండము శరీరముగా గలవాఁడు, బ్రహ్మ=హిరణ్యగర్భుఁడు, కీటమనఁగా, అతిసూక్ష్మజంతువగు క్రిమివిశేషము. ఈస్థూలసూక్ష్మగ్రహణమునేత మధ్యవర్తులైన పరి

మాణముగల శరీరధారు లగు ప్రాణికోటి అంతయు గ్రహింపఁబడినది బ్రహ్మాదిస్తంభ పర్యంతమైన సకల ప్రాణులను బుట్టించునదియని భావము. (అష్టాక్షరము.)

౨౮౬. వర్ణాశ్రమవిధాయిన్యై నమః.

తా. ఈరీతిని సకలజీవులను నిర్మించి ఉత్తమాధికారముగల మనుష్యులను తరింపఁజేయఁ దలఁచి వేదస్వరూపమును బొందినది. అట్టివేద ప్రచారముకొఱకు ఉత్తమాధికారభేదము ననుసరించి మనుష్యులను నాలుగువర్ణములుగాను నాలుగాశ్రమములుగాను ఆయావర్ణాశ్రమముల కుచితమైన ధర్మములను జగన్మాతయే ఏర్పాటును జేసినది. (అష్టాక్షరము.)

౨౮౭. నిజాజ్ఞారూపనిగమాయై నమః.

తా. నాలుగువేదములును పరదేవతయొక్క ఆజ్ఞారూపముగా నున్నవి. కాన వేదమార్గము ననుసరించిన పురుషులు శ్రీదేవి యనుగ్రహమునకుఁ బాత్రులుగా నున్నారని భావము. (అష్టాక్షరము.)

౨౮౮. పుణ్యాపుణ్యఫలప్రదాయై నమః.

తా. పూర్వరీతిని నియమించిన వేదమార్గప్రవర్తకులకును తద్విరుద్ధాచరణము గలవారికిని పుణ్యపాపములకు ఫలములైన స్వర్గనరకములను పరదేవతయే పొందించుచున్నది. (అష్టాక్షరము.)

౨౮౯. శ్రుతిసీమన్తసిందూరీకృతపాదాబ్జధూళికాయై నమః.

తా. నాలుగువేదములును శ్రీదేవిచేత సృజింపఁబడినవై లోకమాతయగు శ్రీదేవికి సాష్టాంగప్రణామముచేయఁగా వారిశిరస్సులు దేవీపాదారవిందములం దునికి వలన ఎఱ్ఱని పాదరజస్సు వారిశిరస్సులకు అంటి సీమంతమందు అలంకారార్థ ముంచిన సింధూరమువలె ప్రకాశించుచున్నదనియు, లేక శ్రుతిసీమంతములు ఉపనిషత్తులు శుద్ధస్ఫటికము సాత్త్వికాంతఃకరణులు గలవి. అట్టి ఉపనిషత్తులను ఎఱ్ఱనిపాదారవింద పరాగము సింధూరమువంటి ఎఱుపురంగుకలవానినిగాఁ జేయుచున్నదని ఉపనిషత్తులు శుద్ధసాత్వికములు. శ్రీదేవిచరణకమలభక్తులకు ఇహమందు సకలసంపత్సుఖానుభవములను ఇచ్చుచు మోక్షదములుగా నగును. అని భావము. (షోడశాక్షరము)

౨౯౦. సకలాగమసన్దోహశుక్తిసంపుటమౌక్తికాయై నమః.

తా. సమస్తాగమములనే ముత్యపుచిప్పలసంపుటమందున్న ఆణిముత్యములవంటిది సకలాగమగర్భమందున్న పరమార్థము పరదేవతాపరముగనే ఉన్నందున సకలాగమములం దున్నదని భావము. (షోడశాక్షరము.)

౨౯౧. పురుషార్థప్రదాయై నమః.

తా. పురుషార్థచతుష్టయము నిచ్చునదియని భావము. (షడక్షరము.)

౨౯౨. పూర్ణాయై నమః.

తా. దేశము కాలము వస్తువు ఇది ప్రమాణమును లెలుపును. ఈమూఁడువిధము లందును పరిమాణము లేనిది గాన సర్వపరిపూర్ణవస్తువని భావము. ఈత్రివిధము ప్రకృతిలోనిది. ప్రకృతియొక్క ఆద్యంతములందున్న పరిపూర్ణవస్తువు గాన బ్రహ్మస్వరూపిణి అని భావము. (ద్వ్యక్షరము.)

౨౯౩. భోగిన్యై నమః.

తా. భోగమనఁగా సుఖానుభవము. బ్రహ్మానందస్వరూపమును దాని ననుభవించు మనోబుద్ధులస్వరూపమును గలది గాన ఈనామము కలిగినది. (త్ర్యక్షరము.)

౨౯౪. భువనేశ్వర్యై నమః.

తా. చతుర్దశభువనములకును ప్రభ్విగాన భువనేశ్వరి అని భావము. (పంచాక్షరము.)

౨౯౫. అంబికాయై నమః.

తా. అంబయే అంబికగా నున్నది. జగన్మాతయగు భారతిగాన పృథివీస్వరూపమును, రుద్రాణిస్వరూపమును, ఇచ్ఛాజ్ఞానక్రియల సమష్టియగు త్రిపుటి మూలప్రకృతియందుఁ గ్రహింపఁబడుచున్నది. (త్ర్యక్షరము.)

౨౯౬. అనాదినిధనాయై నమః.

తా. జననమరణరహితమైన దైనందున, నిత్యస్వరూపము గలదని భావము. (పంచాక్షరము.)

౨౯౭. హరిబ్రహ్మేన్ద్రసేవితాయై నమః.

తా. విష్ణువు, బ్రహ్మ, ఇంద్రుడు మొదలగు దేవతలచేత సేవింపబడుచున్నదని ఇంచుమవలన బ్రహ్మాదులసేవించుట భిక్షకుడు భిక్షకుని యాచించునటుల యగునుగాన సకలజనులకు లోకమాతయే ఆశ్రయింపదగినదనియు, సకలఫలములనొసంగగలదనియు దెలియుచున్నది. (అష్టాక్షరము.)

ఓం నారాయణ్యై నమః.

తా. నరశబ్దము జీవపరము. సకలజీవులకును స్థానము కనుక పరశివుడు నారాయణుడు అతనిభార్య నారాయణి అని భావము. (చతురక్షరము.)

ఓం నాదరూపాయై నమః.

తా. పరాదినాలుగవస్థలు శబ్దబ్రహ్మమునకు కలవు. అందు ముఖ్యము నాదము గాన "నాదరూప" అని ప్రపంచము నామరూపాత్మకము. రూపము తత్త్వమయము. ప్రకాశాంశము శివస్వరూపము. నామము విమర్శాంశము. శక్తిస్వరూపముగాన నాదరూప అని నామసిద్ధి కలిగినది. (చతురక్షరము.)

300. నామరూపవివర్జితాయై నమః.

తా. అస్తిభాతి మొదలగు అయిదు అంశలుకలది. ప్రపంచమును సాధకజనులును అందు నామరూపములు ప్రకృతిస్వరూపములు. అస్తి, భాతి, ప్రియములు సచ్చిదానందలక్షణములుగాన నామరూపములులేని బ్రహ్మస్వరూపిణి అని భావము. జగత్తునందు సకలజీవులందును సకలపదార్థములందును సత్తారూపముగా శ్రీదేవియున్నదని భావము. (అష్టాక్షరము.)

ఇతి శ్రీమత్పదవాక్యప్రమాణపారావారపారీణధురీణ సర్వతన్త్రస్వతన్త్రశ్రీమద్దక్షిణామ్నాయశ్రీశృంగేరీశారదాపీఠాధీశ్వర సమయాచారజీర్ణోద్ధారక ప్రకాశానన్దనాథగురు చరణారవిన్దసేవాపరాయణ సత్యానన్దనాథకరకమల సంజాతాన్తేవాసులును, శ్రీమత్కాశికసగోత్రోద్భవ భాగీరథీరాయశాస్త్రులవారిద్వితీయపుత్రులును జ్ఞానానన్దనాథదీక్షానామవిరాజితులును, అగు బ్రహ్మశ్రీ సింహంభట్ల రామమూర్తిశాస్త్రులవారిచేత వ్రాయఁబడిన బ్రహ్మాణ్డపురాణాన్తర్గత హయగ్రీవాగస్త్యసంవాదరూప శ్రీలలితాదివ్యనామ సహస్రస్తోత్రమందు తృతీయశతకమనకు పరిమళమను సంజ్ఞగల ప్రథమనామతాత్పర్యము సమాప్తము.

శ్రీ లలితా పరదేవతార్పణమస్తు.

శ్రీ రస్తు.

శ్రీ లలితాసహస్రనామావళి

చతుర్థశతకము.

300. హ్రీంకార్యై నమః.

తా. ఈబీజము శక్తిప్రణవపంచకమందు ద్వితీయము. మాయాబీజమనియు, అవ్యక్తమనియు, శబలబ్రహ్మవాచకమనియు, భువనేశ్వరీమన్త్రస్వరూపమనియు, అష్టపాశాత్మకమైన లజ్జాస్వరూపమనియు భావము. (త్ర్యక్షరము.)

301. హ్రీమత్యై నమః.

తా. లజ్జావంతురాలనియు, తత్స్వరూపురాలనియు భావము. (త్ర్యక్షరము.)

302. హృద్యాయై నమః.

తా. హృదయమందు ధ్యానింపఁదగినదనియు, మహాత్ములగు మునులహృదయమం దునికిగలదనియు, మనోహరమైన ఆకారము గలదనియు భావము. (ద్వ్యక్షరము.)

303. హేయోపాదేయవర్జితాయై నమః.

తా. ఇష్టానిష్టములు ప్రవృత్తినివృత్తులు లేనిదని భావము. సాక్షిస్వరూపురాలని రహస్యార్థము. (అష్టాక్షరము.)

304. రాజరాజార్చితాయై నమః.

తా. కుబేరునిచేత ఉపాసింపఁబడినదని భావము. (షడక్షరము.)

305. రాజ్ఞ్యై నమః.

తా. కామేశ్వరునితో పట్టాభిషిక్తురాలయిన పట్టపుదేవి అని భావము. (ద్వ్యక్షరము.)

302. రమ్యాయై నమః.

తా. మనోహరమైన ఆకారము గలదని భావము. (ద్వ్యక్షరము.)

303. రాజీవలోచనాయై నమః.

తా. కమలదళములవంటి నేత్రములు గలదని, నేత్రములందు విశేషభావళ్యము, రక్తభాతుమిశ్రమము, సాముద్రికశాస్త్ర శుభలక్షణములు అన్నియు పద్మదళమందున్నందున దేవియొక్క నేత్రములు అట్టి ఆకారము గలవని భావము. (షడక్షరము.)

304. రజ్జుసై నమః.

తా. భక్తుల విచారమును పోగొట్టి ఉత్సాహముకలవారినిగాఁ జేయునదియని భావము. (త్ర్యక్షరము.)

305. రమణ్యై నమః.

తా. భక్తులతో బాలురతోపలె క్రీడించునది యని భావము. (త్ర్యక్షరము.)

306. రస్యాయై నమః.

తా. ప్రతిపదార్థమందును, ఇంద్రియగ్రాహ్యమైన సారము రస మనఁబడును. అట్టి రసస్వరూపమైనదని ప్రతిపదార్థమందుఁ గలసారము భగవతీ స్వరూపమని, రసోఽస్యాఅస్తీతి రస్యా, రసగ్రహణరూపముగా నున్నదని. శ్రు. "ప్రజ్ఞానం బ్రహ్మేతి" అను శ్రుతివలన సకలభూతములందును, ప్రజ్ఞానరూపముగా శ్రీదేవి ఉన్నదని రసగ్రహణ శక్తిస్వరూపమని భావము. (ద్వ్యక్షరము.)

307. రణత్కింకిణిమేఖలాయై నమః.

తా. ధ్వనితోకూడిన చిరుగంటలుగల మొలనూలు గలది. (అష్టాక్షరము.)

308. రమాయై నమః.

తా. లక్ష్మీశబ్దము సరస్వతీపార్వతులయందును వర్తించుచున్నది గాన 'రమా' యని భావము. కామకలాస్వరూప యనియు రహస్యార్థము. (ద్వ్యక్షరము.)

309. రాకేందువదనాయై నమః.

తా. షోడశకలాయుక్తమగు పూర్ణచంద్రునివంటి ముఖము కలదని భావము. (షడక్షరము.)

310. రతిరూపాయై నమః.

తా. రతి యనుపదము మన్మథునిభార్యయందు రూఢి. రతీదేవిస్వరూపముగలదనియు, కామశబ్దము కామేశ్వరుని పరమైనదిగాన రతిశబ్దము కామేశ్వరీపర మగుచున్నది. రమా అనేనామమునుండి మూఁడునామములు అన్వయక్రమముగాఁ గూర్చిన పుడు కామకలామంత్రస్వరూప మగుచున్నది. ఈమంత్రమే శ్రీవిద్యకు మూలమంత్రముగా నున్నది అని భావము. రమా శ్రీకారము, రాకేందువదనా, పూర్ణబిందువు ముఖమందు గలదైన రతిరూపా కామకలాబీజ మగుచున్నదని మంత్రోద్ధారము. (చతురక్షరము.)

311. రతిప్రియాయై నమః.

తా. కామపత్ని అయిన రతీదేవియందు ప్రేమగలది శ్రద్ధా రూపమైనదనియు భావము. (చతురక్షరము.)

312. రక్షాకర్యై నమః.

తా. భక్తులను సంరక్షించునదియని భావము. (చతురక్షరము.)

313. రాక్షసఘ్న్యై నమః.

తా. దేవతాద్వేషులయిన రాక్షసులను సంహరించు స్వభావము గలదని భావము. (చతురక్షరము.)

314. రామాయై నమః.

తా. సకల పురుషులను శంకరస్వరూపులు. స్త్రీలందఱు పరదేవతా స్వరూపులు అని భావము. (ద్వ్యక్షరము.)

3౨౦. రమణలంపటాయై నమః.

తా. కామేశ్వరునితో సర్వదా సామరస్యమును పొంది ఉన్నదని భావము. (షడక్షరము.)

3౨౧. కామ్యాయై నమః.

తా. జ్ఞానముచేత పొందదగినదైనందున ముముక్షువులచేత కోరదగినదిగాన కామ్యా అని నామసిద్ధి కలిగినది. జ్ఞానస్వరూపిణి అని భావము. (ద్వ్యక్షరము.)

3౨౨. కామకలారూపాయై నమః.

తా. ౧. కామకలాస్వరూపము ఆగమమందు మూడువిధములుగాఁ జెప్పఁబడినది. వీనికి వినియోగభేదము ప్రథమము కామకళా విలాసమందు చెప్పినరీతి:—'బిందుత్రయం హార్ధకళా' అనుచోట అగ్రబిందువు కామేశ్వరస్వరూపమనియు, బిందుద్వయము కలాస్వరూపమనియు, స్ఫుటశివశక్తి సమాగమ బీజాంతర రూపిణీపరాశక్తి. "ప్రారభ్య" కామః కమనీయతయా కలాచదహనేందువిగ్రహా భాతీతి. తా. ప్రకాశాంశయగు సర్వవర్ణాగ్ర్యమైన అకారమును విమర్శాంశ యగు సర్వవర్ణాన్త్య మగు హకారము కలసి అహమను ఆత్మమంత్రము ప్రథమ కామకలాస్వరూపము శివ్యబోధయందు దీని వినియోగము.

౨. ఇఁక రెండవది. శ్రు. "యదీగ్ం శ్రుణోత్యలకగ్ం శ్రుణోతి నహి ప్రవే సుకృతస్య పంథాం" తా. కామరాజ బీజమందుఁగల కకార లకార రహితమైన కేవల బిందుయుక్త తురీయస్వరమును ఈం-అనేదానిని ఎవరు వినుచున్నారో ఉచ్చరించుచున్నారో వారు సుకృతవంతులు, పొందెడి స్వర్గాదులను పొందరని మతివిదితఁగా వారికి కేవలసాయుజ్యప్రాప్తియే అని శ్రుతిభావము. ఈబీజము చక్రమందు బీజన్యాసములో బిందువందు వినియోగము భావింపఁదగినదని భావము.

3. మూడవది. ఉపాసింపఁదగిన షోడశీకళాస్వరూపము. ఏబీజము ప్రధానమైనందున శ్రీవిద్య అనుప్రసిద్ధి కలిగినదో ఆది ప్రకాశవిమర్శలగు శివశక్తి సామరస్య స్వరూపము. ఆదిలక్ష్మి నిత్యకలా అని వ్యవహారము కలది. విహికాముష్మిక పూర్ణసుఖదాయిని. ఇది ఉపాసనలో దీని వినియోగము. ఏకాక్షరీ మంత్రము. ఆగమరహస్యే:—"అగ్రబిందు పరికల్పితాననా మన్యబిన్దు రచిత స్తనద్వయాం, నాభబిందుర శనాగుణాస్పదాం నౌమితే పరశివాం పరాం కళామ్. ఈకారోర్ధ్వగతోబిందు ర్ముఖం భానురధోముఖో, స్తనౌ దహనశీతాంశూ యోనిర్హ్యార్ధ్వకలాభవేత్." ఈకామకలాంగనా స్వరూపము సృష్టికిపూర్వమందున్న అఖండాకార నిర్వికల్పబ్రహ్మ స్వరూపముగా భావించి ఉపాసింపఁదగినదని భావము. (షడక్షరము.)

3౨3. కదంబకుసుమప్రియాయై నమః.

తా. కదంబపుష్పములందు ప్రీతిగలదని భావము. (అష్టాక్షరము.)

3౨౪. కల్యాణ్యై నమః.

తా. మంగళప్రదమైనది గనుక కళ్యాణి అని నామము కలిగినది. (త్ర్యక్షరము.)

3౨౫. జగతీకందాయై నమః.

తా. శ్రీదేవి సకలజగదుత్పత్తికి కారణమైనది గాన మూలప్రకృతి అవ్యక్త రూపమైనదని భావము. (పంచాక్షరము.)

3౨౬. కరుణారససాగరాయై నమః.

తా. లలితాదేవి భక్తులయందుఁ గల కరుణారసముచేత నిండియున్న సముద్రమువంటిదనియు, అపరిమిత దయావంతురాలనియు భావము. తమసర్వస్వమును భక్తులకు నిచ్చునదియు, జీవన్ముక్తిని కలుగఁజేయునదియనియు భావము. (అష్టాక్షరము.)

3౨౭. కళావత్యై నమః.

తా. పరాశక్తి అఱువదినాలుగు విద్యలు స్వరూపముగా కలదనియు, మాతృకయందున్న యేఁబదివర్ణములును దేవతాస్వరూపములనియు, పూర్ణగాయత్రీ శ్రీవిద్యా పఞ్చదశీవిద్యా షోడశాక్షరీవిద్యాస్వరూపమనియు, వృద్ధిక్షయరహితమైన జీవకలయగు ఏకాక్షరీవిద్యయగు కామకలాస్వరూపిణి యనియు షోడశీకలను శిరోభూషణముగా ధరించినదనియు భావము. (చతురక్షరము.)

3౨౮. కళాలాపాయై నమః.

తా. అఱువదినాలుగువిద్యలు శ్రీదేవిమాటలుగా నున్నదనియు, అతిమృదులమైన సంభాషణ కలదనియు, సులభముగా భక్తులను బ్రహ్మస్థానమునుగాని, బ్రహ్మజ్ఞాన

మును గాని భాంచునదనియు, ప్రపంచమందున్న జలము శ్రీదేవి లాలాజలమనియు భావము. (చతురక్షరము.)

330. కాన్తాయై నమః.

తా. మనోహరమైన స్వరూపము గలదనిగాని, బ్రహ్మోపస్థయే సిద్ధాంతము గాఁ గలదనిగాని భావము. (ద్వ్యక్షరము.)

330. కాదమ్బరీప్రియాయై నమః.

తా. కాదంబరీశబ్దముచలన పుష్పాసనము మధుసంజ్ఞకలదనియు దేవ యోగ్యము. సంవిసదావలలో, సంవిద్రూపాసమే పరదేవతాప్రీతికరమని భావము. పూజాఖండే:—"సంవిన్మయే పరేదేవి పరామృత చర్యప్రియే." వశిష్టసంహితా:—"సంవిదాసవయోర్మధ్యే సంవిదేవ గరీయసీ" అని. (షడక్షరము.)

330. వరదాయై నమః.

తా. శ్రీదేవ్యుపాసకులైన బ్రహ్మవిష్ణ్వాదిదేవతలకును వరములనిచ్చునదియు, శ్రేష్ఠమైన, ఉత్తమమైన బ్రహ్మపదమును స్వరూపజ్ఞానమును నిచ్చునదని భావము. (త్ర్యక్షరము.)

330. వామనయనాయై నమః.

తా. సుందరమైన కరుణారసముతో నున్న నేత్రత్రయముకలదని భావము. (పంచాక్షరము.)

333. వారుణీమదవిహ్వలాయై నమః.

తా. ఖర్జూరముచలన పుట్టినరసము వారుణి అనిపించుకొనును. వారుణి అను పానంచేవతగల నాడీవివేకము దానివలనఁగాని, దానిని జయించుటవలనఁగాని సహస్రారకమలమునుండి అమృతస్రావ మగునదియు, సుషుమ్నాపరాశక్తి సహస్రారగత మైనపుడు సంవిదమృతానుభవరూప మదోద్రేకముచలన, బాహ్యపదార్థజ్ఞానరహిత మైనదని భావము. (అష్టాక్షరము.)

330. విశ్వాధికాయై నమః.

తా. శివాది క్షిత్యంతమైన సకలప్రపంచముకంటె శ్రేష్ఠమనియు, ఆధియందు నున్నదనియు భావము. శ్రు. "విశ్వాధిక్షో రుద్రో మహర్షి రితి." బ్రహ్మస్వరూపిణి అని. (చతురక్షరము.)

330. వేదవేద్యాయై నమః.

తా. ఋగాది నాలుగువేదములచేతను తెలుసుకొనఁదగినదని. 'ప్రజ్ఞానం బ్రహ్మ' అనునది ప్రారంభించి నాలుగువేదములనుండి, నాలుగు మహావాక్యము లుత్పన్న మైనవి గాన నాలుగు మహావాక్యములచేతను తెలియఁబడుచున్నదనియు, చింతామణి గృహమునకు నాలుగువేదములును నాలుగుద్వారములుగానున్నందున, ద్వారప్రవేశము, లేక దేవతాదర్శనము కాదుగాన మహావాక్యవిచారణ ఆవశ్యకమనియు, శుద్ధవిద్యాది మంత్రములు చక్రమందుఁ జతుర్ద్వారభూతములుగా నున్నవిగాన "వేదవేద్యా" అను నామము సిద్ధించినదని భావము. (చతురక్షరము.)

330. వింధ్యాచలనివాసిన్యై నమః.

తా. వింధ్యమను పర్వతశిఖరమందు నివాసము కలదని బాహ్యార్థము. వృత్తిహీన్యమైన మనస్సుగలభక్తఁగా మనోలయాంతమందు నిలచిన ప్రజ్ఞానమందు నివాసము కలదని రహస్యము. వృత్తిహీన్యమైన ప్రజ్ఞానమే ఆనందస్వరూపము. శ్రు. "ఆనందో బ్రహ్మేతి వ్యజానాదితి." ఇదియే తురీయావస్థ - దీనిదార్ఢ్యము తురీయాతీతము. (అష్టాక్షరము.)

332. విధాత్ర్యై నమః

తా. సకలలోకములను పుట్టించునది యనిగాని, లేక పోషించునది యనిగాని, లేక బ్రహ్మభార్యయగు సరస్వతీస్వరూపమని భావము. (త్ర్యక్షరము.)

330. వేదజనన్యై నమః.

తా. ఋగాదివేదములకు జనని మాతృస్వరూపురాలని, పరబ్రహ్మస్వరూపమైన మహాభూతమే అనఁగా విరాడ్రూపముయొక్క ఉచ్ఛ్వాసనిశ్వాసములు వేదస్వరూపములని శ్రుతులు చెప్పుచున్నవి అని బాహ్యార్థము. రహస్యార్థము:—శబ్దబ్రహ్మము పరా పశ్యంతి మధ్యమా వైఖరులను నాలుగవస్థలను పొందినది. అందు వైఖరియనఁగా

పంచాశద్వర్ణమయమాతృకాస్వరూపము. ఆదియందున్న పరాశక్తియే క్రమముగా పశ్య వన్త్యాద్యవస్థలనుబొంది సకలవేదములు సకలశాస్త్రములు సకలదేశభాషలను ఉత్పన్నమై నవి గనుక అట్టి వైఖరీరూపపరాశక్తియే 'వేదజనీ' అని చెప్పబడును. (పంచాక్షరము.)

336. విష్ణుమాయాయై నమః.

తా. విష్ణుసంబంధమైనదనిగాని అపరిచ్ఛిన్నుడైన విష్ణువునుగూడ పరిచ్ఛేదయుక్తునిగా జేయునట్టి త్రిగుణాత్మకమైన మూలప్రకృతి. ఇదియే విష్ణుమాయ యని భావము. ఇదియే అవ్యక్తస్వరూపము. కాన ఇదియే ప్రథమసృష్టిగా ఉన్నదని భావము. (చతురక్షరము.)

337. విలాసిన్యై నమః.

తా. విశేషశక్తిస్వరూపిణి గాన విలాసిని అనియు, బ్రహ్మశక్తిమోక్షమార్గమైన బ్రహ్మరంధ్రము నాచ్ఛాదించి ఉన్నదిగాన మోక్షమార్గము నిచ్చునదియు ప్రతిబంధకముగను నున్నదిగాన 'విలాసిని' అనిసించుకొనెను. (చతురక్షరము.)

338. క్షేత్రస్వరూపాయై నమః.

తా. క్షేత్రమనగా కామేశ్వరీకామేశ్వరుల స్థూలాకారములు శివాదిక్షిత్యంతమైన స్థూలవిరాడ్రూపముగాని; చతుర్వింశతత్త్వమయ సకలజీవస్థూలశరీరములుగాని, శ్రీదేవియొక్క ఆకారములుగా నున్నవి. స్థూలరూపము నామరూపాత్మకమంతయు ప్రకృతిమయము. ప్రకృతి భగవత్యంశభూతము గాన 'క్షేత్రస్వరూప' యని భావము. (పంచాక్షరము.)

339. క్షేత్రేశ్యై నమః.

తా. క్షేత్రము, క్షేత్రాధిపతియు తానేయని భావము. (త్ర్యక్షరము.)

340. క్షేత్రక్షేత్రజ్ఞపాలిన్యై నమః.

తా. క్షేత్రస్వరూపమైన శరీరమును, సుఖదుఃఖములను తెలిసికొనువాడు జీవుడు గాన క్షేత్రజ్ఞుని యాచెంటిని సంరక్షించునది గనుక 'క్షేత్రక్షేత్రజ్ఞపాలిని' యను నామము సిద్ధించినది. (అష్టాక్షరము.)

341. క్షయవృద్ధివినిర్ముక్తాయై నమః.

తా. వృద్ధిక్షయములు శరీరబ్రహ్మాండధర్మములు గాన వాని సంబంధములేనిది పరమాత్మస్వరూపిణి అని భావము. శ్రు. "అసఙ్గోఽయం పురుషః." శరీరత్రయమందును మేళనమై ఉండువాడు గనుక పురుషుడు కలిసిఉన్నను వీనితో ఆత్మకు సంబంధము లేదని శ్రుతిభావము. (అష్టాక్షరము.)

342. క్షేత్రపాలసమర్చితాయై నమః.

తా. క్షేత్రపాలకుడనగా రూఢిగా జీవుడు అతనిచే పూజింపబడునది యని భావము. (అష్టాక్షరము.)

343. విజయాయై నమః.

తా. సర్వత్ర జయముకలదనియు, విజయాముహూర్తకాలస్వరూపిణి అనియు భావము. (త్ర్యక్షరము.)

344. విమలాయై నమః.

తా. అవిద్యాసంబంధము లేనిదని భావము. (త్ర్యక్షరము.)

345. వంద్యాయై నమః.

తా. నమస్కరింపదగినదనియు నింతకంటె నధికులులేనిదనియు భావము. (ద్వ్యక్షరము.)

346. వన్దారుజనవత్సలాయై నమః.

తా. భక్తజనులను తనపిల్లలవలెను లాలనచేయునది యనియు అధికప్రేమకలది యని భావము. (అష్టాక్షరము.)

347. వాగ్వాదిన్యై నమః.

తా. వాగ్రూపము కలదనియు, వాగ్వాదస్వరూపము కలదనియును భావము. (చతురక్షరము.)

3౫౧. వామకేశ్యై నమః.

తా. వామకేశ్వరుఁడు, సదాశివుఁడు, తద్భార్య 'వామకేశి'నామముగలదని, సుందరమైన కేశకలాపము గలదని భావము. (చతురశ్రము.)

3౫౨. వహ్నిమండలవాసిన్యై నమః.

తా. ప్రకాశాంశ బిందువనియు, విమర్శాంశ త్రికోణమనియు, నియమము వలన, అగ్నిమండలమనఁగా త్రికోణచక్రము, అందు నివాసము గలదనియు, శ్రీచక్ర మందు నవయోనుల సమ్మేళనమువలన, అనేకయోను లుత్పన్నమైనవి. వానిసమూహము మండలము. అందు ఆయా దేవతామయనుఁగా నివసించునదనియు, లోకమందుఁగల అగ్నిమండలమందున్న దాహకశక్తిస్వరూపురాలనియు భావము. (అష్టాశ్రము.)

3౫౩. భక్తిమత్కల్పలతికాయై నమః.

తా. భక్తజనులకుఁ గల్పలతవలెను సకలవాంఛలను ఇచ్చునదియని భావము. (అష్టాశ్రము.)

3౫౪. పశుపాశవిమోచన్యై నమః.

తా. అవిద్యాగ్రస్తులు ద్వైతరూపజ్ఞానము కలవారు. పశువులతో సమాన మని భావము. వారు అష్టవిధపాశములచేతను, పంచవిధక్లేశములచేతను కట్టఁబడియుండు రనియు, అట్టివారు శివభక్తి దేవీభక్తికలవారైనపుడు సకలపాశములవలనను శ్రీదేవి విడిపించి సకలసుఖముల నిచ్చి జీవన్ముక్తులనుగాఁ జేయునని శ్రుతులు, స్మృతులు చెప్పుచున్నవి:—

శ్రు. "భిద్యతే హృదయగ్రన్థి ర్భిద్యంతే సర్వసంశయాః, క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే." జ్ఞాత్వా దేవం పాశహానిః.

బృహదారణ్యకే:—ఆత్మానంచే ద్విజానీయా దయ మస్మీతి పూరుషః, కమిచ్ఛన్ కస్యకామాయ శరీర మనుసంజ్వరేదితి. శివభక్త్యైవ సర్వపాశహాని రితి.

దేవీభాగవతే:—తమోమోహో మహామోహ స్తామిస్ర మథపఞ్చకం, అన్ధ తామిస్రమిత్యాహుః శైశాద్వై పంచధా స్థితాన్.

లెంగ్యే. బ్రహ్మాద్యా స్థావరాన్తాశ్చ దేవదేవస్య శూలినః, పశవః పరికీర్త్యంతే సమస్తాః పశువృత్తయ. ఇతి. చతుర్వింశతితత్త్వాని మాయాకర్మగుణాని చ, విషయా

ఆపీర్త్యంతే పాశా జీవనిబంధనాత్. తైర్బద్ధా శివభక్త్యైవ ముచ్యన్తే సర్వదేహిన ఇతి తత్రైవ. అవిద్యా మస్మితారాగం ద్వేషశ్చ ద్విపదాంపర, పదన్యభినివేశశ్చ పైశాచాః పంచత్వ మాగతాః. అవిద్యా తమ ఇత్యాహు రస్మితామోహ ఇత్యపి, రాగం వైవమహామోహం ద్వేషం తామిస్ర మిత్యపి, అందతామిస్రకం మిథ్యాభినివేశం ప్రచక్షతఇతి. అర్థః. ఆత్మానాత్మవివేకాభావో అవిద్యా, అనాత్మని దేహాదావాత్మత్వవిపర్యయః అస్మితా, తేనచదేహోపభోగకరణే ప్రక్షన్దనాదావభిలాషోరాగః, తత్ప్రాప్తి పరిపంథిని ద్వేషోక్రోధః, తదిద మహిత మితి జ్ఞాత్వాఽప్యజ్ఞానాత్తదపరిత్యాగోఽభినివేశః. ఇత్యాదయో పాశభేదాః బహవో నిర్ణీతాః. సర్వే శివభక్త్యా నిలీయంతే ఇతి. ఉపాయాంతరం నాస్తీత్యలం.శ్రు. "జ్ఞాత్వా దేవం పాశహానిః; భిద్యతే హృదయగ్రంథిః." (అష్టాశ్రము.)

3౫౫. సంహృతాశేషపాషణ్డాయై నమః.

తా. వేదబాహ్యార్థక్రియానిష్ఠములవారును, శ్రౌతస్మార్తక్రియారహితులును పాషండులని, వారిని నిశ్శేషముగా నశింపఁజేయునది. (అష్టాశ్రము.)

3౫౬. సదాచారప్రవర్తికాయై నమః.

తా. వేదవిహితాచారము సదాచారమనియు, బ్రహ్మపరమైనదిగాని, శిష్టపరం పరగా నున్నదిగాని, దానిని విస్తరింపఁ జేయునదియని భావము. (అష్టాశ్రము.)

3౫౭. తాపత్రయాగ్నిసంతప్త సమాహ్లాదనచంద్రికాయై నమః.

తా. మానసికవిచారాదులు, శరీరమందుఁ గలిగినవ్యాధి మొదలగునవి, అశని పాతాదులు. ఇవి, తాపత్రయము, ఈతాపత్రయరూపసంసారాగ్నిచేత తపింపఁబడిన జనులకు, పూర్తిగా సుఖమును కలుగఁజేయుటకు శ్రీదేవి చంద్రకాంతివంటిదని భావము. (షోడశాశ్రము.)

3౫౮. తరుణ్యై నమః.

తా. ఎల్లప్పు డేకరీతి అయిన యౌవనము గలది. సర్వదా పదునాఱువర్షములు వయస్సుగలదని భావము. (త్ర్యశ్రము.)

3౫౯. తాపసారాధ్యాయై నమః.

తా. తపశ్శాలురచేత పూజింపఁబడుచున్నదని తపశ్శాలురకే ప్రాప్తించునదియనియు, తపస్సునకు శ్రీదేవీస్మరణము కలుగుటయే ఫలముగానున్నదనియు, అట్టి స్వస్వరూపజ్ఞానము కలిగినపుడు జీవన్ముక్తి సిద్ధించుచున్నదనియు, భాగ్యహీనులకు పొంద శక్యముకానిదనియు భావము. (పంచాక్షరము.)

3౬౦. తనుమధ్యాయై నమః.

తా. సూక్ష్మమైన మధ్యప్రదేశముకలదనియు, సౌందర్యశాలిని అనియు భావము. పరాపశ్యంతుల మధ్యావస్థ, సూక్ష్మమధ్యమ అని. అది సంగీతశాస్త్రమందు సప్తస్వరములుగాను, వేదములందు ఉదాత్తాదుదాత్తాదిస్వరరూపముగాను ఉన్నదిగాన అట్టి సూక్ష్మమధ్యమస్వరూపముగలదని భావము. (చతురక్షరము.)

3౬౧. తమోఽపహాయై నమః.

తా. భక్తజనుల యజ్ఞానమునుపోఁగొట్టి బ్రహ్మజ్ఞానమును కలుగఁజేయునదియని భావము. భేదజ్ఞానముగల దేవతాంతరోపాసనలు ఐహికమాత్రఫలముల నిచ్చుననియు, అద్వైతభావనయు కర్తృకర్మాచరణము కేవలజ్ఞానమునే వృద్ధిచేయునని భావము. (చతురక్షరము.)

3౬౨. చిత్యై నమః.

తా. చిత్కలయే ఆకారముగానున్నదని ప్రాణులందు జీవస్వరూపము, సాక్షిస్వరూపము, సచ్చిదానందమందు జ్ఞానస్వరూపము, సూర్యచంద్రాగ్నులందు ప్రకాశస్వరూపము, త్రిపుటియందు మధ్యపదస్వరూపము, జాగ్రత్స్వప్నసుషుప్తులమధ్యనున్న తురీయస్వరూపము చిత్ అను పేరుగలదిగాన శ్రీదేవి చిద్రూపిణి అని భావము. (ద్వ్యక్షరము.)

3౬౩. తత్పదలక్ష్యార్థాయై నమః.

తా. 'తత్త్వమసి' అను మహావాక్యమందు, తత్-త్వం-అసి-అని మూఁడుపదములు. త్వం అనఁగా వినువాని దేహేంద్రియజీవాదులుగాక ప్రత్యగాత్మస్వరూపుఁడగు సాక్షియైన నీవని; తత్ అనఁగా జగత్సృష్ట్యాదికమునకు కారణమహాకారణములగు అవ్యక్త బిందువులు శబలబ్రహ్మస్వరూపములు. వాచ్యార్థము తత్పద త్వంపదముల ఐక్యమును, అసి పదము చెప్పుచున్నందున అట్టి సామరస్యస్వరూపముగల శుద్ధబ్రహ్మము లక్ష్యార్థము గనుక తత్పదలక్ష్యార్థస్వరూపము నిర్గుణ శుద్ధబ్రహ్మస్వరూపము. (షడక్షరము.)

3౬౪. చిదేకరసరూపిణ్యై నమః.

తా. చిదానందస్వరూపురూపమైనయు నిరాకారబ్రహ్మస్వరూపిణి అయినను ఆనందస్వరూపము గలదిగా నున్నదని భావము. (అష్టాక్షరము.)

3౬౫. స్వాత్మానన్దలవీభూత బ్రహ్మాద్యానన్దసన్తత్యై నమః.

తా. తైత్తిరీయోపనిషత్తు ఆనందవల్లిలో మానుషానందమునుండి బ్రహ్మానందముపఱకు వర్ణింపఁబడినవి, శ్రోత్రవలసినవస్తువులు లేక సర్వసంపన్నుఁడైన మహారాజు మానుషానందము గలవాఁడు, దేవతలు ఇంద్రుఁడు బ్రహ్మ విష్ణువు రుద్రుఁడు ఈశ్వరుఁడు సదాశివుఁడు పరబ్రహ్మము ఒకరికంటె ఒకరు ఉత్తములు. మనుష్యానందముకంటె మానుషగంధర్వానందములు నూఱురెట్లధికము. ఆరీతిని నూఱొసిభాగములు అధికముగా వారివారి ఆనందములున్నవి. వీరికి సత్త్వగుణాధికమును, అవిద్యాసంబంధన్యూనాధికముల చేత హెచ్చుతగ్గులు కలిగినవి. శ్రీదేవి యానందము బ్రహ్మానందసముద్రము. దానిలో సృష్టికర్తయగు బ్రహ్మేంద్రాదుల ఆనందములు బిందువులుగా నున్నవని భావము. (షోడశాక్షరము.)

3౬౬. పరాయై నమః.

తా. పిండాండ బ్రహ్మాండములకును మాతృకా శ్రీచక్రములకును ప్రధానకారణము శుద్ధబ్రహ్మస్వరూపము. జనిష్యమాణప్రాణ్యాదృష్టకాలము తటస్థించినపుడు సృష్ట్యాది నిర్వికల్పసచ్చిదానందమయతేజోమండలమమాత్రము ద్వైతవస్తురహితముగా నున్నది.

వెనుకటి సృష్ట్యంతమందు నామరూపాత్మకప్రపంచము వాసనామయముగా అవ్యక్తమందు క్రమముగా లీనమైనది. అవ్యక్తము బ్రహ్మమందు లీనమైనది. మరల సృష్ట్యవిర్భావకాలమందు నిర్గుణబ్రహ్మము బిందుభావమును పొందినది. నిస్తరఙ్గసముద్రమనందలలవలె బిందువునందున్న మాయాశక్తి విజృంభణచేత ఆబిందువు వికసించినది. వెనుకటి బిందువు సర్వకారణముగాను బిందువికసనము అవ్యక్తమను త్రిభుజాచక్రముగాను పరిణమించినవి. ఆదిబిందువు పురుషుఁడు, అవ్యక్తము మూలప్రకృతి, ఇదియు కారణముగానే యుండి ఈఉభయమేళనమువలన నామరూపాత్మకమైన కారణబిందువులవలన జగదుత్పత్తి అయినది. ఈద్వంద్వములవలననే మహదాదిచతుర్వింశతితత్త్వములు రూపాత్మకశాఖగాను శబ్దస్వరూపమైన నామాత్మకశాఖ పరాపశ్యన్తీమధ్యమ వైఖరులనే నాలుగవస్థలుగల వాఙ్మయము ఉత్పన్నమైనవి.

జగత్తు సత్యాసత్యమేళనము. నామరూపములు జడములు ప్రకృతిభాగములు ఆసత్యములు సచ్చిదానందములు బ్రహ్మభాగములు సత్యపదార్థము నామరూపములను జడస్వరూపోపాధియందు మేళనమైయున్నది. ఈ ఆయిదంశములును కలసి జగత్తు అని వాడుక గనుక సత్యాసత్యమేళనస్వరూపిణి పరావాక్కు అని భావము.

అట్టిజగత్తునందు నామాత్మకమైన శబ్దబ్రహ్మమునకు శబలబ్రహ్మము అని నామాంతరము. దీనిని మహాకారబిందువుగా గ్రహింపవలెను. ఈబిందువికసనము భావిజగత్తునకు అంకురప్రాయము. ఇందువలన నాదమత్పన్నమై అవ్యక్తనామము గలదైనదిగాన మహాకారణ బిందువు పరాబిందువని భావము గనుక శ్రీదేవికి పరాశక్తి అని నామము కలిగినది. ఈ పరా-పశ్యన్తి - మధ్యమా-వైఖరులే క్రమముగా బిందునాదకలాస్వరూపమయి షడధ్వలలో వర్ణ-పద-మంత్రము ఈషడధ్వల సృష్టిక్రమమున కనేక ప్రమాణములు నిగమాగమములందుఁ గలవు. గ్రంథవిస్తరభీతిచే చూపింపలేదు. (ద్వ్యక్షరము.)

362. ప్రత్యక్చితీరూపాయై నమః

తా. శ్రీదేవి సాక్షీస్వరూపురాలనియు, మోక్షసాధనమైన ఆంతరదృష్టి జ్ఞానదృష్టిస్వరూపురాలనియు, శుద్ధబ్రహ్మముయొక్క ఆంశమైన శబలబ్రహ్మాకారచిద్బిందుస్వరూపురాలనియు భావము. ఈరెండునామములును అగ్రబిందు పరమగానే యున్నవి. (షడక్షరము.)

363. పశ్యన్త్యై నమః

పశ్యంతీవాక్కు శ్రీచక్రమందుబిందువునాక్రమించిన ప్రథమత్రికోణచక్రము శరీరషట్కమందవ్యక్తము. భ్రూమధ్యము నాదము వాయువశముగాన సహస్రారబిందువందు ఇచ్ఛాశక్తి ఉత్పత్తిగనుక బిందువే పరావాక్కు. మూలాధారమందు వాయూత్పత్తిగాన మూలాధార స్వాధిష్టానములు పశ్యన్తివాక్కుగా నున్నవని భావము. పశ్యంతి స్వరూపముగా నున్నదని భావము. (త్ర్యక్షరము.)

364. పరదేవతాయై నమః

తా. ఉత్కృష్టమైన దేవతాస్వరూపమనియు, అవ్యక్తమూలప్రకృతిగాన, పరదేవతాస్వరూపమనియు భావము. (పంచాక్షరము.)

365. మధ్యమాయై నమః

తా. మధ్యమ రెండువిధములు. గలది. పరాపశ్యంతుల మధ్యావస్థ సూక్ష్మమధ్యమ సప్తస్వరమయము. పశ్యన్తీ వైఖరుల మధ్యావస్థ. అ-క-చ-టాద్యష్టవర్ణమయమని భావము. ఈరెండువిధములగు మధ్యమాస్వరూపమని భావము. (త్ర్యక్షరము.)

366. వైఖరీరూపాయై నమః

తా. శ్రీదేవి విశేషకఠినత్వముకలది గాన వైఖరి అని. పంచాశద్వర్ణవిభాగము వైఖరీస్వరూపముగాన అట్టియక్షరస్వరూపము గలదని భావము. (పంచాక్షరము.)

367. భక్తమానసహంసికాయై నమః

తా. భక్తులగు యోగులయొక్క మనస్సనే మానససరస్సునందు హంసాంగనవలె నివాసము కలదని భావము. హంసికా=ఆడుహంస. (అష్టాక్షరము.)

368. కామేశ్వరప్రాణనాడ్యై నమః

తా. జగద్రూపకామేశ్వరునకు ప్రాణనాడీస్వరూపముగా నున్నదని భావము. (అష్టాక్షరము.)

369. కృతజ్ఞాయై నమః

తా. ప్రాణుల సుకృతదుష్కృతములను సూర్యచంద్రాదిరూపములతో తెలిసి యొనునది. (త్ర్యక్షరము.)

370. కామపూజితాయై నమః

తా. మన్మథునిచేత ఉపాసింపఁబడుచున్నదనియు, కామగిరిపీఠస్వరూపమైన మూలాధారస్వాధిష్ఠానములందు పూజింపఁబడుచున్నదని భావము. (పంచాక్షరము.)

371. శృంగారరసపూర్ణాయై నమః

తా. శృంగారరసముచేత పూర్ణమైనదనియు, శృంగారరసస్వరూపురాలని భావము. మణిపూరకమలమను పూర్ణగిరిపీఠమం దున్నది. (అష్టాక్షరము.)

372. జయాయై నమః

డుగులలో జయస్వరూపురాలు గాన జయా అని నామముకలిగినదని భావము.
(ద్వ్యష్టాక్షరము.)

3 8వ. జాలంధరస్థితాయై నమః.

తా. శారీరపీఠమందు అనాహతకమలమే జాలంధరపీఠము. అందు నివసించు నదియని భావము. (పంచాక్షరము.)

3 8ఈ. ఓడ్యాణపీఠనిలయాయై నమః.

తా. భ్రూమధ్యమందున్న ఆజ్ఞాకమలమే ఓడ్యాణపీఠము అచట నివాసము కలదని భావము. (అష్టాక్షరము.)

3రం. బిందుమండలవాసిన్యై నమః.

తా. శ్రీచక్రమందు సర్వానందమయము బిందుస్థానముగా నున్నదిగాన పిండాండమందు బ్రహ్మరంధ్రాధోభాగము చంద్రమండలము అచట నివసించునదియని శ్రుతి స్మృతులచే ప్రసిద్ధమైనది. (అష్టాక్షరము.)

3రగ. రహోయాగక్రమారాధ్యాయై నమః.

తా. రహస్యయాగమందుఁ గల క్రమమును గురుముఖమున తెలుసుకొన్ని, ఆక్రమమున ఆరాధింపఁబడగినదని అట్టియాగమందు ప్రీతిగలది. ఎట్టిదనిన సాధకుని శరీరత్రయమునకును, శ్రీచక్రమునకున్ను, లయభావన సహస్రారాంతర్గత చంద్రమండలమందు శ్రీచక్రమందున్న సర్వానందమయబిందువును లయభావన, అచట ప్రత్యగాత్మ సాక్షులకు పరమాత్మతో నైక్యభావనయం జీవబ్రహ్మలనైక్యము ప్రకాశవిమర్శలగు శివశక్తులకు నైక్యము సకలప్రపంచమును, అఖండాకారచిన్మయముగా భావించుటయు, ఇది అంతర్యాగమని శ్రుతిస్మృతులును, మహర్షులందఱును సమ్మతించిరి. ఆట్టి యీరహోయాగమందు శ్రీదేవి ప్రీతిగలది. (అష్టాక్షరము.)

3రఙ. రహస్తర్పణతర్పితాయై నమః.

తా. ఇచట తర్పణశబ్దము పూజాపరముగా నున్నదని గ్రహింపవలెను. సగుణారాధన బాహ్యమనియు, మానసికమనియు, రెండువిధములు. బాహ్యము శ్రీచక్రమందు

వర్ణాశ్రమోచితముగా పూజింపుట. వ్యాదయసకలమంత్రమంత్రు, శ్రీచక్రమును భావించి మానసికోపచారపూజచేయుట ఆంతరంగము. ఈరెండును సగుణములుగాను, త్రివర్గఫలప్రదములుగాను ఉన్నవి. మోక్షకాములకు పిండాండబ్రహ్మాండ శ్రీచక్రముల ఐక్యమును సంపాదించి సహస్రారమధ్యు లయభావన చేయుట అంతర్యాగమనియు; ఇదియే రహస్యపూజ అనియు, ఇట్టిపూజయందు ప్రీతిగలదని భావము. (అష్టాక్షరము.)

3రచ. సద్యఃప్రసాదిన్యై నమః.

తా. చెప్పఁబడిన రహోయాగము, రహస్యపూజనము జరిగినపుడు, ఆకాలమందే స్వాత్మదేవతాసంతుష్టి అగునని భావము. సాక్షి తననిజరూపమని తెలియుటయే జీవన్ముక్తి అని భావము. (షడక్షరము.)

3రఛ. త్రిపురాసాక్షిణ్యై నమః.

తా. పూర్వోక్తప్రకారము స్వాత్మదేవతాతృప్తికలిగినపుడు సాధకుని శరీరత్రయమునకును, బాహ్యప్రపంచమునకును, తాను సాక్షిగానున్నాఁడ ననియు, వానితోతనకు సంబంధము లేదనియు, అట్టి జ్ఞానము కలుగును. ఆజ్ఞానమే శ్రీదేవీస్వరూపమనియు, అదియే ప్రపంచమునకు సాక్షిగా నున్నదనియు భావము. తానే అట్టిసాధకుఁడు, ప్రపంచసాక్షి అనియు భావము. (పంచాక్షరము.)

3రజ. సాక్షివర్జితాయై నమః.

తా. పరదేవత సర్వసాక్షిగా నున్నదున, సాక్షికిసాక్షి అప్రసిద్ధముగాన సాక్షివర్జితా అని నామసిద్ధి కలిగినదని భావము. సాక్షిమాత్రభావనవలన తురీయావస్థగా నున్నదనియు, సాక్షిజ్ఞానముకూడ లయమై కేవలచిదానందస్వరూపము తురీయాతీతము సాక్షివర్జిత అని భావము. (పంచాక్షరము.)

3రఝ. షడంగదేవతాయుక్తాయై నమః.

తా. హృదయము, శిరస్సు, శిఖా, నేత్ర, కవచ, అస్త్రములు, షడంగములు, వీనికి అధిదేవతలు, అంగదేవతలని వారితోకూడి ఉన్నదని వీరును ఆవరణదేవతలతోకూడ పూజింపఁబడగినవారు, కనుక సర్వదా వారితోకూడి ఉండునని భావము. (అష్టాక్షరము.)

3౮౭. పాండ్యణ్యపరిపూరితాయై నమః.

తా. ఐశ్వర్యథర్మాదిపురాణోక్తగుణములును, సంధివిగ్రహాదిథర్మాదులును వానిలో నిండియున్నదని భావము. (అష్టాక్షరము.)

3౮౮. నిత్యక్లిన్నాయై నమః.

తా. ఆత్యంత దయార్ద్రహృదయముగలదని భావము. (చతురక్షరము)

3౮౯. నిరుపమాయై నమః.

తా. శ్రీదేవితో సమానులుగాని, అధికులు గాని లేరనిభావము.(చతురక్షరము.)

3౯౦. నిర్వాణసుఖదాయనై య్యై నమః.

తా. పరిమితిలేని మోక్షసుఖమునిచ్చునదియని తాత్పర్యము. (అష్టాక్షరము.)

3౯౧. నిత్యాషోడశికారూపాయై నమః.

తా. కామేశ్వర్యాదినిత్యాంతమైన, పంచదశనిత్యలును మహానిత్యాకలారూప లలితాంబకు అంగములు; పదునాఱవకలయేఅంగిగానఅంగాంగీభావము కలదనిభావము. షోడశనిత్యలస్వరూపముగా ఉన్నదని భావము. (అష్టాక్షరము.)

3౯౨. శ్రీకంఠార్ధశరీరిణ్యై య్యై నమః.

తా. ఈశ్వరుని అర్ధశరీరస్వరూపము గలదనితాత్పర్యము. బ్రహ్మాండ పిండాండ శ్రీవిద్యాశ్రీచక్రములు ప్రకాశవిమర్శలగు శివశక్తిమేళనము కలవిగాన ఈశ్వరునితో అర్ధశరీరము కలదని భావము. (అష్టాక్షరము.)

3౯౩. ప్రభావత్యై య్యై నమః.

తా. శ్రీదేవికిరణసముదాయమే ఆణిమాద్యావరణదేవతలతో కూడియున్నదని భావము. (చతురక్షరము.)

3౯౪. ప్రభారూపాయై నమః.

తా. ఆణిమాద్యావరణ దేవతాస్వరూపురాలని భావము. (చతురక్షరము.)

3౯౫. ప్రసిద్ధాయై నమః.

తా. సకలజనులును అహమహమ్మని దేనిని వాడుచున్నారో, ఆపదముపరదేవతా స్వరూపము గాన అందఱకును తెలిసినది గనుక ప్రసిద్ధా అని నామము కలిగినదని భావము. (త్ర్యక్షరము.)

3౯౬. పరమేశ్వర్యై య్యై నమః.

తా. శ్రేష్ఠమైన ప్రధానేశ్వరీ స్వరూపురాలు. (పంచాక్షరము.)

3౯౭. మూలప్రకృత్యై య్యై నమః.

తా. ప్రథమసృష్టిరూపమైన ఇచ్ఛాశక్తియే మూలప్రకృతిగా నున్నది. ముందు కలుగఁబోవు సకలమునకును మూలకారణము గనుక మూలప్రకృతి అనియు, దీనికి ప్రకృతి బ్రహ్మయే అనియు అట్టిబ్రహ్మకు ప్రకృతి లేదుగాన అట్టిమూలప్రకృతి స్వరూపురాలు. (పంచాక్షరము.)

3౯౮. అవ్యక్తాయై నమః.

తా. ఇరువదినాలుగవతత్త్వము, ప్రథమసృష్టి స్వరూపము. శబలబ్రహ్మాకారము అవ్యక్తమని, అట్టిస్వరూపము గలది. (త్ర్యక్షరము.)

3౯౯. వ్యక్తావ్యక్తస్వరూపిణ్యై య్యై నమః.

తా. అవ్యక్తము వ్యక్తమైన మహత్తత్త్వమును స్వరూపముగా గలదనియు,నామ రూపములు జడస్వరూపమనియు దానియందు చైతన్యస్వరూపముగా నున్నదనిభావము. (అష్టాక్షరము.)

౪౦౦. వ్యాపిన్యై య్యై నమః.

తా. అహంకారాది పృథివీపర్యంత రూపాత్మకశాఖయం పరాదివైఖర్యంత

నామాత్మక శబ్దబ్రహ్మమును "పరాశక్తిరూపమునకైనను (పడధ్వలందును వ్యాపించినది వ్యాపినీ అని నామసిద్ధి కలిగినది. (త్ర్యక్షరము.)

ఇతి శ్రీమత్పదవాక్యప్రమాణపారావారపారీణధురీణ సర్వతన్త్రస్వతన్త్ర త్రైలింగదేశస్థసమయాచారజీర్ణోద్ధారక ప్రజ్ఞానానందనాథగురు చరణారవింద సేవాపరాయణ సత్యానందనాథకరకమల సంజాతాస్త్రవాసులును, కాశికస్థగోత్రోద్భవ భాగీరథీరాయశాస్త్రులవారిద్వితీయపుత్రులును జ్ఞానానందనాథదీక్షా నామవిరాజితులును అగు బ్రహ్మశ్రీ సింహంభట్ల రామమూర్తిశాస్త్రులవారిచేత ప్రాయఁబడిన బ్రహ్మాండపురాణాన్తర్గతహయగ్రీవాగస్త్యసంవాదరూప శ్రీలలితాదివ్యనామ సహస్రస్తోత్రమందు చతుర్థశతకమునకు పరిశేషమను సంజ్ఞగల ప్రతినామతాత్పర్యము సమాప్తము.

శ్రీ లలితాంబా పరదేవతార్పణమస్తు.

శ్రీరస్తు

శ్రీ లలితా సహస్రనామావళి

పంచమశతకము

౪౦౧. వివిధాకారాయై నమః.

తా: నామరూపాత్మకమైన, సకలప్రపంచమును నందమున్నగల, నానార్థసమూహములు అనేకభేదములుగల స్వరభేదరూపమునగలది. (పంచాక్షరము.)

౪౦౨. విద్యావిద్యా స్వరూపిణ్యై నమః.

తా. ౧. విద్యయనఁగా బ్రహ్మస్వరూపజ్ఞానము. అవిద్యయనఁగా చరమవృత్తి రూపజ్ఞానము. ఈద్వివిధ జ్ఞానమే స్వరూపముగాగలది విద్యావిద్యాస్వరూపిణి.

తా. ౨. విద్యయనఁగా జంతువులను సంసార బంధమునుండి విడదలించుజ్ఞానము. అవిద్యయనఁగా సంసారబంధమునకు లాగనటులచేసెడి జ్ఞానము. ఈద్వివిధ జ్ఞానము పరాశక్తి స్వరూపమే కావున "విద్యావిద్యా స్వరూపిణి" యనంబడును.

"విద్యా విద్యేతి దేవ్యాస్తే రూపే జానీహి పార్థివ,
ఏకయా ముచ్యతే జంతు రన్యయా బధ్యతే పునః." (దేవీభాగవతే)

3. విద్యయనఁగా చరమవృత్తి రూపజ్ఞానము. అవిద్యయనఁగా భేదభ్రాంతి రూపజ్ఞానము. స్వమనఁగా పరబ్రహ్మాత్మకజ్ఞానము, ఈత్రివిధజ్ఞానమే రూపముగాఁ గలది. విద్యావిద్యా స్వరూపిణి.

"భ్రాంతి ర్విద్యా పరంచేత్యపరూపమిదం త్రయమ్,
అధ్రేవ భిన్నరూపేషు విజ్ఞానం భ్రాంతి రుచ్యతే,
ఆత్మాకారేణ సంస్థిత్తి ర్బుద్ధేర్విద్యేతి కథ్యతే,
వికల్పరహితం తత్త్వం పరమిత్యభిధీయతే" (లింగపురాణే.) (అష్టాక్షరము.)

౪౦౩. మహాకామేశనయనకుముదాహ్లాదచంద్రికాయైనమః.

తా. పరశివుని నేత్రములనే కలువలు, వికసించుటకు కార్తికపూర్ణిమనాటి వెన్నెలవంటిదని, కామేశ్వరుని పొందించుటచేత భక్తులకు స్వరూపబ్రహ్మానంద సుఖమును, మోక్షమును కలుగఁజేయునదియని భావము. పరశివునకును స్వరూపానందము నిచ్చునదియని భావము. (షోడశాక్షరము.)

౪౦౪. భక్తహార్దతమోభేదభానుమదభ్దనుసన్తత్యై నమః.

తా. శ్రీదేవి తన భక్తుల మనస్సునందున్న ఆవరణశక్తి, రూపమైన మాలిన్యమనేచీకటిని, అజ్ఞానమును పోగొట్టుటకు, సూర్యునికిరణ సమూహమువంటిదని భావము. మధ్యాహ్న కాలసూర్య కిరణములు, అంధకారమును నశింపఁజేయునట్లు, శ్రీదేవినిస్మరించిన వారి మనస్సునం దావరించియున్న అజ్ఞానమును పోగొట్టునది; స్వస్వరూపవిస్మృతియే భ్రమ అనియు, బంధమనియు, అజ్ఞానమనియు, మనోమాలిన్యము అని చెప్పఁబడును. అదినశించుటయే జ్ఞానము (మోక్షలాభము కలుగుట) అని భావము. (షోడశాక్షరము.)

౪౦౫. శివదూత్యైనమః.

తా. భక్తులకు శ్రీదేవి సాన్నిధ్యము కలుగఁజేయుటకు, శివభక్తి దూతికగానున్నదనియు, ఈశ్వరానుగ్రహము వినాగా, స్వాత్మదేవతా సాక్షాత్కారము కలుగదని భావము. (చతురక్షరము.)

౪౦౬. శివారాధ్యాయై నమః.

తా. శివునిచేత ఉపాసింపఁబడినదని, శ్రీవిద్యలలో కాదివిద్యా అనుపంచదశీ విద్య ఈశ్వర సృష్టమై ఉపాసింపఁ బడినదిగాన, షోడశాక్షరీ మన్త్రము నాలుగు కూటములు గలది, రాజరాజేశ్వరీ దేవీ స్వరూపము, అది సదా శివునిచే ఉపాసింపఁబడుచున్నదిగాన, శివారాధ్య అని నామసిద్ధికల్గినది. (చతురక్షరము.)

౪౦౭. శివమూర్త్యైనమః.

తా. పరశివుఁడే స్వరూపముగాఁ గలదనియు, శివశక్తులకు అభేదమనియు శ్రుతులు చెప్పుచున్నవిగాన, మంగళప్రదమైన స్వరూపము గలదనియు, మోక్షస్వరూపురాలనిత్యం భావము. (చతురక్షరము.)

౪౦౮. శివంకర్యైనమః.

తా. శ్రీదేవి తనభక్తులను పరశివుని సాయుజ్యముక్తి గలవారినిగాఁ జేయునది అనియు, మంగళము చేయునదనియు, మోక్షము కలుగఁ జేయునదనియు భావము. (చతురక్షరము.)

౪౦౯. శివప్రియాయై నమః.

తా. శివునకుఁ బ్రియురాలుగాని, శివుఁడు ప్రియుఁడుగా గలదనిగాని, శివశక్తులకభేదమనిగాని భావము. (చతురక్షరము.)

౪౧౦. శివపరాయై నమః.

తా. శివునికన్నఁబరమైనదని, ఈశ్వరునకును సాత్మలాభము శక్యధీనమగలదని, 'శివః పరోయస్యా ఇతివా' శ్రు. "అవ్యక్తాత్పురుషఃపరః, పురుషాన్నపరంకించిదితి." అవ్యక్త స్వరూపమునకు పరమపురుషుఁడే కారణము గనుక 'శివపరా' అని నామము కలిగినది. (చతురక్షరము.)

౪౧౧. శిష్టేష్టాయై నమః.

తా. స్మృతిస్మృతులందు విహితమైన తమతమ వర్ణాశ్రమాచారములను ఆచరించువారు శిష్టులని భావము. వారిచేత పూజింపఁబడునది గనుక శిష్టేష్టా అనియు, శ్రీదేవికి అట్టిశిష్టులు ఇష్టులుగాను, భక్తులుగానున్నారు. కనుక శ్రీదేవి శిష్టేష్టా అనిపించుకొనును.

తాత్పర్యము. లేక వేద-వేద స్మృతులచేత సకల జగత్తు నిషేధింపఁబడగా ఏది మిగిలినదో అదియే బ్రహ్మస్వరూపము. అట్టి నిశ్చయమును నమ్మినవారు శిష్టేష్టులు. శ్రీదేవివారి స్వరూపముగా నున్నదనిగాని, అట్టివారికిని దేవతకున్న భేదములేదని భావము. (త్ర్యక్షరము.)

౪౧౨. శిష్టపూజితాయై నమః.

తా. వెనుకఁ జెప్పిన్నలక్షణములు గల శిష్టులగువారిచేత పూజింపఁబడునది, లేక ఉపాసింపఁబడునది యని భావము. (పంచాక్షరము.)

౪౧౩. అప్రమేయాయై నమః.

తా. దేశకాలవస్తు భేదములచేత, ప్రమాణములేనిదనియు, అకారము బ్రహ్మ

విష్ణువాచకముగాన, వారికిఁ దెలియఁబడుచున్నదని; లేక, శ్రుతి ప్రసిద్ధములయిన ఉదకము లయందు తేలియఁబడుచున్నదని భావము. శ్రు. "పమయోనిరవ్యక్త స్సముద్రే, ఇతి". (చతురశీరము.)

౪౧౪. స్వప్రకాశాయై నమఃి

తా. శ్రీదేవి ఆకారము ప్రకాశస్వరూపమో, ఆది స్వప్రకాశా అని నామము. చూచునది చూడఁబడునదియుకూడ ప్రకాశమే అనియు, ప్రకాశమే ఆకారముగాఁ గలదనియు, తాను ప్రకాశించుటకు, సూర్యచంద్రాదులవలె అన్యాపేక్షలేనిదనియు, బ్రహ్మవస్తువు స్వయంజ్యోతి అనియు, స్వప్రకాశమనియు శ్రుతులు చెప్పుచున్నవని భావము. (చతురశీరము.)

౪౧౫. మనోవాచామగోచరాయై నమఃి

తా. మనస్సుచేత ఇట్టి ఆకారముగలదనిగాని, వాక్కుచేత ఇట్టిదని చెప్పుటకు గాని శక్యముకానిదని శ్రుతులును స్మృతులును చెప్పుచున్నవి. కారణమేమనఁగా:—

ఈ ఆంశము విచారణశూన్యులకు ఆశ్చర్యము. కాని విమర్శకులకు సాధారణముగనే యున్నది. ఎట్లనిన-పౌత్రుఁడుగాని, దౌహిత్రుఁడుగాని, తనతాతయొక్క బాల్యమును ఎఱుఁగుదుమనియు, తనతాతయొక్కయు, వివాహమహోత్సవము తనకు బాగుఁగా తెలియుననియు, తన ఎదురుగా వివాహము అయినదనియు చెప్పుట ఎట్టి అసంభవమో, ఆటులనే కలాతత్త్వభవనములు, ప్రకాశాంశము, రూపాత్మకమైన శాఖ, దీనిసృష్టిక్రమము, ఆద్యవస్తువున్న ఫలాబిందువు బిందువికసనము, అవ్యక్తము, దానివలన మహత్తత్త్వము, దానివలన అహంకారము, దానివలన మనస్సు ఇట్టుల క్రమముగా కలిగినవి. ఆదినున్న పరాబిందుస్వరూపములను, దాని ఆయిద్రవతరగతి, తరువాత పుట్టినమనస్సు, వీలాగ కనుగొనఁగలదు? మనస్సు తన తరువాతపుట్టిన ఆకాశాదులనుమాత్ర మే గ్రహింపఁగలదని భావము.

ఇక వాఙ్మయమైన నామాత్మకశబ్దబ్రహ్మ పరాబిందువు ఆదినున్నది, ఆబిందు వికసనము నాదము, దానివలనమధ్య, దానివలనవాక్కులు వైఖరీరూపములు గలవి. ఇవి వర్ణపదమంత్రములుగా నున్నవి. ఆదినున్న పరాశక్తిని, నాలుగవతరగతిలో నున్న వాక్కులు ఎట్లు చెప్పఁగలవు? అందువలన మనోవాక్కులు తమకంటె తరువాత పుట్టిన వస్తువును నిరూపింపఁ గలవుగాని, తమకైనున్న వస్తువుయొక్క స్థితిని నిరూపింపలేవని శ్రుతులు చెప్పుచున్నవి. మనోవాక్కులయందున్న, సత్తయే బ్రహ్మభాగముగనుక, ఆట్టి సత్తను కనుగొను మఱియొకమనోవాక్కులులేవని భావము. (అష్టాశీరము.)

౪౧౬. చిచ్ఛక్త్యై నమఃి

తా. సర్వప్రాణులయందును గలజీవకళయే ప్రకాశరూపమైన శక్తి, చిచ్ఛక్తి అనియు, ఆజ్ఞానమును పోగొట్టుజ్ఞానమే చిచ్ఛక్తి అనియు భావము. (త్ర్యశీరము.)

౪౧౭. చేతనారూపాయై నమఃి

తా. పరమేశ్వరునిశక్తియే చైతన్యారూపము గలది. ఆదియే చైతన్యమని భావము. ఇంతకుముందు చెప్పిన చిచ్ఛక్తిధర్మము, చైతన్యను, ఇదియే ధ్రువకల, నిత్యకల, మోడశీకల అని వాడుక చిత్కలాస్థానము సహస్రారాంతర్గతబిందుస్థానము. చైతన్యము సర్వశరీరవ్యాపి అని భావము. (పంచాశీరము.)

౪౧౮. జడశక్త్యై నమఃి

తా. పరబ్రహ్మయందు సకలశక్తులను ఇమిడియున్నవి. అగ్నియం దుష్ణశక్తియు, బ్రహ్మయందు సృష్టిశక్తియు, విష్ణువునందు పాలనశక్తియు ఇవన్నియు పరమాత్మయందున ప్రపంచసర్గసంహారాదిరూపమైన మాయాశక్తి, పరిణామవిశేషము, జడశక్తి స్వరూపము, సత్తారహితము, విచారింపఁగా శూన్యముగా ఉన్నదని భావము. అట్టి జడశక్తియు శ్రీదేవి అంశయేగాన, జడశక్తి యనునామము కలిగినది. (చతురశీరము.)

౪౧౯. జడాత్మికాయై నమఃి

తా. పరిదృశ్యమానమైన నామరూపాత్మక జగత్తే స్వరూపముగానున్న జడస్వరూపమాయారూపమని భావము. పరాశక్తిలేనిదా, అని ప్రశ్నగలుగును. దృశ్యమాన జగత్తు, ప్రకాశవిమర్శాంశలస్వామర్యము. అందు సత్ చిత్ ఆనందము ఈమూఁడును ప్రకాశాంశలు. ప్రతివస్తువునందును గల సత్తాభాగముగా నున్నవి. నామరూపములు రెండును జడములు. విమర్శాంశముగా నున్నందున శ్రు. "సత్యంచానృతంచసత్యమభవత" అని సత్యముగా నున్నసత్తయును, అసత్యమైన నామరూపాత్మకజడమును సత్యమే రెండురూపములైనదని శ్రుత్యర్థము. ఆస్పదము లేనిది భ్రమకలుగదు. కాన అఖండాకారబ్రహ్మమందు ద్వైతప్రపంచభ్రమ కలిగినందున, ఆట్టిభ్రమయు భ్రమాస్పదమును కూడ బ్రహ్మస్వరూపమే అని భావము. (చతురశీరము.)

౪౨౦. గాయత్ర్యై నమఃి

తా. గాయత్రీశబ్దము వేదమాతయగు త్రిపదా గాయత్రీమంత్రమందు వర్తించుచున్నది. గాయత్రీఛందస్సనే సంకేతము. చతుర్వింశద్వర్ణాత్మక మంత్రపరము. ద్వాత్రింశద్వర్ణాత్మకము. తురీయపాదసహితము. పూర్ణగాయత్రీ సంజ్ఞకలది. ప్రథమము త్రిపదా; కూటత్రయాత్మకము; ద్వితీయము చతుష్కూటాత్మకము, పాడశీకలాయుక్తము. దీనిని గానము చేయువారిని రక్షించునదనియు, పరబ్రహ్మను పొందించునది యనియు ఇహమందు సకలసంపదల నిచ్చునదియనియు, బ్రహ్మహరోక్షజ్ఞానము నిచ్చి రక్షించునది యనియు భావము. (త్ర్యక్షరము.)

౪౨౧. వ్యాహృత్యై నమః.

తా. అత్యంతము వ్యాప్తమైనదని శబ్దార్థము. గాయత్రీమంత్రమునకు పూర్వమందు ప్రణవపూర్వకముగ భూఃభువఃసువః అని ఉచ్చరించుట వ్యాహృతిత్రయమని సమ్ప్రదాయసిద్ధము. భూలోక-భువర్లోక-స్వర్లోకములు బ్రహ్మస్వరూపములని శ్రుతిస్మృతిప్రసిద్ధము ఉన్నందున వ్యాపకత్వము శ్రీదేవికి వ్యాహృతులందు సార్థకముగా నున్నదని భావము. (త్ర్యక్షరము.)

౪౨౨. సన్ధ్యాయై నమః.

వీకాలమందు బ్రాహ్మణులు బ్రహ్మాత్మల కభేదభావనతో, సంశయ విపర్యయ రహితముగా 'సోఽహమస్మి' అని లేక, 'బ్రహ్మాహమస్మి' అని దేనిని, ధ్యానించుచున్నారో అది సన్ధ్య యనంబడును. అహోరాత్రసంధికాలమం దుపాసింపఁబడిన దేవతయొక్క నామము సంధ్యయని. అట్టిదేవతయు శ్రీదేవియేగాన సంధ్యానామము కలిగినది. (ద్వ్యక్షరము.)

౪౨౩. ద్విజబృన్దనిషేవితాయై నమః.

తా. బ్రాహ్మణసమూహము చేతగాని, బ్రహ్మక్షత్రియ వైశ్యుల సమూహముచేతగాని ఉపాసింపఁబడుచున్నదని భావము. (అష్టాక్షరము.)

౪౨౪. తత్త్వాసనాయై నమః.

తా. శివాదిక్షిత్యంతమైన, సకలతత్త్వములే ఆసనముగా గలది. తత్త్వసంఖ్య అనేకభేదములుగానున్నను, చతుర్వింశతితత్త్వములు, శ్రుతిస్మృతి సమ్మతములు. వీనియం దన్నియు అంతర్భావములుగా నున్నవి. ఇవి ఆత్మవలననే కలిగినందున తత్త్వము

లని నామము కలిగినది. స్వయముగా జడమ్ములు, కలాతత్త్వభువనాత్మకములు, వీనియందు చిత్కళాసంబంధముచేత, వృక్షమందు క్రమముగా పుష్పము, పుష్పమందు ఫలమళము. కలిగినట్లు వీనికి చేతనత్వము సంభవించినది. ఈతత్త్వముల ద్వారా, జ్ఞానులకు బ్రహ్మపరోక్షజ్ఞానము కలుగుచున్నదిగాన, శ్రీదేనికి తత్త్వాసనము సిద్ధించినదని భావము. (చతుర్దశాక్షరము.)

౪౨౫. తస్యై నమః.

తా. తత్ అనుపదము, సకల నిగమాగమముల వేత లెలియఁబడుచున్న సచ్చిదానందస్వరూప బ్రహ్మవస్తు వాచకము. ఆతత్పదస్వరూపిణి యనిభావము. (ఏకాక్షరము.)

౪౨౬. తుభ్యన్నమః.

తా. త్వ మనఁగా తనకంటె వేఱుగానున్న నీవని అర్థము. ఇచట 'త్వం' అనుపదము ద్వైతజ్ఞానమందున్న సగుణోపాసకులగు భక్తులకు ఎదురుగా లక్ష్యముగానున్న శ్రీదేవీ పరమని భావము. (ఏకాక్షరము.)

౪౨౭. అయ్యై నమః.

తా. అయ్యా అనఁగా సమానభర్తృకులగు ఎదురుగానున్న మనుష్యుని ఓయీ! అని పిలుచుటకు అర్థము. మాతాపితరులవలెను భక్తులకు అభేదభావనగలదిగాన 'అయ్యా' అనే పేరున పిలువఁబడుచున్నదని భావము. (ద్వ్యక్షరము.)

౪౨౮. పంచకోశాన్తరస్థితాయై నమః.

తా. సకలశరీరములందును, అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయములను ౫ కోశములు ఒకదానిలో నొకటి ఇమిడియున్నది. ఈ అయిదుకోశములే స్థూల-సూక్ష్మ-కారణములనే శరీరత్రయము. వీనిలోపల చిత్కళారూపముగా శ్రీదేవియుండి వీనికన్నిటికిని శక్తిని కలుగఁజేయుచున్నది. ఈఅర్థమును తైత్తిరీయశ్రుతి చెప్పుచున్నది. శ్రుతియందున్న గుహ అనఁగా పంచకోశమధ్యస్థానము, పర్యాశ్రమము, ద్వాదశాంతము, ఇటులనే బ్రహ్మాండమందును ఊహింపఁదగినదని భావము. (అష్టాక్షరము.)

౮౯. నిస్సీమమహిమ్నే నమః

తా. పరిమితిలేని ప్రభావము కలదని భావము. (షడక్షరము.)

౯౦. నిత్యయౌవనాయై నమః

తా. కాలత్రయములయందును, వార్ధక్యములేనిదనియు సదా పదునాఱు వర్ష ముల వయస్సు గలదనియు భావము. (పంచాక్షరము.)

౯౧. మదశాలిన్యై నమః

తా. ఇతరవృత్తి వాసనారహితమైన పూర్ణానందానుభవముచేత ప్రకాశించు చున్నదని భావము. (పంచాక్షరము.)

౯౨. మదఘూర్ణితరక్తాక్ష్యై నమః

తా. యౌవనోద్రేకముచేత చలించుచున్న రక్తిమగల నేత్రములు గలదని భావము. చంచలాక్షీత్వము, సౌందర్యసూచకమని భావము. (అష్టాక్షరము.)

౯౩. మదపాటలగండభువే నమః

తా. యౌవనముచేత తెలుపు ఎఱుపు రంగులమిశ్రమము గలచెక్కిళ్లు గలదని భావము. (అష్టాక్షరము.)

౯౪. చందనద్రవదిగ్ధాంగ్యై నమః

తా. పరిమళయుక్తచందనద్రవముచేత పూయఁబడిన శరీరముగలదని భావము. (అష్టాక్షరము.)

౯౫. చాంపేయకుసుమప్రియాయై నమః

తా. సంపెంగపుష్పములు ప్రియముగాను ఇష్టముగాను గలదని భావము. (అష్టాక్షరము.)

౯౬. కుశలాయై నమః

తా. సృష్టినిర్వాహణము మొదలగు సామర్థ్యములు గలదని భావము. (త్ర్యక్షరము.)

౯౭. కోమలాకారాయై నమః

తా. శ్రీదేవి అతిసుకుమారమైన ఆకారముగలదని భావము. (పంచాక్షరము.)

౯౮. కురుకుల్లాయై నమః

తా. కురుకుల్ల యనఁగా మణిద్వీపమందుగల శ్రీపురమందు అహంకారచిత్తమయ ప్రాకారమధ్యమునందుగల విమర్శమయవ్యాపికి అధికారిణి యనుదేవత, తద్దేవతారూప ముగా శ్రీదేవి ఉన్నదని భావము. (పంచాక్షరము.)

౯౯. కుల్లేశ్వర్యై నమః

తా. సజాతీయమైన త్రిపుటికి ప్రభ్వి యనిభావము. (చతురక్షరము.)

౧౦౦. కుళకుండాలయాయై నమః

తా. మూలాధారము వాసస్థానముగాఁగలదని భావము. (షడక్షరము.)

౧౦౧. కౌళమార్గతత్పరసేవితాయై నమః

తా. కౌళమార్గము దాస్తి గలజనులచే పూజింపఁబడుచున్నదని భావము.

కౌళాచార, సమయాచారభేదము చూపింపఁబడినది. కౌళ వామమార్గములు తంత్రచోదితములు, వేదబాహ్యములు; ఇవి త్రైవర్ణికులక్రమను త్యజించి కాపాలికశాక్తాదు లను బైరాగుల నుద్దేశించి చెప్పఁబడినది. సమయదక్షిణములు వేదసమ్మతములు, బ్రాహ్మ ణుల నుద్దేశించి నిర్దేశింపఁబడినవి.

శ్రేయస్కామఁడైన బ్రాహ్మణుఁడు వామకౌళాచారములందు అధికారము లేదు. 'ఆచారహీనంనపునన్తివేదాః' అని ప్రమాణము. బ్రాహ్మణుఁడు సత్వగుణవృద్ధి కొఱకు ప్రయత్నింపవలెను. 'ఆహారశుద్ధౌసత్వశుద్ధిః' తమఃప్రధానమైన సురామాంసా దులతో బ్రాహ్మణాద్యుత్తమవర్ణములవారు శ్రీచక్రార్చనచేయుట మహాఘోరకృత్యము, అతిసాహసముగా నున్నది. ఇట్టియాచరణము గురుసంప్రదాయమనియు, వంశపరంప రగా తమ ఆచారమనియు, అంధపరంపరగా కొందఱు విశ్వసించుచున్నారు. అందఱును

వంశపరంపరగా అజ్ఞానులుగాను పుణ్యపురుషుడు వివేకియై మోక్షమును పొందుచున్నటుల నింద్యమయిన యీపనిని పరిత్యజించుట యావశ్యకము. ఉత్తమాధికారులగు బ్రాహ్మణులకు ఇట్టి నీచకృత్యమం దభిలాష అధఃపతనహేతువుగా నున్నది. అట్టివారు తాముచెడి, లోకమునుకూడ భ్రష్టులనుగాఁ జేయుచున్నారని శంకరాచార్యాది పూర్వాచార్యులు తమతమ గ్రంథములందు వెల్లడించిరి. పరదేవతకు అందఱును సమానులేగాన, ఈనామము సిద్ధించుచున్నది. (దశాక్షరము.)

౪౪౨. కుమారగణనాథామ్బాయై నమః.

తా. కుమారస్వామికిని గణపతికిని తల్లి అయినదని భావము. (అష్టాక్షరము.)

౪౪౩. తుష్ట్యై నమః.

తా. సకలజనులయందును, సంతుష్టిస్వరూపముగా నున్నదని భావము. (ద్వ్యక్షరము.)

౪౪౪. పుష్ట్యై నమః.

తా. సకలభూతములందును, పోషణరూపముగా నున్నదని భావము. (ద్వ్యక్షరము.)

౪౪౫. మత్యై నమః.

తా. సకలభక్తులయందును, మనస్స్వరూపముగా నున్నదని భావము. (ద్వ్యక్షరము.)

౪౪౬. ధృత్యై నమః.

తా. సకలభూతములందును, ధైర్యరూపముగా నున్నదని భావము. (ద్వ్యక్షరము.)

౪౪౭. శాన్త్యై నమః.

తా. సకలభూతములందును, శాన్తిరూపముగా నున్నదని భావము. (ద్వ్యక్షరము.)

౪౪౮. స్వస్తిమత్యై నమః.

తా. శ్రు. "అస్తిబ్రహ్మేతివ్యజానాత్" అని. మనోవాక్కులకు అగోచరమైనను, సత్తామాత్రముచేత, అనిత్యాచ్యమైన బ్రహ్మము అనువస్తువు సర్వత్ర కలిగిఉన్నందున అస్తిఅను వ్యవహారముకలదని భావము. సకల శరీరములందును ప్రాణముగాని, జీవముగాని ఉన్నది, లేదు అనేవ్యవహారము కలదు. ఆప్రాణము అగోచరమైనను సత్తుచేతను జనులు గ్రహించి పాడుచున్నారుగాన, దేనిని ఉన్నది, లేదు అని వ్యవహరించుచున్నారో, అట్టి వస్తుస్వరూపము శ్రీదేవి అని గ్రహించునది. (చతురక్షరము.)

౪౪౯. కాన్త్యై నమః.

తా. సకల ప్రపంచమందును కాంతి స్వరూపముగానున్నది. కాంతి యనగా తేజస్సు అనియు, జీవకళ నిర్జీవకళ స్పష్టముగా తెలియచున్నవిగాన అందులో శ్రీదేవి జీవకళాస్వరూపిణి యని భావము. (ద్వ్యక్షరము.)

౪౫౦. నన్దిన్యై నమః.

తా. నందతీతి నందినీ అని. ఏది ఆనందము ననుభవించుచున్నదో అది నందినని శ్రీదేవి అట్టిస్వరూపమని. శ్రు. "ప్రజ్ఞానం బ్రహ్మ" అనుశ్రుతియందుఁ గల ప్రజ్ఞాన స్వరూపురాలని భావము. (త్ర్యక్షరము.)

౪౫౧. విఘ్ననాశిన్యై నమః.

తా. శ్రీవిద్యోపాసకులకు కలిగెడివిఘ్నములను పోఁగొట్టునదియని భావము. (పంచాక్షరము.)

౪౫౨. తేజోవత్యై నమః.

తా. ఏతేజస్సు సూర్యచంద్రాదులకు ఆధారముగా నున్నదో అట్టి తేజస్సుకల దని భావము. శ్రు. "ఏతస్యై ఖల్వక్షరస్యాగ్నిసూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతఇతి." (చతురక్షరము.)

౪౫౩. త్రినయనాయై నమః.

తా. శ్రీదేవికి మూఁడునేత్రములు గలవనియు, చంద్రాగ్నిసూర్యులు ముగ్గురు నేత్రములుగానున్నారని విరాడ్రూపవర్ణనమందుఁ గలదని భావము. (చతురక్షరము.)

8౫౮. లోలాక్ష్యై నమః.

తా. స్త్రీలక్షణమును మనోహరమైన రూపముకలదనియు, లేక శ్రీదేవి స్త్రీలయందు కామస్వరూపముగా నున్నదని భావము. (అష్టాక్షరము.)

8౫౯. మాలిన్యై నమః.

తా. అకారాది హకారాన్తమైన మాతృకావర్ణపఙ్క్తి మాలాకారముగా ఉన్నందునను, ఋకారము మేరువుగా నున్నందుననును, మాతృక మాలాకారముగా నున్నందున మాలిని అనునామము సిద్ధించినది. (త్ర్యక్షరము.)

8౬౦. హంసిన్యై నమః.

తా. హంసమంత్రస్వరూపముకలదనియు, హంసలని యతులలో ఒక భేదము కలదు. అట్టి హంసలకును శ్రీదేవికిని భేదములేదుగాన 'హంసిని' అని నామసిద్ధి కలిగినది. (త్ర్యక్షరము.)

8౬౧. మాత్రే నమః.

తా. సకలప్రపంచమును పుట్టించునది గనుక మాతా అని నామముకలిగినది. (ద్వ్యక్షరము.)

8౬౨. మలయాచలవాసిన్యై నమః.

తా. మలయపర్వతమందు నివసించునది యని భావము. దక్షిణదేశమందు మళయాళభగవతి అని శ్రీదేవికి ప్రసిద్ధికలదుగాన ఈనామము సిద్ధించినది. (అష్టాక్షరము.)

8౬౩. సుముఖ్యై నమః.

తా. మంగళప్రదమైన ముఖముకలదనియు, జ్ఞానస్వరూపమైన కాంతిచేత ప్రకాశించుచున్న ముఖముకలదనియు భావము. (త్ర్యక్షరము.)

8౬౪. నళిన్యై నమః.

తా. కరచరణముఖనేత్రములు కమలమువంటివి గలదిగాన సృష్టిన్యాయముచేత

నళినియనియు, 'నన్దిని, నళిని, గంగా' అను పంచ్రంథనామములు గంగానదికిగలవు గాన భాగీరథీస్వరూపురూపాలనియం భావము.

8౬౫. సుభ్రువే నమః.

తా. శుభప్రదమైన కనుబొమలుగలదని భావము. (త్ర్యక్షరము.)

8౬౬. శోభనాయై నమః.

తా. సౌందర్యముచేత ప్రకాశించుచున్నదని భావము. (త్ర్యక్షరము.)

8౬౭. సురనాయికాయై నమః.

తా. దేవతలకు శ్రీదేవి ప్రభ్వి యని భావము. శ్రు. "మహాత్రాపట్టమహిషీదేవతానాం, ఇతి." (పంచాక్షరము.)

8౬౮. కాలకంఠ్యై నమః.

తా. నల్లనికంఠముకలవాడు ఈశ్వరుడు. తద్భార్యగాన కాలకంఠి అని నామము కలిగినది. (నవాక్షరము.)

8౬౯. కాన్తిమత్యై నమః.

తా. సకలావయవములందును కాంతి, తేజస్సుకలది. (చతుర్దశాక్షరము.)

8౭౦. క్షోభిణ్యై నమః.

తా. ౧. శాంతస్వరూపుడైన పరమేశ్వరునియందు ప్రవేశించి, చాంచల్యమును కలుగజేసి సృష్టియం దభిముఖునిగా చేయునదిగాన క్షోభిణి అని నామము కలిగినది.

౨. సర్గకాలమందు పరాశక్తి మనస్సుయొక్క క్షోభవలన అనేకవేలశక్తి సముదాయమును పుట్టించినదని భావము. (త్ర్యక్షరము).

8౭౧. సూక్ష్మరూపిణ్యై నమః.

తా. అతినిర్మలమైనందున స్థూలదృష్టిచేతఁ దెలియఁబడని ఆకారముగలదిగాన ఈనామము కలిగెను. శ్రు. ''సూక్ష్మాత్సూక్ష్మతరం నిత్యం; అణోరణీయానిత్థి.'' (పంచాక్షరము.)

౪౬౨. వజ్రేశ్వర్యై నమః.

తా. శ్రీచక్రమందుఁగల అవ్యక్తస్వరూప త్రిభుజాచక్రమందుఁ గలకోణ త్రయ బిందుత్రిదేవతలు, కామేశ్వరి, వజ్రేశ్వరి, భగమాలిని దేవతలు గనుక శ్రీదేవియే వజ్రేశ్వరి నామముకలదని భావము. (చతురక్షరము.)

౪౬౩. వామదేవ్యై నమః.

తా. సకలదేవతలకు వందనీయుఁడుగాన పరమేశ్వరునకు వామదేవుఁడని నామ సిద్ధి కలిగినది. శ్రు.''తందేవా అబ్రువన్నయం వైన స్సర్వేషాం వామఇతి తస్మాద్వామ దేవః. ఇత్యేతత్కేయే.'' ప్రకాశించుచున్న వామభాగముగల అర్ధనారీశ్వరుఁడు వామ దేవుఁడనియు, ఈశ్వరుని పంచముఖములలో ఉత్తరముఖమునకు వామదేవసంజ్ఞ కలిగి నది గాన వామదేవుఁడనంబడును. అట్టి వామదేవుఁడనే ఈశ్వరునిభార్యగాన వామదేవీ అని నామము కలిగినది. సుందరమైన దేవతగాన వామదేవి అనియు, వామశబ్దము కర్మ పరమైనపుడు కర్మఫలము నిచ్చునదిగాన వామదేవి అని భావము. (చతురక్షరము.)

౪౬౪. వయోవస్థావివర్జితాయై నమః.

తా. బాల్యపౌగండశైశోరయూవనాది వయోభేదములు లేనిదని సనాతన ముగా నున్నందున నిత్యయూవనముగలదని భావము. (అష్టాక్షరము.)

౪౬౫. సిద్ధేశ్వర్యై నమః.

తా. ౧. సిద్ధులు దేవతాగణములలో భేదముగలవారు. వారికి ప్రభ్వి యని భావము.

౨. కాశియందు సకలసిద్ధులను ఇచ్చు సిద్ధేశ్వరియను దేవత కలదు. ఆస్వరూ పముకలదని భావము. (చతురక్షరము.)

౪౬౬. సిద్ధవిద్యాయై నమః.

తా. శ్రీవిద్యలను సంజ్ఞకల బాలా, పంచదశాక్షరీ, షోడశాక్షరీవిద్యలు, సిద్ధవిద్యలను సంజ్ఞకలవి. ఈమంత్రము లుపాసనచేయుటకు సిద్ధాదిచక్రశోధనము ఆవశ్యకములేదనియు, ఆందఱికిను సిద్ధమంత్రములనియు తత్స్వరూపిణియని భావము. (చతురక్షరము.)

౪౬౭. సిద్ధమాత్రే నమః.

తా. సిద్ధులకు శ్రీదేవి తల్లియని భావము. సకలజనులకును జనకమాత ఒకకాల నుందు ఉన్నదనియు, ఒకప్పుడు లేదనియు వ్యవహారము కలదు. ఈజగన్మాత అట్టిమాత్ర గాక సర్వకాలములయందును అంతటను అందఱికిను తల్లిగా ఉన్నదనియు, స్మరణ మాత్రమునచే సంసిద్ధయయి కాపాడుచున్నదని భావము. (చతురక్షరము.)

౪౬౮. యశస్విన్యై నమః.

తా. శ్రీదేవి కీర్తికలదనియు, మేధాస్వరూపముగా నున్నదనియు భావము. (చతురక్షరము.)

౪౬౯. విశుద్ధిచక్రనిలయాయై నమః.

తా. ఈనామమునుండి అఱువదిరెండునామములచేత అంతర్మాతృకాన్యాసక్రమ ముగా విశుద్ధాది సహస్రారాంత సప్తచక్రములందుఁగల అధిష్ఠానదేవతలైన డ-ర-ల-క-స-హ-య ఈ బీజరూపములుగానున్న ఆయాయోగి నీలస్వరూపముగానున్న పరాశక్తిని వర్ణించుచున్నారు. పరాశక్తిశరీరవృక్షమను అశ్వత్థవృక్షమందు స్వవిచారణకుగాని, జగద్విచారణకుగాని; ఈఆశ్వత్థవృక్షము సృష్టిక్రమమున్ను తెలుపుచున్నది. ఇది బ్రహ్మాం డపిండాండములను తెలుపుచున్నది. మధ్యను మూలాధారాది కమలసప్తకమును మూప రులకుడివైపున కలాతత్వభువనాత్మకమైన మూఁడుఅధ్వలుగల చతుర్వింశతి తత్త్వా త్మకమైన ఈ ప్రకాశాంశయగు రూపశాఖయును.

మూపరుల వామభాగమందు పరాపశ్యంతీమధ్యమావైఖరీలనే నాలుగవర్ణ లును, వర్ణపదమంత్రములను మూఁడుఅధ్వలుగల నాదాత్మకశబ్దబ్రహ్మశాఖయు గలవు. ఇందు సరోర్ధ్వబిందువు ఇరువదియయిదవది ఆత్మస్వరూపముగాను, ఆబిందు వికసన రూపమైన ముక్కోణచక్రము అవ్యక్తసంజ్ఞకలదిగాను, ఈ బిందుత్రికోణములు దిగువ నున్న రెండుశాఖలకును మాతాపితరులుగానున్నవని గ్రహింపవలెను. రెండుశాఖలును సృష్టిక్రమముగా విశుద్ధాదిసప్తచక్రములందు నిమిడియున్నది.

అందులో రూపశాఖకు ప్రమాణము శ్రు.—"ఇంద్రియేభ్యః పరావ్యక్తా అర్థే భ్యశ్చ పరంమనః, మనసశ్చపరాబుద్ధిః బుద్ధేరాత్మామహాన్పరః, మహతః పరమవ్యక్తం అవ్యక్తాత్పురుషఃపరః, పురుషాన్నపరంకించిత్" ఇతి; శ్రు "పంచవిగ్ంశ ఆత్మాభవతీతి." ఆరోహణక్రమమందు పృథివినుండి సర్వకారణబిందువు యిరువదియయిదవది అగుచున్నది. అదియే సహస్రారము. సాక్షి ప్రత్యగాత్మగా నున్నది.

వామభాగమందున్న నామశాఖకు ప్రమాణము.

శ్రు. "చత్వారివాక్పరిమితాపదాని తానివిదుర్బ్రాహ్మణాయేమనీషిణః, గుహా త్రీణినిహితా నేంగయంతి తురీయంవాచో మనుష్యావదన్తి." తా. పరాపశ్యన్తిమధ్య మలు మూడవస్థలు అగోచరములనియు, నాలుగవదైన వైఖరీనిమాత్రము మనుష్యులు వాక్కుచేత ఉచ్చరించుచున్నారనియు భావము.

పైనిచెప్పిన రెండుశాఖలసృష్టి అవరోహణక్రమముగా కలిగినది. అందు బిందు నాద కలుక్రమముగా కలిగినవి. పంచాశద్వర్ణవిభాగమైన వైఖరిగాన విశుద్ధకమ లము ప్రారంభించి, మూలాధారమును పొంది ఆజ్ఞాకమలమందు వైఖరీసమాప్తమైనది గాన విశుద్ధకమలమునుండి యోగినీరూపములు ధరించి ఆయామాతృకాబీజము లున్న వని వర్ణించుచున్నారు.

పదునాఱుదళములుగల విశుద్ధకమలకర్ణికయందున్న డాకినీ అనే యోగినీ ధ్యానము.—

శ్లో. "గ్రీవాభూపే విశుద్ధే నృపదళకమలే శ్వేతరక్తాంత్రినేత్రాం
హస్తైః ఖట్వాంఙ్గఖడ్గౌ త్రిశిఖమపి మహాచర్మసన్ధారయన్తీమ్,
వక్త్రేణైకేనయుక్తాం పశుజనభయదాం పాయసాన్నైకసక్తాం,
త్వక్స్థాం వన్దేఽమృతాద్యైఃపరివృతదపుషం డాకినీం వీరవన్ద్యామ్."

పరదేవతయొక్క శారీరవృత్తమందు కంఠస్థానమందున్న పదునాఱుదళములు గల విశుద్ధకమలకర్ణికయందు స్థానముగాగలదని భావము. (అష్టాక్షరము.)

ఓం రక్తవర్ణాయై నమః.

తా. శ్రీదేవి యించుక యెఱ్ఱనికాంతి అనగా పాటలవర్ణము గలది. (పంచాక్షరము.)

ఓం త్రిలోచనాయై నమః.

తా. శ్రీదేవి మూడునేత్రములు గలదని భావము. (చతురక్షరము.)

ఓం ఖట్వాంగాదిప్రహరణాయై నమః.

తా. శ్రీదేవి ఖట్వాంగము మొదలగు ఆయుధములు కలదని భావము. (అష్టాక్షరము.)

ఓం వదనైకసమన్వితాయై నమః.

తా. శ్రీదేవి ఒకముఖముగలదని భావము. (అష్టాక్షరము.)

ఓం పాయసాన్నప్రియాయై నమః.

తా. శ్రీదేవి పాయసాన్నమందు విశేషప్రీతికలదని భావము. (షడక్షరము.)

ఓం త్వక్స్థాయైనమః.

తా. త్వక్చర్మము అను ధాతువందు చేతనరూపముగా నున్నదని భావము. (ద్వ్యక్షరము.)

ఓం పశులోకభయంకర్యై నమః.

తా. స్వరూపజ్ఞానశూన్యులు పామరులు పశువులని భావము. అట్టి అజ్ఞానులకు భయంకరముగా నున్నదని భావము. శ్రు. "అన్యోఽసావన్యోఽహ మస్మీతి నసవేద యథాపశురితి" "ద్వితీయాద్వైభయం భవతి" "యవీతస్మిన్నుదరమన్తరంకురుతే అథ తస్య భయంభవతీతి." (అష్టాక్షరము.)

ఓం అమృతాదిమహాశక్తిసంవృతాయై నమః.

తా. పదునాఱుదళములందును క్రమముగా స్వరములు, అకారాదులగు పదు నాఱుయు అమృతాది పోడశ యోగినీరూపములు ధరించి, ఆచక్రేశ్వరిని సేవించు చున్నారు. (ద్వాదశాక్షరము.)

ఓం డాకినీశ్వర్యై నమః.

తా. వెనుకచెప్పిన తొమ్మిది విశేషణములుగల డాకినీశ్వరీ స్వరూపురాలని భావము. (పంచాక్షరము.)

౪౮౫. అనాహతాబ్జనిలయాయై నమః.

తా. అనాహతకమలము కర్ణికయందు స్థానముగాఁగలదని భావము. హృదయమందు ద్వాదశదళములుగల అనాహతకమలమందు రాకిని అను పేరుగల యోగినీ రూపముగా నున్నది.

రాకినీధ్యానము:—

శ్లో. "హృత్పద్మే భానుపత్రే ద్విపదనలసితాం దంష్ట్రిణీం శ్యామవర్ణాం
చక్రంశూలం కపాలం డమరుమసి భుజైర్ధారయన్తీం త్రినేత్రామ్,
రక్తస్థాం కాళరాత్రిప్రభృతి పరివృతాం స్నిగ్ధభక్తైకసక్తాం
శ్రీమద్వీరేన్ద్రవన్ద్యా మభిమతఫలదాం రాకినీం భావయామః. (అష్టాక్షరము.)

౪౮౬. శ్యామాభాయై నమః.

తా: పదునాఱుసంవత్సరములు వయస్సుగల స్త్రీ పేరు శ్యామగాన ఆట్టి వయస్సు గలదనియు, శ్యామలవర్ణ కాంతిగలదనియు భావము. (త్ర్యక్షరము.)

౪౮౭. వదనద్వయాయై నమః.

తా. శ్రీదేవి రెండుముఖములుగలదని భావము. (పంచాక్షరము.)

౪౮౮. దంష్ట్రోజ్జ్వలాయై నమః.

తా. వరాహదంష్ట్రాసమాన దంతములచేత ప్రకాశించుచున్నదని భావము. (చతురక్షరము.)

౪౮౯. అక్షమాలాదిధరాయై నమః.

తా. జపమాలాద్యాయుధములను నాలుగుహస్తములచేత ధరించినదని భావము. (సప్తాక్షరము.)

౪౯౦. రుధిరసంస్థితాయై నమః.

తా. రుధిరమనే ధాతువునందు ఉన్నదని భావము. (షడక్షరము.)

౪౯౧. కాళరాత్ర్యాదిశక్త్యౌఘవృతాయై నమః.

తా. కాళరాత్రి మొదలగు పదిరెండుయోగినీలతో కూడియున్నదని భావము. (దశాక్షరము.)

౪౯౨. స్నిగ్ధౌదనప్రియాయై నమః.

తా. ఘృతముతోఁకూడిన అన్నమందు ప్రీతికలదని భావము. (షడక్షరము.)

౪౯౩. మహావీరేంద్రవరదాయై నమః.

తా. 1. మహావీరేంద్రులు బ్రహ్మ, విష్ణు, రుద్రులు వీరికి వరములిచ్చునవియని భావము.

2. మహావీరులగు బ్రహ్మేంద్రుఁడు ఇంద్రుఁడు అను ఇరువురు పూర్వమందు నూఱు దివ్యవర్షములవఱకు అన్యోన్య జయకాంక్షకలిగి యుద్ధము చేయుచుండఁగా శ్రీదేవి ప్రత్యక్షమై ఇద్దరకును సంధిచేసి ఇద్దరకును వరములిచ్చినది గాన ఈనామము కలిగినది.

3. జాగ్రత్స్వప్న సుషుప్తులయందును, తురీయానుభవముగలవారు వీరేంద్రులు. అట్టివారికి వరములిచ్చునది యని భావము. (అష్టాక్షరము.)

౪౯౪. రాకిణ్యంబాస్వరూపిణ్యై నమః.

తా. అనాహతచక్రాధిపతి అయిన రాకిణ్యంబా స్వరూపముగలదని భావము. (అష్టాక్షరము.)

౪౯౫. మణిపూరాబ్జనిలయాయై నమః.

తా. మణిపూరకమలము నాభికిమూఁడుగా పదిదళములుగలది. ఆకమలము నివాసముగాగలది అని భావము. తదుక్తం యోగినీహృదయే:—

శ్లో. "దిక్పత్రేసాభిపద్మే త్రివదనవిలసద్దంష్ట్రిణీం రక్తవర్ణాం
శక్తిందండోశిదణ్డావభయమపిభుజై ర్ధారయంతీం మహోగ్రాం,
డామర్యాద్యైర్యుతాం పరివృతాంపశుజనభయదాం మాంసధాత్వేకనిష్ఠాం
గౌడాన్నాసక్తచిత్తాం సకల సుఖకరీం రాకిణీం భావయామః." (అష్టాక్షరము.)

౪౯౬. వదనత్రయసంయుతాయై నమః.

తా. ఆ యోగినీదేవి మూడుముఖములు గలదని భావము. (అష్టాక్షరము.)

౪౯౭. వజ్రాదికాయుధోపేతాయై నమః.

తా. వజ్రము మొదలగు ఆయుధములు ధరించినది యని భావము. (అష్టాక్షరము.)

౪౯౮. డామర్యాదిభిరావృతాయై నమః.

తా. డామరి మొదలగు పది ఆవరణదేవతలతో కూడియున్నదని భావము. (అష్టాక్షరము.)

౪౯౯. రక్తవర్ణాయై నమః.

తా. ఎఱ్ఱని కాంతిగలదని భావము. (చతురక్షరము.)

౫౦౦. మాంసనిష్ఠాయై నమః.

తా. మాంసధాతువునందు శ్రీదేవి ఉన్నదని భావము.

ఇతి శ్రీమత్పదవాక్యప్రమాణపారావారపారీణధురీణ సర్వతన్త్రస్వతన్త్రాది లింగదేశికస్థసమయాచారదీర్ణోద్ధారక ప్రకాశానన్దనాథగురు చరణారవిన్దసేవాపరాయణ సత్యానన్దనాథకరకమల సంజాతాస్తేవాసులును, శ్రీమత్కౌశికసగోత్రోద్భవ భాగీరథీరాయశాస్త్రులవారిద్వితీయపుత్రులును జ్ఞానానన్దనాథదీక్షానామధేయులును, ఆగు బ్రహ్మశ్రీ సింహంభట్ల రామమూర్తిశాస్త్రులవారిచేత వ్రాయఁబడిన బ్రహ్మాణ్డ పురాణాన్తర్గత హయగ్రీవాగస్త్యసంవాదరూప శ్రీలలితాదివ్యనామ సహస్రస్తోత్ర మందు పంచమశతకమునకు పరిమళమను సంజ్ఞగల ప్రతినామతాత్పర్యము సమాప్తము.

శ్రీ లలితా పరదేవతార్పణమస్తు.

శ్రీ రస్తు.

శ్రీ లలితాసహస్రనామావళి

షష్ఠశతకము.

౫౦౧. గుడాన్నప్రీతమానసాయై నమః.

తా. శ్రీదేవి గుడాన్నమందు ప్రియమైన మనస్సుకలదియని భావము. (అష్టాక్షరము.)

౫౦౨. సమస్తభక్తసుఖదాయై నమః.

తా. శ్రీదేవి తనభక్తజనులందఱను సుఖము నిచ్చునదియని భావము. (అష్టాక్షరము.)

౫౦౩. లాకిన్యంబాస్వరూపిణ్యై నమః.

తా. లాకిని అను చక్రేశ్వరి యోగినిస్వరూపము గలదియని భావము. (అష్టాక్షరము.)

౫౦౪. స్వాధిష్ఠానాంబుజగతాయై నమః.

తా. లింగస్థానమందు ఆఱుదళముగల స్వాధిష్ఠాన మనుకమలముగలదు. అది అగ్నిభూతస్వరూపము, శక్తివిమర్శాంశము, అగ్నిస్వరూపముగాన తాను ఉండునది. అని భావము. చంద్రుఁడు ప్రకాశాంశము ఈశ్వరస్వరూపము.

ధ్యానము:—

"స్వాధిష్ఠానాఖ్యపద్మే రసదళసహితే వేదవక్త్రాం త్రినేత్రాం
హస్తాభ్యాంధారయన్తీం త్రిశిఖగుణకపాలాభయాన్యాత్తవత్వాం,
మేదోధాతుప్రవిష్టా మళిమదముదితాం బన్ధినీముఖ్యయుక్తాం
పీతాం దధ్యోదనేష్టా మభిమతఫలదాం కాకినీం భావయామః." (అష్టాక్షరము.)

౫౦౫. చతుర్వక్త్రమనోహరాయై నమః.

తా. శ్రీదేవి నాలుగుముఖములుకలిగి మనోహరముగా నున్నదని భావము. (అష్టాక్షరము.)

౫౦౬. శూలాద్యాయుధసంపన్నాయై నమః.

తా. శూలము మొదలగు ఆయుధములు ధరించినదని భావము. (అష్టాక్షరము.)

౫౦౭. పీతవర్ణాయై నమః.

తా. శ్రీదేవి పచ్చనికాంతిగలదని భావము. (చతుర్దశాక్షరము.)

౫౦౮. అతిగర్వితాయై నమః.

తా. సౌందర్యసంపన్నత్వాది సకలైశ్వర్యములచేత అధికమైన గర్వము కలదని భావము. (పంచాక్షరము.)

౫౦౯. మేదోనిష్ఠాయై నమః.

తా. మెదడనునది శిరస్సునందుగల ద్రవించుచున్న తెల్లని మృదుమాంసవిశేషము. ఆధాతువునందు బుద్ధి కళారూపముగా ఉన్నదని భావము. (చతురక్షరము.)

౫౧౦. మధుప్రీతాయై నమః.

తా. మధువునందు ప్రీతిగలదని భావము. (చతురక్షరము.)

౫౧౧. బన్దిన్యాదిసమన్వితాయై నమః.

తా. బందినీ మొదలగు ఆఱుగురు యోగినీలతో కూడియున్నదని భావము. (అష్టాక్షరము.)

౫౧౨. దధ్యన్నాసక్తహృదయాయై నమః.

తా. పెరుగన్నమందు విశేషాసక్తిగల మనస్సుకలదని భావము. (అష్టాక్షరము.)

౫౧౩. డాకినీరూపధారిణ్యై నమః.

తా. డాకిని అను చక్రేశ్వరీరూపమును ధరించియున్నదని భావము. (అష్టాక్షరము.)

౫౧౪. మూలాధారాంబుజారూఢాయై నమః.

తా. నాలుగుదళములుగల మూలాధారకమలకర్ణికయం దున్నదని భావము.

శ్లో. "మూలాధారస్థపద్మే స్ఫుటితదశలసితే పంచవక్త్రాం త్రినేత్రాం
భూమ్యాభా మస్థిసంస్థాంసృణిమపికమలం పుస్తకంజ్ఞానముద్రాం;
బిభ్రాణాంబాహుదణ్డైస్సులలిత వరదాపూర్వశక్త్యన్వితాంతాం
ముద్గాన్నాసక్తచిత్తాం మధుమదమదితాం సాకినీం భావయామః."
(అష్టాక్షరము.)

౫౧౫. పంచవక్త్రాయై నమః.

తా. అయిదుముఖములు గలదని భావము. (చతురక్షరము.)

౫౧౬. అస్థిసంస్థితాయై నమః.

తా. అస్థులనే ధాతువునందు సత్తారూపముగా యున్నది గనుకనే అస్థులకు వృద్ధి గుణము కలిగినది. (పంచాక్షరము.)

౫౧౭. అంకుశాదిప్రహరణాయై నమః.

తా. అంకుశము మొదలగు ఆయుధములను ధరించినది. (అష్టాక్షరము.)

౫౧౮. వరదాదినిషేవితాయై నమః.

తా. వరద మొదలగు నలుగురు యోగినులచేత సేవింపబడుచున్నది. (అష్టాక్షరము.)

౫౧౯. ముద్గౌదనాసక్తచిత్తాయై నమః.

తా. ముద్గౌదనము అనగా పెసలపప్పు, బీలకట్టు మున్నగువస్తువులతో చేర్చి వండిన పులగము అనుసిద్ధాన్నమునందు ఆసక్తిగల మనస్సుకలది. (అష్టాక్షరము.)

౫౨౦. సాకిన్యంబాస్వరూపిణ్యై నమః.

తా. సాకినిఅను చక్రేశ్వరీరూపమును ధరించియున్నదనిభావము. (అష్టాక్షరము.)

ఓం ఆజ్ఞానచక్రాబ్జనిలయాయై నమః.

తా. రెండుదళములుగల భ్రూమధ్యమందున్న ఆజ్ఞాకమలము స్థానముగాగలదని భావము. ఆచటగల హాకినీ అను యోగినీధ్యానము.

శ్లో. "భ్రూమధ్యేబిందుపద్మే దళయుగకలితే శుక్లవర్ణాం కరాబ్జై
ర్బిభ్రాణాం జ్ఞాన ముద్రాం మరుకమమలా మక్షమాలాం కపాలం,
షట్చక్రాధారమధ్యాం త్రినయనలసితాం హంసవత్యాదియుక్తాం
హారిద్రాన్నైకసక్తాం సకలశుభకరీం హాకినీం భావయామః." (అష్టాక్షరము.)

ఓం శుక్లవర్ణాయై నమః.

తా. శ్రీదేవి తెల్లనికాంతికలదని భావము. (చతురక్షరము.)

ఓం షడాననాయై నమః.

తా. శ్రీదేవి ఆఱుముఖములుకలదని భావము. (చతురక్షరము.)

ఓం మజ్జాసంస్థాయై నమః.

తా. మజ్జ అను ధాతువునందున్నదని యీధాతువు మెదడువలనకలిగి, శుక్లరూపముకాని మధ్యావస్థగా నున్నది. సప్తధాతువులందును చిత్కల సత్తారూపముగా నున్నదని భావము. (చతురక్షరము.)

ఓం హంసవతీముఖ్యశక్తిసమన్వితాయై నమః.

తా. హంసవతి మొదలగు యోగినులతో కూడియున్నదని భావము. (ద్వాదశాక్షరము.)

ఓం హారిద్రాన్నైకరసికాయై నమః.

తా. హరిద్రాన్నమందు ప్రీతిగలదని భావము. (అష్టాక్షరము.)

ఓం హాకినీరూపధారిణ్యై నమః.

తా. హాకిని యను చక్రేశ్వరీరూపము ధరించియున్నదని భావము. (అష్టాక్షరము.)

ఓం సహస్రదళపద్మస్థాయై నమః.

తా. శిరోమధ్యభాగమునందున్న సహస్రారకమలము వేయిదళములుగల పద్మము. దానికర్ణికయందు యాకినీరూపముగా యున్నదని భావము. యాకినీధ్యానము.

"ముండవ్యోమసపద్మే దశశతదళకే కర్ణికాచన్ద్రసంస్థాం
శేతోనిష్ఠాం సమస్తాయుధకలితకరాం సర్వతోభద్రపద్మాం,
ఆదిక్షాన్తార్ణశక్తిప్రకటపరిమృతాం సర్వవర్ణాం భవానీం
సర్వాన్నాసక్తచిత్తాం పరశివరసికాం యాకినీం భావయామః." (అష్టాక్షరము.)

ఓం సర్వవర్ణోపశోభితాయై నమః.

తా. సకలవర్ణములచేతను ప్రకాశించుచున్నదని భావము. (అష్టాక్షరము.)

ఓం సర్వాయుధధరాయై నమః.

తా. సకలాయుధములను ధరించినదని భావము. (షడాక్షరము.)

ఓం శుక్లసంస్థితాయై నమః.

తా. శుక్లధాతు వందు జీవరూపముగానున్నది గాన వృద్ధిగుణము గలది. (పంచాక్షరము.)

ఓం సర్వతోముఖ్యై నమః.

తా. అంతటను ముఖములుకలదని భావము. (పంచాక్షరము.)

ఓం సర్వాదనప్రీతచిత్తాయై నమః.

తా. శ్రీదేవి సకలాన్నములందును ప్రీతికలదని భావము. (అష్టాక్షరము.)

ఓం యాకిన్యంబాస్వరూపిణ్యై నమః.

తా. యాకిని అగు చక్రేశ్వరీస్వరూపముగా ఉన్నది. (అష్టాక్షరము.)

ఓం స్వాహాయై నమః.

తా. ఏ. స్వాహాశబ్దము, దేవతాహవిర్దానవాచకము తత్స్వరూపిణియని భావము.

శ్లో. "సోమసంస్థాశ్చ వాజిసంస్థాశ్చ పాకసంస్థాశ్చ సప్తధాగ్నయః
తాస్వదుచ్చారణాద్దేవి క్రియంతే బ్రహ్మవాదిభిః." (మార్కండేయపురాణే.)

౨. అగ్నిమూర్తియగు శివునియొక్క పత్ని 'స్వాహాదేవి' ఈమెపుత్రుడు షణ్ముఖుడు.

శ్లో. "స్వాహా పత్న్యత్తనస్తస్య ప్రోక్తాపశుపతేః ప్రియా,
షణ్ముఖోభగవాన్ దేవః బుధైః పుత్రఉదాహృతః." (లింగపురాణే.)

3. మహేశ్వరీపీఠాధిష్ఠాత్రి యగుదేవత "స్వాహా" నామము గలది కలదు. తత్స్వరూపిణి యని భావము. 'స్వాహామాహేశ్వరేపురే' అని పద్మపురాణము. (ద్వ్యక్షరము.)

※32. స్వధాయై నమః.

తా. ౧. స్వధాశబ్దము పితృగణములకు హవిర్దాన మిచ్చుమంత్రము. ఈశబ్దమునకు అర్థస్వరూపముగా శ్రీదేవి యున్నదని భావము.

౨. స్వాహాదేవి స్వధాదేవి అగ్నిభార్యలుగా యున్నారు. కనుక తద్రూపముగల దని భావము. (ద్వ్యక్షరము.)

※33. అమతాయై నమః.

తా. అవిద్యాస్వరూపిణి అనియు, ఆదిసృష్టి అబుద్ధిపూర్వకము గనుక ప్రథమ సృష్టిరూపమైన అవ్యక్తము మూలప్రకృతి స్వరూపము. (త్ర్యక్షరము.)

(ప్రకారాంతరం నామ.) మత్యై నమః.

తా. మతిస్వరూపిణి యని భావము. (ద్వ్యక్షరము.)

※34. మేధాయై నమః.

తా. ౧. శ్రీదేవి బుద్ధిస్వరూపురాలని భావము.

౨. "మేధాకాశ్మీరమండలే." యను పద్మపురాణానుసారము కాశ్మీరమండలాధిష్ఠాత్రియగు దేవత, "మేధా" సంజ్ఞగలది గలదు. తద్రూపిణి యని భావము. (ద్వ్యక్షరము.)

※35. శ్రుత్యై నమః.

తా. ఋగ్యజుస్సామాథర్వణవేదములు శ్రవణగోచరములు గావున శ్రుతులనంబడును. ఇనియే బ్రహ్మస్వరూపము. అట్టి వేదస్వరూపముగా ఉన్నదని భావము. (ద్వ్యక్షరము.)

※36. స్మృత్యై నమః.

తా. మన్వాదిస్మృతిస్వరూపిణియనిభావము. (ద్వ్యక్షరము.)

※37. అనుత్తమాయై నమః.

తా. దేవతల్లోశ్రీదేవికంటె ఉత్తమదేవతలు లేనందున అనుత్తమ అని నామము కలిగినది. సర్వోత్తమురాలని భావము. (చతురక్షరము.)

※38. పుణ్యకీర్త్యై నమః.

తా. శ్రీదేవియొక్క చరిత్రములును, మహిమలును, పవిత్రమైనవియు, భక్తుల యొక్క పాపములను పోగొట్టునవియు, జ్ఞానమును కలుగఁజేయునవియునని భావము. (చతురక్షరము.)

※39. పుణ్యలభ్యాయై నమః.

తా. అనేకజన్మలయందు నిరీకల్పులైకబ్రహ్మార్పణబుద్ధితో అనేకపుణ్యములు చేసినవారికే శ్రీవిద్యాప్రాప్తి కలుగునని భావము. చరమజన్మందే శ్రీవిద్య లభించును. వీరు జీవితశేషమందే ముక్తులు. వీరికి పునర్జన్మ లేదు. (చతుర్థక్షరము.)

※40. పుణ్యశ్రవణకీర్తనాయై నమః.

తా. శ్రీదేవియొక్క నామశ్రవణకీర్తనాదులు పవిత్రములయినవియు, భక్తులకు జ్ఞానప్రదమైనవనియు అని భావము. (అష్టాక్షరము.)

※41. పులోమజార్చితాయై నమః.

తా. పులోమబుషికుమార్తెయగు శచీదేవి సహస్రుఁడు స్వర్గాధిపత్యమువహించిన కాలమందు తన భర్తయగు ఇంద్రుఁడు దేశాంతరుఁడుగా తత్ప్రాప్తిలో అటు బృహస్పతివలన త్రిపురసుందరీమంత్రమును ఉపదేశమునుపొంది, శ్రీదేవిన్యారాధించి భర్తను పొందెను. కావున 'పులోమజార్చిత' యని చెప్పఁబడునని భావము. (షడక్షరము.)

శ్రీ బన్ధమోచిన్యై నమః.

తా. భక్తులకు కారాగృహబంధనాద్యాపదలను తొలగించునదియని భావము.
(పంచాక్షరము.)

శ్రీ బన్ధురాలకాయై నమః.

తా. దట్టమైన కేశకలాపము గలదని భావము. (పంచాక్షరము.)

శ్రీ విమర్శరూపిణ్యై నమః.

తా. పరబ్రహ్మమందుఁ గలస్ఫురణ శక్తి స్వరూపురాలుగానున్నదని భావము.
(షడక్షరము.)

శ్రీ విద్యాయై నమః.

తా. శ్రీదేవి మోక్షమును కలుగఁజేయు జ్ఞానస్వరూపమని భావము.
(ద్వ్యక్షరము.)

శ్రీ వియదాదిజగత్ప్రసవే నమః.

తా. ఆకాశాది పంచభూతములను చతుర్వింశతితత్త్వములతోకూడిన జగత్తును పుట్టించునది యని భావము. (అష్టాక్షరము.)

శ్రీ సర్వవ్యాధిప్రశమన్యై నమః.

తా. శ్రీదేవి జ్వరము మొదలగు సమస్తరోగములను పోఁగొట్టునది యని భావము.
(అష్టాక్షరము.)

శ్రీ సర్వమృత్యునివారిణ్యై నమః.

తా. కాలమృత్యువు, అకాలమృత్యువు మొదలగు సకలవిధమృత్యువులను పోఁగొట్టునది యని భావము. (అష్టాక్షరము.)

శ్రీ అగ్రగణ్యాయై నమః.

తా. సృష్టికి పూర్వమందు ఉన్నదిగాన మొదట లెక్కింపఁబడినదని భావము.
(చతురక్షరము.)

శ్రీ అచిన్త్యరూపాయై నమః.

తా. సత్త్వాదిగుణత్రయసంపర్కము లేనిదిగాన ఇట్టిది అని ఊహింపశక్యము కానిదని భావము. (పంచాక్షరము.)

శ్రీ కలికల్మషనాశన్యై నమః.

తా. కలివలన కలిగిన దోషములను పాపములను హరింపఁజేయునదియ భావము.
"కృతస్యాస్ఖలితస్య జ్ఞానతోఽజ్ఞానతోఽపివా, ప్రాయశ్చిత్తం పరంప్రోక్తం పరాశక్తేఃపదస్మృతిః." (అష్టాక్షరము.)

శ్రీ కాత్యాయిన్యై నమః.

తా. 1. సకలదేవతల తేజస్సు కలసి పుట్టిన పరాశక్తికి 'కాత్యాయని' యను నామము కలదు.
2. కతుఁడను బ్రుషినిమిత్త కాత్యాయని, తత్స్వరూపము గల్గది.
3. ఓడ్యాణపీఠాధిష్ఠాత్రి యగుదేవి కాత్యాయని, తత్స్వరూపిణి.
(చతురక్షరము.)

శ్రీ కాలహన్త్ర్యై నమః.

తా. మృత్యువును సంహరించునదని భావము. (చతురక్షరము.)

శ్రీ కమలాక్షనిషేవితాయై నమః.

తా. విష్ణుమూర్తిచేత పూజింపఁబడినదని భావము. (అష్టాక్షరము.)

శ్రీ తాంబూలపూరితముఖ్యై నమః.

తా. తాంబూలముచేత పూరితమైన ముఖముకలదని భావము.
(అష్టాక్షరము.)

శ్రీ దాడిమీకుసుమప్రభాయై నమః.

తా. దాడిమపుష్పమువంటి ఎఱ్ఱనికాంతిగలదని భావము. (అష్టోత్తరము.)

ఓఁ మృగాక్ష్యై నమః.

తా. లేడినేత్రములు, విశాలము, జాగరూకత, చంచలము కలిగిన అట్టినేత్ర ములుకలదని భావము. (త్ర్యుత్తరము.)

ఓఁ మోహిన్యై నమః.

తా. సకలజగత్తును మోహింపఁజేయునదిగాన మోహిని అని నామము కలిగినది. (త్ర్యుత్తరము.)

ఓఁ ముఖ్యాయై నమః.

తా. సృష్టికి ఆది యందున్నదిగాన ముఖ్య అని నామముకలిగినది. (ద్వ్యుత్తరము.)

ఓఁ మృడాన్యై నమః.

తా. సకల భక్తజనులకు సుఖమునిచ్చు పరశివుఁడు మృడుఁడు. అట్టి మృడుని భార్య కనుక మృడాని అని నామము కలిగినది. (త్ర్యుత్తరము.)

ఓఁ మిత్రరూపిణ్యై నమః.

తా. సూర్యునితోఁసహానవైన్యై రూపముగలదని భావము. (పంచాశత్తరము.)

ఓఁ నిత్యతృప్తాయై నమః.

తా. సర్వదా ఆనందముచేత తృప్తిగలదని భావము. (చతురశీత్తరము.)

ఓఁ భక్తనిధయే నమః.

తా. భక్తులకు కోరికలను ఇచ్చుటకు నిధివంటిదనియు, సకలభక్తులందును పాక్షి కములేక సమాన ప్రేమకలదనియు భావము. (చతురశీత్తరము.)

ఓఁ నియత్యై నమః.

తా. జగత్తునకు నియామకురాలనియు, బ్రహ్మస్వరూపిణిఅనియు, సర్వార్థకారిణి యనియు భావము. (త్ర్యుత్తరము.)

ఓఁ నిఖిలేశ్వర్యై నమః.

తా. సకల ప్రపంచమునకు ప్రభ్వు యనిభావము. (పంచోత్తరము.)

ఓఁ మైత్ర్యాదివాసనాలభ్యాయై నమః.

తా. మైత్రి, కరుణ, ముదిత, ఉపేక్ష అనే వాసనలు నాలుగువిధములు. సౌఖ్య మును అనుభవించువారియందు స్నేహభావముతో నుండుట మైత్రి. దుఃఖితులందు దయా రసముగానుండుట కరుణ. పుణ్యాత్ములనుచూచి సంతోషముగానుండుట ముదిత. పాపాత్ములందు ఉపేక్షగానుండుట ఉపేక్ష. ఇది వాసనాచతుష్టయము. శ్రీదేవి ఈగుణములు లంగల భక్తులకు సులభముగా ప్రసన్నురాలగునని భావము. మైత్ర్యాదిగుణాకరాయై నమః. మైత్ర్యాదిగుణాకరాయై నమః. అని ఒక్కొకనామ సూత్రము. (అష్టోత్తరము.)

ఓఁ మహాప్రళయసాక్షిణ్యై నమః.

తా. కల్పాంతమందు అనఁగా ప్రళయకాలమందు పరశివుఁడు కాలాగ్నిరుద్రుఁడై తననేత్రాగ్నిచేత బ్రహ్మవిష్ణ్వాదులతోఁగూడిన సకలజగత్తును భస్మముచేసి, ఆభస్మమును పూసుకొని మహాతాండవముచేయుచుండగా శ్రీదేవిమాత్రముండి ఆతాండవమునకు సాక్షిగాఉండును. సకలజనులు గాఢసుషుప్తియందు సకలమును మఱచియున్నప్పుడు చిత్కళలమాత్రము సాక్షిగాఉండును. అటులనే జగత్ప్రళయమందు బ్రహ్మస్వరూపిణి యైన పరాశక్తిమాత్రము సాక్షిగానుండును. గనుక ఎన్నఁడు నాశములేనిది. బ్రహ్మ వేత్తలు అట్టి బ్రహ్మస్వరూపుఁడగుమనస్సుడుగ్గనుక అదియే ముక్తి అని మోక్షమని వాడుకగలదు అనిభావము. (అష్టోత్తరము.)

ఓఁ పరాశక్త్యై నమః.

తా. ప్రతిశరీరమందును తొమ్మిదిధాతువులును ఈ తొమ్మిదిధాతువులకు సత్తా రూపమైనది పదియవధాతువు కలదు. ఆపదియవధాతువే పరాశక్తి అని వసిష్ఠసంహిత యందు "త్వగ్ఘస్రఙ్మాంసమేదోఽస్థి ధాతవశ్శుక్ర మూలకాః, మజ్జాశుక్లప్రాణజీవ ధాతవ శ్శ్లేష్మమూలకాః, దశవధాతు శరీరం దేహోనవధాత్వాత్మకమిత్యుచ్యతే" అని దశమధాతువైన

పరాశక్తిరితీర్యతే." శ్రు. "పరాఽస్యశక్తిర్వివిధైవ శ్రూయతఇతి." తా. బ్రహ్మశక్తి సకలధాతువులందును ప్రవేశించి అనేకనామములు కలిగిఉన్నదని శ్రుత్యర్థము. లేంగే:—శ్లో. "యస్యయస్య పదార్థస్య యాయాశక్తిరుదాహృతా, సాసాఖిశ్వేశ్వరీ దేవీ శక్తస్సర్వోమహేశ్వరః. శక్తిమన్తఃపదార్థా యే లోకే సర్వవిభూతయః, పదార్థశక్తయో యాస్తాస్తాం గౌరీం విద్ధి ర్బుధా" ఇతి. (చతురక్షరము.)

౫౭౩. పరానిష్ఠాయై నమః.

తా. ఉత్కృష్టమైననిష్ఠ. అనగా బ్రహ్మజ్ఞానము; సకలమును ఆత్మయందు లయభావనచేసి ఆత్మమాత్రావశేషముగానున్న తురీయావస్థాస్థితి. పరానిష్ఠఅనియు, అట్టిస్థితియే శ్రీదేవిస్వరూపమని భావము. తురీయవివరణము—సూతసంహితాయాం—శ్లో. గీతాసుచ. "సర్వం కర్మాఖిలంపార్థ జ్ఞానేపరిసమాప్యతే, ఇతి. శాస్త్రాచార్యోపదేశేన తత్ర్పశాస్త్రానుసారిభిః, సర్వసాక్షితయాఽఽత్మానం సమ్యఙ్నిశ్చిత్యసుస్థిరః, స్వాత్మనోఽన్యత్రతయా భ్రాన్తం సమస్తమవిశేషతః, స్వాత్మమాత్రతయాబుద్ధ్వా పునఃస్వాత్మానమద్వయం, శుద్ధబ్రహ్మేతి నిశ్చిత్య స్వయం స్వానుభవేనచ, నిశ్చయంచ స్వచిన్మాత్రే విలాప్యావిక్రియేఽద్వయే, విలాపనం చ చిద్రూపం బుద్ధ్వా కేవలరూపతః, స్వయం తిష్ఠేదయం సాక్షాద్బ్రహ్మవిత్పరమోమునిః. ఈదృశేయం పరానిష్ఠేతి స్వానుభవాత్మకేతి." (చతురక్షరము.)

౫౭౪. ప్రజ్ఞానఘనరూపిణ్యై నమః.

తా. తేజోమయమైన స్వాత్మస్వరూపజ్ఞానమకంటె వేఱువృత్తి లేని బుద్ధికిబ్రహ్మజ్ఞానఘనమని నామము. అదియే తురీయావస్థగాన తురీయపాదమని బ్రహ్మక్షారస్థితి. అనిభావము. శ్రు. "స యథా సైంధవఘనోఽనన్తరోఽబాహ్యోఽకృత్స్నోఽన్తరోఽబాహ్యోఽకృత్స్నోఽన్తఃప్రజ్ఞానఘనఏవైవమరేఽయమాత్మాఽనన్తరోఽబాహ్యోఽకృత్స్నోఽన్తఃప్రజ్ఞానఘనఇతి." (అష్టాక్షరము.)

౫౭౫. మద్వీపాలసాయై నమః.

తా. దేవయోగ్యమైన ద్రాక్షాసవ పుష్పాసవాదిపానము చేత శరీరపారవశ్యము కలదని భావము. రహస్యార్థమందు బ్రహ్మానందరసానుభవముచేత ప్రపంచజ్ఞానరాహిత్యము కలదని ద్వైతజ్ఞానశూన్యమగా ఉన్నదని భావము. అజ్ఞులు ప్రాకృతమద్యమని శ్రీలలితాంబికకు ప్రీతిఆని భావింతురు. జ్ఞానమునకు కేవలవిరోధియు, తామసవృద్ధి

కరమును, జడభావమును వృద్ధినిపొందించుచు మనుష్యులకు సహా అపవిత్రపదార్థమగు మద్యమును దేవపూజలలోచేర్చుటకంటె పాపకృత్యము వేఱులేదు. శ్రుతిస్మృతులు శ్రీదేవి ఆజ్ఞార్థమములుగాన అట్టివారు దేవతా ఆజ్ఞోల్లంఘనదోషులుగా నున్నారని భావము. (అష్టాక్షరము).

౫౭౬. మత్తాయై నమః.

తా. పూర్ణానందానుభవముచేత మత్తతగలదనియు శ్రు. "సర్వంఖల్విదం బ్రహ్మ" అనే పూర్ణాహంభావము గలదనియు భావము. (ద్వ్యక్షరము.)

౫౭౭. మాతృకావర్ణరూపిణ్యై నమః.

తా. అకారాదిక్షకారాంతమైన ఏకపంచాశద్వర్ణములు మాతృకాశక్తిస్వరూపములుగాన శ్రీదేవి ఆయావర్ణరూపముగా నున్నదని ఈ మాతృకావర్ణములవలననే సకలమంత్రములు వేదశాస్త్రములు, సకలదేశభాషలు పుట్టుచున్నవనగా మాతృకాశక్తి ఆవిర్భావాంతరము కలిగినది. (అష్టాక్షరము.)

౫౭౮. మహాకైలాసనిలయాయై నమః.

తా. ఉత్కృష్టమైన కైలాసపర్వతము స్థానముగా గలదనియు, శిచక్రమందు బిందుస్థానము మహాకైలాసమనియు, అచట నివసించునదనియు, మాతృకోత్పత్తికి ఆధ్యంతములందు బిందువుగలదనియు, ఆబిందువు మహాకైలాసమనియు, అచట నివసించునదియని భావము. శారీరపరమందు సహస్రారకర్ణిక బ్రహ్మరంధ్రోర్ధ్వభాగము మహాకైలాసము అచట నివసించునదని భావము. (అష్టాక్షరము.)

౫౭౯. మృణాళమృదుదోర్లతాయై నమః.

తా. శ్రీదేవి తామరనాళముతో సమానమైన లతలవంటి భుజములుకలది. (అష్టాక్షరము.)

౫౮౦. మహనీయాయై నమః.

తా. సకలదేవతలకును పూజింపదగినది. (చతురక్షరము.)

౫౮౧. మహాదయామూర్త్యై నమః.

(వ్యత్యుత్తరమ్.)

ఓం మహాసామ్రాజ్యశాలిన్యై నమః.

తా. మహాకైలాసాధిపత్యము మహాసామ్రాజ్య మనంబడును. శ్రీదేవి అట్టి మహాసామ్రాజ్యపదవిచేతఁ బ్రకాశించుచున్నది. (అష్టాక్షరము.)

ఓం ఆత్మవిద్యాయై నమః.

తా. శ్రీదేవి బ్రహ్మవిద్యాస్వరూపిణి అనియు, అహమ్మన్ననఁబడు ఆత్మమంత్రమునకు అట్టి ఆత్మమంత్రస్వరూపిణి అనియు భావము. (చతురక్షరము.)

ఓం మహావిద్యాయై నమః.

తా. సప్తకోటిమహామంత్రములలోను ఉత్తమమైనది శ్రీవిద్యాషోడశాక్షరీమంత్రముగాన మహావిద్యా అనియు, వనదుర్గామంత్రము మహావిద్యాస్తోత్రమునుస్వరూపమునుగా గలదనియు భావము. (చతురక్షరము.)

ఓం శ్రీవిద్యాయై నమః.

తా. బాలా, పంచదశాక్షరీ, షోడశాక్షరములకు శ్రీవిద్యాసంజ్ఞ కలిగినందున ఆత్మామంత్రస్వరూపముగా నున్నదనియు, శ్రీబీజప్రధానమైనవిద్య గనుక శ్రీవిద్య అని ప్రసిద్ధికలిగినది. కామకలావిక్షరీవిద్య అనియు, సిద్ధలక్ష్మీమంత్రస్వరూపిణి అనియు భావము. (త్ర్యక్షరము.)

ఓం కామసేవితాయై నమః.

తా. శ్రీదేవి మన్మథునిచేత సేవింపఁబడినదని భావము. అర్థంబోధనిమిత్తం:— "పుత్రోనిబుబుత్సాయై దేహం, అచేతాయశ్చ చేతనం, సతంమణిమవిన్దత్, సోఽనంగళి రావయత్, సోఽగ్నీషోమ ప్రత్యమించత్, సోఽజిహ్వోఅపశ్చత; సైనమృషిమవిదిత్వా నగరం ప్రవిశేత్, యదిప్రవిశేత్, బిభిథోచరిత్వాప్రవిశేత్, తత్సంభవస్యవ్రతమితి." అని శ్రుతి.

లక్ష్మీపుత్రుఁడైన శరీరములేని మన్మథుఁడు మనస్సు లేనివాఁడైనను ప్రసిద్ధమైన శ్రీవిద్యను గ్రహించినాఁడు. ఆతఁడు ఈవిద్యారత్నమును గ్రహించినాఁడు. ఆమణిని

కంఠమందు ధరించినాఁడు. ఉపాసించినాఁడని; నోరులేని అతఁడు విద్యారత్నమును జపించినాఁడు; కనుక పంచదశీమంత్రములు పదిహేండువిధములు గలిగియున్నవి. అందులో, మన్మథవిద్య ఒకటిగానున్నందున మన్మథుఁడు బుషిగా ఉన్నాఁడు. సకలమంత్రోపాసనలును. బుష్యాదిషడంగజ్ఞానములేక చేయఁగూడదు. నగరప్రవేశమనఁగా శ్రీచక్రార్చన అంతర్యాగక్రమముగా చేయవలెననియు, ఒకప్పుడు బహిర్యాగము చేయఁదలఁచినయెడల శ్రీచక్రమందు శివశక్తిసామరస్యమును సంపాదించి చేయవలెననియు, ఈ ద్వంద్వసామరస్యమును సంపాదించుటయే మన్మథవ్రతమని ఈస్తుత్యర్థము. మన్మథుఁడు శరీరములేనివాఁడైనను, అశక్యములైనపనుల నొనర్చుచుండుటచేత పరదేవతాకటాక్ష మహిమగలవాఁడని తెలియుచున్నది. శ్రీదేవి అనుగ్రహించి తన పాశాంకుశములను చెఱకువిల్లును పుష్పబాణములను మన్మథునకు ఇచ్చెను. వీనిచేత మూఁడులోకములను అనాయాసముగా మన్మథుఁడు జయించెను. జయించుచున్నాఁడు కనుక పరదేవతాకటాక్షమహిమకు భక్తులలో మన్మథుఁడు లోకమందు దృష్టాంతముగా నున్నాఁడని భావము. (పంచాక్షరము.)

ఓం శ్రీషోడశాక్షరీవిద్యాయై నమః.

తా. రాజరాజేశ్వరీవిద్య పదునాల్గుబీజములు గలది. అందులో శ్రీబీజము షోడశీ కలయగు నిత్యాకలాస్వరూపము. తక్కిన పదునయిదుకలలు పదునయిదుబీజములు, వృద్ధిక్షయములు గలకలలు, పంచదశీకూటత్రయము మూఁడుబీజములుగాను ఇతరములు పదు మూఁడుబీజములుగాను కలిసి షోడశాక్షరీమంత్ర మగుచున్నది. పంచదశీ వర్ణవిభాగమైనపుడు గౌడపాదసూత్రము:—అథ విద్యాన్యాష్టావింశతివర్ణవిశిష్టా. ఇతి. లలితాపంచదశీమంత్రమందు లక్ష్మీబీజయుక్తమైన షోడశాక్షరీ యని హయగ్రీవవిద్యయం. ఉన్నందున సంశయనివృత్తికొఱకు గౌడపాదాచార్యులవారు సూత్రమును నిరూపించినారు. కనుక షోడశాక్షరీమంత్రమనకును శ్రీదేవికిని భేదములేదని భావము. (అష్టాక్షరము.)

ఓం త్రికూటాయై నమః.

తా. శ్రీవిద్యా, పంచదశీవిద్యా, కూటత్రయముగా ఉన్నందున కూటత్రయస్వరూపిణి అని భావము. (త్ర్యక్షరము.)

ఓం కామకోటికాయై నమః.

తా. పరమశివుఁడైన కామేశ్వరుఁడు కోటి=అవధిగాగలది, అర్ధనారీశ్వరుఁడు గాన శివశక్తిసామరస్యము పూర్ణ వస్తువని భావము. (పంచాక్షరము.)

ఓఁ. కటాక్షకింకరీభూత కమలాకోటిసేవితాయై నమఃః.

తా. శ్రీదేవికటాక్షమాత్రముచేత కింకరులుగానున్న కోటిసంఖ్యలుగల లక్ష్మీలచేత సేవింపఁబడుచున్నదనియు, విభక్తునియందు కటాక్షము కలుగనచో అట్టి భక్తుల సంతతియందు నేకపరంపరలవఱకు అఖండలక్ష్మీప్రాప్తి కలుగుననిభావము. (పంచాక్షరము.)

ఓఁ. శిరస్థితాయై నమఃః.

తా. శిరస్సునందు గురుపాదుకారూపముగా నున్నదని భావము. (చతురక్షరము.)

ఓఁ. చన్ద్రనిభాయై నమఃః.

తా. బ్రహ్మరంధ్రాధోభాగమందు సహస్రారకర్ణిక చంద్రమండలాకారముగా నున్నందున చంద్రునివంటి కాంతికలదని భావము. (చతురక్షరము.)

ఓఁ. ఫాలస్థాయై నమఃః.

తా. ఫాలప్రదేశమందు బిందుయుక్తమైన భువనేశ్వరీ బీజరూపముగా ఉన్నది. (త్ర్యక్షరము.)

ఓఁ. ఇంద్రధనుఃప్రభాయై నమఃః.

తా. ఇంద్రధనుస్సువలె నాలుగురంగులుకలసిన కాంతికలది. (షడక్షరము.)

ఓఁ. హృదయస్థాయై నమఃః.

తా. శ్రీదేవి హృదయమందు కామరాజబీజస్వరూపముగా నున్నది. (చతురక్షరము.)

ఓఁ. రవిప్రఖ్యాయై నమఃః.

తా. మణిపూరానాహతములు రవిమండలముగాన సూర్యరూపముగా నున్నది. (చతురక్షరము.)

ఓఁ. త్రికోణాన్తరదీపికాయై నమఃః.

తా. స్వాధిష్ఠానమందు త్రికోణాకారముగాను అగ్నిరూపముగా నున్నదని భావము. మూలాధారస్వాధిష్ఠానము లగ్నిమండలము, మణిపూరానాహతములు సూర్యమండలము, విశుద్ధ ఆజ్ఞలు చంద్రమండలము, సహస్రారము ఉత్తమ చంద్రమండలము అని ప్రసిద్ధి. (అష్టాక్షరము.)

ఓఁ. దాక్షాయణ్యై నమఃః.

తా. దక్షప్రజాపతికుమార్తెయగు సతీదేవిస్వరూపముకలది. (చతురక్షరము.)

ఓఁ. దైత్యహన్త్ర్యై నమఃః.

తా. భండాసురాది దుష్టరాక్షసులను సంహరించినది. (చతురక్షము.)

ఓఁ. దక్షయజ్ఞవినాశిన్యై నమఃః.

తా. దక్షయజ్ఞవినాశమునకు సతీదేవియే కారణమని భావము. (అష్టాక్షరము.)

ఇతి శ్రీమత్పదవాక్యప్రమాణపారావారపారీణధురీణ సర్వతన్త్రస్వతన్త్ర త్రైలింగదేశస్థసమయాచారజీర్ణోద్ధారక ప్రకాశానందనాథగురు చరణారవిందసేవాపరాయణ సత్యానందనాథకరకమల సంజాతాన్తేవాసులును, కాళికసగోత్రోద్భవ భాగీరథీరాయశాస్త్రులవారిద్వితీయపుత్రులును జ్ఞానానందనాథదీక్షానామవిరాజితులును అగు బ్రహ్మశ్రీ సింహంభట్ల రామమూర్తిశాస్త్రులవారిచేత వ్రాయఁబడిన బ్రహ్మాండపురాణాన్తర్గతహయగ్రీవాగస్త్యసంవాదరూప శ్రీలలితాదివ్యనామ సహస్రస్తోత్రమందు షట్శతకమునకు పరిమళమను సంజ్ఞగల ప్రతినామతాత్పర్యము సమాప్తము.

శ్రీలలితాపరదేవతార్పణమస్తు

శ్రీ ర స్తు

శ్రీ లలితాసహస్రనామావళి

స ప్త మ శ త క ము.

౬౦౧. దశాంధోళిత దీక్షాయ్యై నమఃః

తా. ౧. కొంచెముగ నంచల్పించుచున్న ఆకర్ణాంతవిశాలములయిన నేత్రములు గలది.

౨. భయమును పోగొట్టెడి విశాలనేత్రములుగలది. కటాక్షపాతమాత్రముచేతనే భక్తులయొక్క సకలభయములను పోగొట్టునట్టిది. (అష్టాక్షరము.)

౬౦౨. దరహాసోజ్జ్వలన్ముఖ్యై నమఃః

తా. చిటునవ్వుతో ప్రకాశించుచున్న ముఖారవిందముకలదని భావము. (అష్టాక్షరము.)

౬౦౩. గురుమూర్త్యై నమఃః

తా. శ్రీవిద్యాగురుస్వరూపముగా దేవత ఉన్నదనియు, గురుదేవతలకు భేదము లేదనియు భావము. (చతురక్షరము.)

౬౦౪. గుణనిధయే నమఃః

తా. సత్త్వాదిగుణములకు శ్రీదేవి నిధివంటిది. సృష్ట్యాదియందు బ్రహ్మవస్తువుమాత్రము సర్వసంపూర్ణముగా నున్నది. సృష్ట్యావిర్భావకాలమందు భిత్తియందు చిత్తరువు వలె గుణత్రయసంవళితమైన అవ్యక్తము ఉత్పన్నమైనది. తరువాత త్రిగుణములు విభాగమైనవి గాన గుణత్రయమునకును శ్రీదేవియే స్థానభూతమనిభావము. (చతురక్షరము.)

౬౦౫. గోమాత్రే నమఃః

తా. కామధేనువునకుగాని గోసముదాయమునకుగాని జనని అనియు, గోశబ్దము వాక్కునందును వర్తించుచున్నందున శబ్దబ్రహ్మస్వరూపిణి యని భావము. (త్ర్యక్షరము.)

౬౦౬. గుహజన్మభువే నమఃః

తా. కుమారస్వామికి తల్లి యని భావము. (పంచాక్షరము.)

౬౦౭. దేవేశ్యై నమఃః

తా. దేవతలందఱికిను ప్రభ్వి యని భావము. (త్ర్యక్షరము.)

౬౦౮. దండనీతిస్థాయై నమఃః

తా. నీతిశాస్త్రమందును అర్థశాస్త్రమందును ఉన్నదనియు, విధినిషేధములను దెలిపెడి శాస్త్రస్వరూపిణి యని భావము. (పంచాక్షరము.)

౬౦౯. దహరాకాశరూపిణ్యై నమఃః

తా. దహరాకాశరూపముగా ప్రతిశరీరమందును ఉన్నదనియు, హృదయకమలమందున్న స్వల్పమైన ఆకాశము దహరాకాశమనియు, అదియే సకలదేవతలకు స్థానమనియు భావము. శ్రు. "అథయ ఇదమస్మిన్ బ్రహ్మపురే దహరం పుండరీకం వేశ్మ దహరోఽస్మిన్నన్తరాకాశస్తస్మిన్ యదన్తస్తదన్వేష్టవ్యమితి." (అష్టాక్షరము.)

౬౧౦. ప్రతిపన్ముఖ్యరాకాన్తతిథిమణ్డలపూజితాయై నమఃః

తా. ప్రతిపత్సమందును శుక్లప్రతిపత్తునుండి పౌర్ణమిపర్యంతము ఆయాతిథులం ధ్యాయాన్నిత్యారూపముగా కామేశ్వర్యాది చిత్కాంతదేవతారూపముగా పూజింపబడుచున్నదని భావము. (షోడశాక్షరము.)

౬౧౧. కళాత్మికాయై నమఃః

తా. చంద్రకలలు ౧౬ - అగ్నికలలు ౧౦ - సూర్యకలలు ౧౨ = ౧౮ సమష్టి ౩౮ - ౫౦ ఇట్టి కలాస్వరూపమనియు, కలాశబ్దము అకారాది క్షకారాంతవర్ణములందును వర్తించుచున్నది. జాగ్రదాద్యవస్థలయందును కలాభేదము లున్నవి.

శ్రు. ఉత్పత్తిర్జాగరో బోధో వ్యాపృతిర్మనసస్సదా
(కలాచతుష్టయం జాగ్రదవస్థాయాంవ్యవస్థితమ్.
జాగ్రత్సర్వగుణైరుక్తా కేవలం శక్తిరూపిణీతి.
మరణంవిస్మృతిర్మూర్ఛా నిద్రాచతమసాఽఽవృతా,
సుషుప్తేస్తు కలాజ్ఞేయా స్సాకలా శ్శివాత్మికా,
ఆఖిలాభ్ భ్రమ శ్చింతా విషయేషు పునస్స్మృతిః,
కలాచతుష్టయం చేవీ స్వప్నావస్థా విధీయతే
శివరూపా శ్శాంతిరూపా స్తాః కలాస్త్రిపురాత్మికాః,
వైరాగ్యం చ ముముక్షుత్వం సమాధివిమలం మనః.
సదసద్వస్తునిర్ధార స్తుర్యావస్థా కలా ఇమాః.

జాగ్రత సుషుప్తి స్వప్నము తురీయము అని నాలుగవస్థలు. ప్రతిఅవస్థను నాలుగునాలుగుచొప్పున పదునాఱుకలలు గలవు. ఉత్పత్తి (జననము) జాగ్రత్ బోధ సర్వదా మనోవ్యాపారము ఈనాలుగును జాగ్రదవస్థ కేవలము శక్తిస్వరూపము గానున్నది. మరణము పరాకు మూర్ఛా నిద్ర ఈనాలుగును. సుషుప్తికళలు. ఇవి శివ స్వరూపము. అఖిలాభ్ భ్రమ చింతా విషయములందుకోరిక ఈనాలుగును స్వప్నావస్థ కళలు. వైరాగ్యము మోక్షేచ్ఛ సమాధిచేతమనశుద్ధి సదసద్వస్తునిశ్చయము ఈనాలుగు తురీయావస్థాకళలు. ఇట్టికలాస్వరూపిణి యనియు.

శ్రు. అరుణోపనిషత్తు— "మరీచయస్సాన్వయంభువా యే శరీరాణ్యకల్పయత్ మాచలేఖ్యాస్తతీరిషత్; లోకస్యద్వారమర్చిమత్పవమత్పవిత్రం జ్యోతిష్మద్భాజమానంమహస్వత్, అమృతస్యధారా బహుధాదోహమానం చరణం నో లోకే సుధితాన్ధధాతు."

శ్రుతియందుగల 'అర్చిమత్, జ్యోతిష్మత్, భ్రాజమానం' అను శబ్దముల సంకేతముల వలన అర్చిష్మతీ ఆగ్నికలలు ౧౦౮ - వ, అష్టోత్తరశతము జ్యోతిష్మతీ చంద్రకలలు షట్త్రింశదుత్తరశతం ౧౩౬ మహస్వత్ అను సూర్యకలలు షోడశోత్తరశతము ౧౧౬ సమష్టి ౩౬౦ కలలు. శ్రీదేవి పాదారవిందములనుండి అసంఖ్యములయిన కలలుత్పన్నమగుచున్నవి. అందు ముఖ్యమైనవి వైరీతిని మండలత్రయముగాను సంవత్సరాత్మకముగాను కాలాత్మకముగా నున్నవనియు, ఈ ౩౬౦ కలలుకలిసి శ్రీదేవి స్వరూపమని శ్రుత్యర్థమువలన కలలే ఆత్మ అనగా శరీరముగాకలవనియు; పూర్వోక్తకలలకు ఆత్మగానున్నది. పరాశక్తియే సకల కలాస్వరూపముగా నున్నదని భావము.
(చతుర్థీశ్లోకము.)

౬౧౯. కళానాథాయై నమః.

తా. సమస్తమైనకలలకును ప్రభ్వియని భావము. (చతుర్థశ్లోకము.)

౬౨౩. కావ్యాలాపవినోదిన్యై నమః.

తా. వాల్మీక్యాదిమహాకవికృతకావ్యభాషలచేత విశేషసంతోషము గలదియని భావము. (అష్టమశ్లోకము.)

౬౨౪. సచామరరమావాణీసవ్యదక్షిణసేవితాయై నమః.

తా. శ్రీదేవి కుడిభాగమందు లక్ష్మీదేవియు, ఎడమభాగమందు సరస్వతీదేవియు, వింజామరలుకలవారై సేవించుచున్నారని భావము. (షోడశశ్లోకము.)

౬౨౫. ఆదిశక్త్యై నమః.

తా. సకలజగత్కారణమైన శక్తిస్వరూపమనియు, సర్వమునకు కారణస్వరూపమనియు భావము. (చతుర్థశ్లోకము.)

౬౨౬. అమేయాయై నమః.

తా. ప్రపంచమందుగల సకలపదార్థములను ప్రమాణముగలవి. శ్రీదేవి సర్వత్ర సంపూర్ణముగా నున్నందున ప్రమాణములేనిదనియు, పరాశక్తి మాతృమానమేయములనే త్రిపుటిలో మేయస్వరూపమనియు ఈశ్వరుడు మాతనియు భావము.
(త్రయోదశశ్లోకము.)

౬౨౭. ఆత్మనే నమః.

తా. ఇచట ఆత్మశబ్దము జీవపరము గాన జీవస్వరూపిణి అని భావము.
(ద్వాదశశ్లోకము.)

౬౨౮. పరమాయై నమః.

తా. బ్రహ్మకు నాలుగురూపములు గలవు. అందులో ఉత్కృష్టమైనరూపము పరదేవతాస్వరూపమని భావము. శ్రు. "ప్రధానపురుషావ్యక్త కాలాస్తు ప్రవిభాగశః, రూపాణిస్థితిసర్గాన్త వ్యక్తిసద్భావహేతవ ఇతి." (త్రయోదశశ్లోకము.)

౬౯. పావనాకృత్యై నమః.

తా. పవిత్రమైనస్వరూపము నామము జ్ఞానముకలదని భావము. (పంచాక్షరము.)

౭౦. అనేకకోటి బ్రహ్మాండజనన్యై నమః.

తా. ఇట్టిబ్రహ్మాండములు అనేకకోట్లు గలవు. శ్రీదేవి ఇట్టి బ్రహ్మాండముల నన్నిటిని పుట్టించునదియనియు, ఒక్కొక్కశరీరముకూడ ఒక్కొక్క బ్రహ్మాండమే గాన అన్నిశరీరములకును తల్లిఅనియు భావము. (ఏకాదశాక్షరము.)

౭౧. దివ్యవిగ్రహాయై నమః.

తా. మనోహరమైన ఆకారముగలదనియు, లేక నిరాధారమైన అంతరాళమందుకూడ యుద్ధముచేయునది యనిభావము. (పంచాక్షరము.)

౭౨. క్లీంకార్యై నమః.

తా. కామరాజబీజస్వరూపమనియు, లక్ష్మీనారాయణద్వంద్వరూపమనియు భావము. (త్ర్యక్షరము.)

౭౩. కేవలాయై నమః.

తా. కకార లకార తురీయస్వరబిందువులు కామరాజబీజము. బిందుయుక్త తురీయస్వరమునూత్రము కామకలాబీజము గనుక కకార లకారరహితమైన కామకలాబీజస్వరూపమని భావము. శ్రు. "యదీగ్ంశ్రుణోత్యలకగ్ం శ్రుణోతి, నహి ప్రవేదసు కృతస్యపత్నాం."

కకార లకార రహితమైన ఈం అను కేవలకామకలాబీజమును ఎవరు వినుచున్నారో, ఎవరు ఉచ్చరించుచున్నారో, వారు స్వర్గాదిపుణ్యలోకములను పొందరనియు, మఱి నీమనఁగా కేవలమోక్షమునే పొందుచున్నారనియు శ్రుతి భావము. (త్ర్యక్షరము.)

౭౪. గుహ్యాయై నమః.

తా. పంచకోశాంతర్వర్తియగు గుహయందున్నది. "గుహ్యా" అని యనంబడును. అతిరహస్యార్థస్వరూపిణి అని భావము. (ద్వ్యక్షరము.)

౭౫. కైవల్యపదదాయిన్యై నమః.

తా. పుణ్యపురుషులకు ఉత్తమలోకప్రాప్తికి కర్మాచరణము, ఉపాసనము, జ్ఞానము అని మూడుమార్గములు గలవు. సత్కర్మలను నిష్కామన యాచేయువారికి చంద్రలోకావాప్తి అనియు; ఇతరదేవతోపాసకులకు అర్చిరాదిమార్గముగా సూర్యలోకావాప్తి అనియు; సాలోక్యాదిచతుర్విధముక్తి అనియు; దేవతాస్వాత్మైకభేదజ్ఞానము కామకలోపాసకు లగువారికి బ్రహ్మత్వసిద్ధి అనియు, ఆదియే కైవల్యపదమనియు, అట్టివారికి కైవల్యమను పదవిని ఇచ్చునదనియు భావము.

శ్రు. తైత్తిరీయే:—"యఏవం విద్వానుదగయనే, ప్రమీయంతే దేవానామేవ మహిమానం గత్వాఽఽదిత్యస్యసాయుజ్యం గచ్ఛత్యథదక్షిణే ప్రమీయతేపి తృణామేవ మహిమానంగత్వా చంద్రమసస్సాయుజ్యం గచ్ఛత్యేతౌ వైసూర్యాచంద్రమసోర్మహిమానౌ బ్రాహ్మణో విద్వా నభిజయతి తస్మా ద్బ్రహ్మణో మహిమాన మాహ్నోతి." (అష్టాక్షరము.)

౭౬. త్రిపురాయై నమః.

తా. బ్రహ్మాది త్రిమూర్తులకంటె శ్రీదేవి పూర్వమున్నదిగాన, త్రిపురా అని భావము. గౌడపాదసూత్రము:—"తత్త్వత్రయేణభిదేతి" ఒక బ్రహ్మతత్త్వమే స్థూలశరీరాభిమానియగు ఆత్మతత్త్వముగాను, సూక్ష్మశరీరాభిమాని యగువిద్యాతత్త్వముగాను, కారణశరీరాభిమానిశివతత్త్వముగాను, ఈరీతిని మూడువిధములైన దని సూత్రాభిప్రాయము. 'సర్వత్రయంత్రయం యస్మాత్తస్మాత్తు త్రిపురా మతేతి.' (త్ర్యక్షరము.)

౭౭. త్రిజగద్వంద్యాయై నమః.

తా. స్వర్గ మర్త్య పాతాళలోకవాసులచేత పూజనీయయైనది. (పంచాక్షరము.)

౭౮. త్రిమూర్త్యై నమః.

తా. ౧. పరాశక్తి తనయందున్న సత్యాదిగుణత్రయముచేత బ్రహ్మాదిత్రిమూర్తులను పుట్టించినది గనుక త్రిమూర్తుల స్వరూపముగా నున్నదని భావము.

౨. త్రివర్ణయగు కన్యక 'త్రిమూర్తి' శబ్దవాచ్యకాపున తత్స్వరూపిణి. (త్ర్యక్షరము.)

౭౯. త్రిదశేశ్వర్యై నమః.

తా. సకలదేవతలకును ప్రభ్వీవని భావము. (పంచాక్షరము.)

330. త్ర్యక్షర్యై నమః.

తా. వాగ్భవ కామరాజ శక్తి బీజస్వరూప మని భావము. వామకేశ్వరే:— "వాగీశ్వరీ జ్ఞానశక్తి ర్వాగ్భవే మోక్షరూపిణీ, కామరాజే క్రియాశక్తిః కామేశీ కామరూపిణీ. శక్తిబీజే ప్రభాశక్తి ర్మిశ్రైవశివరూపిణీ, ఏవం దేవీ త్ర్యక్షరీ తు. మహా త్రిపురసుందరీ." త్ర్యక్షరీశుద్ధవిద్యాకుమారీచ ఇతి గౌడపాదసూత్రే. (త్ర్యక్షరము.)

331. దివ్యగంధాఢ్యాయై నమః

తా. శ్రీదేవి హరిచందనాదివినోహరమైన పరిమళయు క్తచందనము గలది. (పంచాక్షరము.)

332. సిందూరతిలకాఞ్ఛితాయై నమః.

తా. సీమంతమందు సిందూరమును, లలాటమందు కస్తూరీతిలకమును కలది. (అష్టాక్షరము.)

333. ఉమాయై నమః.

తా. పార్వతీ అవతారమందు బాల్యమందు ఈశ్వరుని భర్తగాపొందుటకొఱకు పార్వతి తపస్సు చేయుచుండగా తల్లి పార్వతిని "తపస్సుకష్టసాధ్యము. నీకు బాల్యము, కావున తపస్సువద్దు" అని వారించినది. "ఊ=అంచిన్న దానా! మా=వలదు" అని పలికినందున ఉమా అని పార్వతికి నామముకలిగినది. (త్ర్యక్షరము.)

334. శైలేంద్రతనయాయై నమః.

తా. శ్రీదేవి పర్వతరాజైన హిమవంతునికుమార్తె యని భావము. (షడక్షరము.)

335. గౌర్యై నమః.

తా. గౌరవర్ణముగల దేహముగలదిగాన గౌరి అని నామప్రసిద్ధికలిగినది. దేవీ పురాణే:— శ్లో. "యోగాగ్నినాతుయాదగ్ధా పునర్జాతాహిమాలయాత్, శంఖకున్దేన్దు వర్ణాచేత్యతోగౌరీతి సాస్మృతేతి." (ద్వ్యక్షరము.)

336. గంధర్వసేవితాయై నమః.

తా. గంధర్వులచేత పూజింపఁబడినది, లేక దివ్యగానముచేత సేవింపఁబడునది యని భావము. (షడక్షరము.)

337. విశ్వగర్భాయై నమః.

తా. సకలప్రపంచము తనగర్భమందుఁ గలదని భావము. (చతురక్షరము.)

338. స్వర్ణగర్భాయై నమః.

తా. సువర్ణము గర్భమందుఁ గలదనియు, సువర్ణగర్భమందుఁ బుట్టినదనియు, మాతృకాబీజముల గర్భమందు ఉన్నదనియు భావము. (చతురక్షరము.)

339. అవరదాయై నమః.

తా. అనార్యులయిన రాక్షసులను సంహరించునది, లేక శాంతియుక్తములయిన దంతములు కలదని భావము. (చతురక్షరము.)

340. వాగధీశ్వర్యై నమః.

తా. శ్రీదేవి వాక్కులకు అధిపత్యముగలది, ప్రభ్వి యని భావము. (పంచాక్షరము.)

341. ధ్యానగమ్యాయై నమః.

తా. శ్రీదేవి ధ్యానయోగముచేత పొందఁదగినదని భావము. స్మృ. "తేధ్యాన యోగానుగతా అపశ్యన్దేవాత్మశక్తిం స్వగుణైర్నిగూఢామితి." (చతురక్షరము.)

342. అపరిచ్ఛేద్యాయై నమః.

తా. దేశకాలవస్తువులచేత పరిమాణములేనిది. (పంచాక్షరము.)

343. జ్ఞానదాయై నమః.

తా. బ్రహ్మవిరోధిజ్ఞానమును తమభక్తులకు ఇచ్చునదని భావము. (త్ర్యక్షరము.)

344. జ్ఞానవిగ్రహాయై నమః.

తా. శ్రీదేవి జ్ఞానమే శరీరముగాఁగలదని భావము. సకలజగత్తు జ్ఞానమే మూలముగాఁగలది గనుక జ్ఞానస్వరూపిణి యని నామము. (పంచాక్షరము.)

౬౫౫. సర్వవేదాన్త సంవేద్యాయై నమః.

తా. సకలోపనిషత్తులచేతను తెలియఁబడుచున్నదని భావము. (అష్టాక్షరము.)

౬౫౬. సత్యానందస్వరూపిణ్యై నమః.

తా. శ్రీదేవి త్రికాలాబాధ్యత్వము, సత్యము, వృత్తిరాహిత్యస్వరూపస్థితి, ఆనందము మొదలైన గుణములుగలది గనుక సత్యము ఆనందము స్వరూపముగాఁగలదని భావము. (అష్టాక్షరము.)

౬౫౭. లోపాముద్రార్చితాయై నమః.

తా. అగస్త్యమహర్షి భార్యఅయిన లోపాముద్రాదేవి స్వయముగా లలితా పంచదశాక్షరీమన్త్రమును ఉద్ధారముచేసి ఉపాసించి శ్రీదేవియొక్క సాక్షాత్కారమునుపొంది శ్రీదేవిని అర్చించెను. అందువలన ఆమన్త్రము హోదివిద్య అని ప్రసిద్ధిగానున్నది. శ్రీదేవికిని లోపాముద్రకును అభేదముగా నున్నందున శ్రీదేవికి లోపాముద్రార్చిత అనునామము కలిగెనని భావము. కాదివిద్య శివవిరచితము, దక్షిణామూర్తి ఋషి, కాదివిద్యామన్త్రమందు పంచదశీవిద్య తృతీయకూటము. దానిని శక్తి ప్రణవత్రయయుక్తముగా చేర్చి దానిచేత సర్వోపచారములను చేయవలయునని రహస్యార్థము. (షడక్షరము.)

౬౫౮. లీలాక్లృప్తబ్రహ్మాణ్డమణ్డలాయై నమః.

తా. శ్రీదేవి విలాసార్థము రచింపఁబడిన బ్రహ్మాండసమూహముఁగలదని పరమాత్మయొక్క ఇచ్ఛాశక్తియే శ్రీదేవి అని సంకల్పమాత్రముచేతను అనాయాసముగా క్షణమాత్రములో అనేకకోటి బ్రహ్మాండములను సృజింపఁగలదని దేవికి విలాసము క్రీడయే ప్రయోజనముగాని ఎవరి నియామకముగాని వేఱుప్రయోజనముగాని లేదు. శక్తిసూత్రము:—"స్వేచ్ఛయా స్వభిత్తౌ విశ్వమున్మీలయతీతి." (దశాక్షరము.)

౬౫౯. అదృశ్యాయై నమః.

తా. సకలజనులకు కంటికగపడుచున్న ప్రపంచముకంటె శ్రీదేవి వేఱుగానున్నదనియు, దృశ్యమంతయు నాశముకలదనియు ఈదృశ్యమందు సత్తారూపముగా మేళనమై ఉన్నశక్తి నాశరహితమైనదనియు, అదృశ్యమైనదానినే జీవుఁడని పామరజనులు వాడుచున్నారనియు తాత్పర్యము. శ్రు. "ఆస్తిభాతి ప్రియంరూపం నామ ఇత్యంశపంచకం, ఆద్యత్రయం బ్రహ్మభాగం నామరూపాత్మకంజగత్." తా. అస్తి భాతి ప్రియం ఈ మూఁడును సత్ చిత్ ఆనందములు. (బ్రహ్మభాగము, నామము, రూపము) ప్రకృతి మాయాభాగములు దృగ్గోచరములు జడములు సత్తాలేనివి మార్పుగలవి. ఈ రెండుభాగములుకలసి జగత్తు కాఁగా అందులో నామరూపములను ఊహించి అగుపడని సత్తానుమాత్రము బ్రహ్మకళగా గ్రహించుట జ్ఞానము. నామరూపములు అనాత్మలు సచ్చిదానందములను ఆత్మస్వరూపముగా గ్రహించుట ఆత్మానాత్మవివేకము అని శ్రుత్యర్థము. సకలప్రపంచమును తాను చూచుచున్నాఁడు. తననుతానే చూడఁలేనుగాని మరియొకటి తనను చూచునది లేదు గనుక అదృశ్యా అని శ్రీదేవికి నామము కలిగినది. ఇదియే బ్రహ్మశక్తి అని అభిప్రాయము. (త్ర్యక్షరము.)

౬౬౦. దృశ్యరహితాయై నమః.

తా. ద్రష్ట చూచువాఁడు ఉన్నపుడు దృశ్యము ఉన్నది. బ్రహ్మవస్తువు అఖండాకారముగా ఉన్నందున రెండవవస్తువే లేనందున దృశ్యములేనిదని భావము. అగుపడుచున్నప్రపంచము మాయామయము ఇంద్రజాలమువంటిది. (పంచాక్షరము.)

౬౬౧. విజ్ఞాత్ర్యై నమః.

తా. శ్రీదేవి ప్రజ్ఞారూపముగానుండి సకలమును తెలుసుకొనుచున్నది. ఆశ్రీదేవిని తెలుసుకొనునది మఱియొకటి లేదు. కనుక సకల ప్రపంచమందునుగల సత్తా తానే అయియున్నదనియు, నామరూపములు మిథ్యలనియు, సత్తారూపమైన బ్రహ్మవస్తువు అనిర్వాచ్యమనియు, అందువలననే అగుపడుజగత్తు సత్యాసత్యమేళనమని తెలియుచున్నది. శ్రు. "విజ్ఞాతారమరేకేన విజానీయాదితి." (త్ర్యక్షరము.)

౬౬౨. వేద్యవర్జితాయై నమః.

తా. సకలప్రపంచమును తాను ప్రజ్ఞారూపముగానుండి తెలుసుకొనుచున్నదనియు, తనను తెలుసుకునే మరియొకవస్తువులేదనియు, సకలము తెలిసినదనియు, తెలుసుకొనవలసిన అవశిష్టము లేనిదనియు, సర్వజ్ఞురాలనియు భావము. (పంచాక్షరము.)

ఓం3. యోగిన్యై నమః.

తా. మూలాధారాది సహస్రారాంతములగల సప్తకమలములకును ప్రత్యేకాధిదేవతలు డాకిన్యాదియోగినీశక్తులు గలరు. వారి స్వరూపముగా శ్రీదేవి ఉన్నదనియు, యోగమనఁగా చిత్తవృత్తినిరోధమని కొందఱును, మన్త్రహఠలయ రాజయోగములని కొందఱును, జీవేశ్వరుల సంయోగమని కొందఱును, భోక్తా భోజ్యము భోగములకు బ్రహ్మభావన యేకత్వభావన అని కొందఱును, జ్ఞాతా జ్ఞానము జ్ఞేయములకు యేకత్వ భావన అని కొందఱును, ఇటుల అనేకభేదములుగా నున్నది. సకల యోగస్వరూపిణి పరాశక్తియే అని భావము. త్రు. "జ్ఞానేంద్రియాణి సర్వాణి నిగృహ్య మనసాసహ, ఏకత్ర భావనాయోగః క్షేత్రజ్ఞపరమాత్మనోః". (త్ర్యక్షరము.)

ఓం4. యోగదాయై నమః.

తా. పూర్వోక్తమైన జీవబ్రహ్మల ైక్యరూపమైన అపరోక్షజ్ఞానస్వరూప యోగమును భక్తులకు కలుగఁజేయునది యని భావము. (త్ర్యక్షరము.)

ఓం5. యోగ్యాయై నమః.

తా. సమస్తవిధములను పరదేవతకంటె యోగ్యమైనపదార్థమునకు మఱియొకటి లేదు గాన యోగ్యయనియు, యోగ్యమైనపదార్థమునకు అర్థస్వరూపురూపాలనియు, శక్తికల యెచటనుండునో అది యోగ్యపదార్థమనిపించుకొనుననియు భావము. (ద్వ్యక్షరము.)

ఓం6. యోగానన్దాయై నమః.

తా. శివశక్తిసామరస్యము యోగమనియు, అదియే జీవబ్రహ్మల ైక్యమనియు, అందువలన ఆకాలమందు కలిగిన ఆనందమే బ్రహ్మానందమనియు, నిజానందమనియు భావము. కనుక అట్టి ఆనందమే స్వరూపము గాగలదని భావము. ఇంద్రియములవలన కలిగిన లోకానందములు బ్రహ్మానందవాసనలుగాను తత్ప్రతిబింబములుగాను ఉన్నవనియు, నిజానందములు మాత్రముకావు. త్రు. తైత్తిరీయే: —"ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్" అని అట్టి నిజానందమే బ్రహ్మమునకు ఆకారమని త్రుత్యర్థము.మనస్సు వృత్తిశూన్యమై బుద్ధినిలిచిఉన్నపుడు ఆనందము కలుగును. దీనినే తురీయావస్థఅందురు. జాగ్రన్నిద్రలమధ్యావస్థ తురీయమనఁబడును. నిద్రావస్థలలో మనోబుద్ధులు రెండును లయమయినం

దున ద్వైతములేనందున ఆనందరూపముగా నుండునుగాని ఆసుఖమును తెలుసుటనే బుద్ధితత్కాలమునందు లయమైనందున నిజానందము మాత్రము కాదు. నిద్రానందము బ్రహ్మానందసూచకముగా నున్నదని భావము. (చతురక్షరము.)

ఓం7. యుగన్ధరాయై నమః.

తా. యుగశబ్దము రథమునొక్క చీలయందును ద్వంద్వమందును కృతాదియుగమందును వర్తించుచున్నది గాన ప్రపంచరూపరథ రక్షారూపమైన చీలగా నున్నదనియు, శివశక్తిరూపద్వంద్వముగా నున్నదనియు, కృతాదియుగరూపముగా నున్నదని భావము. (చతురక్షరము.)

ఓం8. ఇచ్ఛాశక్తిజ్ఞానశక్తి క్రియాశక్తిస్వరూపిణ్యై నమః.

తా. శ్రీదేవియే ప్రపంచోత్పత్తికి మూలమైన ఇచ్ఛాజ్ఞానక్రియలనే శక్తిత్రయ రూపమును ధరించినదని భావము. (షోడశాక్షరము.)

ఓం9. సర్వాధారాయై నమః.

తా. సకలజగత్తులకును జన్య జనకరూపముగాను ధారాపరంపరగాను ఉన్నదనియు, బ్రహ్మశక్తి అగోచరమైనందున సకలపదార్థములందు ఆధారముగా నున్నదనియు, సత్తాను అనుసరించి కలదనియు, సకలప్రపంచమందును సూత్రాత్మగా నున్నదనియు, సకలమునకును బ్రహ్మవస్తువే ఆధారముగానున్నదనియు భావము. మార్కండేయపురాణే:— శ్లో. "యేఽర్థానిత్యాయేవినశ్యన్తి చాన్యేయేఽర్థాస్థూలాయేచ సూక్ష్మాతి సూక్ష్మాః, యేచామూర్తం యచ్చమూర్తం సమస్తం యద్వ్యుచ్ఛేష్వేకమేకంచకించిత్, యేఽర్థాభూతాయేఽన్తరిక్షేఽన్యతోవా తేషాందేవీవ్యాప్త మేవోపలబ్ధిః." ఇతి. (చతురక్షరము.)

ఓం10. సుప్రతిష్ఠాయై నమః.

తా. శోభనమైన ప్రతిష్ఠ అనఁగా కీర్తికలదనియు, సకలజగత్తునకును అధిష్ఠానరూపమైనదనియు భావము. (చతురక్షరము.)

ఓం11. సదసద్రూపధారిణ్యై నమః.

తా. సత్ అనఁగా దృశ్యమానమైనజగత్తు. అసత్ అనఁగా మాయ శూన్యము

గగనారవిందము వంధ్యాపుత్రుడు మొదలగునని శబ్దమాత్రము విచారింపఁగా శూన్యము. ఈరెండురూపములను ధరించినదనియు, భావాభావములకు అధిష్ఠానమని తాత్పర్యము. తదుక్తంస్కాందే:—"యద్యద స్తితయాభాతి యద్యన్నాస్తితయాపిచ, తత్తత్సర్వం మహాదేవ మాయయాపరికల్పితమితి." శ్రు. "సత్యంచానృతంచసత్యమభవత్." సత్యా సత్యములు రెండును సత్యస్వరూపమైన బ్రహ్మపలనఁ కలిగినవని శ్రుత్యర్థము. (అష్టోత్తరము.)

౬౬౭. అష్టమూర్తయే నమః.

తా. లక్ష్మ్యాది అష్టమూర్తులుగాని; పృథివ్యాది పంచభూతములు, చంద్రసూర్యులు, యజ్ఞదీక్షగల సోమయాజి, ఇవి పరమేశ్వరుని అష్టమూర్తులని భావము. శక్తిరహస్యే:— "లక్ష్మీర్మేధాధరాపుష్టిర్గౌరీ తుష్టిఃప్రభాధృతిఃఏతాభిఃపాహితనుభిరష్టాభిర్వాం సరస్వతీతి." యోగశాస్త్రే:—"గుణభేదా దాత్మమూర్తి రష్టధా పరికీర్తితా, జీవాత్మాచాన్తరాత్మాచ పరమాత్మాచనిర్మలః. శుద్ధాత్మాజ్ఞానరూపాత్మా మహాత్మాసప్తమస్మృతః, అష్టమస్తేషు భూతాత్మా త్యష్టాత్మానఃప్రకీర్తితాః." విష్ణుపురాణే:—"సూర్యో జలం మహీవహ్ని ర్వాయురాకాశమేవచ, దీక్షితో బ్రాహ్మణ స్సోమ ఇత్యష్టౌ మూర్తయోమతా" ఇతి. (చతురశ్రము.)

౬౬౮. అజాజైత్ర్యై నమః.

తా. శ్రు. "అజామేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీంప్రజాంజనయన్తీం సరూపామితి." ఈశ్రుతిచేత ప్రతిపాదింపఁబడు మూలప్రకృతి అనే ఏఅజ్ఞానముకలదో దానిని జయించునది. అనఁగా జ్ఞానస్వరూపిణి అని భావము. (చతురశ్రము.)

౬౬౯. లోకయాత్రావిధాయిన్యై నమః.

తా. ఈ పదునాలుగులోకముల సృష్టిస్థితిలయరూపమైన యాత్ర శ్రీదేవికి స్వభావధర్మమని భావము. (అష్టాశ్రము.)

౬౭౦. ఏకాకిన్యై నమః.

తా. ఏకాకిని యనఁగా ద్వితీయవస్తురహితమని భావము. శ్రు. బృహదారణ్యకము:—"సోఽబిభేత్తదేకాకీ బిభేతి సహాయమిచ్ఛంశ్క్రే యన్మదన్యన్నాస్తికస్మాన్న బిభేమీతి తత ఏవాస్యభయం వీయాయేతి." (చతురశ్రము.)

౬౭౧. భూమరూపాయై నమః.

తా. సర్వాధారమైన బ్రహ్మవస్తువునకు "భూమ"యని నామము. ఇదితురీయావస్థగాను బ్రహ్మ నాలుగుపాదములలోను తురీయపాదముగా నున్నదని. శ్రు. "ఛాన్దోగ్యః— యోవై భూమాతత్సుఖం భూమాత్వేవ విజిజ్ఞాసితవ్యఃి భగవన్భూమైవ బ్రూహీతియత్ర నాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతిసభూమాఃి యత్రాన్యచ్ఛృణోత్యన్యద్విజానాత్యన్యద్భృశ్యతేత్తదల్పం." శ్రుతితాత్పర్యము. ఏ తురీయావస్థలో రెండవది చూడఁబడదో వినఁబడదో తలఁపఁబడదో అట్టిది భూమావస్థ అని పేరు. ఏది వినఁబడినను కనఁబడినను తలఁపఁబడినను అట్టి అవస్థ అల్పమని శ్రుతి. తానశ్రీదేవి అట్టి భూమస్వరూపమని భావము. (చతురశ్రము.)

౬౭౨. నిర్ద్వైతాయై నమః.

తా. త్యజింపఁబడిన ద్వైతరూపప్రపంచముఁ గలదని భావము. (త్ర్యశ్రము.)

౬౭౩. ద్వైతవర్జితాయై నమః.

తా. పూర్వనామము స్థిరించిన ద్వైతముకల్పని. పునఃపునఃద్వైతభావన కలుగునని సర్వదా ద్వైతములేనిదని. ద్వైతభావనఅంతయు భ్రాంతిమాత్రమని బ్రహ్మవస్తువు నిత్యము పరమార్థము పూర్ణము అని భావము. (పంచాశ్రము.)

౬౭౪. అన్నదాయై నమః.

తా. సకలజీవులకు అన్నమును ఇచ్చునది. (త్ర్యశ్రము.)

౬౭౫. వసుదాయై నమః.

తా. సకలజనులకు ధనమును; రత్నముల నిచ్చునది. (త్ర్యశ్రము.)

౬౭౬. వృద్ధాయై నమః.

తా. సకలజగత్తుకంటె ముందు ఉన్నదిగనుక వృద్ధాఅని నామము కలిగినది. (ద్వ్యశ్రము.)

౬౭౭. బ్రహ్మాత్మైక్యస్వరూపిణ్యై నమః.

తా. బ్రహ్మశబ్దముచేత సహస్రారాంతర్గత చిత్కళాస్వరూపమైనసాక్షి ఇతఁడే. ప్రత్యగాత్మ అహమనునది జీవాత్మవాచ్యము సోఽహ మను ఏకత్వానుభవము అహం బ్రహ్మాస్మి అనునది అనుభవము తురీయస్థితి అట్టిస్థితియే పరాశక్తియొక్క నిజస్వరూప మని భావము. (అష్టాక్షరము.)

౬౭3. బృహత్యై నమఃl

తా. పరిదృశ్యమానమైన సకలజగత్తుకంటె శ్రీదేవి గొప్పదని భావము. బృహత్సామస్వరూపమనియు, జ్యేష్ఠసామస్వరూపమనియు బృహచ్ఛబ్దముచే సూచితమగు చున్నది. (త్ర్యక్షరము.)

౬౭౪. బ్రాహ్మణ్యై నమఃl

తా. బ్రాహ్మణ స్త్రీస్వరూపిణి యని భావము. కూర్మాదిపురాణములం దిట్లు గలదు:—"బ్రాహ్మణోభగవాన్సామ్నో బ్రాహ్మణానాంహిదైవతం, విశేషాద్బ్రాహ్మణోరుద్రమీశానంశరణంవ్రజే" దితి అని. సాంబమూర్తి బ్రాహ్మణస్వరూపుఁడనియు తత్సతి బ్రాహ్మణి అని నామసిద్ధి కలిగినదని భావము. (త్ర్యక్షరము.)

౬౭౫. బ్రాహ్మ్యై నమఃl

తా. బ్రహ్మసంబంధమైన అవ్యక్తాదిస్వరూపురాల్నని భావము. శ్రు. "సత్యంచానృతంచ సత్యమభవ"దితి తైత్తిరీయే. (ద్వ్యక్షరము.)

౬౭౬. బ్రహ్మానన్దాయై నమఃl

తా. ఆనందమే బ్రహ్మముయొక్క స్వరూపము గనుకను మానుషానందాది బ్రహ్మానంద పర్యంతముగల ఆనందభేదములున్నందున సర్వోత్తమమైన బ్రహ్మానందమే శ్రీదేవియొక్క స్వరూపమని భావము. శ్రు. "ఆనన్దోబ్రహ్మేతి వ్యజానాత్, ఆనన్దం బ్రహ్మణో విద్వాన్న బిభేతికదాచనేతి." (చతురక్షరము.)

౬౭౭. బలిప్రియాయై నమఃl

తా. పూజోపహారములందు శ్రీదేవి ప్రియమైనదని భావము. (చతురక్షరము.)

౬౭౮. భాషారూపాయై నమఃl

తా. సంస్కృతాంధ్రాద్యనేకభాషాభేదము లున్నను సకలభాషలచేతను శ్రీదేవి తెలియఁబడుచున్నందున భాషాస్వరూపురాలని భావము. (చతురక్షరము.)

౬౭౯. బృహత్సేనాయై నమఃl

తా. అపారమైన చతురంగసేనలు కలదని భావము. (చతురక్షరము.)

౬౮౦. భావాభావవివర్జితాయై నమఃl

తా. భావమనఁగా సర్వజనచక్షుర్గోచరమైనజగత్తు; అభావమనఁగా గగనారవిందము శశవిషాణము వంధ్యాపుత్రుఁడు మొదలగునవిగాని, శూన్యవాదులు చెప్పుశూన్యముగాని, ఈఉభయమును కానిదని భావము. మఱియెట్టిదనిన: జడస్వభావమైన నామరూపాత్మకజగత్తునకు చైతన్యమును కలుగఁజేయునదని భావము. 'సత్తామాత్రమగోచరః' అని శ్రుతిప్రమాణము కలుగుటచేత తెలియుచున్నది. (అష్టాక్షరము.)

౬౮౧. సుఖారాధ్యాయై నమఃl

తా. ఉపాసనారాధనాదికాయక్లేశములు లేక అంతర్యాగము భావనామాత్రమే గనుక తద్రీతిననుసరించి సుఖముగా ఆరాధింపఁదగినదని భావము. (చతురక్షరము.)

౬౮౨. శుభకర్యై నమఃl

తా. శుభమును తనభక్తులకు కలుగఁజేయునదనియు, మోక్షము అత్యంతశుభముగాన మోక్షమునిచ్చునది యని భావము. (చతురక్షరము.)

౬౮3. శోభనాసులభాగత్యై నమఃl

తా. మోక్షస్వరూపమైనట్టి సులభమైన గమ్యస్థానముగలదనియు, సులభసాధ్యమనియు భావము. (అష్టాక్షరము.)

౬౮౪. రాజరాజేశ్వర్యై నమఃl

తా. రాజులు ఇంద్రాద్యష్టదిక్పాలకులు వారికిరాజులు బ్రహ్మ విష్ణు రుద్రులు వారికి శ్రీదేవి ప్రభ్వి గాన రాజరాజేశ్వరీనామము సిద్ధించినదని భావము. (షడక్షరము.)

ఓం రాజ్యదాయిన్యై నమః.

తా. కైలాస, వైకుంఠాద్యాధిపత్యములను తనభక్తులకు ఇచ్చుస్వభావముగలదనియు, భూమండలాధిపత్యము నిచ్చునదని భావము. (పంచాక్షరము.)

ఓం రాజ్యవల్లభాయై నమః.

తా. ఐంద్ర, కైలాస, వైకుంఠాధిరాజ్యములు ప్రియముగా గలప్రభ్వి యని భావము. (పంచాక్షరము.)

ఓం రాజత్కృపాయై నమః.

తా. తనభక్తులయందు వెలయుచున్న అనుగ్రహము కలదని భావము. (చతురక్షరము.)

ఓం రాజపీఠనివేశితనిజాశ్రితాయై నమః.

తా. ఇంద్రాధిపత్యమందుగాని భూమండలాధిపత్యమందుగాని స్థాపింపబడిన భక్తసమూహము కలదని భావము. (ద్వాదశాక్షరము.)

ఓం రాజ్యలక్ష్మ్యై నమః.

తా. రాజ్యాభిమానలక్ష్మీస్వరూపురాలనియు, చతుర్థలక్ష్మీమంత్రములలో రాజ్యలక్ష్మీ మన్త్రాదిదేవతాస్వరూపమనియు భావము. (చతురక్షరము.)

ఓం కోశనాథాయై నమః.

తా. కోశమనగా భాండాగారము దివ్యమయినట్టియు, నవనిధిరూపమైనట్టియు, ధనసమూహమునకుగాని లేక, అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయములనియెడి పంచకోశములకుగాని ప్రభ్వి యని భావము. (చతురక్షరము.)

ఓం చతురంగబలేశ్వర్యై నమః.

తా. హస్త్యశ్వరథపదాతిబలములకు ప్రభ్వి అనియు, చతురంగబలములచేత నిర్మింపబడిన వ్యూహములకు ప్రభ్వి యనియు భావము. (అష్టాక్షరము.)

ఓం సామ్రాజ్యదాయిన్యై నమః.

తా. రాజసూయమనేయజ్ఞమును చేసినవారుగాని, భూమండలాధిపతులుగాని, రాజాధిరాజులుగాని, సామ్రాజ్యపదవిగలవారు, తనభక్తులకు అట్టి సామ్రాజ్యపదవిని ఇచ్చునదనియు, పూర్ణపట్టాభిషేకమనే శ్రీవిద్యామంత్రదీక్షను పొందిన దేవీఉపాసకులు సామ్రాజ్యపదవిగలవారు. వీరు బ్రహ్మవేత్తలు గనుక బ్రహ్మస్వరూపులు; ఇట్టి దేవీభక్తులపదవికి సామ్రాజ్యపదవి తక్కువదిగాన అట్టిపూర్ణదీక్షను భక్తులకు కలుగఁజేయునదని భావము. (షడక్షరము.)

ఓం సత్యసన్ధాయై నమః.

తా. అతిక్రమింపని ప్రతిజ్ఞకలది అనియు సత్యస్వరూపమనియు భావము. (చతురక్షరము.)

ఓం సాగరమేఖలాయై నమః.

తా. సముద్రమే మొలనూల (కట్యాభరణము)గాఁగల భూస్వరూపురాలనియు, చతుర్దశభువనములుకలసి విరాడ్రూపమైనపురుషు (స్థూలరూపము) భూలోకము కటిప్రదేశము సముద్రములు కట్యాభరణముగాఁ గలవ్రని భావము. (షడక్షరము.)

ఓం దీక్షితాయై నమః.

తా. జ్ఞానమును పొందించునది గనుక దీక్షఅనియు శిష్యులకు మన్త్రప్రదానముచేత పాపములను అజ్ఞానమును పోగొట్టునది గనుక దీక్షఅనియు అట్టి శ్రీవిద్యాపూర్ణదీక్షనుపొందిన బ్రాహ్మణస్వరూపము గలదనియు, అట్టిదీక్షాస్వరూపమనియు భావము. పూర్ణదీక్షను పొందినవారికిని పరదేవతకును భేదము లేదని భావము. (త్ర్యక్షరము.)

ఓం దైత్యశమన్యై నమః.

తా. భండాసురుఁడు మొదలగురాక్షసులను నశింపఁజేసినదని భావము. (పంచాక్షరము.)

ఓం సర్వలోకవశంకర్యై నమః.

తా. చతుర్దశభువనములు శ్రీదేవికి స్వాధీనములో నున్నవనియు, శ్రీదేవి తనభక్తులకు సకల జగత్తును స్వాధీనముఁ జేయునది యనియు భావము. (అష్టాక్షరము.)

ఓం. సర్వార్థదాత్ర్యై నమః.

తా. తమభక్తులకు ధర్మార్థకామమోక్షములను చతుర్విధపురుషార్థములనుగాని, లేక కోరిన సకల కామ్యములనుగాని ఇచ్చునదని భావము. (పంచాక్షరము.)

ఓం. సావిత్ర్యై నమః.

తా. సకలజగత్తులను పుట్టించువాడు గనుక సూర్యునకు "సవితా" యనునామము కలిగినది. ఈనామము పరమశివునికిని వర్తించుచున్నది గనుక సూర్యమండలమందున్న శక్తి సావిత్రీనామముగలది. పరమశివుని భార్యయు సావిత్రీనామముగలది గనుక సావిత్రి అని ప్రసిద్ధిగలిగినది. (త్ర్యక్షరము.)

౭౦౦. సచ్చిదానందరూపిణ్యై నమః.

తా. సత్ అనఁగా త్రికాలాబాధ్యము; చిత్ అనఁగా జ్ఞానస్వరూపము; ఆనంద మనఁగా తృప్తి సంతోషము. ఇవి బ్రహ్మలక్షణములు గనుక ఈగుణములే శ్రీదేవికి స్వరూపముగానున్నవని పరబ్రహ్మస్వరూపమని శ్రీదేవి సర్వకాలములయందు సచ్చిదానంద స్వరూపముగలదని భావము. సకలప్రపంచమునందు ఫలస్వరూపమని భావము. శ్రు. 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ'యని తైత్తిరీయశ్రుతి. (అష్టాక్షరము.)

ఇతి శ్రీమత్పదవాక్యప్రమాణపారావారపారీణధురీణ సర్వతన్త్రస్వతన్త్ర త్రైలింగదేశికసమయాచారజీర్ణోద్ధారక శ్రీప్రకాశానందనాథగురు చరణారవింద సేవాపరాయణ సత్యానందనాథకరకమల సంజాతాన్తేవాసులును, కాశికసగో త్రోద్భవ భాగీరథీరాయశాస్త్రులవారిద్వితీయపుత్రులును జ్ఞానానందనాథదీక్షా నామవిరాజితును అగు బ్రహ్మశ్రీ సింహంభట్ల రామమూర్తిశాస్త్రులవారిచేత వ్రాయఁబడిన బ్రహ్మాండపురాణాన్తర్గతహయగ్రీవాగస్త్యసంవాదరూప శ్రీలలితాదివ్యనామ సహస్రస్తోత్రమందు సప్తమశతకమునకు పరిమళమను సంజ్ఞగల ప్రతినామతాత్పర్యము సమాప్తము.

శ్రీ లలితా పరదేవతార్పణమస్తు.

శ్రీ రస్తు.

శ్రీ లలితాసహస్రనామావళి

అష్టమశతకము.

౭౦౧. దేశకాలాపరిచ్ఛిన్నాయై నమః.

తా. దేశతః కాలతః పరిచ్ఛేదరహితమని బ్రహ్మేన్ద్రాదులకంటె పూర్వమునుంచి శ్రీదేవియున్నదని సర్వదాకలదని సకలప్రపంచముకంటె పూర్వమున్నదని సకలమందును ఉన్నదని వస్తుభేదపరిమాణములేనిదని దేశకాలభేదములు శ్రీదేవివలన కలిగినవని వీరికి పూర్వము కాలభేదము దేశభేదములేదని అంతకు పూర్వమున్న బ్రహ్మవస్తువని భావము. దేశకాలభేదము సృష్ట్యనంతరమందు కలిగినదని శ్రీదేవి సృష్టికి పూర్వవస్తువని భావము. (అష్టాక్షరము.)

౭౦౨. సర్వగాయై నమః.

తా. సమస్తవస్తువులందును సత్తారూపముగా నున్నది. (త్ర్యక్షరము.)

౭౦౩. సర్వమోహిన్యై నమః.

తా. బ్రహ్మసంబంధమైన మాయాస్వరూపముగానుండి సకలజనులకు భేదబుద్ధిని గలుగఁజేసి మోహింపఁజేయునదని భావము. (పంచాక్షరము.)

౭౦౪. సరస్వత్యై నమః.

తా. పూర్వపునామములో భేదభావన ద్వైతవృత్తులు గలుగఁజేయుటకు శ్రీదేవి కారణమని నందున సర్వమోహిని మూలప్రకృతిరూపముగానున్నందున ఇచట అద్వైతజ్ఞానస్వరూపము వాస్తవమని ద్వైతభావన మోహమాత్రమని పూర్వపువానిని పరిహరించుటకు సరస్వతీస్వరూపమని వర్ణించుచున్నారు. సరస్వతి ఆత్మానాత్మవిచారణవలన గలిగిన బ్రహ్మపరోక్షజ్ఞానస్వరూపిణి. పూర్వపుభేదజ్ఞాన రూపమోహము పో

గొట్టి అఖండాకార బ్రహ్మజ్ఞానమును ఇచ్చునదని అద్వైతవృత్తిస్వరూపమని భావము.

శ్రు. 'అజ్ఞానావృతం జ్ఞానం' అని ప్రమాణము వాస్తవము. జ్ఞానము అట్టినిజమైన జ్ఞానముచేత ఆవరింపబడినపుడు సర్వమోహినీనామము సిద్ధించుటయు దేవతాభక్తిగల పుణ్యపురుషులకు. వివేకముపలన అజ్ఞానరూపమోహరూపమునశించి శుద్ధజ్ఞానోదయ మగును. అట్టిజ్ఞానమునకు సరస్వతిముఖ్యమైనదనియు, శ్రీదేవియే సరస్వతీనామము కల దనియు భావము. (చతురశీతిరము.)

౭౦౫. శాస్త్రమయ్యై నమః.

తా. వేదాదిసకలశాస్త్రములును బ్రహ్మజ్ఞానసాధనములుగా నున్నవి. శ్రు. "సర్వం ఖల్విదం బ్రహ్మ; అయమాత్మాబ్రహ్మ; నేహనానాస్తికించన" ఇత్యాదిశ్రుతులు; శాస్త్రయోనిత్వాత్, అని బ్రహ్మసూత్రము; భ్గో. "శాస్త్రదృష్టంగురోర్వాక్యం తృతీయం త్వాత్మ నిశ్చయః" అని స్మృతి. ఒకప్పుడు శాస్త్రము బహుముఖమైనను సకలోపనిషద్వాక్యము లును బ్రహ్మైకత్వమునే ప్రతిపాదించుచున్నవి గనుక శాస్త్రములకు శ్రీదేవి జన్మస్థాన మని భావము. శ్రీవిద్యాపంచదశీకూటత్రయమని భావము. (చతురశీతిరము.)

౭౦౬. గుహాంబాయై నమః.

తా. భేదజ్ఞానము కేవలలౌకికమేగాక, శాస్త్రముచేత తెలుపుటకు ఈనామము 'గుహాయాం స్థితాఽంబా' అని గుహయందున్న జనని అని ఛాయారూపము అనియు శ్రు. "సత్యంజ్ఞానమనన్తం బ్రహ్మ, యోవేదనిహితంగుహాయాం పరమేవ్యోమన్" ఇతి. కుమారస్వామికి తల్లి అనియు భావము. (త్ర్యశీతిరము.)

౭౦౭. గుహ్యరూపిణ్యై నమః.

తా. రహస్యమైన స్వరూపముగలదనియు, సకలప్రపంచమందుఁ గలవస్తువుల వలెను కంటికి అగుపడునది కాదనియు, జ్ఞానదృష్టికి ప్రత్యక్షముగానుండినదనియు, జడ స్వభావమైన నామరూపములు జగత్తునందు ప్రతిపదార్థమందును విచారించి చూచిన పుడు ఆయావస్తువులయర్థముగల సత్తాస్వరూపమంతయు పరాశక్తిస్వరూపమనియు, ఆస్తత్వావేజ్ఞానపుడు శరీరాదులు జడములనియు, ప్రాణమనునది బ్రహ్మవస్తువనియు, అది విచారణవలనగాని తెలియదనియు; రహస్యముగానున్నదనియు చెప్పిరి. సూతసంహిత:—

"గురుమూర్తిధరాం గుహ్యాం గుహ్యవిజ్ఞానరూపిణీం; గుహ్యభక్తజనప్రీతాం గుహయాం నిహితాం నుమః." గుహ్యోపనిషత్స్వరూపమని భావము. (పంచాశీతిరము.)

౭౦౮. సర్వోపాధివినిర్ముక్తాయై నమః.

తా. శాస్త్రము భేదరూపమును అభేదరూపమును కూడ చెప్పుచున్నందున దాని వలన అద్వైతసిద్ధికలుగనేఅదని ఈనామమువలన తెలియుచున్నది. ఈద్వైతాద్వైత ములు ఉపాధినిబట్టి కలుగుచున్నవి. ఉపాధిరహితమైనపుడు భేదాభేదములు రెండును లేవు గనుక సకలోపాధులకును శ్రీదేవి ముందున్నదని భావము. ధర్మాధర్మసంబంధము లేనిదనియు, ఇట్టిభేదము వ్యవహారముచేతనే కలిగినదనియు, శుక్తియందు రజతభ్రమ కలిగినట్లు శుక్తియందు రజతాదాత్మ్యము ఎట్లులేదో అటులనే ఉపాధులందు బ్రహ్మ తాదాత్మ్యము లేదు. 'స్ఫటికకాహిత్యవత్', వస్తుసాన్నిధ్యమునుబట్టి స్ఫటికము రక్త నీలాదికాంతులు గలదగుచున్నది. అటులనే సర్వాధారబ్రహ్మమందు అవిద్యాసంస్కా రముచేత సకలభేదకల్పన కలిగెనని భావము. (అష్టాశీతిరము.)

౭౦౯. సదాశివపతివ్రతాయై నమః.

తా. పైనిచెప్పిన నామములవలన పరిచ్ఛేదముగల శక్తిరూపత్వము శ్రీదేవికి సిద్ధించుచున్నదనే భ్రమనునిరసించుటకొఱకు ఈనామము కలిగినది. పరాశక్తికిప్రతియుగ మందును ప్రతిజన్మమందును శివుఁడే భర్త అను నియమము గలదిగాన 'సదాశివ పతి వ్రతా' అని నామము కలిగినది. ఇందువలన సదాశివునికి సచ్చిదానందలక్షణములు గలవు, శ్రీదేవియు తనభర్తతో సమానధర్ములుగలదనియు, ఎట్లు సకలపురుషులు శివ స్వరూపులో అటులనే సకలస్త్రీలు శక్తిస్వరూపిణులు. సగుణమందును నిర్గుణమందును గూడ తనభర్తతో సమానధర్ములు గలదియని భావము. (అష్టాశీతిరము.)

౭౧౦. సంప్రదాయేశ్వర్యై నమః.

తా. శ్రీవిద్యాక్రమము సగుణము పరంపరాగతమై తేలసిగొనవలెననియు, నిర్గుణబ్రహ్మమందు వియ దాదులు ఎట్లు కల్పింపఁబడినవో అటులనే ధర్మియగు పురుషునియందు వియదాదులు కల్పించినట్లు ధర్మమైన శక్తియందును అంతకల్పనయు కలదు గాన శివశక్తులకు ధర్మ ధర్మి భావము కలిగినను బ్రహ్మత్వము సమానమని, సంప్రదాయక్రమముగా తెలుసుకొన తగినది, గాని గ్రంథపఠనావలోకనశ్రవణాదులవలన బ్రహ్మజ్ఞానము కలుగనేరదనియు, అట్టి గురుసమ్ప్రదాయము లక్షింపఁజేయునట్టి ప్రభ్వియని భావము. (షడశీతిరము.)

౭౧౧. సాధ్వ్యై నమః

తా. అగ్నికి దాహకశక్తి ఎట్టిధర్మమో ఈశ్వరునకు పరాహంతాశక్తి అట్టి ధర్మముగా నున్నది. బ్రహ్మముకంటె తాను భిన్నుడనను జ్ఞానానుభవము గలదానికే నేను వేరుకాను. బ్రహ్మమే నేను అని నిశ్చయజ్ఞానము తెరిగికలుగుట శక్తిధర్మము. సాధ్వీశబ్దము పూర్ణవాచకము అట్టిస్వరూపము కలదని భావము. (ద్వ్యక్షరము.)

౭౧౨. శ్వై నమః.

తా. ఈ అనునది స్వరములు ౧౬. వీనిలో నాలుగవస్వరము ప్రథమావిభక్తి. ఈబీజను బిందుయుక్తమైనపుడు కామకలాస్వరూపము కేవలతురీయశక్తిస్వరూపము. సంహితలందు ఈకామకల చాలవర్ణింపబడినది. శక్తిప్రణవములగు మాయాబీజ లక్ష్మీబీజ కామరాజాదిబీజములందు ఈతురీయస్వరసంయోగమువలననే ఆబీజములకు ప్రణవ సంజ్ఞ కలిగినదని కామకలాస్వరూపమని భావము. (ఏకాక్షరము.)

౭౧౩. గురుమండలరూపిణ్యై నమః

తా. పూర్వముచెప్పిన కామకలాస్వరూపనిరూపణము చేయుట ఇతరులకు అశక్యమైనందున ఆట్టిపరాశక్తియొక్క ముఖతః గ్రహించియే అనుసంధానము చేయవలెను గాన గురుస్వరూపముగా పరాశక్తి పుణ్యపురుషులకు అనుగ్రహించుచున్నందున శ్రీదేవి గురుమండలస్వరూపముగా నున్నదని చెప్పిరి. పరశివాది స్వస్వగురుపర్యంతము గురుమండలమనంబడును. అందు దివ్యౌఘసిద్ధౌఘ మానవౌఘములుగలవు. బ్రహ్మ విష్ణు రుద్రులు దివ్యౌఘమనియు, సనకవసిష్ఠాదులు సిద్ధౌఘమనియు, వ్యాసాది స్వస్వగురుపర్యంతము మానవౌఘమనియు గ్రహించునది. ఈ ఓఘత్రయము శ్రీదేవియొక్క స్వరూపమనియు, శ్రీవిద్యారహస్యము కర్ణోపదేశపరంపరగా అవిచ్ఛిన్నముగా వచ్చుచున్నదనియు, పుస్తకములు చూచి గ్రహింపగూడదనియు శాస్త్రాభిప్రాయము. 'కర్ణాత్కర్ణోపదేశేన సంప్రాప్తమవనీతలే' ఇతి (అష్టాక్షరము.)

౭౧౪. కులోత్తీర్ణాయై నమః

తా. అట్టిరహస్యమైన బ్రహ్మస్వరూపమును నాలుగునామములచేత వర్ణించుచున్నారు.—కులమనగా ఇంద్రియసమూహము. దానిని అతిక్రమించినదనియు, ఇంద్రియములచేత గ్రహింప శక్యముకానిదనియు, మూలాధారాద్యాజ్ఞాంతము తూటత్రి

యము తదుపరి ద్వాదశాంతము తురీయకూటము గాన, అట్టి తురీయస్వరూపమని భావము. (చతురక్షరము.)

౭౧౫. భగారాధ్యాయై నమః.

తా. భగుడనగా సూర్యుడు. ఆసూర్యునిచేత ఆరాధింపబడుచున్నదని, లేక సూర్యమండలమందు ఉపాసింపదగినదని భావము. (చతురక్షరము.)

౭౧౬. మాయాయై నమః.

తా. ప్రసిద్ధముగా ఎల్లరయనుభవములోనున్నను ఇట్టిదని నిర్ణయింపశక్యముగాని శక్తి మాయ అనిపించుకొనును గాన శ్రీదేవి సకల జగన్నిర్మాణసామర్థ్యము గలశక్తి స్వరూపమని భావము. (ద్వ్యక్షరము.)

౭౧౭. మధుమత్యై నమః.

తా. శ్రీదేవి పుష్పాసవమందు ప్రీతిగలదనియు; మధుమతీఅనే మంత్రదేవతా స్వరూపమనియు; భావనాతీతులగు పరమహంసలు కూడ సప్తభూమికల నతిక్రమించుట ఆవశ్యకము గాన ఆసప్తభూమికలలో తుర్యాతీతావస్థ మధుమతి యనంబడును. అట్టితుర్యాతీత మగు 'మధుమతి' స్వరూపమని భావము. (చతురక్షరము.)

౭౧౮. మహ్యై నమః.

తా. శ్రీదేవి అట్టిరహస్యస్వరూపమైనను ప్రసిద్ధముగానున్న భూరూపముగా నున్నదని భావము. (ద్వ్యక్షరము.)

౭౧౯. గణాంబాయై నమః

తా. ప్రమథాదిగణములకుగాని గణపతికిగాని తల్లి అని భావము. (త్ర్యక్షరము.)

౭౨౦. గుహ్యకారాధ్యాయై నమః

తా. గుహ్యకులు దేవతావిశేషులలకు నొక భేదము. వారిచేత పూజింపబడుచున్నదనియు, గుహ్యమనగా పంచకోశాంతర్వర్తిస్థానము శిరోమధ్యమందు నాద్వాదశాంతస్థిత

స్థానమండు సహస్రారాంతర్గత చంద్రమండలమందు ఆరాధింపఁబడినదనియు భావము. (పంచాక్షరము.)

229. క్రోమలాంగ్యై నమః.

తా. శ్రీదేవి అతిమృదువైన శరీరముగలదని భావము. (చతురక్షరము.)

230. గురుప్రియాయై నమః.

తా. స్వస్వగురుపత్నీస్వరూపురాలనియు, విపుణ్యపురుషులు అర్హులైన శిష్యులకు మంత్రదీక్షాదానము చేయుచు గురువులనిపించుకొనుచున్నారో వారియందు ప్రేమగలదనియు, సర్వగురువు ఈశ్వరుఁడుగాన సదాశివుని భార్య అనియు భావము. (చతురక్షరము.)

231. స్వతంత్రాయై నమః.

తా. సృష్ట్యాదికృత్యములకు అన్యాపేక్ష లేకయే స్వతంత్రురాలనియు, బ్రాహ్మణార్హమైన శివిద్యాతన్త్రమునకు స్వతన్త్రతన్త్రమనియు, శ్రీచక్రమునకు సిద్ధవజ్రమని ప్రసిద్ధిఅనియు, అట్టి సిద్ధవజ్రస్వతన్త్రతన్త్రస్వరూపమని భావము. (త్ర్యక్షరము.)

232. సర్వతన్త్రేశ్యై నమః.

తా. శివిద్యాతన్త్రములు 64 నాలుగు, తక్కిన శాంబరాదితన్త్రములు అనేకములు గలవు. సకలతన్త్రములకును శక్తిస్వరూపముగా ప్రభ్వియై ఉన్నదనియు భావము. (పంచాక్షరము.)

233. దక్షిణామూర్తిరూపిణ్యై నమః.

తా. సనకసనందనాది మహర్షులు బ్రహ్మజ్ఞాననిశ్చయమును తెలిసికొనలేక సంశయాత్ములై బ్రహ్మస్వరూపమైన పరమేశ్వరుని ప్రార్థింపఁగా ఈశ్వరుఁడు భాండీరమనువట పృక్షమూలమందు దక్షిణాభిముఖముగా పది యారువత్సరములవయస్సుతో తురీయానుభవయుక్తముగా గురుస్వరూపముగా శిష్యులైనఋషులకు ప్రత్యక్షమైరి. వారు మౌనము చిన్ముద్రతో దర్శనమియ్యగానే శిష్యులసంశయములు నశించి బ్రహ్మజ్ఞానోదయమైనది. వారు సర్వలోకగురువులు. వారి యవతారము బ్రహ్మస్వరూపము గనుక పరాశక్తియే ఆ స్వరూపముగా అవతరించినదని భావము. (అష్టాక్షరము.)

234. సనకాదిసమారాధ్యాయై నమః.

తా. అట్లు గురుస్వరూపముగా దర్శనమియ్యగానే సనకాదిఋషులు జ్ఞానయుక్తులై దక్షిణామూర్తిస్వరూపముగా తమఇష్టదేవత ప్రత్యక్షమైనదని భావించి పూజించిరి. (అష్టాక్షరము.)

235. శివజ్ఞానప్రదాయిన్యై నమః.

తా. స్పందశక్తియగువిమర్శశక్తివలన శివజ్ఞానము బ్రహ్మజ్ఞానము స్వస్వరూపజ్ఞానము కలుగుచున్నందున అట్టిజ్ఞానము నిచ్చునదియని భావము. యోగవాసిష్ఠే:— 'స్పందేనలక్ష్యతే వాయుర్వహ్నిశ్చోష్ణ్యేన లక్ష్యతే, చిన్మాత్ర మమలంశాంతం శివ ఇత్యుదితంతుయత్, తత్స్పందమయశక్త్యైవ లక్ష్యతేనాన్యథాకిలేతి' అనిని 'జ్ఞానప్రదాయిని అనియు; వారాహీ:— "లిఙ్గమూర్తిం ప్రకల్ప్యా వీతాపి శోఽపిసిద్ధ్యంతి యోరుద్రంవేత్తి తత్త్వత" ఇతి. (అష్టాక్షరము.)

236. చిత్కళాయై నమః.

తా. సదాశివుఁడను కలారూపముగా అఖండాకారబ్రహ్మముయొక్క ఏకదేశమయిన అంశము విశక్తికలదో అది చిత్కళ అని భావము. 'చిత్తేషు చిత్కళానామశక్తిస్సర్వశరీరిణా' మితి. (త్ర్యక్షరము.)

237. ఆనందకలికాయై నమః.

తా. పూర్వనామమువలెనే పరబ్రహ్మయొక్క స్వల్పాంశము ఆనందకలగా ఉన్నదని భావము. (షడక్షరము.)

238. ప్రేమరూపాయై నమః.

తా. ప్రేమ అనఁగా స్నేహము, భక్తి. ఈరెండును పరాశక్తిస్వరూపములని భావము. ఈనామత్రయముచేత శ్రీదేవి సచ్చిదానంద స్వరూపమని భావము. (చతురక్షరము.)

239. ప్రియంకర్యై నమః.

తా. తనభక్తులకు ఇష్టమైన కోరికలను పూర్తిచేయునది యని భావము. (చతురక్షరము.)

231. నామపారాయణప్రీతాయై నమః.

తా. ఈ లలితాసహస్రనామపారాయణచేత శ్రీదేవి సంతోషించునని యు, నామపారాయణ అనగా అఆ-ఇఈ-మొదలగు స్వరములు 16-ను, కాదిహాంతమైన వ్యంజనములు 34-ను, ఈపంచాక్షరద్వర్ణములను పరాశక్తినామములుగా నున్నవి. అందు అచ్చు 16-ను విమర్శశక్తిస్వరూపములు. వ్యంజనములు 34-గును ప్రకాశాంశములు. ఈప్రకాశాంశ విమర్శల సంయోగముచేతను 1023 యిరువదిమూడు వేలయేడువందల ముప్పదియాఱు నామములగును. మాతృకావివేకే:—

"ఆ ఈపల్లవితైః పరస్పరయుతైర్విశ్లిక్రమాద్యక్షరైః,
కాదిహాంతగతైస్స్వరాదిభి రథఖ్యైశ్చతైస్సస్వరైః,
నామానిత్రిపురే భవంతి ఖలు యాన్యంత్యంతగోప్యాని తే,
తేభ్యో భైరవపత్ని వింశతిసహస్రేభ్యః పరేభ్యోనమః.

దేవీభాగవతే, తృతీయస్కంధే:—

"అకారాది క్షకారాన్తై స్స్వరైర్వ్యక్తైస్తు యోజితైః,
అసంఖ్యేయాని నామాని భవంతి రఘునందనేతి."

ఏతన్నామపారాయణక్రమంతు—

'దినతోవారతో వక్ష్యే న్యాసం తత్త్రింశతా దినైరిత్యాదినా.' తదిదం "నామపారాయణాఖ్యం కర్మ ఉక్తం.—

మా మర్చయతు వా మూవా విద్యాం జపతు వానవా,
కీర్తయే న్నామసాహస్ర మిదం మత్ప్రీతయే సదా."

అని చెప్పబడియుండుటచేత నామపారాయణము, శ్రీదేవికి పరమ ప్రీతికరమని భావము. (అష్టాక్షరము.)

233. నందివిద్యాయై నమః.

తా. నందికేశ్వరునిచేత ఉపాసింపబడిన మంత్రస్వరూపురాలు. (చతురక్షరము.)

234. నటేశ్వర్యై నమః.

తా. ప్రతిప్రదోషకాలమందును సాంబమూర్తి చిదానందయుక్తుడై తాండవము చేయును. అట్టి శివతాండవమునకు శ్రీదేవి ప్రత్యేకానుండి చిద్విలాసముగా వినోదించుచుండగా దేవీసన్నిధానమందు శివతాండవము ప్రదోషకాలమందు అనుదినము జరుగుచుండునని భావము. (చతురక్షరము.)

235. మిథ్యాజగదధిష్ఠానాయై నమః.

తా. మిథ్యాభూతమైన జగత్తునకు అధిష్ఠానకారణముగా నున్నదని, రజతభ్రమకు శుక్తి అధిష్ఠానకారణము, నీలపీతాదిపర్ణములకు స్ఫటికము, సర్పభ్రమకు రజ్జువు, చోరభ్రమకు స్థాణువు, జగద్భ్రమకు బ్రహ్మమే కారణము గాన అట్టిస్వరూపమే శ్రీదేవియని భావము. (అష్టాక్షరము.)

236. ముక్తిదాయై నమః.

తా. తనభక్తులకు మోక్షలక్ష్మిని ఇచ్చునదని భావము. (అష్టాక్షరము.)

237. ముక్తిరూపిణ్యై నమః.

తా. బ్రహ్మసాక్షాత్కారము, స్వాత్మజ్ఞానస్వరూపము, ముక్తిభేదవాచ్యము, అవిద్యానివృత్తి జ్ఞానముచేతనే కలుగుచున్నది. శ్రు. "అజ్ఞానేనావృతం జ్ఞానమిత్యాదినా. స్వస్వరూపజ్ఞానమే" ముక్తిగనుక, అట్టిజ్ఞానమే శ్రీదేవిస్వరూపమని భావము. (పంచాక్షరము.)

238. లాస్యప్రియాయై నమః.

తా. శ్రీదేవికి నృత్యమందు విశేషప్రీతిగలదని భావము. (చతురక్షరము.)

239. లయకర్యై నమః.

తా. శ్రీదేవి జగత్ప్రళయకాలమందు జగత్తును లయముచేయునదనియు, 'దశధ్యానసమాలయః' అనున్యాయమున జీవబ్రహ్మైక్యకాలము చిత్తవృత్తివిశేషము తురీయాతీత పంచమదశానుభవము లయమని శ్రీదేవి అట్టిలయమును చేయునదని భావము. (చతురక్షరము.)

240. లజ్జాయై నమః.

తా. శ్రీదేవి లజ్జాస్వరూపురాలని యా దేవీ 'సర్వభూతేషు లజ్జారూపేణ సంస్థి తా' ఇతివచనాత్. (చతురశ్రము.)

౭౪౧. రమ్భాదివన్దితాయై నమః.

తా. శ్రీదేవి రంభా ఊర్వశి మొదలగు అప్సరస్త్రీలచేత పూజింపబడుచున్న దని భావము. (షడశ్రము.)

౭౪౨. భవదావసుధావృష్ట్యై నమః.

తా. సంసారమను నగ్నివాహోత్రము నుపశమింపఁజేయుటకు శ్రీదేవి అమృత వర్షమువంటిదని భావము. (అష్టాశ్రము.)

౭౪౩. పాపారణ్యదవానలాయై నమః.

తా. శ్రీదేవి పాపములను అరణ్యమునకు వనవహ్నివలె నుండునదని భావము. (అష్టాశ్రము.)

౭౪౪. దౌర్భాగ్యతూలవాతూలాయై నమః.

తా. దరిద్రమను తూలరాశికి (దూదిసమూహమునకు) వెనుగాలివంటిది. అనఁగా దరిద్రమును దూరముగాఁ దొలఁగించునదని భావము. (అష్టాశ్రము.)

౭౪౫. జరాధ్వాన్తరవిప్రభాయై నమః.

తా. ముదిమియను గాఢాన్ధకారమునకు సూర్యునివంటిదని భావము. (అష్టాశ్రము.)

౭౪౬. భాగ్యాబ్ధిచన్ద్రికాయై నమః.

తా. భాగ్యమను సముద్రమునకు శ్రీదేవి చంద్రకాన్తివంటిది. (షడశ్రము.)

౭౪౭. భక్తచిత్తకేకిఘనాఘనాయై నమః.

తా. భక్తులచిత్తములను నెమిళ్లను మేఘసమూహమువంటిదని భావము. (దశాశ్రము.)

౭౪౮. రోగపర్వతదమ్భోళయే నమః.

తా. శ్రీదేవి రోగములను పర్వతములకు వజ్రాయుధమువంటిదని భావము. (అష్టాశ్రము.)

౭౪౯. మృత్యుదారుకుఠారికాయై నమః.

తా. మృత్యువను వృక్షమునకు గండ్రగొడ్డలివంటిది. (అష్టాశ్రము.)

౭౫౦. మహేశ్వర్యై నమః.

తా. శ్రీదేవి సకలబ్రహ్మాండమునకును ప్రభ్వి యని భావము. (చతురశ్రము.)

౭౫౧. మహాకాళ్యై నమః.

తా. మృత్యువునుకూడ నశింపఁజేయునది గనుక మహాకాళి అనియు, అట్టి స్వరూపము గలది; ఉజ్జయినీ పీఠాధీశుఁడగు మహాకాలుని పట్టమహిషియగు మహాకాలి యొక్క స్వరూపిణి యని భావము. (చతురశ్రము.)

౭౫౨. మహాగ్రాసాయై నమః.

తా. 'యస్య బ్రహ్మ చ క్షత్రం చ ఉభే భవతి ఓదనే' యను శ్రుత్యనుసారము. బ్రహ్మక్షత్రములు రెండును పరమేశ్వరునకు అన్నస్థానములుగా నున్నవి. కనుక తచ్ఛక్తిస్వరూపిణి యగు లలితాంబికకుగూడ బ్రహ్మక్షత్రములు రెండును అన్నములే యగును. కావున అట్టి గొప్ప కబళముగలదని భావము. (చతురశ్రము.)

౭౫౩. మహాశనాయై నమః.

తా. ప్రళయకాలమందు చరాచరరూపప్రపంచమును నశింపఁజేయునదని భావము. (చతురశ్రము.)

౭౫౪. అపర్ణాయై నమః.

తా. శ్రీదేవి పార్వతీస్వరూపురాలని భావము. (త్ర్యశ్రము.)

౭౫౫. చణ్డికాయై నమః.

తా. శ్రీదేవియందు భక్తిలేనివారిమీఁద కోపించునది యని భావము. (త్ర్యశ్రము.)

2౫౬. చణ్డముణ్డాసురనిషూదిన్యై నమః.

తా. శ్రీదేవి చండుఁడు ముండుఁడు అను రాక్షసులను దుర్గారూపమునఁబొంది సంహరించినదని భావము. (దశాక్షరము.)

2౫౭ క్షరాక్షరాత్మికాయై నమః.

తా. క్షరమనఁగా సకలభూతములు, అక్షరమనఁగా కూటస్థుఁడు. నాశముకలదనియు, నాశము లేనిదనియు, ఈఉభయమును పరదేవతాస్వరూపమే అని భావము. (షడక్షరము.)

2౫౮. సర్వలోకేశ్యై నమః.

తా. చతుర్దశభువనములకును ప్రభ్వి యనిభావము. (పంచాక్షరము.)

2౫౯. విశ్వధారిణ్యై నమః.

తా. శ్రీదేవి సకలప్రపంచమును భరించినదని, ఆధారముగా నున్నదని దానికి భావము. (పంచాక్షరము.)

2౬౦. త్రివర్గదాత్ర్యై నమః.

తా. శ్రీదేవి ధర్మార్థకామములను ఇచ్చునది యనిభావము. (పంచాక్షరము.)

2౬౧. సుభగాయై నమః.

తా. లోకత్రయమందునుగల చరములందును అచరములందును ఉండిన సౌభాగ్యము శ్రీదేవిస్వరూపమని పద్మపురాణవచనము. అచరగతంతు:—"ఇక్షువస్తురాజిశ్చ నిష్పావాజీరధాన్యకే, వికారవచ్చగోక్షీరం కుసుంభం కుంకుమంతథా.లవణంచేతి సౌభాగ్యాష్టకం స్థావరమున్యత" ఇతి. చరాను:—సువాసిన్యాఁ ప్రసిద్ధాఏవ; కించ తత్రైవ:—"త్రివిష్టపసౌభాగ్యమయీం భుక్తిముక్తిప్రదామమాం, ఆరాధ్యసుభగాంభక్త్యా నారీవాకిన్నవిందతి" ఇతి. లేక, శ్రీకామమాహాత్మ్యవీర్యయత్నకీర్త్యాదయోభగపదవాచ్యాఃి, ఈ గుణములు భగశబ్దార్థములు గలవి గాన 'సుభగా' అనేనామము సిద్ధించినది అని. "భగమైశ్వర్యమాహాత్మ్యజ్ఞానవైరాగ్యయోనిషు, యశోవీర్యప్రయత్నేచ్ఛా శ్రీధర్మరవిముక్తిషు." ఇతివిశ్వాఃి; లేక సూర్యునియందుగల సకలధర్మములును శ్రీదేవిస్వరూపములని భావము. (త్ర్యక్షరము.)

2౬౨. త్ర్యంబకాయై నమః.

తా. శ్రీదేవి చంద్ర సూర్యాగ్ని మండలములనే మూఁడనేత్రములుగలదని భావము. (త్ర్యక్షరము.)

2౬3. త్రిగుణాత్మికాయై నమః

తా. శ్రీదేవి సత్వరజస్తమోగుణమేళితస్వరూపము గలది. (పంచాక్షరము.)

2౬౪. స్వర్గాపవర్గదాయై నమః.

తా. స్వర్గమనఁగా క్షయస్వభావసుఖముగలది, స్థిరమైన అపవర్గమనఁగా మోక్షసుఖము; ఈద్వివిధసుఖము నొసంగునది. (షడక్షరము.)

2౬౫. శుద్ధాయై నమః.

తా. శ్రీదేవి అవిద్యారాహిత్యమైనది గనుక నిర్మలమైనదని భావము. (ద్వ్యక్షరము.)

2౬౬. జపాపుష్పనిభాకృత్యై నమః.

తా. శ్రీదేవి మంకెనపుష్పముతో సమానమైన ఎఱ్ఱనికాంతిగలదని భావము. (అష్టాక్షరము.)

2౬౭. ఓజోవత్యై నమః.

తా. ఇంద్రియసామర్థ్యముగలది. "జీజస్తేజసిధాతూనా మవష్టంభప్రధానయోఃి, జీజోబలేచ దీప్తేచేతి విశ్వఃి." (చతురక్షరము.)

2౬౮. ద్యుతిధరాయై నమః.

తా. శ్రీదేవి విశేషమైనకాంతిని ధైర్యమును భరించినదని భావము. (చతురక్షరము.)

218. యజ్ఞరూపాయై నమః.

తా. శ్రు. 'యజ్ఞోవైవిష్ణుః' అను శ్రుతివలన విష్ణుస్వరూపమనియు, ప్రసిద్ధమైన యాగస్వరూపమనియు భా. రహస్యామ్నాయే:—'ఇంద్రియద్వారసంగ్రాహ్యాః గర్భాద్యా రాత్మదేవతాం, స్వయంభక్త్యాసహారాధ్య జ్ఞాతస్సోఽయం మహామఖ. ఇతి' ఇంద్రియద్వారములచే గ్రహింపఁబడే గంధాదులచేత ఆత్మదేవతను భక్తితో ఆరాధించుటయే మహామఖమను నియమమున అట్టి అంతర్యాగస్వరూపమని భావము. (చతురశ్రము.)

219. ప్రియవ్రతాయై నమః.

తా. సకలవ్రతములందును శ్రీదేవి ప్రీతిగలదని భావము. (చతురశ్రము.)

220. దురారాధ్యాయై నమః.

తా. ఇంద్రియచాంచల్యము గలవారిచేత ఆరాధించుటకు శక్యముకానిదని భావము. (చతురశ్రము.)

221. దురాధర్షాయై నమః.

తా. అస్వాధీనమైన ఇంద్రియములుగలవారికి స్వాధీనము కానేఱదని భావము. (చతురశ్రము.)

222. పాటలీకుసుమప్రియాయై నమః.

తా. శ్వేత రక్త వర్ణములు కలసినది పాటలీపుష్పము. అందు శ్రీదేవి మిక్కిలి ప్రీతిగలదని భావము. పాటలి అని వృక్షవిశేషము. 'శీవృక్షే శంకరోదేవః పాటలాయాస్తు పార్వతీ' ఇతినియమాత్. (అష్టాశ్రము.)

223. మహాత్రయై నమః.

తా. శ్రీదేవి పరిమాణ రహితాకారముగలదని భావము. (త్ర్యశ్రము.)

224. మేరునిలయాయై నమః.

తా. "భూమధ్యమందున్న ప్రసిద్ధమైన మేరుపర్వతమందు స్థానముగా గలదనియు, శ్రీచక్రమధ్యబిందువు మేరుసంజ్ఞ కలది. అచట స్థానముగా గలదనియు, పంచదశనిత్యాస్థానములు శ్రీదేవి చుట్టునున్నవనియు, ఆదియే పరాశక్తిస్థానమనియు, శారీరమందు ద్వాదశస్థానమనియు, మధ్యబిందువు మేరువనియు, అచట నివసించునదనియు భావము. శ్లో. 'జ్ఞానార్ణవే భూమిశ్చంద్రశివోమాయా శక్తికృష్ణధ్వమాదనౌ, అర్ధచంద్రశ్చ బిందుశ్చ నవార్ణోమేరురుచ్యతే' ఇతి. ఈవచనమందున్న త్రిస్త్రిదివర్ణములు కలసినబీజము మేరు మంత్రమని సంకేతము. శ్రీదేవి ఆమంత్రాధిదేవతనియు, శ్రీచక్రమందు బీజన్యాసమందుఁగల భేదముల ననుసరించి భూప్రస్తారము కైలాసప్రస్తారము మేరుప్రస్తారము అని ప్రస్తారత్రయము. సనకాదిసంహితలందు ప్రసిద్ధముగా నున్నది. అందు శ్రీచక్రమందుఁగల షోడశదళకమలమందు షోడశస్వరములను షోడశనిత్యలుగా భావించుటయు, అష్టదళమందు అష్టవర్గులను మన్వాదికమందు సనకాదులు ఆరోహణక్రమముగా లిఖించినపుడు భూప్రస్తారమనియు, అష్టదళమందు రెండేసిస్వరములచొప్పున వేసి మన్వాదికమందు కాదులను ఆరోహణక్రమములిఖించినపుడు కైలాసప్రస్తారమనియు, అష్టకోణమందు రెండేసిస్వరములు చొప్పున షోడశస్వరములనువ్రాసి అంతర్దశారమునుండి కాదులను అవరోహణక్రమముగా లిఖించినపుడు మేరుప్రస్తారమనియు, సనకాదిసంహితలందు ప్రస్తారత్రయనిర్ణయము గలదు గాన అందు మేరుప్రస్తారమందు శ్రీదేవి సాన్నిధ్యమని అభిప్రాయము. (పంచాశ్రము.)

225. మందారకుసుమప్రియాయై నమః.

తా. మందార మనఁగా దేవతరువుగాని ప్రసిద్ధమైన మందారపుష్పముగాని శ్వేతార్కపుష్పముగాని యగును. వానియందు ప్రీతిగలదని భావము. (అష్టాశ్రము.)

226. వీరారాధ్యాయై నమః.

తా. వీరులనఁగా ఇంద్రాదులుగాని బ్రహ్మ విష్ణు రుద్రులుగాని యగుదురు. వీరిచే ఆరాధింపఁ బడునదియని భావము. శ్లో. "అహమి ప్రళయం కుర్వ న్నిదమః ప్రతియోగినః, పరాక్రమంపరోభూత్తే స్వాత్మానమశివావహ" మితి. మహావాక్యార్థానుభవము గలవారు వీరులు అట్టివీరులచేత ఆరాధింపఁబడునదని భావము. (చతురశ్రము.)

227. విరాడ్రూపాయై నమః.

తా. ప్రకాశమానమైన నిశ్వరూపము, విరాడ్రూపము గలదనిభావము.
(చతురక్షరము.)

228. విరజసే నమః.

తా. రజోగుణ సంపర్కరహితమైన శుద్ధసత్వస్వరూపురాలని భావము.
(త్ర్యక్షరము.)

229. విశ్వతోముఖ్యై నమః.

తా. విశ్వమంతటను ముఖములు గలదని భావము. శ్రు. "విశ్వతశ్చక్షురుత విశ్వతోముఖమితి." (పంచాక్షరము.)

230. ప్రత్యగ్రూపాయై నమః.

తా. ప్రతికూలమును బొందించునదిగాన ప్రత్యక్ ఇంద్రియములను విషయోన్ముఖమును బొందించుట బహిర్ముఖము పరాఙ్ముఖము దానికి ప్రతికూలముగా అంతరాత్మోన్ముఖత్వమును బొందించుట ప్రత్యక్ అట్టి ప్రత్యక్స్వరూపమని భావము. శ్రు. "పరాంచిఖానివ్యతృణత్స్వయం భూస్తస్మాత్పరాఙ్ పశ్యతి నాన్తరాత్మ"న్నిది. ప్రత్యగవలోక్యమానస్వరూపమని భావము. (చతురక్షరము.)

231. పరాకాశాయై నమః.

తా. ఉత్కృష్టమైన ఆకాశస్వరూపమని బ్రహ్మజ్ఞానస్వరూపమని భావము. శ్రు. "ఆకాశ ఇతిహోవాచాకాశోహ్యేవైభ్యోజ్యాయానాకాశః." ఇతిచాన్దోగ్యే ఆకాశపదముచేత శ్రీదేవి పరబ్రహ్మమే అని భావము. 'పరమేవ్యోమన్పరిష్ఠిత' అను శ్రుతివలన సిద్ధమైన బ్రహ్మాండ పిణ్డాణ్డభేదముచేతన్ద్వాదశాన్తస్థానము పరాకాశస్థానముగా నున్నందున బ్రహ్మస్థానమనియు బ్రహ్మస్వరూపమనియు స్వచ్ఛన్దతన్త్రే. 'ద్వాదశాన్తరలాటోర్ధ్వం కపాలోర్ధ్వావసానకం, ద్వ్యఙ్గులోర్ధ్వం శిరోదేశాత్పరం వ్యోమ ప్రతిష్ఠిత'మితి. (చతురక్షరము.)

232. ప్రాణదాయై నమః.

తా. శ్రీదేవి ప్రాణాదిపంచవాయువులను ఇచ్చునదనియు, బ్రహ్మస్వరూపమనియు భావము. (త్ర్యక్షరము.)

233. ప్రాణరూపిణ్యై నమః.

తా. శ్రీలలితాదేవి ప్రతిభూతమందును ప్రాణస్వరూపముగా నున్నదనియు, ప్రాణస్వరూపమైన శ్వాసలవలననే కాలనిర్ణయము మేషాదికాలనిర్ణయము సూర్యచన్ద్రాదిగతినిర్ణయము జరుగుచున్నందున కాలము బ్రహ్మస్వరూపమని భావము.
(పంచాక్షరము.)

234. మార్తాండభైరవారాధ్యాయై నమః.

తా. కాలభైరవ ఆనన్దభైరవాద్యష్ట భైరవులలో మార్తాండ భైరవస్వరూపముగా పరాశక్తి ఉన్నదనిభావము. భైరవుడు ఏకసమయమందు రత్నమయవిగ్రహమందు శ్రీదేవిని ఆరాధింపగా సూర్యసమానకాంతి నిచ్చినందున మార్తాండసామము కలిగినది. ఆభైరవునకును శ్రీదేవికిని అభేదమని భావము. (అష్టాక్షరము.)

235. మన్త్రిణీన్యస్తరాజ్యధురే నమః.

తా. శ్యామలాంబయం దుంచబడిన రాజ్యభారము గలదని భావము.
(నవాక్షరము)

236. త్రిపురేశ్యై నమః.

తా. సర్వానందమయ చక్రేశ్వరి త్రిపురేశ్వరి గనుక శ్రీదేవి అట్టిస్వరూపము గలదని భావము. (చతురక్షరము.)

237. జయత్సేనాయై నమః.

తా. భండాసురాదిరాక్షసులను జయించిన సేనలుగలదని భావము.
(చతురక్షరము.)

238. నిస్త్రైగుణ్యాయై నమః.

తా. శ్రీదేవి గుణత్రయ వాసనారహితయనియు, గుణత్రయముకంటె పూర్వమున్నదనియు భావము. (చతురక్షరము.)

239. పరాపరాయై నమః.

తా. పరులు శత్రువులు, ఆపరులు మిత్రులుగనుక శత్రుమిత్రత్వభేదము లేనిదని భావము. పరమని అపరమని శబలత్వ శుద్ధత్వభేదమునేత బ్రహ్మము రెండువిధములుగా ఉన్నదని భావము. పరము అపరము పరాపరము అని మూడువిధములు. పరము శ్రీచక్రాదులందును, అపరము నిర్గుణము, జ్ఞానస్వరూపమును పొంది తుర్యాతీతావస్థాను భవము పరాపరమని ముక్తావస్థాస్వరూపమని భావము. (చతురక్షరము.)

౭౯౦. సత్యజ్ఞానానందరూపాయై నమః.

తా. సత్యమనఁగా త్రికాలాబాధ్యము. జ్ఞానమనఁగా ప్రకాశస్వరూపము. ఆనందమనఁగా ప్రేమస్వరూపము అని భావము. ఇదియే సచ్చిదానంద స్వరూపిణి యని భావము. (అష్టాక్షరము.)

౭౯౧. సామరస్యపరాయణాయై నమః.

తా. న్యూనాధికములులేని శివశక్తుల్లసామరస్యము స్థానమనియు, సామరస్య మందాసక్తికలదనియు, సామరస్యమే స్వరూపముగాఁగలదనియు, పరబ్రహ్మస్వరూపమని యు భావము. (అష్టాక్షరము.)

౭౯౨. కపర్దిన్యై నమః.

తా. కపర్దుఁడను నామముగల ఈశ్వరునిపత్నిగాన కపర్దిని యనునామము కలిగినదని భావము. (చతురక్షరము.)

౭౯౩. కళామాలాయై నమః.

తా. కళలనఁగా చతుష్షష్టి ౬౪ విద్యలు; ఈవిద్యలే పుష్పమాలవలె శ్రీదేవికి అలంకారముగా నున్నవని భావము. (చతురక్షరము.)

౭౯౪. కామధుక్ఫే నమః.

తా. తనభక్తులకు కోరికలనిచ్చుటకు శ్రీదేవి కామధేనువువంటిదనియు, కామ ధేనుస్వరూపముగా నున్నదని భావము. (చతురక్షరము.)

౭౯౫. కామరూపిణ్యై నమః.

తా. కామఁడనఁగా పరశివుఁడే. స్వరూపముగాఁ గలదనియు; శ్రు. 'సోఽకామయతబహుస్యాం ప్రజాయేయేతి' అనుశ్రుతిచేత సిద్ధమైన జగత్సృజనేచ్ఛగల ఈశ్వరస్వరూపిణి అనియు, యథేచ్ఛమైన రూపములుగలదనియం భావము. (పంచాక్షరము.)

౭౯౬. కళానిధయే నమః.

తా. శ్రీదేవి షోడశకళలకు స్థానమని, చంద్రస్వరూపిణి యని భావము. (చతురక్షరము.)

౭౯౭. కావ్యకళాయై నమః.

తా. కవులయొక్క కర్మకావ్యము, ఆది కావ్య,నాటక, నాటికా, బాణ,డిమ, ప్రహసనాదిభేదములు కలిగియున్నది. అట్టి కలాస్వరూపము పరాశక్తి అనియు కావ్యో త్పాదకప్రతిభయే కలాస్వరూపముగా నున్నదనియు, దాని విశేషముచేత కావ్యనిర్మాణ సామర్థ్యము కలుగుచున్నదనియు, "నాబుషిః కావ్యకర్తాస్యాత్" అను న్యాయము చేతను అట్టి ప్రతిభాస్వరూపిణి యని భావము. శుక్రాచార్యునియందు మృతసంజీవినీ విద్యాకలారూపముగా నున్నదనియు భావము. (చతురక్షరము.)

౭౯౮. రసజ్ఞాయై నమః.

తా. శృంగారాది నవరసములను గ్రహించునదనియు, రసనేంద్రియస్వరూపిణి అనియు, 'రసోవైసః.' అనేశ్రుతివలన బ్రహ్మానందరసస్వరూపిణి అనియు దానిని అనుభ వించుప్రజ్ఞానస్వరూపిణి అనియు భావము. (త్ర్యక్షరము.)

౭౯౯. రసశేవధయే నమః.

తా. శ్రీదేవి బ్రహ్మానందరసమునకు నిధివంటిదని భావము. (పంచాక్షరము.)

ఇతి శ్రీమత్పదవాక్యప్రమాణపారావారపారీణధురీణ సర్వతన్త్రస్వతన్త్ర త్రైలింగదేశస్థసమయాచారబీర్ణోద్ధారక ప్రకాశానందనాథగురు చరణారవింద సేవాపరాయణ సత్యానందనాథకరకమల సంజాతాన్తేవాసులును, కాశికసగో త్రోద్భవ భాగీరథీరాయశాస్త్రులవారిద్వితీయపుత్రులును జ్ఞానానందనాథదీక్షా

నామవిరాజితులును ఆగు బ్రహ్మశ్రీ సింహంభట్ల రామమూర్తిశాస్త్రులవారిచేత వ్రాయఁబడిన బ్రహ్మాండపురాణాన్తర్గతహయగ్రీవాగస్త్యసంవాదరూప శ్రీలలితాదివ్య సహస్రనామస్తోత్రమందు అష్టమశతకమునకు పరిమళమను సంజ్ఞగల ప్రతినామతాత్పర్యము సమాప్తము.

శ్రీ లలితా పరదేవతార్పణమస్తు.

శ్రీ రస్తు.

శ్రీ లలితాసహస్రనామావళి

నవమశతకము.

౮౦౧. పుష్టాయై నమః.

తా. షట్త్రింశత్తత్త్వములతోఁ గూడియున్నందున పుష్టా అనునామము కలిగినది. సర్వగుణములచేతఁగాని బ్రహ్మరసముచేతఁగాని పోషింపఁబడునదిగాన పుష్టా అని ప్రసిద్ధి. వ్యు. 'బ్రహ్మాయుష్మత్తద్బ్రహ్మణైరాయుష్మత్' ఇతి వ్యుత్పత్తేశ్చ. (ద్వ్యక్షరము.)

౮౦౨. పురాతనాయై నమః.

తా. శ్రీదేవి సకలమునకు ఆదియందున్నందున పురాతన యని భావము. (చతురక్షరము.)

౮౦౩. పూజ్యాయై నమః.

తా. శ్రీదేవి ఆదినుండి ఉన్నందున సమస్తజనులకు పూజింపఁదగినది. (ద్వ్యక్షరము.)

౮౦౪. పుష్కరాయై నమః.

తా. పుష్కరమను తీర్థస్వరూపమునియు, పుష్కరమను తీర్థరాజకాలవిశేషముగాన అట్టి కాలస్వరూపిణి యనిగాని భావము. (త్ర్యక్షరము.)

౮౦౫. పుష్కరేక్షణాయై నమః

తా. పద్మదళములవంటి నేత్రములుగలదని భావము. (పంచాక్షరము.)

౮౦౬. పరంజ్యోతిషే నమః.

తా. శ్రీదేవి-ఉత్కృష్టమైన బ్రహ్మస్వరూపతేజస్సనియు, ఇదియే సూర్యాగ్ని చంద్రాదితేజస్సులకు తేజస్సును ఇచ్చునదనియు భావము. శ్రు. నతత్ర సూర్యోభాతి న చంద్రతారకం నేమా విద్యుతో భాంతి కుతోఽయమగ్నిః;మనోజ్యోతిర్జుషతాం; వాచై వాయం జ్యోతిషాఽఽస్తే' ఇత్యాదిప్రయోగములున్నను ఆత్మజ్యోతియే పరంజ్యోతి యనిభావము. (చతురశ్రము.)

౮౦౭. పరస్మైధామ్నే నమః.

తా. ౧. పరంధామ అనఁగా, ఉత్కృష్టమైన తేజస్సని భావము. శ్రుతిః—న తత్ర చక్షుర్గచ్ఛతి న వాగ్గచ్ఛతి నో మనో, యద్ధత్వా న నివర్తంతే తద్ధామపరమంమమే"తి గీతావచనం:—'ధామశబ్దో ఆవస్థాపరః, తదతిక్రాంతం పరం ధామ' శ్రు. "త్రిషు ధామసు యద్భోజ్యం భోక్తా యశ్చ ప్రకీర్తితః, వేదైతదుభయం యస్తు సభుంజానోన లిప్యతే" ఇతి.

౨. జాగ్రత్స్వప్న సుషుప్తులనే అవస్థాత్రయమందుఁ గలసుఖదుఃఖములను ఎవఁడు అనుభవించుచున్నాఁడో, ఏజీవియో(?) ఆరెండును తెలుసుకున్నవాఁడు సాక్షి గనుక, ఆస్వరూపుఁడు తానని యు, స్థూలసూక్ష్మకారణశరీరములు తానుకానని ఎవరు తెలుసుకొనుచున్నారో వారు ప్రపంచవ్యవహారమందున్నను, సుఖదుఃఖానుభవము గల వారైనను, సాక్షిస్వరూపులు గాన, జీవన్ముక్తులని భావము. వీరే తురీయావస్థను పొందినవారు. శ్రుత్యంతరే:—"జాగ్రత్స్వప్నసుషుప్త్యాఖ్యం వేదధామత్రయంతుయః, సవివాత్తాన మద్వస్థ్యం దృశ్యంతస్మిన్స్వకల్పితం." తా. జాగ్రత్స్వప్నసుషుప్తులను వీసాక్షి తెలుసుకొనుచున్నాఁడో, అదియే ఆత్మయని గ్రహించవలెను. ఆది కంటికగపడదు. అగుపడు ప్రపంచమంతయు, దానియందు కల్పితమని భావము. ఆత్మ, సాక్షి, బ్రహ్మము, తురీయావస్థ ఇవన్నియు ముక్తిస్థానమునకు నామములు. ఒకవస్తువుపేర్లు, తక్కినప్రపంచమంతయు దానియందు కల్పితముగా నున్నదని తెలుసుకోవలెను. అట్లు తెలసికొనువాఁడు సాక్షిగాన, సాక్షిని నేననువాఁడు జీవన్ముక్తుఁడు బ్రహ్మస్వరూపుఁడుగా నున్నాఁడని, శ్రుతిభావము. (చతురశ్రము.)

౮౦౮. పరమాణవే నమః.

తా. శ్రీదేవి పరమాణుస్వరూపురాలని భావము. దృగ్గోచరములయిన వస్తువులన్నియు, అణువుకంటె పెద్దవి. అన్నిటికన్న చిన్నది అగుపడనిది అణువు. దానికంటె చిన్నది. పరమాణువు గనుక ఆత్మ పరమాణుస్వరూపమనియు భావము.

శ్రు. 'అణోరణీయాన్మహతో మహీయానితి', బ్రహ్మముపరమాణువుకంటెచిన్నదియు, పెద్దవస్తువులగు ఆకాశము వాయువు భూమి వీనికంటె పెద్దది. అనఁగా పరమాణువులో నిమిడియున్నందున ఆంతకంటె చిన్నదనియు, ఆకాశాదులు ఆత్మలోపల పరమాణువుల వలెను అనేక బ్రహ్మాండములున్నందున అన్నిటికంటె పెద్దదనియు భావము. (చతురశ్రము.)

౮౦౯. పరాత్పరాయై నమః.

తా. పరమనఁగా ఉత్కృష్టము. బ్రహ్మ, విష్ణు, రుద్రులు వీరికంటె ఉత్కృష్టమనియు, బ్రహ్మవైవర్తే:—"తస్య బ్రహ్మస్వరూపస్య దివారాత్రిశ్చయద్భవేత్, తత్పరం నామ తస్యార్థం పరార్ధ మభిధీయతే.నఈశ్వరస్య దివస స్తావతీ రాత్రిరుచ్యతే.స్థూలాత్ స్థూలతమ స్సూక్ష్మాద్యస్తుసూక్ష్మత మోమతః.నతస్యాస్తిదివారాత్రివ్యవహారో నవత్సరః." సూక్ష్మభేదములేని బ్రహ్మస్థానమందుఁగాని బ్రహ్మోపస్థయందుఁగాని తురీయావస్థయందుఁగాని అహోరాత్రిభేదము సంవత్సరభేదము లేదని సూర్యచంద్రకిరణసంపర్కము లేదనిశ్రుతి భావము. (చతురశ్రము.)

౮౧౦. పాశహస్తాయై నమః.

తా. శ్రీదేవి వామోర్ధ్వకరమందు పాశమును ధరించినదని భావము. (చతురశ్రము.)

౮౧౧. పాశహాన్యై నమః.

తా. శ్రీదేవి సకలపాశములను హరించునదని భావము. (చతురశ్రము.)

౮౧౨. పరమంత్రవిభేదిన్యై నమః.

తా. తనభక్తులకు శత్రువులచేత చేయఁబడు క్రూరాలోచనలనుగాని, మారణాది మంత్రములనుగాని,అత్యంతము భేదించునదియని భావము. పంచదశీ మంత్రోపాసకులు ద్వాదశసంఖ్యగలవారు. శ్లో. "మనుశ్చంద్రశ్చ కుబేరశ్చ లోపాముద్రా చ మన్మథః, అగస్తిరగ్నిస్సూర్యశ్చ నందిస్కంద్దశ్శివస్తథా, క్రోధభట్టారకో దేవ్యాద్వాదశామీ ఉపాసకాః. ఈపన్నిద్దఱు వారివారి పంచదశీమంత్రమును వేరువేరుగా ఉద్ధారములుచేసి తమతమ మంత్రోపాసనచేత పరదేవతానుగ్రహమును బొందినారని భావము. అందులో శివవిద్య

యగు కాది విద్యాసంప్రదాయము. ఈ వ్యాఖ్యానకారులది. సమయవిద్య దక్షిణా చారమున్నది. (అష్టాక్షరము.)

౮౧౩. మూర్తాయై నమః.

తా. శ్రీలలితాంబిక "మూర్త" స్వరూపిణియని భావము. (మూర్తములన నేమిటో, అమూర్తములన నేమిటో ఆవివరణము పైనామమునందు చక్కగా వివరింపుచున్నాము). (ద్వ్యక్షరము.)

౮౧౪. అమూర్తాయై నమః.

తా. ప్రపంచమందుగల సకలపదార్థములు మూర్తములని అమూర్తములని రెండువిధములుగ నున్నవి. దృగ్గోచరములు మూర్తములు. కంటికగుపడని వాయ్వాకాశాదులు అమూర్తములు. స్థూలభూతములు మూర్తములు. శబ్దస్పర్శాదిసూక్ష్మభూతములు అమూర్తములు. పరాశక్తిమాత్రము పైమూర్తామూర్తములను రెండురూపములుగా నున్నదని రెండునామముల భావము. శ్రు. 'ద్వేవావ బ్రహ్మణోరూపే మూర్తం చామూర్తంచేతి' సగుణరూపములు మూర్తివంతములు పృథివ్యాదులు ఆకాశవాయ్వాదులు తన్మాత్రాపంచకము శబ్దస్పర్శాదులు అమూర్తివంతములు. ఈరెండును బ్రహ్మమునకు స్వరూపముగా నున్నవని పైశ్రుతిభావము. (త్ర్యక్షరము.)

౮౧౫. అనిత్యతృప్తాయై నమః.

తా. షోడశోపచారచతుష్షష్ట్యుపచారములు అనిత్యములు. అప్రత్యక్షములైనను అపరిమితములుగాన అనిత్యమైన పంచోపచారమాత్రముచేతనే సంతోషించునది యనిభావము. శ్లో. "పత్రం పుష్పం ఫలం తోయం యోమే భక్త్యాప్రయచ్ఛతి, తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనా" ఇతి. వచనముచేత భక్తిమాత్రము చేత కించిత్తైనను ఏదిదేవతార్పణము చేయబడునో దానిచేతనే దేవతకు ప్రీతి యగునని భావము. (పంచాక్షరము.)

౮౧౬. మునిమానసహంసికాయై నమః.

తా. మునులనగా స్వమంత్రోపాసకభక్తజనులు, వారిమనస్సనే మానససరస్సునందు స్త్రీజాతి హంసవలెను శ్రీదేవి నిత్యసాన్నిధ్యము గలిగియుండునని భావము. (అష్టాక్షరము.)

౮౧౭. సత్యవ్రతాయై నమః.

తా. సత్యమనగా బ్రహ్మము. వ్రత మనగా భక్త్యనుగా ప్రియమైనదనియు, శ్రు. "తపోవ్రతం బ్రాహ్మణస్య" అనుశ్రుతి వ్యాఖ్యానమందు వ్రతశబ్దమునకు భక్త్యమని అర్థము నిర్ణయించబడినందున, సత్యమే వ్రతముగా గలదనియు, సత్యమైన శ్రుఫలదాయకమైన వ్రతములు గలదనియు భావము. (చతురక్షరము.)

౮౧౮. సత్యరూపాయై నమః.

తా. శ్రీదేవి కాలత్రయాబాధ్యమైన స్వరూపముగలదనియు, సత్యమే రూపనుగా గలదనియు భావము. (చతురక్షరము.)

౮౧౯. సర్వాన్తర్యామిన్యై నమః.

తా. శ్రీదేవి సకల హృదయములందుండి ఇంద్రియములను ప్రేరణచేయునదియని భావము. సర్వాంతర్యామిణి అని. (షడక్షరము.)

౮౨౦. సత్యై నమః.

తా. శ్రీదేవి పతివ్రత అనియు, సత్యస్వరూపిణి అనియు, దక్షకన్యాస్వరూపమనియు భావము. (ద్వ్యక్షరము.)

౮౨౧. బ్రహ్మాణ్యై నమః.

తా. 'బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా' అను శ్రుతివలన ఆనందకోశపుచ్ఛమందు ప్రతిష్ఠింపఁబడిన బ్రహ్మమే స్వరూపముగాఁ గలదని భావము. శ్రు. 'బ్రహ్మణ ఆణిష్ఠా' అనే శ్రుతివలన 'అణి' అనఁగా పుచ్ఛాగ్రమని ప్రసిద్ధముగా వ్యాఖ్యాతలు గ్రహించినారు. (త్ర్యక్షరము.)

౮౨౨. బ్రహ్మణే నమః.

తా. వీస్థానము ముక్తులు పొందఁదగినదో, అది బ్రహ్మమనియు, స్వాత్మాభిన్న జ్ఞాన స్వరూపమనియు భావము. విష్ణుపురాణే. శ్లో. "ప్రత్యస్తమితభేదం యత్సత్తామాత్రమగోచరం, వచసా మాత్మసంవేద్యం తజ్జ్ఞానం బ్రహ్మసంజ్ఞితం" ఇతి. (త్ర్యక్షరము.)

ఓం 23. జనన్యై నమః.

తా. శ్రీదేవి సకలప్రపంచమును పుట్టించునది గనుక జననియను నామసిద్ధికలిగినది. (త్ర్యక్షరము.)

ఓం 24. బహురూపాయై నమః.

తా. స్థావరజంగమాత్మకమైన అనేకరూపములుగలదని. దేవీపురాణే:—"స్వరూపా పరభావత్వాద్బహురూపాశ్రియాత్మికేతి. పరబ్రహ్మభావనారూపాయా అపి భండాసురవధనాదిక్రియాకారిత్వాత్. తత్తద్రూపవత్త్వేన బహురూపత్వమపి" గ్రన్థాంతరే:—"బహూనియస్యారూపాణి స్థిరాణి చచరాణి చ, దేవమానుషతిర్యక్ష్చబహురూపాతతశ్శివేతి" సూతసంహితాయాం:—"ఏకధా చ ద్విధా చైవ తథా షోడశధా స్థితా, ద్వాత్రింశద్భేదభిన్నా వాయాతాం వందే పరాత్పరా"మితి. (చతురక్షరము.)

ఓం 25. బుధార్చితాయై నమః.

తా. శ్రీదేవి జ్ఞానులచేత పూజింపబడుచున్నదని భావము. తథాచ భగవద్గీతాసూ:—"చతుర్విధా భజంతే మాం జనాస్సుకృతినోఽర్జున, ఆర్తో జిజ్ఞాసురర్థార్థీజ్ఞానీచ భరతర్షభేతి."పచనాత్. (చతురక్షరము.)

ఓం 26. ప్రసవిత్ర్యై నమః.

తా. అత్యంతము నియతాదిభూతములనుగాని సకలజనులనుగాని పుట్టించునది యని. విష్ణుధర్మోత్తరే:—"ప్రజానాంచ ప్రసవనాత్ "సవితేతి"నిగద్యతే"ఇతి దేవీపురాణే:—"బ్రహ్మాద్యాస్థావరాన్తాశ్చ యస్యా వీవసముద్భతాః, మహదాదివిశేషాన్తం జగద్యస్యాస్సముద్భతం. తామేవ సకలార్థానాం ప్రసవిత్రీం పరాం నుమ"ఇతి. (చతురక్షరము.)

ఓం 27. ప్రచండాయై నమః.

తా. శ్రీదేవి అధికమైన కోపస్వభావముగల సేనలుగలదనిగాని లీక్ష్ణమైనఆజ్ఞకలదనిగాని భావము. శ్రు. "భీషాస్మాద్వాతః పవతే భీషోదేతి సూర్యఇతి" అధికమైన ప్రతాపముగలదనిగాని భావము. (త్ర్యక్షరము.)

ఓం 28. ఆజ్ఞాయై నమః.

తా. వేదమందుగల ప్రవృత్తినివృత్తిరూపమైన ఆజ్ఞాస్వరూపిణి అని. "త్రైలోక్యే:— నహ్యోంకారప్రకృతిర్వీవో విశ్వతిర్వావిచారతః, పురామహాజ్ఞామవ్యక్తా త్సముత్పన్నా సనాతనీ. పంచవక్త్రామహాభాగా జగతా మభయప్రదేతి, రుద్రాజ్ఞేతిస్థితా దేవీ, త్వనామా ముక్తిరంబయేతి." 'జ్ఞా' యని ఏకాక్షరముగ చెప్పెడి షష్ఠినందు గుణభోక్తృ పురుషస్వరూప యని భావము." (ద్వ్యక్షరము.)

ఓం 29. ప్రతిష్ఠాయై నమః.

తా. శ్రీదేవి సకలజగత్తునకు అధిష్ఠానమైనందునను, సకలము పరదేవతయందు ప్రతిష్ఠింపబడినందుననను ప్రతిష్ఠానామము సిద్ధించినది. (త్ర్యక్షరము.)

ఓం 30. ప్రకటాకృత్యై నమః.

తా. సర్వజనుల అనుభవములోను, 'అహమహం'మని తెలియబడుచున్న ఆకార ముగలదని భావము. సూతసంహితాయాం:—"తమహంప్రత్యయవ్యాజాత్ సర్వే జానంతి జంతవః, తథాఽపి శివరూపేణ న విజానంతి మాయయేతి." (పంచాక్షరము.)

ఓం 31. ప్రాణేశ్వర్యై నమః.

తా. ప్రాణములనగా ఇంద్రియములు. వానికిం బ్రభ్వియనిగాని, పంచప్రాణములకు అధిపతి అనిగాని భావము. శ్రు. "ప్రాణస్య ప్రాణ ఇతి శ్రుతేః. 'సర్వేవేదాయత్పరమామనంతి'ఇతి శ్రుతేశ్చ." (చతురక్షరము.)

ఓం 32. ప్రాణదాత్ర్యై నమః.

తా. సకలజగత్తును జీవింపజేయుచున్నదని భావము శ్రు. "సర్వే ప్రాణా అనూత్క్రమంతీతి శ్రుతేః." (చతురక్షరము.)

ఓం 33. పఞ్చాశత్పీఠరూపిణ్యై నమః.

తా: ఆకారాది క్షకారాంతమైన మాతృకావర్ణములనే పంచాశత్పీఠములు. ఆబీజముల ఆకృతిగా ఉన్నది. శబ్దబ్రహ్మస్వరూపిణి అని భావము. ఈపదమునకే వీక పంచాశదని కొందఱు వ్యాఖ్యాత లభిప్రాయపడిరి. శారదాతిలకే:—"నిత్యానందవ

పుర్నిరంతరగళత్పంచాశదర్ణై: క్రమా"దితి. అష్టమాలలో పంచాశద్వర్ణమాల అనే వ్యవహారముగలది. అందుష్టకారము మేరుపుగా గ్రహింపఁబడుచున్నది. కనుక పంచాశత్పుష్టమేసిద్ధమైనది. (అష్టాక్షరము.)

ఓం 3౫. విశృంఖలాయై నమః.

తా. శృంఖలములనఁగా లోహమయములగు సంకెలలు. ఇవ్వట జనులకర్మలనే ప్రతిబంధరూపశృంఖలములు. అట్టి ప్రతిబంధరూపములేనిదని స్వేచ్ఛగలదని భావము. 'కాంచనీభవతు లోహమయీవా శృంఖలా యది పదోర్నవిశేషః.' (చతురక్షరము.)

ఓం 3౬. వివిక్తస్థాయై నమః.

తా. విజనస్థలమందుఁ గలదనియు, పవిత్రమైనస్థలమందుఁ గలదనియు, ఆత్మానాత్మవిచారపరులయందుఁ గలదనియు భావము. (చతురక్షరము.)

ఓం 3౭. వీరమాత్రే నమః.

తా. వీరులనఁగా ఉపాసకులలో ధురీణులు. రణమందు అభిముఖులు. వారికి తల్లిగానున్నదనియు, వీరుఁడనేనామముఁగల గణేశ్వరునికి తల్లి అనియు భావము. (చతురక్షరము.)

ఓం 3౮. వియత్ప్రసవే నమః.

తా. సకలము ఆకాశమందున్నది. అట్టి ఆకాశము పరదేవతవలన పుట్టినదని భావము. శ్రు. "ఆత్మన ఆకాశస్సంభూతః." (చతురక్షరము.)

ఓం 3౯. ముకున్దాయై నమః.

తా. శ్రీదేవి ముక్తినిచ్చునదనియు, గోపాలకృష్ణస్వరూపిణిఅనియు; గోపాలమంత్రభేదేతంత్రరాజే:—"కదాచిదాద్యాలలితా పురూపాకృష్ణవిగ్రహా, స్వవంశవాదశారంభా దకరోద్వివశంజగత్. తతస్సగోపీసంఙ్ఞాభిరావృతోఽభూత్స్వశక్తిభిః, తదాతేన వినోదాయ స్వం రోఢా ఒకల్పయ ద్వపుః." (త్ర్యక్షరము.)

ఓం 3౯. ముక్తినిలయాయై నమః.

తా. సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్య బ్రహ్మభేదములగల పంచవిధములగు ముక్తులకు స్థానమని భావము. (పంచాక్షరము)

ఓం 4౦. మూలవిగ్రహరూపిణ్యై నమః.

తా. బాలా బగళాదిశక్తులకును అణిమాద్యావరణశక్తులకును చాలకారణరూపమైన రాజరాజేశ్వరీస్వరూపమని భావము. గౌడపాదసూత్రములు:— ఒకశక్తియే శాంభవీ శ్యామాది త్రివిధభేదములను పొందినదనియు, వారిలో ఒక్కొక్కరివలన అనేక శక్తులు ఉత్పన్నమైనవని ప్రతిపాదింపఁబడినది. అట్టి త్రిశక్తులకును ఆదియందునున్నదియే రాజరాజేశ్వరీస్వరూపిణి. (అష్టాక్షరము.)

ఓం 4౧. భావజ్ఞాయై నమః.

తా. శ్రీదేవి మానసికోద్దేశములను తెలుసుకొనునది యనియు, మానసికజ్ఞానానుభవముచేత తెలియఁబడునది అనియు; 'అస్తి జాయతే వర్ధతే పరిణమతే పరిక్షీయతే మ్రియతే' అనే షడ్భావవికారములచేతను తెలియఁబడనిదనియును, 'భాత్వర్థాః కేవలశుద్ధో భావఇత్యభిధీయతేతి.' స్వభావముచేతనే నిర్మలత్వమని తెలియఁబడునది యనియు భావము. భవమనఁగా సంసారము తద్రూపముగానున్నదని తెలియఁదగినదనియు భావము. (త్ర్యక్షరము.)

ఓం 4౨. భవరోగఘ్న్యై నమః.

తా. సంసారమనే రోగమును నశింపఁజేయునదియని భావము. "నాన్యంపశ్యామి భైషజ్య మస్తచేనవృషధ్వజ" మితి రామాయణవచనాత్. "వ్యాధీనాం భేషజం యద్వత్ ప్రతిపక్షం స్వభావతః, తద్వత్సంసారరోగాణాం ప్రతిపక్ష శ్శివాఽభవత్." ఇతి శైవాగమే. (పంచాక్షరము.)

ఓం 4౩. భవచక్రప్రవర్తిన్యై నమః.

తా. సంసారమండలమును ప్రవర్తింపఁజేయునదియనియు,సంసారమును చక్రమువలెను ప్రవర్తింపఁజేయునదనియు; మనుస్మృతౌ. "విపాసర్వాణి భూతాని పఞ్చభిర్వ్యాప్యమూర్తిభిః, జన్మవృద్ధిక్షయైర్నిత్యం సంసారయతిచక్రవదితి." శ్రీచక్రాన్తర్గతమైన బిందువు అష్టదళము షోడశదళము చతురశ్రము ఈనాలుగును భవచక్ర సంజ్ఞకలవి. తక్కిన త్రికోణ అష్టకోణ దశారయుగ్మ మన్వశ్రములు అయిదును శక్తిచక్రములని

ఉభయమేళనము; నవయోన్యాత్మకమని నిబంధనలవలన శివచక్రచతుష్టయమునకు సత్తా
ను కలుగఁజేయునదని భావము. 'భవస్య శివస్యచక్రం మనవీవ; తత్ ప్రవర్తయతీతివా.
(అష్టాత్రింశత్తరము.)

౮౮౮. ఛన్దస్సారాయై నమఃః

తా. ఛందశ్శబ్దముచేత గాయత్ర్యాదిఛందస్సులకు సారభూతమనియు, పూర్ణ
గాయత్రీమంత్రమువలన శ్రీవిద్యాపంచదశాక్షరీ విద్యోద్ధారము అయినందున గాయ
త్రీమంత్రసారముగా నున్నదనియు, ఛందశ్శబ్దము వేదపరమైనందున వేదసారము ఉప
నిషత్తులు వానిసారము శ్రీవిద్య అని భావము. ఈవిషయము కామకళావిలాసవ్యాఖ్యాన
మందు మాచేప్రకటింపఁబడినది. శ్లో. "తద్ జ్ఞానార్థము పాయావిద్యాలక్షకే చతుర్దశ
ప్రోక్తాని, తేష్వపిచసారభూతా వేదాస్త్రయీ గాయత్రీ; తస్యారూప ద్వితయం తత్రైకం
యత్పుంపత్య లేస్పష్టం, వేదేషు చతృష్వపి పరమత్యంతం గోపనీయతరం. ఆథర్వణేహి తైత్రి
పురసూక్తే:—షోడశీబుక్ శ్రు. కామోయోనిః, కమలావజ్రపాణిర్గుహాహసామా
తరిశ్వాభమిన్ద్రః,పునర్గుహా సకలామాయయాచ పురూచ్యేషా విశ్వమాతాఽఽది విద్యే
త్యస్యా మృచికాది విద్యాయాఁ ఉద్ధారః." పంచదశీ మంత్రోద్ధారము.—వేదపురు
షుఁడును వెల్లడింపక సంకేతరూపముగా చూపించినాఁడు గాన శ్రీవిద్య గుప్తమని
భావము. (చతురశీతితమము.)

౮౮౯. శాస్త్రసారాయై నమఃః

తా. మీమాంసాది వివిధశాస్త్రములు వేదసమ్మితములు గాన 'శాస్త్రయోనిత్వా
దితి బ్రహ్మసూత్ర ప్రమాణాత్' విధిశాస్త్రములు. పరదేవతాజ్ఞారూపములు గనుక,
ఆట్టివిధి శాస్త్రసారభూతమని భావము. ఛందస్సారా శాస్త్రసారా మంత్రసారా అని
ఈనామత్రయము కామతనిరసనమును తెలుపుచున్నది గనుక పంచద్రావిడ సంకేతము
గల బ్రాహ్మణులు ఉరుతంత్రములందును, ఆతత్రాంతర్గతవచనములందును భ్రమను
పొందఁగూడదనియు, చతుష్టష్టితంత్రములు వేదమార్గ ధూరములనియు, బ్రాహ్మణుల
కొఱకు సమయాచార ముత్పన్నమైనది గనుక, దురాచారములందు బ్రాహ్మణులు ప్రవే
శింపకూడదని భావము. శ్రుతి. "రసోవైసః, రసగ్ంహ్యేవాయం, లబ్ధ్వాఽఽనందీ
భవతీతి." (చతురశీతితమము.)

౮౯౦. మన్త్రసారాయై నమఃః

తా. 'మననాత్త్రాయతీతిమన్త్రః' విశ్వాసమువలన రక్షించునదిగాన మన్త్రమని.

బాలా శ్రీవిద్యా పంచదశీ షోడశాక్షరీ ఈమన్త్రముల యర్థము మన్త్రసార మనిపించు
కొనును. అట్టి మన్త్రార్థస్వరూపిణి అని భావము. శ్లో. "సగురుర్మత్స మాఖ్యేయః మన్త్రవీర్య
ప్రకాశక" ఇతి ఈశ్వరవాక్యము. మన్త్రార్థస్వరూపమని భావము. (చతురశీతితమము.)

౮౯౧. తలోదర్యై నమఃః

తా. సూక్ష్మమైన ఉదరము మధ్యప్రదేశముగా గలదని, తలమనఁగా పాతాళ
లోకము. అట్టి పాతాళలోకము ఉదరముగాఁగలదని విరాడ్రూపమందు చతుర్దశభువన
ములును శ్రీదేవికి పాదాదిశీర్షాంతముగానున్నందున పాతాళము ఉదరమని భావము.
(పంచాశీతితమము.)

౮౯౨. ఉదారకీర్తయే నమఃః

తా. శ్రీదేవి విస్తారమైన కీర్తిగలదనియు, భక్తులకు విస్తారమైన కీర్తినిగలుగఁ
జేయునది యని భావము. (పంచాశీతితమము.)

౮౯౩. ఉద్దామవైభవాయై నమఃః

తా. దామ మనఁగా బంధనరజ్జువు. పరిమితిరహితమైన వైభవము. ఐశ్వర్యముగల
దనియు, అనవధికస్వరూపము ముక్తియేగాన తద్రూపిణి అని భావము. (షడశీతితమము.)

౮౯౪. వర్ణరూపిణ్యై నమఃః

తా. బ్రాహ్మణాది చతుర్వర్ణములు అధికారభేదము ననుసరించి సృష్ట్యాదియందు
పరమేశ్వరునిచేత సృష్ట్యభివృద్ధికొఱకు ఏర్పరపఁబడినవి గాన ఈ నిబంధనక్రమముగా
మోక్షసాధనమగుచున్నందున వర్ణరూపిణీ అని నామసిద్ధి కలిగినది. వర్ణసంకరము అంద
ఱకును నష్టకరముగాన వర్ణనిబంధనయే శ్రీదేవిస్వరూపమని భావము. (పంచాశీతితమము.)

౮౯౫. జన్మమృత్యుజరాతప్త జనవిశ్రాన్తిదాయిన్యై నమఃః

తా. జననము మరణము వార్ధక్యము వీనిచేత తపించుచున్న జనులకు విశ్రాంతిని
ఇచ్చునదియనియు, స్వరూపజ్ఞానము ఆత్మవిశ్రాంతి గనుక అట్టి జ్ఞానమును ఇచ్చునదియని
భావము. (షడశీతితమము.)

౮౯౬. సర్వోపనిషదుద్ఘుష్టాయై నమఃః

తా. సకలోపనిషత్తులందును ప్రతిపాదింపఁబడిన స్వరూపముఁగలదని సర్వోప నిషత్తులు సగుణ నిర్గుణ భేదమాత్రముగా బ్రహ్మమునే ప్రతిపాదించుచున్నవి; కాలోప నిషత్తు అనునదిమధ్యకాలమునందుకల్పితము. వేదవిరుద్ధార్థవిషయప్రతిపాదక గ్రంథమందు ఉపనిషత్పదము వర్తింపదు. అది కౌశమతస్థులచే కల్పితము. (అష్టాక్షరము.)

ఓం శాస్త్రీతీతకలాత్మికాయై నమః.

తా. పరాకాశమందున్నకల శాంత్యతీతకలఁగాన ఆకలాస్వరూపముగా నున్నదని భావము. (అష్టాక్షరము.)

ఓం గమ్భీరాయై నమః.

తా. శ్రీదేవి అంతములేనిదిగాన గంభీరయనియు, మహాహ్రదస్వరూపమనియు భావము. తథాచ శివసూత్రం:—"మహాహ్రదాసంధానాన్మంత్రవీర్యానుభావతః, ఇతి మహాహ్రదఇతిప్రోక్తా శక్తిర్భగవతీపరా. అనుసంధానఇత్యుక్తం తత్తాదాత్మ్యవిమర్శనం, మంత్రవీర్యమితిప్రోక్తం పూర్ణాహన్తావిమర్శనం. తదీయోఽనుభవస్తస్య స్ఫురణం స్వాత్మనః స్ఫుటమితి. అన్యత్రాపి:—పరాభట్టారికా సంవిదిచ్ఛాశక్తిపురస్సరం, స్థూల ప్రమేయపర్యంతం వమంతీ విశ్వమాతరం, ప్రమాత్రన్తర్బహీరూపా హృషీక విష యాత్మనాం, ప్రవర్తకత్వస్వచ్ఛత్వగమ్భీరత్వాదిధర్మకః, మహాహ్రదో జగద్వ్యాపీ దేశకాలాద్యగోచర ఇతి." (త్ర్యక్షరము.)

ఓం గగనాన్తస్థాయై నమః.

తా. దహరాకాశమందుఁగాని భూతాకాశమందుఁగాని పరాకాశమందుఁగాని లోపల ఉండునదియనిభావము. శ్రు. "వృక్షఇవస్తబ్ధోదివితిష్ఠత్యేక ఇతి శ్రుతేః." (పంచాక్షరము.)

ఓం గర్వితాయై నమః.

తా. శ్రీదేవి విశ్వనిర్మాణాహంభావశాలినియని భావము. (త్ర్యక్షరము.)

ఓం గానలోలుపాయై నమః.

తా. శ్రీదేవి గానమందు అసక్తిగలదని భావము. (పంచాక్షరము.)

ఓం కల్పనారహితాయై నమః.

తా. వికల్పరహితమైన స్వరూపముగలదని సర్వకాములందును వీకారముగా ఉన్నదని భావము. (షడక్షరము.)

ఓం కాష్ఠాయై నమః.

తా. ౧. కలా కాష్ఠా అని కాలనియమభేదము అనియు, సూక్ష్మకాలస్వరూపమని యు, వేదాంతవాక్యార్థనిర్ణయము కాష్ఠఅని. శ్రు. "సాకాష్ఠా సాపరాగతిరితి; సూతసంహి తాయాం:—ప్రతీతమ్మప్రతీతంవా సదసచ్చపరత్మివః, ఇతివేదాన్తవాక్యానాం నిష్ఠాశా ష్ఠేనికథ్యత" ఇతి.

౨. గగనాత్మకుఁడగు భీముఁడను నామముఁగల పరమశివునియొక్క పత్నిదిక్స్వ రూపిణి యగుటచేత కాష్ఠయని చెప్పఁబడును. తత్స్వరూపిణి.

శ్లో. "చరాచరాణాం భూతానాం సర్వేషా మవకాశదః,
వ్యోమాత్మాభగవాన్దేవో భీమఇత్యుచ్యతే బుధైః,
మహామహిమ్నో దేవస్య భీమస్య పరమాత్మనః,
దశస్వరూపాదిక్పత్నీ సుతస్స్వర్గశ్చసూరిభిః." మాఘపురాణే. (ద్వ్యక్షరము.)

ఓం అకాన్తాయై నమః.

తా. అకమనఁగా పాపములుగాని దుఃఖములుగాని యగును. వానిని నశింపఁ జేయునది యని భావము. (త్ర్యక్షరము.)

ఓం కాన్తార్థవిగ్రహాయై నమః.

తా. పరశివునియొక్కసగమ శరీరముగాఁ గలదని భావము. (షడక్షరము.)

ఓం కార్యకారణనిర్ముక్తాయై నమః.

తా. కార్యములు మహత్తత్వాదులు, కారణము మూలప్రకృతి, కార్య, కార ణములను ఈ రెండుసంజ్ఞలు లేనిది అని కేవలచైతన్యస్వరూపమని భావము. చైతన్య మందు పరమార్థతః ఈభేదము లేదని. శ్రు. "నతస్యకార్యం కరణంచ విద్యత" ఇతిశ్రుతేః. చైరెండింటికి శ్రీదేవియే కారణము. శ్రీదేవికి కారణములేదని భావము. (అష్టాక్షరము.)

ఓఁ3. కామకేళితరంగితాయై నమఃఁ.

తా. కామేశ్వరునియొక్క క్రీడానిశేషములనే పరంపరలుగలదని భావము. (అష్టాక్షరము.)

ఓఁ4. కనత్కనకతాటంకాయై నమఃఁ.

తా. ప్రకాశించుచున్న సువర్ణమయములయిన కర్ణాభరణములుగలదని భావము. (అష్టాక్షరము.)

ఓఁ5. లీలావిగ్రహధారిణ్యై నమఃఁ.

తా. శ్రీదేవి అనాయాసముగా శరీరములను ధరించునదనియు, విలాసార్థము శరీరమును ధరించినదనియు భావము. (అష్టాక్షరము.)

ఓఁ6. అజాయై నమఃఁ.

తా. జననధర్మములేనిదని భావము. శ్రు. 'అజామేకామితి.' (ద్వ్యక్షరము.)

ఓఁ7. క్షయవినిర్ముక్తాయై నమఃఁ.

తా. జననములేనిదానికి నాశనమునులేదు... కాన శ్రీదేవి నాశరహితమైనదని భావము. (షడక్షరము.)

ఓఁ8. ముగ్ధాయై నమఃఁ.

తా. శ్రీదేవి సుందరమైన ఆకారముగలదని భావము. (ద్వ్యక్షరము.)

ఓఁ9. క్షిప్రప్రసాదిన్యై నమఃఁ.

తా. శ్రీదేవి స్తుతించినవారికి స్వల్పదినములలోపలనే ప్రసన్నురాలగునని భావము. (షడక్షరము.)

ఓఁ10. అన్తర్ముఖసమారాధ్యాయై నమఃఁ.

తా. ఆత్మాభిముఖమైన చిత్తవృత్తిగలవారిచేత ఆరాధింపఁదగినదని భావము. (అష్టాక్షరము.)

ఓఁ11. బహిర్ముఖసుదుర్లభాయై నమఃఁ.

తా. బహిర్ముఖమైన చిత్తవృత్తిగలవారికి పూర్తిగా దుర్లభమైనదని భావము. (అష్టాక్షరము.)

ఓఁ12. త్రయ్యై నమఃఁ.

తా. శ్రీదేవి ఋగ్యజుస్సామములనే వేదత్రయరూపముగానున్నదని భావము. (ద్వ్యక్షరము.)

ఓఁ13. త్రివర్గనిలయాయై నమఃఁ.

తా. శ్రీదేవి ధర్మార్థకామములకు స్థానముగానున్నదనియు, లోకమందుగల త్రిపుటికి అంతకును స్థానమనియు, తురీయస్వరూపమనియు భావము. (షడక్షరము.)

ఓఁ14. త్రిస్థాయై నమఃఁ.

తా. శ్రీదేవి మూఁడులోకములయందును అభేదముగా ఉన్నదనియు, త్రివర్గము నలెను,అగ్నిత్రయము మండలత్రయము మొదలగు త్రిసంఖ్యగలవస్తువులం దున్నదనియు భావము.మార్కండేయపురాణం:—"త్రయోలోకాస్త్రయోవేదాస్త్రైవిద్యం పావకత్రయం,త్రీణిజ్యోతీంషివర్ణాశ్చ త్రయోధర్మాదయస్తథా. త్రయోగుణాస్త్రయశ్శబ్దాస్త్ర యోదోషాస్తథాఽఽశ్రమాః, త్రయఃకాలాస్తథాఽఽవస్థాః పితరోఽహ్నిశాదయః, మాత్రాత్రయంచ తే రూపం త్రిస్థే దేవి సరస్వతీతి." (ద్వ్యక్షరము.)

ఓఁ15. త్రిపురమాలిన్యై నమఃఁ.

తా. అంతర్దశార చక్రేశ్వరీస్వరూపమని భావము. స్థూలసూక్ష్మకారణ శరీర ములు పురత్రయము. బ్రహ్మ విష్ణు రుద్రులు త్రిమూర్తులు బాలాబీజత్రయము, పంచ దశీకూటత్రయము ఈమొదలగు త్రిపుర పఞ్చక్యమందున్నదని అట్టి పఞ్చక్యస్వరూపమని భావము. (షడక్షరము.)

ఓఁ16. నిరామయాయై నమఃఁ.

తా. శ్రీదేవి రోగరహితమైనదని భావము. (చతురక్షరము.)

ఓం నిశాలమ్బాయై నమః.

తా. శ్రీదేవి సకలమునకు ఆలంబనగా ఉన్నందున తనకు వేఱే ఆలంబనము లేనిదని భావము. (చతురక్షరము.)

ఓం స్వాత్మారామాయై నమః.

తా. శ్రీదేవి స్వాత్మయందే క్రీడనముకలదని, 'స్వాత్మానం ద్వేధావిభజ్యస్త్రీ పుం భేదేన క్రీడతీతి.' తథాచ బృహదారణ్యకే.—శ్రు. 'అథవై నైవేమే తస్తేదేకాకీ నరమత్తే సద్వితీయమైచ్ఛత్, సనైవాహ్నం వా సయథా స్త్రీ పుమాంసౌ సమ్పరిష్వక్తౌ స్వయ మేవాత్మానం ద్వేధాపాతయత్తతః పతిశ్చ పత్నీచాభవదితి.' జగన్నిర్మాణ సంహారకాలము లందు స్వాత్మమాత్రమున్నదని భావము. మార్కండేయే.—ఖ్ణో. 'త్వమక్షరం పరందేవి యచ్చసర్వం ప్రతిష్ఠితం, అక్షరం బ్రహ్మ పరమం జగచ్చైతన్యాత్మకం. దారుణ్యవ స్థితో వహ్నిర్యథాచ్చ పరమాణవః,తథా త్వయి స్థితం బ్రహ్మ జగచ్చేద మశేషత' ఇతి. (చతురక్షరము.)

ఓం సుధాసృతే నమః.

తా. సహస్రారాంతర్గత చంద్రమండలమునుండి సర్వదా అమృతధార స్రవించుచు చతుర్దశ సహస్రనాడీసముదాయమును తృప్తిని పొందించుచుండును గనుక, ఆట్టి అమృతధారాస్వరూపమని భావము. (చతురక్షరము.)

ఓం సంసారపఙ్క-నిర్మగ్న సముద్ధరణపండితాయై నమః.

తా. సంసారమను పఙ్కమందు అత్యంతము మునిఁగియున్న జనులను పూర్తిగా తరింపఁజేయడమందు చాలసామర్థ్యముగలదని భావము. కాశ్యే:—"యేమనాగ్ఘ శర్వాణీం స్మరన్తి శరణార్థినః, దుస్తరాపార సంసారసాగరే న పతన్తితే.' (షోడశాక్షరము.)

ఓం యజ్ఞప్రియాయై నమః.

తా. శ్రీదేవి యజ్ఞములు ఇష్టముగా గలదని భావము, యజ్ఞమనఁగా సోమ యాగమనియు, పూజాదికమనియు గ్రహింపవలెను. (చతురక్షరము.)

ఓం యజ్ఞకర్త్యై నమః.

తా. యజ్ఞకర్తయగు సోమయాజి పరశివస్వరూపుఁడు గాన తత్పత్నియగు పరాశక్తి "యజ్ఞకర్త్రి" యగును. భార్యలేనపుడు యజ్ఞాధికారము లేనందున యజ్ఞము చేయునది యనిభావము. (చతురక్షరము.)

ఓం యజమానస్వరూపిణ్యై నమః.

తా. యజ్ఞదీక్షనుపొందిన ఆత్మగల యజమానునియొక్క స్వరూపము శ్రీదేవి యనిభావము. సోమయాజి ఈశ్వరుని అష్టమూర్తులలో ఎనిమిదవమూర్తి అనియు, దీక్షయే ఆతనికి పత్నిఅనియం అనేక శ్రుతిస్మృతులందు గలదు. (అష్టాక్షరము.)

ఓం ధర్మాధారాయై నమః.

తా. ఆయా దేశములందు శిష్టపరంపరగా వచ్చుచున్న వైదికాచారములకు అవిరోధముగానున్న ఆచారములు ధర్మము లనిపించుకొనును. ఆట్టి ధర్మములను సంకరము కాకుండను నాశము లేకుండను ఉంచుటకు పరాశక్తియే ఆధారముగా నున్నదని భావము. తథాచ సనకసంహితాయాం:—"దేశేదేశేయ ఆచారః పారంపర్యక్రమాగతః, ఆమ్నాయై రవిరుద్ధశ్చ సధర్మ ఇతి కీర్తితః, ఇతి; ధర్మేసర్వంప్రతిష్ఠిత మితిశ్రుతేః." (చతురక్షరము.)

ఓం ధనాధ్యక్షాయై నమః.

తా. శ్రీదేవి ధనమునకు అధిపతియనియు, ధనము లక్ష్మీస్వరూపమనియు, ధనము శ్రీదేవి స్వాధీనమనియు భావము. (చతురక్షరము.)

ఓం ధనధాన్యవివర్ధిన్యై నమః.

తా. శ్రీదేవి భక్తులకు ధనమునుధాన్యమును వృద్ధిని పొందించునది యని భావము. (అష్టాక్షరము.)

ఓం విప్రప్రియాయై నమః.

తా. వేదశాస్త్రసంపన్నులైన బ్రాహ్మణులు, విప్రులు. అట్టివిప్రులు శ్రీదేవికి ఇష్ట

లనిభావము. మనుః—"జన్మనాబ్రాహ్మణోజ్ఞేయః సంస్కారైర్ద్విజ ఉచ్యతే, విద్యయా యాతివిప్రత్వం త్రిభిఃశ్రోత్రియఉచ్యతే." (చతురశ్రము.)

౪౪౪. విప్రరూపాయై నమః.

తా. శ్రీదేవి బ్రాహ్మణులేస్వరూపముగఁ గలదని భావము. (చతురశ్రము.)

౪౪౫. విశ్వభ్రమణకారిణ్యై నమః.

తా. బ్రహ్మాండముల సృష్టిస్థితిసంహారములకును యాతాయాతములకును కారణస్వరూపమని భావము. (అష్టాశ్రము.)

౪౪౦. విశ్వగ్రాసాయై నమః

తా. సంహారకాలమందు చరాచరాత్మకమైన సకలప్రంచము గ్రాసముగాఁ గలదనియు; సంహరించునదియని భావము. (చతురశ్రము.)

౪౪౧. విద్రుమాభాయై నమః.

తా. శ్రీదేవి పగడపుతీఁగెవలెను అత్యంతము ఎఱ్ఱనికాంతిగలదని భావము. (చతురశ్రము.)

౪౪౨. వైష్ణవ్యై నమః.

తా. శ్రీదేవి విష్ణుశక్తిఅనియు, లక్ష్మీస్వరూపమనియు భావము. (త్ర్యశ్రము.)

౪౪౩. విష్ణురూపిణ్యై నమః.

తా. శ్రీదేవి విష్ణుస్వరూపము గలదనియు, వ్యాపకముఁ గలదనియు, అవ్యక్తస్వరూపమనియు భావము.

తదుక్తం లలితోపాఖ్యానే:—

"మమైవ పౌరుషం రూపం గోపికాజనమోహనం" ఇతి దేవీవచనమ్.

కూర్మపురాణే-హిమవత్కృతదేవీస్తవే:—

"సహస్రమూర్ధానమనంతశక్తిం సహస్రబాహుం పురుషం పురాణమ్,
శయానమబ్ధౌ లలితే తవైవ నారాయణాఖ్యం ప్రణతోఽస్మిరూపమ్.

శివేనోక్తం స్వప్రభావం నిర్వర్ణ్య తత్రైవ కూర్మపురాణే:—

"మమ సా పరమా మాయా ప్రకృతిస్త్రిగుణాత్మికా,
ప్రోచ్యతే మునిభిశ్శక్తి ర్జగద్యోని స్సనాతనీ.
సైవ మాయయా విశ్వం వ్యామోహయతి విశ్వవిత్,
నారాయణఃపరోఽవ్యక్తో మాయారూప ఇతి శ్రుతిః."

౪౪౪. అయోనయే నమః.

తా. శ్రీదేవి సకలమునకు కారణస్వరూపమనియు, తనకు కారణము లేనిదనియు భావము. (త్ర్యశ్రము.)

౪౪౫. యోనినిలయాయై నమః.

తా. శ్రీదేవి సకలమునకు లయస్థానము గనుక నిలయము. సర్వకారణవస్తువే నిలయస్వరూపమనియు, శ్రీచక్రమందున్న యోనిచక్రము స్థానముగా గలదనియు, 'త్రికోణరూపిణీ శక్తి ర్బిందు రూపశ్శివస్మృత' ఇతి. (పంచాశ్రము.)

౪౪౬. కూటస్థాయై నమః.

తా. కూటమనఁగా అజ్ఞానము. భ్రామాత్మకముగానుండి, ప్రపంచమును నడిపించుచున్నదని భావము. (త్ర్యశ్రము.)

౪౪౭. కులరూపిణ్యై నమః.

తా. 'కుః పృథ్వీతత్వం యత్రలీయతే తత్కులం' మూలాధారమనిగాని, జాత్యాది భేదరూపిణి అనిగాని కౌలమార్గము. కౌలాచారస్వరూపిణిగానుండి లోకమునకు భ్రమను కలుగఁ జేయునది యనిగాని భావము. (పంచాశ్రము.)

౪౪౮. వీరగోష్ఠీప్రియాయై నమః.

తా. వీరులనఁగా, ఉపాసకులలో శ్రేష్ఠులు. వారిప్రసంగమందు ప్రీతిగలదనిగాని; వీరులనఁగా బ్రహ్మాదిత్రిమూర్తులు,వారిగోష్ఠియందు ప్రీతి గలదనిగాని భావము. (షడశ్రము.)

౪౪౯. వీరాయై నమః.

తా. శ్రీదేవి స్వయం పరాక్రమశాలిని యని భావము. (ద్వ్యక్షరము.)

೯೦೦. నైష్కర్మ్యాయై నమః.

తా. శ్రీదేవి సకలమును తానే చేయుచున్నట్లు లోఁచునుగాని వికర్మ సంబంధమును లేనిదని భావము. శ్రు. 'నపుణ్యపాపైర్మ మేతి'. (త్ర్యక్షరము.)

ఇతి శ్రీమత్పదవాక్యప్రమాణపారావారపారీణధురీణ సర్వతన్త్రస్వతన్త్ర త్రైలింగదేశస్థసమయాచారజీర్ణోద్ధారక ప్రకాశానందనాథగురు చరణారవింద సేవాపరాయణ సత్యానందనాథకరకమల సంజాతాన్తేవాసులును, కౌశికసగో త్రోద్భవ భాగీరథీరాయశాస్త్రులవారిద్వితీయపుత్రులును, జ్ఞానానందనాథదీక్షా నామవిరాజితును అగు బ్రహ్మశ్రీ సింహంభట్ల రామమూర్తిశాస్త్రులవారిచేత వ్రాయఁబడిన బ్రహ్మాండపురాణాన్తర్గతహయగ్రీవాగస్త్యసంవాదరూప శ్రీలలి తాదివ్య నామ సహస్రస్తోత్రమందు నవసశతకమునను పరిమళమను సంజ్ఞ గల ప్రతినామతాత్పర్యము సమాప్తము.

శ్రీ లలితా పరదేవతార్పణమస్తు.

శ్రీ రస్తు.

శ్రీ లలితాసహస్రనామావళి

దశమశతకము.

೯೦೧. నాదరూపిణ్యై నమః.

తా. శ్రీదేవి నాదస్వరూపముగా నున్నదని భావము. జ్ఞానోపనిషదిః- "అస్తిభాతి ప్రియం రూపం నామ ఇత్యంశపంచకం, ఆద్యత్రయం బ్రహ్మభాగం నామరూపాత్మకం జగ"దితి. తా. నామరూపములు జగత్తనియు, అస్తి భాతి ప్రియములు బ్రహ్మభాగ మనియు చెప్పినందున నామము నాదస్వరూపముగాన నాదము శక్తిభాగమైన విమర్శాం శము, రూపము తత్త్వస్వరూపముగాన ప్రకాశాంశముగా నున్నదిగాన శబ్దబ్రహ్మస్వరూ పిణి అనిభావము. (పంచాక్షరము.)

೯೦೨. విజ్ఞానకలనాయై నమః.

తా. బ్రహ్మ సాక్షాత్కారమను స్వాత్మానందానుభవకలాస్వరూపిణి అని భావము. (షడక్షరము.)

೯೦೩. కల్యాయై నమః.

తా. కల్య అనఁగా సకలవిద్యలందును, పూర్ణస్వరూపమునిగాని నిరోగమునిగాని మంగళప్రదురాలనిగాని భావము. (ద్వ్యక్షరము.)

೯೦೪. విదగ్ధాయై నమః.

తా. చాతుర్యయుక్తమైన స్వభావముఁ గలదనియు, సకలమందును నేర్పుగల దనియు భావము. (త్ర్యక్షరము.)

೯೦೫. బైందవాసనాయై నమః.

తా. శాంభవీతాకళాత్రికేతివచనమువల్లను ''బిందుస్థానం సుధాసింధుః పంచ యోన్యాః స్మరద్రుమాః, తత్రైవనిపశేణీచ కదంబ వన మేవ చ'' తత్రచింతామణి గృహ మిత్యాదివామదేవ సంహితోక్తవచనమువలన శ్రీచక్రమధ్యగతబిందువు సహస్రార కర్ణికాకారచంద్రమండలమనియం, అట్టి బిందుమండలమందు కామేశ్వరాంకోపరిభాగ మందు నివసించుననియని భావము. (పంచాక్షరము)

౯౦౬. తత్త్వాధికాయై నమః.

తా. తత్త్వమనఁగా ప్రలయాదిధర్ములుఁగల శబలబ్రహ్మస్వరూపప్రపంచము. శ్రీదేవి దానికంటె ఉత్కృష్టమైనదని షట్త్రింశత్తత్త్వములును నతించినపుడును ఉండు నదియనిభావము. ''తత్త్వనిర్ణయసారే తదుక్తం:—ఆప్రళయం యత్తిష్ఠతి సర్వేషాం భోగదాయిభూతానాం, తత్తత్త్వమితిపోక్తం సశరీరఘటాదితత్త్వమత'' ఇతి. (చతురక్షరము.)

౯౦౭. తత్త్వమయ్యై నమః.

తా. శ్రీదేవి అట్టి తత్త్వస్వరూపమనియు, తత్త్వమనఁగా శివతత్త్వము అట్టిస్వరూప ముగలదనియు, అంతకంటె అధికమైనదనియు భావము. అర్థాంతరము ప్రజ్ఞానసహితము ప్రజ్ఞానరహితమనే సమాధిద్వయస్వరూపమని. ''తదుక్తం జ్ఞానార్ణవే:—స్వయం ప్రజ్ఞాత సంజ్ఞస్తు శివాధిక్యేనజాయతే, అసంప్రజ్ఞాతనామాతు శివతత్త్వేన వైభవేత్.'' తల్లక్షణం తత్రైవ:—''స్వయం ప్రజ్ఞాతభేదస్తు తీవ్రతీవ్రతరోభవేత్, అసంప్రజ్ఞాతభేదంతు మంద మందతరస్తథా, హాస్యరోదనరోమాంచ కంపస్వేదాదిలక్షణాః. తీవ్రతీవ్రతరోదేహీ సమాధి రుపలక్షితః, నిమేషవర్జితే నేత్రే వపుస్తల్లక్షణస్థితం. ఇదం చ ద్వయం తేజో విశేషేమనో ధారణేన భవతీతి.'' ఆత్మతత్త్వము, విద్యాతత్త్వము, శివతత్త్వము. అని తత్త్వత్ర య్యము. శ్రీదేవి దాని నతిక్రమించినదని భావము. చతుర్విధతత్త్వనులని కొందఱి యభిప్రాయము. ''మాయాంత మాత్మతత్త్వం విద్యాతత్త్వం సదాశివాంతంస్యాత్, శక్తిర్వా శివతత్త్వం తురీయతత్త్వం సమిష్టిరేతేషామితి.'' (చతురక్షరము.)

౯౦౮. తత్త్వమర్థస్వరూపిణ్యై నమః.

తా. తత్త్వమసి అనే మహావాక్యమందుఁగల, 'తత్', 'త్వం' అనుపదములకు ప్రత్యగాత్మస్వరూపిణి యగు సాక్షియు, నిగమాగమ సిద్ధమైన ''బ్రహ్మము'' అని అర్థము: శ్రీదేవి అట్టి సాక్షిబ్రహ్మస్వరూపము గలదని భావము. (అష్టాక్షరము.)

౯౦౯. సామగానప్రియాయై నమః.

తా. శ్రీదేవి సామవేదగానమందు ప్రీతిగలదని భావము. (షడక్షరము.)

౯౧౦. సోమ్యాయై నమః.

తా. శ్రీదేవి యాగార్హమైన సోమలతాసారస్వరూపముగాను, చంద్రమం డలస్వరూపముగాను ఉన్నదని భావము. (ద్వ్యక్షరము.)

౯౧౧. సదాశివకుటుమ్బిన్యై నమః.

తా. పంచబ్రహ్మలలో అయిదవమూర్తి సదాశివుఁడు. ఇతఁడే పరశివుఁడనఁ బడును. ఇతనిభార్య రాజరాజేశ్వరి, శ్యామల శుద్ధవిద్య అశ్వారూఢమున్నగు శక్తు లతను, సదాశివుఁడే భర్తగాన, అట్టిశక్తి సముదాయరూపముగా శ్రీదేవి ఉన్నదని భావము. (అష్టాక్షరము.)

౯౧౨. సవ్యాపసవ్యమార్గస్థాయై నమః.

తా. శ్రీవిద్యోపాసన శ్రీచక్రార్చలలో సవ్యమార్గమనియు, అపసవ్యమార్గ మనియు, మార్గద్వయముఁ గలదు. సవ్యమనఁగా దక్షిణమార్గము, వేదమార్గసమ్మతము, బ్రాహ్మణార్హము. వామమనఁగా వేదవిరుద్ధాచారముగలది, కేవలతాంత్రికము, కేవలశా క్తమును, ఇది క్షత్రియాదిత్రైవర్ణికులకు అర్హమైనది. ఈరెండును ఈశ్వరముఖోద్భూ తములైనను ఆయావర్ణభేదముగా నాచరింపవలెనను అభిప్రాయములో ఉత్పన్నమై నవి. వామమార్గమందు నిత్యనైమిత్తికాది సకలకర్మలను, ఆయామంత్రోక్తదేవతా పరణములును, త్రిపురభైరవీ స్వరూపములనియు, సకల కర్మలందును, భైరవీ పదప్ర యోగమును విధిగానున్నది. ఇందువలన, బ్రాహ్మణులకు అట్టి ఆచరణవలన, ఋణత్రయ శోధనాభావము సిద్ధించుచున్నది. ఇందు క్రమముక్తిగాని, క్షీప్రముక్తిలేదు. సవ్యమా ర్గమందు అట్టినిర్బంధము లేదు. ఆయాకర్మలు, ఆయా దేవతాప్రీతికొరకు ఉపచరించు చున్నందున ఋణత్రయశోధనము దేవతాప్రీతియు రెండును కలిగినందున అబన్ధ మునందే ముక్తులగుదురని ఋష్యాదులమతము. ఐహికభోగ విరక్తులయిన శిష్టజనులు, మోక్షవిలంబమునకు సహించక దక్షిణమార్గప్రవృత్తి గలవారగుదురనిభావము. తదుక్తం కాళికాపురాణే:—''సర్వత్ర దేవీ మన్త్రేషు వైదికేష్వపి భైరవీం, త్రిపురాం చింతయే న్నిత్యం పదమంత్రేషు చక్రమాత్. దేవనామసు సర్వేషు భైరవేతి పదంసదా, ఋష్యా

ద్విశేషణం నిత్యం నోచ్చార్యం నిర్విశేషణం, ఆపః పునంతు పృథివీ మున్త్వా త్రిపుర భైరవీం, ఋర్యాదాచమనం విప్రో ద్రుపదాయాం తథా చరేత్, ఇదం విష్ణుర్భైరవ స్తువిచ క్రమ ఇతీరితం, మృదాలంబన కృత్యేషు మంత్రమేతం నియోజయేత్, గాయత్రీం త్రిపురాద్యాస్తు భైరవీ ముచ్చరేచ్ఛివాం, మార్తాండభైరవాయేతి సూర్యాయార్ఘ్యం నివేదయేత్. తర్పణాదౌ ప్రయుంజీత తృప్యతాం బ్రహ్మభైరవః, ఆవాహనే చ స్వపి తృత్ భైరవానితి తర్పయేత్. తృప్యతాం భైరవి మాతః పిత ర్భైరవ తృప్యతాం, ఏవంతు వామ్యభావేన యజే త్త్రిపురభైరవీం, ఏషా వామేన మార్గేణ పూజ్యాదక్షిణ తాం వినా.దక్షిణమార్గంతు:-ఋషిన్ దేవాన్ పితృంశ్చైవ మనుష్యాన్ భూత సంచ యాత్, యోయజేత్పంచభిర్యజ్ఞైః బుణానాం పరిశోధనే, విధివత్సాన్నదానాభ్యాం సర్వం యద్విధిపూజనం, క్రియతే నరవశ్యంతు తద్దాక్షిణ్య మిహోచ్యతే. చిరేణలభతే మోక్షంవామేన త్రైపురోనరః. బుణశోధన జైఃపాపై రాక్రాంత్వేన భైరవః, ఇహలో శే సుఖైశ్వర్యయుక్తస్సర్వత్ర వల్లభః, మదనోపమశాంతేన శరీరేణ విరాజితః, సరా ప్రకం చరాజానం వశీకృత్య నసంశయః. ఇత్యాదయోబహూని విహితఫలాని సిద్ధ్యం తీతి. సర్వాశాపూరణోయస్తా ద్దక్షిణ స్తత ఉత్తమః." ఇట్లు దక్షిణ వామమార్గములను గురించి ఆయా గ్రంథములందు వానివాని ప్రాముఖ్యములను చెప్పబడియున్నది. శ్రీ దేవి ఆయావర్ణనుసారముగ జేయు నీయుభయాచారములందును ప్రీతిగలదని భావము. (అష్టాక్షరము.)

౯౧3. సర్వాపద్వినివారిణ్యై నమః

తా. శ్రీదేవి సకలవిధములైన ఆపదలను పోగొట్టునదియని భావము. వారాహీ:—"శరణం త్వాం ప్రపద్యంతే యేదేవి పరమేశ్వరీం, నతేషా మాపదఃకాశ్చి జ్జాయన్తే క్వాపి సంకటః."ఇతి (అష్టాక్షరము.)

౯౧౪. స్వస్థాయై నమః

తా. శ్రీదేవి దుఃఖములవలన గలిగిన చిత్తచాంచల్యములేనిది గాన స్వస్థా అని నామము గలిగినది. (ద్వ్యక్షరము.)

౯౧౫. స్వభావమధురాయై నమః

తా. ఉపాధ్యంతరము లేనిదనియు స్వయముగా సకలజనులు ఆపేక్షించుచున్నదనియు భావము. శ్రీదేవి ఆత్మస్వరూపమని భావము.

తా. హాలాస్యపురమను పురాణప్రసిద్ధనామాంతరముగల దక్షిణ మధురానగర నివాసినియగు శ్రీమీనాక్షీదేవీస్వరూపిణి యని భావము. (షడక్షరము.)

౯౧౬. ధీరాయై నమః

తా. శ్రీదేవి ధైర్యముకలదనియు, సన్తార్కబుద్ధిని ఇచ్చునదియనియు భావము. "ఈశ్వరానుగ్రహాదేవ పుంసా మద్వైతవాసనేతి" స్మృతిః. (ద్వ్యక్షరము.)

౯౧౭. ధీరసమర్చితాయై నమః

తా. పండితులచేత సారాధింపబడుచున్నదియని భావము. స్మృ. "తంధీరాసః కవయ ఉన్నయన్తీతి." (షడక్షరము.)

౯౧౮. చైతన్యార్ఘ్యసమారాధ్యాయై నమః

తా. చిద్రూపమైన ఆత్మచైతన్యము. ఆట్టి ఆత్మయే పూజాయోగ్యమైన జలాదికము. దానిచే పూజింపఁదగినదియని భావము. బాహ్యపరికరపూజకన్న బ్రహ్మైక్యరూప పూజయం దాసక్తిగలదని భావము. 'సోఽహంభావేన పూజయేదిత్యుక్తిః.'(అష్టాక్షరము.)

౯౧౯. చైతన్యకుసుమప్రియాయై నమః

తా. చైతన్యమను పుష్పపూజయందు ఇష్టముగలది, ఆత్మార్పణము పుష్పపూజ కంటె ఉత్కృష్టమైనది యని భావము. (అష్టాక్షరము.)

౯౨౦. సదోదితాయై నమః

తా. శ్రీదేవి నిత్యోదయముకలదని భావము. స్వప్రకాశము నాశరహితము భక్తుల స్మరణమాత్రముచేత స్ఫురించుచున్నది. (చతురక్షరము.)

౯౨౧. సదాతుష్టాయై నమః

తా. శ్రీదేవి సర్వదా సంతోషముకలదనియు, నిత్యానందస్వరూపమనియు భావము. (చతురక్షరము.)

౯౨౨. తరుణాదిత్యపాటలాయై నమః

తా. ఉదయకాల సూర్యునివంటి పాటలవర్ణము గలదని భావము.
(అష్టాక్షరము.)

ఓం దక్షిణాదక్షిణారాధ్యాయై నమః.

తా. శ్రీదేవి పండితులచేతను, పామరులచేతనుకూడ ఆరాధింపఁబడుచున్నదనియు, దక్షిణాచారముచేతను వామాచారముచేతనుకూడ ఆరాధింపఁబడుచున్నదియని భావము. (అష్టాక్షరము.)

ఓం దరస్మేరముఖాంబుజాయై నమః.

తా. శ్రీదేవి చిరునవ్వుతోఁగూడిన ముఖారవిందముకలదని భావము.
(అష్టాక్షరము.)

ఓం కాలినీకేవలాయై నమః.

తా. కాలధర్మస్వరూపముఁ గలదనియు, సకల ధర్మరహితమైన కేవలజ్ఞాన స్వరూపిణి అనియు భావము. (షడక్షరము.)

ఓం అనర్ఘ్యకైవల్యపదదాయిన్యై నమః.

తా. అమూల్యమైన మోక్షస్థానము నిచ్చునదియని భావము.
(ద్వాదశాక్షరము.)

ఓం స్తోత్రప్రియాయై నమః.

తా. నామపారాయణాది స్తోత్రములచేత సంతోషించునదియని భావము.
(చతురక్షరము.)

ఓం స్తుతిమత్యై నమః.

తా. స్తోత్రార్హమైనదని స్తోత్రము చేయఁదగిన సుగుణ సంపత్తిగలదని భావము. (చతురక్షరము.)

ఓం శ్రుతిసంస్తుతవైభవాయై నమః.

తా. వేదములచేత స్తోత్రము చేయఁబడిన వైభవముకలదియని భావము.
(అష్టాక్షరము.)

ఓం మనస్విన్యై నమః.

తా. స్వాధీనమైన మనస్సుగలదని భావము. (చతురక్షరము.)

ఓం మానవత్యై నమః.

తా. విస్తారమైన గౌరవముగలదని భావము. (చతురక్షరము.)

ఓం మహేశ్యై నమః.

తా. మహేశ్వరుని పత్నిగాన మహేశి అని నామముకలిగినది. (త్ర్యక్షరము.)

ఓం మఙ్గళాకృతయే నమః.

తా. మంగళప్రదమైన ఆకారము గలది. (పంచాక్షరము.)

ఓం విశ్వమాత్రే నమః.

తా. ప్రపంచమును పుట్టించునదియని భావము. (చతురక్షరము.)

ఓం జగద్ధాత్ర్యై నమః.

తా. చతుర్దశభువనములన్ను భరించునదనియు ఆధారముగానున్నదని భావము.
(చతురక్షరము.)

ఓం విశాలాక్ష్యై నమః.

తా. విశాలమైన నేత్రములుగలదని భావము. (చతురక్షరము.)

ఓం విరాగిణ్యై నమః.

తా. వైరాగ్యాదిగుణ సంపత్తిగలదియని భావము. (చతురక్షరము.)

ఓం ప్రగల్భాయై నమః.

తా. సృష్ట్యాదికృత్యములందు ప్రౌఢత్వముగలదని భావము. (త్ర్యక్షరము.)

౯౩౯. పరమోదారాయై నమః.

తా. గొప్ప ఔదార్యముకలదని స్మరణమాత్రముచేత భక్తులకు మోక్షసామ్రాజ్యము నిచ్చునదియని భావము. (పంచాక్షరము.)

౯౪౦. పరామోదాయై నమః.

తా. విస్తారమైన సంతోషముకలదనియు, బ్రహ్మానందస్వరూపమని భావము. (చతురక్షరము.)

౯౪౧. మనోమయ్యై నమః.

తా. శుద్ధబ్రహ్మమునకు మనస్సు స్థానముగనుక, మనస్సే ఆకారముగాఁగలదని మనోరూపముగా సకలభూతములందును ఉన్నదని భావము. (చతురక్షరము.)

౯౪౨. వ్యోమకేశ్యై నమః.

తా. ఈశ్వరుని విరాడ్రూపమందు ఆకాశము కేశములుగానున్నందున, ఈశ్వరుఁడు వ్యోమకేశుఁడనం బడును. ఆవ్యోమకేశునిభార్య గనుక వ్యోమకేశి అనియు శ్రీదేవియు, బ్రహ్మస్వరూపిణిగాన విరాడ్రూపమందుఆకాశము కేశకలాపముగాఁ గలదని భావము. (చతురక్షరము.)

౯౪౩. విమానస్థాయై నమః.

తా. అంతరాళమందు సంచరించునది విమానము. అధికులవారు దేవతలు గనుక సకల దేవతాస్వరూపముగానున్న విమానముమీఁదను సంచరించునదనియు, ప్రమాణరహితమైనదనియు, మనస్సునందున్నదనియు భావము. (చతురక్షరము.)

౯౪౪. వజ్రిణ్యై నమః.

తా. ఇంద్రపత్ని ఆయిన శచీదేవి రూపముగలదనియు, వజ్రాయుధము కలదనియు, వజ్రరత్నమయభూషణములు కలదనియు, మనస్సునందున్నదనియు భావము. (త్ర్యక్షరము.)

౯౪౫. వామకేశ్వర్యై నమః.

తా. వామకేశ్వరతంత్రరూపముగా నున్నదనియు, పంచయజ్ఞవిలోపమే వామాచారమని దానియందు ఆచరణగలవారికి ప్రత్యక్షానవామకేశ్వరిప్రపంచ చక్రభ్రమణము దేవతకు ఇష్టముగాన వామమార్గరతులకు కామ్యమునిచ్చుచు జగద్భ్రమణమందాసక్తులనుగాఁ జేయునదియని భావము. (పంచాక్షరము.)

౯౪౬. పంచయజ్ఞప్రియాయై నమః.

తా. దక్షిణాచారమందు పంచయజ్ఞము లున్నందున అట్టివారియందు ప్రేమకలదని భావము. (షడక్షరము.)

౯౪౭. పంచప్రేతమంచాధిశాయిన్యై నమః.

తా. బ్రహ్మ విష్ణు రుద్ర ఈశ్వర సదాశివులు శక్తిరహితులు అయినపుడు వారి వారి కృత్యములుచేయ సమర్థులుకారు గనుక అయిదుగురు ప్రేతలని భావము. వారు మంచముగాపర్యంకముగా నున్నారనియు, అందు శ్రీదేవి నివసించుచున్నదనియు భావము. మూలాధారస్వాధిష్ఠానములపైని బ్రహ్మగ్రంథి బ్రహ్మస్థానము మణిపుర, అనాహతో పరి విష్ణుస్థానము ఆజ్ఞాకమలముపరి రుద్రస్థానము లలాటోపరి ఈశ్వరస్థానము; సహస్రార కర్ణికాకారచంద్రమండలము సదాశివస్థానము అందు కామేశ్వరుఁడు అతనివామొరువునందు కామేశ్వరీదేవి ఉన్నందున శ్రీదేవికి పీరు అయిదుగురు దిగువ నున్నందున శ్రీదేవికి పీరు ఆసనప్రాయులైనారని భావము. ఇది ప్రత్యక్షప్రమాణముగా నున్నది. (దశాక్షరము.)

౯౪౮. పంచమ్యై నమః.

తా. బ్రహ్మోద్యత్పంచమాతృకలలో అయిదవది వారాహీమాతృకాస్వరూపమని భావము. వ్యాఖ్యాతయగు భాస్కరభట్టు ఈనామవాఖ్యానమందు కౌలవామాచారపరమైన మకార పంచకాదులను ఇక స్మరించుటకుఁగూడ అనర్హమైన సంగతులను న్యాయుటయేగాక ఈ యంశములు దక్షిణామూర్తి సంహితలోనివనియు, కల్పసూత్రమనియు, న్యాయుట సాహసము. కల్పసూత్రము సమయాచారులది. పరశురామసూత్రము వామకౌళుల ఆచరణలోనిది. దక్షిణామూర్తిసంహిత వైదికమార్గ నిబంధనగ్రంథము, సమయదక్షిణాచారములను తెలుపుచున్నది. అట్టి సద్గ్రంథములందు నింద్యమైన మ

కారపంచక ప్రసంగము తేజస్తిమిరన్యాయముగానున్నందున ఇతని సాహసపువ్రాతలవలన లోకమునకు భ్రమకలుగుటయు, తాము వామాచారపరులని వెల్లడిగా తెలియుచున్నది. ఇదివఱకే బ్రాహ్మణులనేకులు సమయాచారార్హులైనను కొన్ని వామమార్గాచారములను ఆచరించుచు శ్రీవిద్యలో నిదియే శిష్టాచారమని లోకమునకు భ్రమను కలుగఁజేయుచున్నారు. శిష్టజనులు సమయాచారము నెఱుఁగనందున నీ భ్రిష్టాచారమందు నింద్యకృత్యములున్నందున సహింపఁజాలక శ్రీవిద్యకు ఇదియే ఆచారమని దానికి దూరులగుచున్నారు. అందువలన బ్రహ్మవిద్య ప్రకృతమందు ఈభ్రమలమూలముగా లోపించుటకు కారణమైనది. ఈపుర్దశ కొన్నిజిల్లాలలో వ్యాపకము కల్గియున్నది. మిగత ఉత్తరదేశము శుద్ధవామాచారభూయిష్ఠము. దక్షిణపశ్చిమదేశములందు బ్రాహ్మణులలో వామకాళములందు ప్రవృత్తిగలవారికి బహిష్కారము వెల్లడిగానున్నది. సమయ దక్షిణాచారము బ్రాహ్మణార్హముగా ఆచరణలోనున్నది. ఈవిషయము ఉపోద్ఘాతమందు విరళముగానున్నది. ముక్తికాములు తప్పక ఈభేదమును తెలుసుకోవలెనని భావము. (త్ర్యక్షరము.)

౯౮. పంచభూతేశ్యై నమః.

తా. పృథివ్యాది పంచభూతములందును సత్తారూపముగా శ్రీదేవి ఉన్నందున వానికి అధికారిణియని భావము. ఈవిషయము శ్రీవిద్యారణ్యులవారు వేదాంత పంచదశిలో పంచభూతవివేకమునందు వ్రాసియున్నారు. (పంచాక్షరము.)

౯౯. పంచసంఖ్యోపచారిణ్యై నమః.

తా. చక్రార్చనలో చతుష్షష్ట్యుపచారములు శ్రీదేవికిమాత్రమున్నవి. మిగతా దేవతలకు షోడశోపచారములు గలవు. వానికి అశక్తులైనపుడు పంచోపచారములచేత నైన సంతుష్టిగలదని భావము. (అష్టాక్షరము.)

౧౦౦. శాశ్వత్యై నమః.

తా. శ్రీదేవి నిత్యమనియు, ధ్రువమనియు భావము. (త్ర్యక్షరము.)

౧౦౧. శాశ్వతైశ్వర్యాయై నమః.

తా. శాశ్వతమైన విశ్వర్యము గలదనియు, మోక్షస్వరూపిణి అనియు, చిదానందస్వరూపిణి అనియు భావము. (పంచాక్షరము.)

౧౦౨. శర్మదాయై నమః.

తా. సుఖమును ఇచ్చునదనియు, శ్రీదేవి ఉపాసనవలన నిత్యసుఖస్వరూపమైన బ్రహ్మానందప్రాప్తి కలుగునని భావము. (త్ర్యక్షరము.)

౧౦౩. శంభుమోహిన్యై నమః.

తా. ఈశ్వరుఁడు జితేంద్రియుఁడు. అట్టిఈశ్వరుని మోహింపఁజేసినదని భావము. (పంచాక్షరము.)

౧౦౪. ధరాయై నమః.

తా. పృథివీస్వరూపిణి అనియు, సకలమును ధరించినదనియు, సకలమునకు ఆధారభూత యనియు భావము. (ద్వ్యక్షరము.)

౧౦౫. ధరసుతాయై నమః.

తా. శ్రీదేవి హిమవంతునికుమార్తె అని భావము. (చతురక్షరము.)

౧౦౬. ధన్యాయై నమః.

తా. సంపూర్ణమైన సకలైశ్వర్యములును గలదనియు, సంపూర్ణమైన మోక్ష సాధనములు గలదనియు, చిదానందస్వరూపిణి అనియు భావము. (ద్వ్యక్షరము.)

౧౦౭. ధర్మిణ్యై నమః.

తా. ధర్మస్వభావము గలదనియు, ఆనందానుభవ నిత్యత్వాదిధర్మము గలదనియు భావము. (త్ర్యక్షరము.)

౧౦౮. ధర్మవర్ధిన్యై నమః.

తా. ధర్మమనఁగా ఈశ్వరభక్తిధ్యాన, మోక్షచింతయు; గావున నీశెంటిని వృద్ధిచేయునదియని భావము. (పంచాక్షరము.)

౧౦౯. లోకాతీతాయై నమః.

తా. సర్వలోకములను అతిక్రమించి శివలోకమున్నదనియు, ఆపైని దేవీలోకమనియు, అచట మణిద్వీపము సుధాసింధువు చింతామణిగృహము గలవనియు, పిండాండమందును బ్రహ్మాండమందును భ్రూమధ్యమువఱకు బ్రహ్మవిష్ణురుద్రలోకములనియు, లలాటోర్ధ్వభాగము ఈశ్వరలోకమనియు, సహస్రారాంతర్గతచంద్రమండలము సదాశివలోకమనియు, ఆపైని శ్రీదేవి లోకమనియు, సదాశివునితోడపైని కూర్చున్నది అని భావము. (చతురక్షరము.)

౯౬౧. గుణాతీతాయై నమః.

తా. సత్యాదిగుణముల నతిక్రమించినదనియు, 'ఆత్మన ఆకాశస్సంభూతః' అనుశ్రుతివలన ఆత్మవలనే త్రిగుణాత్మకమైన మూలప్రకృతి గలిగినట్లు శ్రుతులవలన సృష్టిక్రమము తెలియుచున్నది. గుణములకంటె పూర్వమున్నదిగాన గుణాతీత అని భావము. (చతురక్షరము.)

౯౬౨. సరస్వత్యై నమః.

తా. సర్వమనఁగా నామరూపాత్మకమైన పరిదృశ్యమానజగత్తు. దీనిని అతిక్రమించిఉన్నదని ఆత్మవలనే నామరూపమైనజగదుత్పత్తిగనుక జగత్తుకంటె వేఱై అందు సత్తారూపముగా అదృశ్యమై ఉన్నదనియు, జ్ఞానదృష్టికలవారికి ప్రత్యక్షముగా నుండుననియు భావము. (చతురక్షరము.)

౯౬౩. శమాత్మికాయై నమః.

తా. శాంతగుణమే ఆత్మస్వరూపముగా గలదనియు, శాంతగుణముఉన్నవారియందు శ్రీదేవి గలదనియు భావము. (చతురక్షరము.)

౯౬౪. బన్ధూకకుసుమప్రఖ్యాయై నమః

తా. మంకెనపుష్పముతో సమానమయిన కాంతిగలదనియు, అత్యంతమైన ఎఱుపుకాంతిగలదనియు భావము. (అష్టాక్షరము.)

౯౬౫. బాలాయై నమః.

తా. బాలాత్రిపురసుందరీస్వరూపముగలదనియు, అనేక శక్తిమన్త్రములున్నను శబ్దబ్రహ్మము సృష్ట్యావిర్భావకాలమందు అవ్యక్తచక్రమందున్న కోణత్రయ బిందు

రూపమైన బాలాబీజత్రయమును ముందు ఉత్పన్నమైనందున శ్రీదేవి బ్రహ్మశక్తి సృష్టికి ప్రథమావతారముగా నున్నదని భావము. అందువలన నవవర్షాత్మికయగు బాలలీలలు గలకుమారీస్వరూపమని. శ్రు. "త్వం కుమార ఉతవా కుమారీతి త్రిపురోపనిషది; బాల లీలాపేనోదిత్వాద్బాలేతి కథితాప్రియేతి." (ద్వ్యక్షరము.)

౯౬౬. లీలావినోదిన్యై నమః.

తా. ప్రపంచరూపక్రీడయే వినోదము సంతోషముగా గలదని భావము. (షడక్షరము.)

౯౬౭. సుమఙ్గల్యై నమః.

తా. పూర్ణమైన మంగళస్వరూపమనియు, సువాసినీ స్త్రీస్వరూపమనియు, విష్ణుపురాణః—"అశుభానినిరాచష్టే తనోతి శుభసన్తతిం, స్మృతిమాత్రేణ యత్పుంసాం బ్రహ్మ తన్మఙ్గళం విదుః" రితివచనాత్. బ్రహ్మస్వరూపమనియు, స్మృతౌచః—"ప్రశస్తాచరణం నిత్యమప్రశస్త వివర్జనం, వీతద్ధి మఙ్గళంప్రోక్త మృషిభిర్బ్రహ్మవాదిభిః" రితి. (చతురక్షరము.)

౯౬౮. సుఖకర్యై నమః.

తా. శాశ్వతసుఖము బ్రహ్మాకారవృత్తియే గాన అట్టిబ్రహ్మత్వమును కలుగ జేయునదని భావము. (చతురక్షరము.)

౯౬౯. సువేషాఢ్యాయై నమః.

తా. శుభప్రదమైన వస్త్రాలంకార మాల్యాదిభూషణములు గలదని భావము. (చతురక్షరము.)

౯౭౦. సువాసిన్యై నమః.

తా. నిత్యసువాసిని, అనఁగా సర్వకాలమందును జీవించియుండెడి (మృత్యుంజయుఁడగు) భర్తగలదని భావము. (చతురక్షరము.)

౯౭౧. సువాసిన్యర్చనప్రీతాయై నమః.

తా. శ్రీచక్రార్చనాంతమందు సమీపమందున్న సువాసినీలను దేవతాబుద్ధితో భావించి గంధపుష్పఫలతాంబూలాదులచేత పూజింపవలెననియు, అందువలన పరదేవతకు ప్రీతి గలుగుననియు భావము. (అష్టాక్షరము.)

౯౭౨. ఆశోభనాయై నమః. (ఆశోభనాయైనమః)

తా. అత్యంత మంగళప్రదమైనదనియు, అనంతమైన మంగళము ముక్తిస్వరూపము గాన అట్టిముక్తిని కలుగఁజేయు స్వరూపమనియు భావము. (చతురక్షరము.)

౯౭౩. శుద్ధమానసాయై నమః.

తా. నిర్మలమైన మనస్సుగలదని భావము. పరమాత్మ శుద్ధసత్వము గనుక అట్టి శుద్ధసత్వమే శ్రీదేవి మనోరూపముగా నున్నదనియు, నిర్మలమైన మనస్సుగల భక్తజనులు శ్రీదేవిస్వరూపులనియు భావము. (పంచాక్షరము.)

౯౭౪. బిందుతర్పణసంతుష్టాయై నమః

తా. శ్రీచక్రమధ్యబిందువు సర్వానందమయచక్రము, తర్పణశబ్దము పూజయందు వర్తించుచున్నందున ఆబిందువు ప్రకాశవిమర్శలగు శివశక్తి సామరస్య స్వరూపమైనందున బిందువునందు పూజవలన సంతుష్టిగలదని, ఇందువలన ఆవరణపూజ మొదలగు విశేషపూజలను చేయలేకపోయినను, సమిష్టిని బిందువునందు పూజించుటమాత్రమున చేతనే శ్రీదేవత సంతుష్టిగలది యగునని భావము. 'బిందుస్థానం సుధాసింధుః' అనే సనత్కుమారవచనమువలన పిండాండమందు సహస్రారకర్ణికాకారూప చంద్రమండలము ద్వాదశాంతము బిందుస్థానమున్న అచట పూజవలన సంతుష్టిగలదని అచటి పూజసంవిన్న్యాసము మనోలయభావన యని; పూజాఖండే:—"సంవిన్నయే పరే దేవి పరామృత చరుప్రియే, అనుజ్ఞాం త్రిపురే దేహి పరివారార్చనాయ మే" ఇతి. సూతసంహితయందు పరా యనియు, అపరా అనియు, పరాపరా అనియు, త్రివిధపూజలు చెప్పఁబడినవి. వీనిలో సంవిద్రూపమైన మనోలయము సర్వోత్తమము 'సంవిద్దేవమనోలయః' ఇతి. ఈనామమునకు విచారణరహితులు అధోముఖులగు కొలాదులు సురాబిందువుచేత నని అపార్థమును భావింతురుగాని అది సమంజసముగాదు. భ్రూమాత్మకమని గ్రహింపవలెను. (అష్టాక్షరము.)

౯౭౫. పూర్వజాయై నమః.

తా. సృష్ట్యావిర్భావకాలమందు పరమేశ్వరుని ఇచ్ఛాశక్తియే వారి పురోభాగమందు గుణత్రయసామరస్యస్వరూపమైన అవ్యక్తస్వరూపిణియగు 'మూలప్రకృతి'గా ఆవిర్భవించినందున నామరూపాత్మకప్రపంచమునకు ప్రథమమందు జనించినదని భావము. "సోఽకామయత బహుస్యాం ప్రజాయేయేతి; సతపోఽతప్యత; అహమస్మి ప్రథమజా ఋతస్య' మున్నగు శ్రుతులచేత సిద్ధమైనదని భావము. (త్ర్యక్షరము.)

౯౭౬. త్రిపురాంబికాయై నమః.

తా. శ్రీచక్రమం దారోహణక్రమమం దష్టమచక్రాభిమానియగు దేవతాస్వరూపమనియు, స్థూలసూక్ష్మకారణములను దేహత్రయమే పురముగాఁ గలవాఁడు జీవుఁడు. అతనికి జనని అనియు, శ్రీచక్రమందున్న నవయోనులకు అధిష్ఠానశక్తులు తొమ్మిది. ఇచ్ఛా జ్ఞాన క్రియా శాన్తా శక్తులు ప్రకాశాంశస్వరూపలు నాలుగు; వామా జ్యేష్ఠా రౌద్రి అంబికా పశ్యంతి అనుపంచశక్తులు వివర్శాంశస్వరూపలు. వారు తొమ్మండుగురు కలసి త్రిపురాసంజ్ఞగలవారు, వారికి జనని అనియు భావము. శ్రు: "పురత్రయే క్రీడతియశ్చజీవ" ఇతిశ్రుతేఃతజ్జనసీ:—శ్రు. "ద్వేధాఽగ్నే ర్విస్ఫులిఙ్గాశ్చ్యుచ్చరంతీత్యాది శ్రుతేశ్చసిద్ధమితి".

౯౭౭. దశముద్రాసమారాధ్యాయై నమః.

తా. 'శ్రీవిద్యార్ణవతంత్రోక్తములగు సర్వసంక్షోభిణ్యాది త్రిఖండాంతమైన దశముద్రలచేతను ఆరాధింపఁదగినదని చక్రార్చనలో నవావరణలకు ఆయా ఆవరణ పూజాంతమందు ఒక్కొకముద్రను ఆరోహణక్రమముగా దేవతకు ఆయా ముద్రనుపట్టి ఆయాబీజముల సహితముగా చూపింపవలెను. సర్వసమష్టి త్రిఖండముద్రగా గ్రహించవలెను. ఇది సాధారణము. ఈ దశముద్రలనుపట్టి చూపించుటయే పరదేవతకు పూజ అనియు, ఆయాపరికరములతో చేసిన బాహ్యపూజకంటె వాసనామయమైన ముద్రారూప ఆంతర్యపూజయం దధికప్రీతి శ్రీదేవికి గలదనియు భావము. ముద్రాలక్షణము స్వస్వగురువులవలన ప్రత్యక్షముగా గ్రహింపఁదగినది గాని గ్రంథలేఖనవలన గ్రహింప శక్యముకాదు. ముద్రలయందు చాల రహస్యార్థము గలదు. ముద్రారచనసాధకుల ఉభయహస్తాంగుళముల సమానసామరస్యము ప్రతిముద్రయందును కలుగును: ప్రతిహస్తాంగుళములును, పంచభూతస్వరూపములు దక్షిణహస్తమును, ఆపార్శ్వమును ప్రకాశాంశమును, శివస్వరూపమును వామపార్శ్వమును వామహస్తమును

విమర్శాంశము శక్తిస్వరూపము అయినందున ఆయా ముద్రారచన ప్రదర్శనమువలన పరాశక్తి పరశివుల సామరస్యము వారిరువురివలన జరుగుచున్న సృష్ట్యాదికృత్యములును సూచన అగుచున్నందున అత్యంతము దేవతాప్రీతి గలుగుచున్నదని భావము. లోకసంభాషణలో ముఖనేత్రహస్తాద్యభినయములవలన ఆయాకార్యముల భావద్యోతనము ఎట్లు జరుగుచున్నదో అటులనే ముద్రారచనవలన దేవతలకు ఆయాభావద్యోతన కలిగి భక్తుల యందు ప్రసన్నానుగ్రహము కలుగును. ముద్ర జీవబ్రహ్మల ఐక్యమును సూచించుచున్నది. కావున బ్రహ్మస్వరూపమని రహస్యము. సాధకులకు ముద్రావిశేషములు తెలియనపుడు యోనిముద్రచేతనే సకలోపచారములను జరుపవలెను. ఈ ముద్రాలక్షణమును ఉపాసకులు తప్పక గ్రహింపవలెను. యోనిముద్ర శ్రీదేవియొక్కస్వరూపము. నమస్కారముద్రగా మహర్షుల చేత వాడఁబడుచున్నదని భావము. (అష్టాక్షరము.)

28. త్రిపురాశ్రీవశంకర్యై నమః.

తా. పంచమచక్రాధిదేవత త్రిపురాశ్రీ అనేనామము గలది. ఆదేవతలను వశము చేయునదనియు, ఆదేవత తమస్వాధీనము కలదనియు భావము. (అష్టాక్షరము.)

29. జ్ఞానముద్రాయై నమః.

తా. దక్షిణహస్త అంగుష్ఠ తర్జన్యగ్రముల మేళనము జ్ఞానముద్రాస్వరూపము. శ్రీదేవి జ్ఞానముద్రాస్వరూపమని భావము. ఈ ముద్రయందును జీవబ్రహ్మల ఐక్యము సూచింపఁబడుచున్నది. ఈ ముద్రారచనవలన మధ్యమపృక్తాకారము బిందురూపము సిద్ధమగును. ఆ వృత్తమువలన "ఏకమేవాద్వితీయం బ్రహ్మ అఖండాకారపరిపూర్ణం బ్రహ్మ" అనే శ్రుతులఅర్థము ద్యోతన మగుచున్నది. 'ముదం ద్రావయతీతి ముద్రా' అని సంతోషమును పుట్టించునది గాన ముద్రఅని భావము. ఇదియే చిన్ముద్రయని వాడుక గలదు. 'కరకలితచిన్ముద్రః' అని దక్షిణామూర్తిస్తవమందు ప్రయోగము. (చతురక్షరము.)

30. జ్ఞానగమ్యాయై నమః.

తా. జ్ఞానముచేత పొందఁదగినదని; స్కాందే:—"యత్తు మే నిష్కలారూపం చిన్మాత్రం కేవలం శివం, స్తోష్యాపాథి వినిర్ముక్త మనన్త మమృతం పరం, జ్ఞానైకైక

తల్లభ్యం క్లేశేన పరమం పదం, జ్ఞానమేవ ప్రపశ్యంతో మామేవ ప్రవిశన్తిచే." ఇతి. (చతురక్షరము.)

31. జ్ఞానజ్ఞేయస్వరూపిణ్యై నమః.

తా. జ్ఞానము జ్ఞేయము దృశ్యములుగా నున్నవి గాన ఈశ్వరుండును మాయాకల్పితములే గాన శ్రీదేవియే రెండురూపములుగా నున్నదని భావము. (అష్టాక్షరము.)

32. యోనిముద్రాయై నమః.

తా. యోనిముద్రాస్వరూపమని ఇదియే నమస్కారముద్ర అని. ఇది నవవిధ ముద్రలలో చేరినవి. ఈముద్ర శ్రీచక్రమధ్యబిందు వికసనమును పశ్యన్తి స్వరూప మూలప్రకృతిని సూచించుచున్నది. ఇదియే ప్రథమసృష్టిస్వరూపము. (చతురక్షరము.)

33. త్రిఖండేశ్యై నమః.

తా. త్రిఖండాముద్రా స్వరూపమనియు, ఆ ముద్రాధిదేవత అనియు, శ్రీవిద్యా పంచదశీమన్త్రము మూఁడుఖండములకు అధిదేవత అని భావము. (చతురక్షరము.)

34. త్రిగుణాయై నమః.

తా. సత్యాది గుణత్రయస్వరూపమని భావము. (త్ర్యక్షరము.)

35. అంబాయై నమః.

తా. పైనిచెప్పిన గుణత్రయమునకును కారణభూతమని భావము. (ద్వ్యక్షరము.)

36. త్రికోణగాయై నమః.

తా. యోనిచక్రమును పొందియున్నదనియు, మూలప్రకృతి స్వరూపమని భావము. (చతురక్షరము.)

37. అనఘాయై నమః.

తా. దుఃఖములుగాని పాపములుగాని లేనిదనియు, చిదానందస్వరూపమనియు, స్వయం జ్యోతిస్స్వరూపమనియు భావము. (త్ర్యక్షరము.)

౯౮౮. అద్భుతచారిత్రాయై నమః.

తా. ఆశ్చర్యమైన చరిత్రలుకలదని భండాసురవధానాదికథ, స్వల్పకాలములో ముక్తిని కలుగఁజేయుటయు మొదలయిన స్వభాగములదని భావము. (షడక్షరము.)

౯౮౯. వాంఛితార్థప్రదాయిన్యై నమః

తా. భక్తులు కోరినకోరికలను ఇచ్చునట్టి స్వభాగులదని భావము. (అష్టాక్షరము.)

౯౯౦. అభ్యాసాతిశయజ్ఞాతాయై నమః.

తా. అభ్యాసాతిశయముచేత (చిరకాలోపాసనచేత) తెలియఁబడునదని భావము. (అష్టాక్షరము.)

౯౯౧. షడధ్వాతీతరూపిణ్యై నమః.

తా. వర్ణ పద మన్త్రములు మన్త్రార్థములు మూఁడు శబ్ద బ్రహ్మస్వరూపములు, విమర్శాంశములు గలవి శక్తిభాగము. కలాతత్త్వభువనములు, మూఁడు తత్త్వార్థములు ప్రకాశాంశము శివభాగము. పైరెండుకలసి షడధ్వలు. ఈ రెండుశాఖలు ఆత్మచలనఁ గలుచున్నందున వీనికి పైఁగా నుండిన కారణభూతముగానున్న శ్రీచక్రమధ్యబిందువు అని భావము. (అష్టాక్షరము.)

౯౯౨. అవ్యాజకరుణామూర్త్యై నమః.

తా. నిర్హేతుకమైన కరుణాస్వరూపమని భావము. (అష్టాక్షరము.)

౯౯3. అజ్ఞానధ్వాంతదీపికాయై నమః.

తా. అజ్ఞానమను అంధకారమునకు దీపకళవంటిదని భావము. (అష్టాక్షరము)

౯౯౪. ఆబాలగోపవిదితాయై నమః.

తా. అజ్ఞానులలో బాలురచలనను గోపాలకులచలనను కేవల పామరులచలనను కూడ తెలియఁబడుచున్నదని భావము; స్మృత్యైః—"తమహం ప్రత్యయ వ్యాజాత్ సర్వే జానంతి జంతవ" ఇతి. నేను నాది అనే అహంకార స్వరూపమని భావము. (అష్టాక్షరము.)

౯౯౫. సర్వానుల్లంఘ్యశాసనాయై నమః.

తా. బ్రహ్మ రుద్రాదులచేతఁగూడ బాట శక్యముగాని ఆజ్ఞకలదని భావము. (అష్టాక్షరము.)

౯౯౬. శ్రీచక్రరాజనిలయాయై నమః.

తా. సకలచక్రములకు రాజైన శ్రీచక్రము స్థానముగాఁ గలదని భావము. (అష్టాక్షరము.)

౯౯౭. శ్రీమత్త్రిపురసున్దర్యై నమః.

తా. బ్రహ్మ విష్ణు రుద్రులు అనే త్రిపురములు. వారియందున్న వాఁడు సదాశివుఁడు. అతనిభార్య త్రిపురసుందరి అని శోభాయుక్త త్రిపురసుందరీస్వరూపమని భావము. (అష్టాక్షరము.)

౯౯౮. శ్రీశివాయై నమః.

తా. శివషడక్షరికిఁ గల అర్థమంతయు ఈనామమునకును వర్తింపుచున్నదని భావము. "సర్వమస్మిఁ శేతఇతిశివః. సర్వస్మిఁ శేత ఇతివాశివః" శివానామము గలిగినది. శివశక్తులకు అభేదము అని భావము. (త్ర్యక్షరము.)

౯౯౯. శివశక్త్యైక్యరూపిణ్యై నమః.

తా. శివశక్తుల మేళనస్వరూపముగలదని జీవేశ్వరైక్యరూపమని భావము. ఇదియే బ్రహ్మస్వరూపము. (అష్టాక్షరము.)

౧౦౦౦. లలితాంబికాయై నమః.

తా. సుందరమైన అంబిక కావున నీ నామము కలిగినది. అంబేవ అంబిక సర్వ లోకాతీతమనియు భావము. పాద్మే:—"లోకానతీత్య లలతే లలితా తేన సోచ్యతే" ఇతి. (పంచాక్షరము.)

ఇతి శ్రీమత్పదవాక్యప్రమాణపారావారపారీణధురీణ సర్వతన్త్రస్వతన్త్రత్రైలింగదేశసమయాచారదీర్ణోద్ధారక ప్రకాశానన్దనాథపురు చరణారవిన్దసేవాపరాయణ సత్యానన్దనాథకరకమల సంజాతాన్తేవాసులును, శ్రీమద్భౌకికసగోత్రోద్భవ భాగీరథీరాయశాస్త్రులవారిద్వితీయపుత్రులును జ్ఞానానన్దనాథదీక్షానామధేయాజితులును, అగు బ్రహ్మశ్రీ సింహంభట్ల రామమూర్తిశాస్త్రులవారిచేత వ్రాయబడిన బ్రహ్మాణ్డపురాణాన్తర్గత హయగ్రీవాగస్త్యసంవాదరూప శ్రీలలితాదివ్యనామ సహస్రస్తోత్రమందు పంచమశతకమునకు పరిమళమను సంజ్ఞగల ప్రతినామతాత్పర్యము సమాప్తము.

లలితాసహస్రనామావళికి తాత్పర్యము సమాప్తము.

శ్రీ లలితా పరదేవతార్పణమస్తు.

శ్రీ గణేశాయ నమః

శ్రీ లలితా సహస్రనామస్తోత్రరత్నము

ఉత్తరభాగము.

తృతీయాధ్యాయము.

అవ. శ్రీవిష్ణుస్వరూపులైన గురువులగు హయగ్రీవులవారు తనశిష్యుడైన అగస్త్యునిచేత ప్రార్థింపబడి లలితాసహస్రనామముల నుపదేశించి నామపారాయణఫలస్తుతిని ఉపదేశించుచున్నారు.—

ఇత్యేత న్నామసాహస్రం కథితం తే ఘటోద్భవ,
రహస్యానాం రహస్యం చ లలితా ప్రీతిదాయకమ్. ౮

తా. ఓయ్ అగస్త్యమహర్షీ! పరదేవతాస్తోత్రములు రహస్యముగా నున్నవి. వానిలోనున్న రహస్యమైన లలితాప్రీతికరమైన పూర్వోక్తమైన ఈ లలితాసహస్రనామములు నీకొఱకు చెప్పబడినవి.

సర్వాపమృత్యుశమనం కాలమృత్యునివారణమ్,
సర్వజ్వరార్తిశమనం దీర్ఘాయుష్యప్రదాయకమ్. ౯

తా. సకల అపమృత్యువులను పోగొట్టునదియు, కాలమృత్యువునుగూడ నివారణ చేయునదియు, సకలజ్వరముల నళింపఁ జేయునదియు, దీర్ఘాయుర్దాయము నిచ్చునదియు నని భావము.

అనేన సదృశం స్తోత్రం న భూతం న భవిష్యతి,
సర్వరోగప్రశమనం సర్వసమ్పత్ప్రవర్ధనమ్. 3

తా. ఈ లలితాసహస్రనామస్తోత్రముతో సమానమయిన స్తోత్ర మిదివఱకుఁ జేయఁబడిన స్తోత్రములలోఁ లేదు. ఇఁకమీఁదట చేయఁబడుస్తోత్రములలోఁగూడ నుండ

నేరదు. సర్వరోగములను పోగొట్టుననియు, సకలైశ్వర్యములను వృద్ధిచేయుననియు భావము.

పుత్రప్రదమపుత్రాణాం పురుషార్థ ప్రదాయకమ్,
ఇదం విశేషాచ్ఛ్రీదేవ్యా స్తోత్రం ప్రీతివిధాయకమ్. ౯

తా. పుత్రులులేనివారికి పుత్రుల నిచ్చునదియు, ధర్మార్థకామమోక్షముల నిచ్చునదియు, ఈ శ్రీదేవిస్తోత్రము అమ్మవారికి సంతోషమును వృద్ధిచేయుననదనియు భావము.

జపే న్నిత్యం ప్రయత్నేన లలితోపాస్తి తత్పరః,
ప్రాత స్స్నాత్వా విధానేన సంధ్యాకర్మ సమాప్యచ. ౧౫

తా. లలితోపాసనయందు దానాస్తిగలవాడు శ్రద్ధాపూర్వకముగా ఈస్తోత్రము పఠనము చేయవలెను. ప్రాతఃకాలమందు విధిపూర్వకముగా వైదికతాంత్రికస్నానములను చేసి వైదికతాంత్రిక సంధ్యావందనములనుచేసి.

పూజాగృహం తతో గత్వా చక్రరాజం సమర్చయేత్,
విద్యాం జపే త్సహస్రం వా త్రిశతం శత మేవచ. ౧౬

తా. తరువాత పూజాగృహమందు ప్రవేశించి నవావరణార్చన పూర్వకముగా శ్రీచక్రార్చన సమయాచారోక్త కల్పసూత్రప్రకారము వేదమార్గసమ్మతముగా నాచరించి; శ్రీవిద్యా పంచదశాక్షరినిగాని, షోడశాక్షరినిగాని సహస్రముగాని మూడువందలుగాని అష్టోత్తరశతముగాని జపము చేయవలయును.

రహస్యనామసాహస్ర మిదం పఠ్వా త్వ తేన్నరః,
జన్మమధ్యే సకృ చ్ఛ్రుత్వా యత్ఫలం తత్ఫలం లభేత్ సుధీః. ౧౭

తా. పూజాజపాంతమందు సహస్రనామస్తోత్రమును పఠనచేయవలెను. ఏ విద్వాంసులు జన్మమధ్యమందు ఒకపర్యాయము ఆయినను ఈవిధముగా పఠించినయెడల.

తస్య పుణ్యఫలం వక్ష్యే శృణు త్వం కుంభసంభవ,
గంగాది సర్వతీర్థేషు యస్స్నాయా త్కోటిజన్మసు. ౧౮

తా. అట్టివారి పుణ్యఫలమును చెప్పుచున్నాను వినుము. గంగాది పుణ్యనదుల యందు కోటిజన్మములయందు స్నానము చేసినఫలము వారికి లభించును.

కోటిలింగప్రతిష్ఠాంచ యః కుర్యా ద్విధిపూర్వకమ్,
కురుక్షేత్రే తు యో దద్యాత్కోటివారం రవిగ్రహే. ౧౯

తా. కాశీక్షేత్రమందు కోటి శివలింగప్రతిష్ఠలు చేసినఫలమును లభించుననియు, కురుక్షేత్రమందు సూర్యగ్రహణకాలమందు కోటిపర్యాయములు సకల దానములు చేసిన ఫలములభించునని భావము.

కోటీ స్సువర్ణభారాణాం శ్రోత్రియేషు ద్విజన్మసు,
యః కోటిం హయమేధానా మాహరే ద్గాంగరోధసి. ౧౦

తా. సద్బ్రాహ్మణులకు కోటిసంఖ్యగల సువర్ణదానము చేసినఫలమును, గంగాతీర్థమందు కోటి అశ్వమేధయాగములు ఎవరు చేయుదురో, వారితో సమానమైనఫలమును పొందుదురని భావము.

ఆచరే త్తూషకోటీర్యో నిర్జలే మరుభూతలే,
దుర్భిక్షే యః ప్రతిదినం కోటిబ్రాహ్మణభోజనమ్. ౧౧

తా. జలరహితమైన ఊషరప్రదేశమందు కోటినూతులు తీయించినఫలమును దుర్భిక్షమందు కోటిబ్రాహ్మణులకు అన్నము పెట్టినఫలమును పొందునని భావము.

శ్రద్ధయా పరయా కుర్యా త్సహస్రం పరివత్సరాన్,
తత్పుణ్యం కోటిగుణితం భవే త్పుణ్య మనుత్తమమ్. ౧౨

తా. అట్టి అన్నదానమును శ్రద్ధతో వేయిసంవత్సరములు ఎవరు చేయుదురో, వారిపుణ్యమును కోటిచేత గుణింపగా వచ్చినసంఖ్యగల ఫలమునుపొందుదురని భావము.

రహస్యనామసాహస్రే నామైకస్య కీర్తనాత్,

తా. ఈ రహస్యనామములలో ఒకనామమైనను పఠించినయెడల పైనుకచెప్పిన పుణ్యఫలమును పొందుదురని భావము.

రహస్యనామసాహస్రే నామైకమపి యః పఠేత్. ౧౩
తస్య పాపాని నశ్యంతి మహాంత్యపి న సంశయః,
నిత్యకర్మానుష్ఠానా న్నిషిద్ధకరణా దపి. ౧౪
యత్పాపం జాయతే పుంసాం తత్సర్వం నశ్యతిధ్రువం,

తా. రహస్యనామములలో ఒకనామమును స్మరించినను మహాపాతకోపపాతకములు నశించుచున్నవనియు, నిత్యము విధిగా చేయవలసినకర్మలను చేయకూడనిపనుల చేసినందునను వచ్చినపాపములన్నియు నశించునని భావము.

బ్రాహ్మణులు ఆచరింపవలసిన నిత్యకృత్యములు చేయనందునను కూడనికర్మలు చేసినందుననను వచ్చిన పాపమంతయు నశించునని భావము.

బహునాఽత్ర కిముక్తేన శృణు త్వం కలశీసుత.
తత్రైవ నామ్నాం శక్తిః పాతకానాం నివర్తనే,
తన్నివర్త్య మఘం కర్తుం నాలం లోకాశ్చతుర్దశ. ౧౬

తా. ఓయీ అగస్త్యబుషీ! విస్తరించి చెప్పనేల. సముదాయముమీఁద చెప్పుచున్నాను వినుము. పాపములన్ని పోఁగొట్టుటకు ఈ సహస్రనామములలో ఒకనామమునకు ఉన్నశక్తి పదునాలుగులోకములందున్న జనసమూహమంతయుఁ గలసి రాత్రింబగళ్ళు మహాపాపము లెన్ని చేసినను ఒక్క లలితానామపారాయణముచేత పోఁగొట్టఁ జాలని పాపమునొనర్ప శక్తులు కాఁజాలరు.

యస్త్యక్త్వా నామసాహస్రం పాపహాని మభీప్సతి,
స హి శీతనివృత్త్యర్థం హిమశైలం నిషేవతే. ౧౭

తా. ఈ సహస్రనామములను విడిచిపెట్టి పాపములు పోఁగొరువాఁడు శీతబాధ పోఁగొరువాఁడు హిమవత్పర్వతసేవ చేసినవానివంటివాఁడని భావము.

భక్తో యః కీర్తయే న్నిత్యమిదం నామసహస్రకం,
తస్మై శ్రీలలితాదేవీ ప్రీతా ఽభీష్టం ప్రయచ్ఛతి. ౧౮

తా. ఏభక్తుడు నిత్యము ఈనామపారాయణ చేయునో వానికి శ్రీలలితాదేవి సంతోషించి సకలకోరికలను ఇచ్చునని భావము.

అకీర్తయ న్నిదం స్తోత్రం కథం భక్తో భవిష్యతి?
నిత్యం సంకీర్తనాశక్తః కీర్తయే త్పుణ్యవాసరే. ౧౯

తా. నామపారాయణ చేయనివాఁడలు దేవీభక్తులు కాఁజాలరు. నిత్యము పారాయణచేయ సమర్థతలేనపుడు పుణ్యదివసములం దయినను పారాయణచేయవలెనని భావము.

సంక్రాంతౌ విషువే చైవ స్వజన్మత్రితయే ఽయనే,
నవమ్యాం వా చతుర్దశ్యాం సితాయాం శుక్రవాసరే. ౨౦

తా. సంక్రాంతులందును విషువత్పుణ్యకాలములయందును, తనయొక్కయు, భార్యయొక్కయు, పుత్రులయొక్కయు, జన్మనక్షత్రమందును, నవమి చతుర్దశి శుక్లపక్ష శుక్రవారములయందును అవశ్యము చేయఁదగినవి.

కీర్తయే న్నామసాహస్రం పౌర్ణమాస్యాం విశేషతః,
పౌర్ణమాస్యాం చంద్రబింబే ధ్యాత్వా శ్రీలలితాంబికాం. ౨౧

తా. పూర్ణిమయందును చంద్రమండలమందు లలితాదేవిని ధ్యానించి సహస్రనామస్తోత్రమును ముఖ్యముగాఁ జేయవలెను.

పంచోపచారై స్సంపూజ్య పఠేన్నామసహస్రకం,
సర్వే రోగాః ప్రణశ్యంతి దీర్ఘాయుష్యం చ విందతి. ౨౨

తా. ఇఁక కామ్యప్రయోగవిధిని చెప్పుచున్నాడు:—పూర్వోక్తమైనిన గంధాదిమానసోపచారములచేత పూజించి ఈస్తోత్రము చేసినపుడు సకలరోగములు నశించి దీర్ఘాయుష్మంతుఁడగుచున్నాఁడని భావము.

అయ మాయుష్కరో నామ ప్రయోగః కల్పచోదితః,
జ్వరార్తం శిరసి స్పృష్ట్వా పఠే న్నామసహస్రకం. ౨౩
తత్క్షణా త్ప్రశమం యాతి శిరస్తోదో జ్వరో ఽపిచ,

తా. జ్వరముకలవాని శిరస్సును స్పృశించుచు ఈనామపారాయణము చేసిన యెడల జ్వరము హరించును. ఈప్రయోగము ఆయుష్కరమని కల్పములందు చెప్పఁబడినది. ఇందువలన శిరోబాధాజ్వరము తక్షణమే శాంతించుచున్నది.

సర్వవ్యాధి నివృత్త్యర్థం స్పృష్ట్వా భస్మ జపే దిదం. ౨౪
తద్భస్మధారణా దేవ నశ్యంతి వ్యాధయః క్షణాత్,

తా. సకలవ్యాధులకు భస్మమును అభిమంత్రించి యిచ్చిన శాంతించుచున్నది. ఆభస్మమును ధరించినమాత్రముచేతను సకలవ్యాధులు నశించును.

జలం సమ్మంత్ర్య కుంభస్థం నామసాహస్రతో మునే. ౨౫
అభిషించే ద్గ్రహగ్రస్తా గ్రహా నశ్యంతి తత్క్షణాత్,

తా. జలముతో నిండియున్న కలశమును ఈ నామసాహస్రముచేత అభిమంత్రించి ఆజలమును స్నానమును చేయించినయెడల సకలగ్రహబాధలు శాంతించును.

సుధాసాగరమధ్యస్థాం ధ్యాత్వా శ్రీలలితాంబికాం. ౨౬
యః పఠే న్నామసాహస్రం విషం తస్య వినశ్యతి,

తా. సుధాసముద్రమధ్యనున్న శ్రీలలితాదేవిని ధ్యానించుచు ఈ సహస్రనామపారాయణ చేసినయెడల సకల విషపరిహారమగునని భావము.

వంధ్యానాం పుత్రలాభాయ నామసాహస్రమంత్రితం. ౨౭
నవనీతం ప్రదద్యాత్తు పుత్రలాభం భవే ద్ధ్రువం,

తా. వంధ్యాస్త్రీలకు సుపుత్రప్రాప్తికొఱకు ఈ సహస్రనామపారాయణ చేయుచు నవసీతము అభిమంత్రించియిచ్చిన పుత్రప్రాప్తి యగును.

దేవ్యాః పాశేన సంబంధా మాకృష్టా మంకుశేనచ.
ధ్యాత్వా ఽభీష్టాం స్త్రియం రాత్రౌ జపే న్నామసహస్రకం,
ఆయాతి స్వసమీపం సా యద్యప్యంతఃపురం గతా. 29

తా. తనకు ఇష్టమైన స్త్రీని దేవీపాశముచేత బద్ధురాలుగాను అంకుశముచేత ఆకర్షింపబడినదానినిగాను రాత్రి ధ్యానించుచు సహస్రనామజపము చేసినయెడల అంతఃపురమందున్న స్త్రీ అయినను వానిసమీపమునకు వచ్చునని భావము.

రాజాకర్షణకామశ్చే ద్రాజభృత్యధిగస్తుఖిః,
త్రిరాత్రం యః పఠే దేతత్ శ్రీదేవీధ్యానతత్పరః. 30

తా. రాజభృత్యములను కోరినవారు ఆరాజగృహాభిముఖముగా కూర్చుండి దేవీ ధ్యానముకలవారై మూఁడురాత్రులు ఈ నామపారాయణమును చేయవలెను.

స రాజా పారవశ్యేన తురంగం వా మతంగజం,
ఆరుహ్యాయాతి నికటం దాసవ త్పరిసేవతే చ. 30

తా. ఆరాజు సుఖ్యమునుగాని ఏనుఁగునుగాని యెక్కి పరవశుఁడై ఈ పాసకుని సమీపమునకు వచ్చి దాసునివలె వశుఁడగునని భావము.

తస్మైరాజ్యం చ కోశం చ దదాత్యేవ వశంగతః,
రహస్యనామసాహస్రం యః పఠత్యతి నిత్యశః. 31

తా. అట్టి వశమైనరాజు కోరినధనమునుగాని రాజ్యమునుగాని తప్పక యిచ్చును.

తస్యాలోకమాత్రేణ ముహ్యల్లోకత్రయం మునే,
యస్త్విదం నామసాహస్రం సకృత్పఠతి భక్తిమాన్. 32

తా. ఈ రహస్యనామసాహస్రమును నిత్యమును ఎవరు పఠింతురో వారి ముఖావలోకమాత్రమున మూఁడులోకములవారును మోహితులగుదురని భావము.

తస్య యే శత్రవ స్తేషాం నిహంతి శరభేశ్వరః,

తా. ఏశరభేశ్వరుఁడు ఈలలితాసహస్రనామపారాయణ పఠనాదులు చేయునో వాని శత్రువులను శరభేశ్వరుఁడు సంహరించునని భావము.

యోవాఽభిచారం కురుతే నామసాహస్రపాఠకే. 33
నిర్వర్త్య తత్ప్రయోగం హన్యాత్తంవై ప్రత్యంగిరా స్వయం,

తా. ఈ నామసాహస్రపాఠకులపైని ఎవరు దుష్టప్రయోగములను చేయుదురో ఆప్రయోగములను ప్రత్యంగిరాదేవి నశింపఁజేసి వారిని సంహరించుచున్నదని భావము.

యే క్రూరదృష్ట్యా వీక్షంతే నామసాహస్రపాఠకం. 34
తాన్నథా నుత్కురుతే క్షిప్రం స్వయం మార్తాండభైరవః,

తా. ఈ సహస్రనామపాఠకులను ఎవరు క్రూరదృష్టిచే జూచుచున్నారో వారిని మార్తాండభైరవుఁడు అంధులనుగాఁ జేయునని భావము.

ధనం యో హరతే చోరైః నామసాహస్రజాపినః. 35
యత్రయత్ర స్థితంవాఽపి క్షేత్రపాలో నిహంతి తం,

తా. ఈ నామపాఠకునిధనము ఏచోరుఁడు హరించునో వాఁ డెచటనున్నను క్షేత్రపాలకుఁడు వానిని నశింపఁజేయునని భావము.

విద్యాసు కురుతేవాదం యో విద్వాన్నామజాపినా. 36
తస్యవాక్ స్తంభనం సద్యః కరోతి నకులేశ్వరీ,

తా. ఈ నామపారాయణపరులతో ఏవిద్వాంసులు సభలలో విద్యయందు వాదముచేయుదురో వారికి నకులేశ్వరి వాక్స్తంభనచేయునని భావము.

యోరాజా కురుతే వైరం నామసాహస్రజాపినా. 37
చతురంగబలం తస్య దండినీ సంహరే త్స్వయం,

తా. ఏరాజో నామపారాయణపరులతో విరోధపడునో వానిని, చతురంగబలముతో హరాహీదేవి నశింపఁజేయునని భావము.

యఃపఠే న్నామసాహస్రం షణ్మాసం భక్తిసంయుతః. 38
లక్ష్మీశ్చంచల్యరహితా సదా తిష్ఠతి తద్గృహే,

తా. ఎవరు ఈనామపారాయణమును ఆఱుమాసములు చేయుదురో వారి యింట లక్ష్మీదేవి స్థిరముగా ఉండునని భావము.

మాసమేకం ప్రతిదినం త్రివారం యఃపఠే న్నరః. 39
భార్గవీ తస్య జిహ్వాగ్రే రంగే నృత్యతి నిత్యశః,

తా. ఒకమాసము ప్రతిదినమందు మూడు పారాయణములచొప్పున విరళముగా నెవరు చేయుదురో వారి జిహ్వాగ్రమందు సరస్వతీదేవి నివసించుచున్నదని భావము.

యస్త్వేకవారం పఠతి పఠిమాత్ర మతంద్రితః. ౪౧
ముహ్యంతి కామవశగా మృగాక్ష్యస్తస్య వీక్షణాత్,

తా. ఒకపఠిము ప్రతిదినము ఒక్కొక పారాయణముచొప్పున ఎవరు చేయుదురో వారి దృష్టిమాత్రముచేత స్త్రీలు మన్మథోద్రేకము కలవారై మోహింతురని భావము.

యః పఠే న్నామసాహస్రం జన్మమధ్యే సకృన్నరః. ౪౨
తద్దృష్టిగోచరా స్తస్యో ముచ్యంతే సర్వకిల్బిషైః,

తా. జన్మమధ్యమందు సహస్రనామపారాయణము నెవరు చేయుదురో వారి దృష్టిమాత్రముచేతను వారి దర్శనముచేతను ఇతరుల సకలపాపములు నశించుచున్నవని భావము.

యో వేత్తి నామసాహస్రం తస్మై దేయం ద్విజన్మనే. ౪౩
అన్నం వస్త్రం ధనం ధాన్యం నాన్యేభ్య స్తు కదాచన,

తా. ఏబ్రాహ్మణు లీ నామపారాయణపరులో వారి కన్నవస్త్రధనధాన్యాది దానములను చేయవలెను. వారు సత్పాత్రులని భావము.

శ్రీమంత్రరాజం యో వేత్తి శ్రీచక్రం య స్సమర్చతి. ౪౪
యః కీర్తయతి నామాని తం సత్పాత్రం విదుర్బుధాః,
తస్మై దేయం ప్రయత్నేన శ్రీదేవీప్రీతి మిచ్ఛతా. ౪౫

తా. శ్రీవిద్యను ఎవరు ఉపాసింతురో శ్రీచక్రార్చనను నిత్యము ఎవరు చేయుదురో ఈసహస్రనామపఠమును ఎవరు చేయుదురో వారు సత్పాత్రులని విద్వాంసులు తెలిసికొందురు. శ్రీదేవి ప్రీతికొఱకు ఎవరు దానముచేసినను శ్రీదేవీభక్తులగు వారికి చేసినప్పుడు శ్రీదేవి సంతోషించుచున్నదని భావము.

న కీర్తయతి నామాని మంత్రరాజం న వేత్తి యః,
పశూనుల్య స్స విజ్ఞేయ స్తస్మై దత్తం నిరర్థకం. ౪౬

తా. శ్రీవిద్యోపాసనము ఎవరికిలేదో యీ సహస్రనామపారాయణను ఎవరు

చేయరో వారుపశువులతో సమానులనియు, వారికి చేసినదానాదులు వ్యర్థములనియు భావము.

పరీక్ష్య విద్యావిదుష స్తేభ్యో దద్యా ద్విచక్షణాః,
శ్రీమంత్రరాజసదృశో యథామంత్రో న విద్యతే. ౪౭

తా. ఏవేకము గలదాతలు దానముచేయునపుడు శ్రీవిద్యావేత్తలనుచూచి వారికి దానములు చేయవలెను.

దేవతా లలితాతుల్యా యథా నాస్తి ఘటోద్భవ,
రహస్యనామసాహస్ర తుల్యా నాస్తి తథా స్తుతిః. ౪౮

తా. లోకమందు శ్రీవిద్యతో సమానమయినవిద్య ఎట్లులేదో లలితతో సమానదేవత ఎట్లు లేదో అటువలెనే దేవీస్తోత్రములలో నీలలితారహస్యనామసహస్రస్తోత్రముతో సమానమయిన స్తోత్రములేదని భావము. ఇట్లు అగస్త్యమహర్షికి హయగ్రీవదేవుడు చెప్పెను.

లిఖిత్వా పుస్తకే యస్తు నామసాహస్ర ముత్తమం,
సమర్చయే త్సదా భక్త్యా తస్య తుష్యతి సుందరీ. ౪౯

తా. ఈ సహస్రనామస్తోత్రమును పుస్తకమం దెవరు వ్రాసి నిత్యమును పూజ చేయుదురో వారియందు శ్రీదేవి యనుగ్రహము కలదగుచున్నదని భావము.

బహునాఽత్ర కిము క్తేన శృణు త్వం కుంభసంభవ,
నానేన సదృశం స్తోత్రం సర్వతంత్రేషు విద్యతే. ౫౦

తా. ఓ అగస్త్యఋషీ! విస్తరించి చెప్పనేల! సకలతంత్రములందును ఈ లలితాసహస్రనామస్తోత్రముతో సమానమైనస్తోత్రము అగుపడదు.

తస్మా దుపాసకో నిత్యం కీర్తయే దిద మాదరాత్,

తా. ఆందువలన శ్రీవిద్యోపాసకు లీ స్తోత్రమును శ్రద్ధతో పఠింపవలెను అని భావము.

ఏతన్నామసహస్రైస్తు శ్రీచక్రం యో ఽర్చయే త్సకృత్. ౫౧
పద్మైర్వా తులసీపుష్పైః కల్హారైర్వా కదంబకైః,
చంపకైర్జాతికుసుమై ర్మల్లికాకరవీరకైః. ౫౨
ఉత్పలైర్బిల్వపత్రైర్వా కుందకేసరపాటలైః,
అన్యైస్సుగంధికుసుమైః కేతకీ మాధవీముఖైః. ౫౩

తా. పద్మములచేతను తులసీ పుష్పగుచ్ఛములచేతను కలహారములచేతను సంపెం గలచేతను జాజిపుష్పములచేతను మల్లెలు కరవీరములచేతను ఉత్పలములచేతను బిల్వదళములచేతను కురవకకుసుమములచేతను కేసరికుంకుమపుష్పము పాటలీపుష్పము ఈమొదలగు పరిమళముగల పుష్పములచేతను మొగలిపుష్పముచేతను వసంతఋతువునందు పుష్పించు నితర సుగంధపుష్పములచేతను ఈరహస్య సహస్రనామములచేత ప్రత్యేకముగా శ్రీచక్రార్చన చేయవలెను.

తస్య పుణ్యఫలం వక్తుం న శక్నోతి మహేశ్వరః,
సా వేత్తి లలితా దేవీ స్వచక్రార్చనజం ఫలం. ౫౪

తా. ఇటుల శ్రీచక్రార్చనముచేసిన కలిగెడిపుణ్యఫల మింతయని చెప్పుటకు ఈశ్వరుడైనను సమర్థుడు కాడు. తనస్వరూపమైన శ్రీచక్రార్చనఫలమును శ్రీలలితాదేవిమాత్రమే ఎఱుఁగును.

అన్యే కిథం విజానీయుః బ్రహ్మాద్యాస్స్వల్పమేధసః,

తా. బ్రహ్మాదులును ఈ శ్రీచక్రార్చనఫలము నెఱుఁగరు.

ప్రతిమాసం పౌర్ణమాస్యాం యశ్చ మామసహస్రకైః. ౫౫
రాత్రౌ యశ్చక్రరాజస్థ మర్చయే త్పరదేవతాం,
స ఏవ లలితారూప స్తద్రూపా లలితా స్వయం. ౫౬

తా. ప్రతిపూర్ణిమయందును పూర్ణిమనాఁడు రాత్రియందు చంద్రోదయకాలమందు శ్రీచక్రార్చన చేసినయెడల వారు లలితాస్వరూపులనియు, లలితాదేవి వారిరూపముగా నుండుననియు భావము.

న తయో ర్విద్యతే భేదో భేదకృత్పాపకృద్భవేత్,

తా. శ్రీచక్రార్చనచేసిన శ్రీవిద్యోపాసకులకు శ్రీలలితాదేవికిని సంబంధమైనను భేదము లేదు. వారిరువురకు భేదమును భావించినవాఁడు సకలపాపములు చేసినవాఁడని భావము.

మహానవమ్యాం యో భక్తః శ్రీదేవీం చక్రమధ్యగాం. ౫౭
అర్చయే న్నామసాహస్రైస్తస్య ముక్తిః కరే స్థితా,

తా. శతత్కాలాశ్వయుజ శుక్లాష్టమీ నవములకు మహాష్టమీ మహార్నవమి అని సంజ్ఞ కలదుగాన. అట్టి నవమిరాత్రియందు శ్రీచక్రమధ్యస్థయైన శ్రీలలితాదేవిని ధ్యానించి పూజను ఈనామములచేత చేసినవారికిని, మహానవమి అనఁగా శ్రీచక్రమధ్య

నున్న ఆరోహణక్రమమున మధ్యబిందువు మహానవమి అనిపేరుకొనును గాన అట్టి బిందుస్థానమందు లలితాదేవిని ధ్యానించి ఈసహస్రనామములచేత పూజను చేసినవారికి ముక్తి అనునది కరతలమందున్నదనియు, వారికి ఇహలోకఫలములు స్వల్పములనియు, ఇతరులకు అసాధ్యమైనను ముక్తి వారికి సులభముగా లభించుననియు భావము. మహానవమియందు మహావేధవలన అని మోక్షసాధనములలో నున్నది. అచట మహానవమిపదమునకు మహావేధపదములకు రహస్యార్థము. శ్రు. "అష్టాచక్రా నవద్వారా" అనేశ్రుతి శ్రీచక్రపరముగను, పిండాండపరముగను వర్తించుచున్నది. బిందువు, త్రికోణము, అష్టకోణము, దశారయుగ్మము, మన్వస్రము, అష్టదళము, షోడశదళము, భూపురము ఈ ఎనిమిదియు శ్రీచక్రమందున్న ఎనిమిదిచక్రములు. ఊర్ధ్వకోణములు నాలుగును స్వాభిముఖకోణములలోని అయిదును నవద్వారములనియు, బిందుస్థానము, దశారద్వయము వేరుచేసినపుడు తొమ్మిదవచక్రము గనుక మహానవమిఅనియు, శరీరపక్షమందు మూలాధారాది కమలములు సహస్రారాంతము సప్తకము.. విశుద్ధకమలకర్ణికాయం, దొక చక్రము కలదనియు, ఆదికలసి అష్టచక్రములనియు, సహస్రారకర్ణికారూపచంద్రమండలము ద్వాదశాంతకమలమునకు బిందుస్థానమునకు మహానవమి అని సంకేతము. మహావేధ యనఁగా సుషుమ్నారూపపరానాడి మూలాధారమందు నివాసముకలది గాన ఆనాడి పరాస్వరూపము గనుక ఆరోహణక్రమముగా షట్చక్రములను గ్రంథిత్రయమును భేదించుకొని (అతిక్రమించి) సహస్రారాంతర్గత చంద్రమండలమందు ప్రవేశభావనయే మహావేధ అని రహస్యార్థము. చంద్రమండలము ప్రకాశాంశము, బ్రహ్మస్వరూపము సదాశివస్థానము, సుషుమ్నారూపపరానాడియే శక్తిస్వరూపము, విమర్శాంశము దాని వేధబిందువందు మేళనభావము, జీవబ్రహ్మల సామరస్యస్వరూపభావనయే మహావేధ యని రహస్యము.

యస్తు నామసహస్రేణ శుక్రవారే సమర్చయేత్. ౫౮
చక్రరాజే మహాదేవీం తస్య పుణ్యఫలం శ్రుణు,
సర్వాన్కామానవాప్నోతి సర్వసౌభాగ్యసంయుతః, ౫౯
పుత్రపౌత్రాదిసంయుక్తో భుక్త్వా భోగాన్యథేప్సితాన్,
అంతే శ్రీలలితాదేవ్యా స్సాయుజ్యం మతిదుర్లభం. ౬౦
ప్రార్థనీయం శివాద్యైశ్చ ప్రాప్నోత్యేవ న సంశయః,

తా. ఏ పుణ్యపురుషుడు శుక్రవారమందు శ్రీచక్రమందు లలితాదేవిని సహస్రనామసహస్రముచేత పూజనుచేయునో వానిపుణ్యమును వినుమని హయగ్రీవుఁడగస్త్యునితో చెప్పుచున్నాఁడు.

ఈజన్మమున సకలసంపదలుకలవాఁడై సకలభోగికలను పొంది పుత్రపౌత్రాది సకలభోగముల ననుభవించి అంతమందు ఈశ్వరాదులచేతను కూడ దొరఁదగిన దుర్లభమైన లలితాదేవి సాయుజ్యమును పొందుచున్నాఁడు.

యస్సహస్రం బ్రాహ్మణానా మేభిర్నామసహస్రకైః ౬౧
సమర్చ్యై భోజయే ద్భక్త్యా పాయసాపూపషడ్రసైః,
తస్మైప్రీణాతి లలితా స్వసామ్రాజ్యం ప్రయచ్ఛతి. ౬౨
న తస్య దుర్లభం వస్తు త్రిషు లోకేషు విద్యతే,

తా. ఎవరు బ్రాహ్మణసహస్రమును ఈ సహస్రనామములచేత గంధపుష్ప ధూప దీపాదులతో పూజచేసి ఆయా నామదేవతలనుగాభావించి భక్ష్యభోజ్య షడ్రసయుక్తముగాను, దక్షిణతాంబూలాదులతో నివేదన చేయుదురో, వారికి శ్రీలలితాదేవి తన సామ్రాజ్యమును ఇచ్చుచున్నదని భావము. ఆచరణవిధికి సహస్రబ్రాహ్మణసమారాధన మేకదినమున జరిగించుట దుర్లభము గాన దినత్రయ మొడశదిన షట్త్రింశద్దినములచేఁ బ్రత్యేకముగా యథాసంభవముగాఁ జేయవలెనని భావము.

నిష్కామముగా చేయునప్పుడు ఎట్టినిర్బంధములును లేవు. దేవత తలఁచుమనని భావము. ఇది దక్షిణమార్గము సమయాచారవిధి. ఇచటఁ గొందఱు వ్యాఖ్యాతలు వామాచారపరముగా తిథినిత్యాపూజాదికము షోడశబ్రాహ్మణభోజనాదికమును ముందు చేసి తరువాత సహస్ర బ్రాహ్మణభోజనసంకల్పమును ఆర్చనను చేయవలయుననియు, 'పూజయామి తర్పయామి' అనియు, 'సంస్కృతైస్సహేతుకైః' సంతర్ప్య అనియు, స్నానాచమన వస్త్రాభరణాంతమందు పుష్ప ధూపదీపాదికమును నిత్యారూఢ బ్రాహ్మణునకు సంస్కృతహేతుకలశద్రవ్యము తర్పణమును జేయుమని తమ వ్యాఖ్యానమందు వ్రాసిరి. సమయమతముచేత తర్పణశబ్దము పూజాపరము తాంబూలదక్షిణాంతమందు విశేషార్ఘ్యపాత్రస్థ తీర్థముచేతగాని, సామాన్యార్ఘ్యోదకముచేతగాని, 'మూలేన త్రిస్సంతర్ప్య' అని కల్పసూత్రపూజాఖండమందు నిత్యపూజ సమష్టిగా నిర్దేశించియున్నందున దేవతకు పూజాంతమందు తర్పణము చేయవలెను. ఎటుల రుద్రన్యాసపూజాంతమందు 'భవం దేవం తర్పయామి' భవస్య దేవస్య పత్నీస్తర్పయామితి, ప్రసిద్ధం తథైవ సమయమతేఽపి' కాలమత్తముగా చెప్పిన వ్యాఖ్యాతల తాత్పర్యమువలన పూజింపఁబడు బ్రాహ్మణులకు తర్పణము సజీవులకు ఉండునా పితృతిథినాఁడు అర్చనమువలెనయిన వారివారి సంబంధులా? ఉపాసకులా? తర్పణమును వారికిఁ జేయవలెను. ఈతర్పణము తిలసహితమా? అక్షతసహితమా? సంస్కృత

హేతుకలశద్రవ్యమును తర్పణము చేయుటయా ఆబ్రాహ్మణులకు ప్రాశనచేయించుటయా ప్రాశనపక్షమందు ఆబ్రాహ్మణులకు ధర్మశాస్త్రరీతిగా సురాపానప్రాయశ్చిత్తము ఉన్నదా లేదా సంస్కృతద్రవ్యమైన ఆద్రవ్యమందు దుర్గుణదుర్వాసనలు పడలివా ఈసంశయములు కలుగుచున్నవి. ఇట్టి వ్యాకులవలన వీరు 'వామ కౌలాచారపరులని స్పష్టమగుచున్నది. ఇవి బ్రాహ్మణుల కనర్హములని శ్రీగౌడపాదాచార్య శ్రీశంకరాచార్య శ్రీవిద్యారణ్యాచార్య విరచితసుభగోదయ సౌందర్యలహరీ సదాచారదీపికలను, వారివారిచే రచింపఁబడిన గ్రంథస్థవచనములును సనకాది సంహితావచనములును బ్రాహ్మణేతరులకు వామకౌలాచారము లని తెలుపుచున్నవి. బ్రాహ్మణులకు కౌలవామాచారము లంటుట లేజస్తిమరన్యాయము అప్రసిద్ధము. వైనిచెప్పిన వైదికాచార్యమతవిరుద్ధముగా నాచరించిన బ్రాహ్మణులు పంక్తిబాహ్యులు. సురాపాన ప్రాయశ్చిత్తార్హులు. అట్టివారు బ్రాహ్మణులచేత బహిష్కారార్హులుగా నున్నారు. అని నిస్సంశయముగాఁ దెలియఁబడుచున్నది. ఆగమము వేదావిరుద్ధము వేదబాహ్యము అని రెండువిధములు. వేదావిరుద్ధము మంత్రశాస్త్రము బ్రాహ్మణార్హములు. వేదబాహ్యములు పాంచరాత్రము పాశుపతము కేవలశాక్తముతో వామకౌలమతములు మొదలగునవి బ్రాహ్మణేతరులకు విహితములుగా నున్నవి గనుక బ్రాహ్మణులకు, తంత్రములును తదనుసారమైనకౌల గ్రంథవచనములును ప్రమాణములు గానేరవు. 'పశ్చాత్తాపేన శుధ్యతి' అను వచనము వలన ప్రాజ్ఞులయినవారు అజ్ఞానకృతమైన దురాచారమువలన పశ్చాత్తప్తులై సదాచారావలంబనను పొందుదురని ఈ వ్యాఖ్యాతప్రార్థనము కులాచారత్యాగము అన్యమతావలంబనము ఇహపర ఫలహానికరము.

శ్లో. "స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః"

అని గీతావచనము.

ఇచట నిధనమనఁగా ఉభయము మాని తూష్ణీంభావము అని భావము. పశ్చాత్తప్తులైనట్టివారికి తిరిగి స్వధర్మావలంబనవిధి ఉపోద్ఘాతమందు లిఖింపఁబడుచున్నది. దానినిచూచి శ్రేయస్సును పొందుదురని పరదేవతను వ్యాఖ్యాత ప్రార్థించుచున్నాఁడు.

ఈ నామసాహస్రపాఠము కామ్యముగాని, నిష్కామముగఁగాని చేయు ఉపాసకులకు మూఁడులోకములందును అసాధ్యములేదని భావము.

నిష్కామః కీర్తయే ద్యస్తు నామసాహస్ర ముత్తమం. ౬౩
బ్రహ్మజ్ఞాన మవాప్నోతి యేన ముచ్యేత బంధనాత్,
ధనార్థీ ధనమాప్నోతి యశోఽర్థీ చాప్నుయాద్యశః. ౬౪

తా. నిష్కామముగా పారాయణము చేసినపుడు బ్రహ్మజ్ఞానము కలుగునున్న దనియు, భక్తార్థి నామ పారాయణచేసిన చో గోధనవంతుఁ డగునని భావము.

విద్యార్థీచాప్నుయా ద్విద్యాం నామసాహస్రకీర్తనాత్,
నానేన సదృశం స్తోత్రం భోగమోక్షప్రదం మునే. ౬౫

తా. విద్యను కోరువారికి విద్యయును ఉపాసకులకు మోక్షమును భోగమును ఇచ్చుటకు ఈనామ సహస్రస్తోత్రమువంటిది మఱియొకటి లేదు. అని అగస్త్యునకు హయగ్రీవుడు చెప్పెనని భావము.

కీర్తనీయ మిదం తస్మా దభోగమోక్షార్థిభి ర్నరైః,
చతురాశ్రమనిష్ఠై శ్చ కీర్తనీయ మిదం సదా. ౬౬

తా. ఇహసుఖములను మోక్షమును గోరువారు అవశ్యము ఈనామపారాయణము చేయవలెను. బ్రహ్మచారి గృహస్థ వానప్రస్థుడు సన్యాసి ఈనాలుగు ఆశ్రమములవారికిని ఈ నామపారాయణ ఆవశ్యకమని భావము.

స్వస్వధర్మసమనుష్ఠాన వైకల్యపరిపూర్తయే,
కలౌ పావైకబహుళే ధర్మానుష్ఠానవర్జితే. ౬౭
నామసంకీర్తనం ముక్త్వా నృణాం నాన్యత్పరాయణం,

తా. బ్రహ్మచారిమొదలు నాలుగాశ్రమములవారును తమతమ ఆశ్రమధర్మ లోప పూర్తికొఱకు ఈ నామపారాయణ చేయవలెనని భావము.

పాపకర్మలయం దాసక్తియు, పుణ్యకర్మలయం దశక్తియుగల ఈకలి యుగమందు లలితాసహస్రనామపారాయణకంటె, మనుష్యులను తరింపఁజేయునది మఱియొకటిలేదని భావము.

లౌకికా ద్వచనా న్ముఖ్యం విష్ణునామానుకీర్తనమ్. ౬౮
విష్ణునామ సహస్రాచ్చ శివనామైక ముత్తమం,
శివనామ సహస్రాచ్చ దేవ్యా నామైక ముత్తమమ్. ౬౯

తా. లోకమందున్న వాక్యములకంటె విష్ణునామస్మరణ ముఖ్యము. విష్ణుసహస్ర నామస్మరణకన్న ఒకశివనామము శ్రేష్ఠము. శివనామసహస్రపారాయణకంటె దేవీ నామమును ఒకమాఱు స్మరణచేయుట ముఖ్యమని భావము.

దేవీ నామసహస్రాణి కోటిశ స్సంతి కుంభజ,
తేషు ముఖ్యం దశవిధం నామసాహస్ర ముచ్యతే: ౭౦

తా. ఓ అగస్త్యబుషీ! దేవీనామములు అనేకసహస్రములు, అనేక శక్తుల ప్రీతికొఱకు ఉత్పన్నమైనవి. వానిలో పదివిధములుమాత్రము ముఖ్యపక్షములుగా నున్నవి.

గంగా భవానీ గాయత్రీ కాళీ లక్ష్మీ సరస్వతీ,
రాజరాజేశ్వరీ బాలా శ్యామలా లలితా దశ. ౭౧

తా. శక్తినామములు అనంతములుగా నున్నవి. వానిలో గంగా, భవాని, గాయత్రి, కాళి, లక్ష్మి, సరస్వతి, రాజరాజేశ్వరి, బాల, శ్యామల, లలిత యను ఈపదిదేవతల సహస్రనామస్తోత్రములు ఉత్తమములు.

రహస్యనామసాహస్ర మిదం శస్తం దశస్వపి;
తస్మా త్తంకీర్తయే న్నిత్యం కలిదోషనివృత్తయే. ౭౨

తా. పైనిచెప్పిన దశవిధసహస్రనామములలో ఈ లలితారహస్యనామసహస్ర స్తోత్రము ముఖ్యమైనది గనుక కలిదోషము పోవుటకు నిత్యమునూ ఈ రహస్యనామస్తోత్ర మును పారాయణచేయవలెనని భావము.

ముఖ్యం శ్రీమాతృనామేతి న జానంతి విమోహితాః,
విష్ణునామపరాః కేచి చ్ఛివనామపరాః పరే. ౭౩
న కశ్చి దపి లోకేషు లలితానామతత్పరః,

తా. లోకమందు జనులు అజ్ఞానముగలవారై శ్రీదేవియొక్క నామములు ముఖ్యమని తెలియక కొందఱు విష్ణునామపరులుగాను కొందఱు శివనామపరులుగాను ఉన్నారు. అన్నిటికంటె లలితాసహస్రనామములు ఇహపరములకు ముఖ్యమయినవి. నీలలితా నామపారాయణమందు లోకమందు ఎవరికి శ్రద్ధలేదు.

యై శ్చాన్యదేవతానామ కీర్తితం జన్మకోటిషు. ౭౪
తస్యైవ భవతి శ్రద్ధా శ్రీదేవీనామకీర్తనే,

తా. ఎవరు ఇతర దేవతానామములను కోటిజన్మములయందు పారాయణ చేయుదురో వారికి ఆ పుణ్యవశముచేత నీ లలితానామములందు భక్తిగలుగును.

చరమే జన్మని యథా శ్రీవిద్యోపాసకో భవేత్. ౭౫
నామసాహస్రపాఠ శ్చ తథా చరమజన్మని,

తా. ఎట్లు శ్రీవిద్యోపాసన చరమజన్మమందు లభించుచున్నదో అటులనే లలితానామములయందు శ్రద్ధయు కడపటిజన్మమందే లభించుచున్నది. శ్రీవిద్యోపాసకులకును శ్రీదేవీ నామపారాయణులకును ఈజన్మతో మరల జన్మారంభము సమాప్తి అనియు, అట్టిజ్ఞానోదయమై ముక్తిని పొందుదురనియు భావము. శ్రీవిద్యయే బ్రహ్మవిద్యయనియు లలితానామసహస్రము బ్రహ్మజ్ఞానసాధనగ్రంథములలో ముఖ్యమైనదనియు భావము.

యథైవ విరళా లోకే శ్రీవిద్యాచారవేదినః. ౮౬
తథైవ విరళా లోకే నామస్తోత్రపఠకాః,

తా. శ్రీవిద్యోపాసకులు లోకమందు విరీతిని తక్కువగా నున్నారో తరీతినే ఆ ఉపాసకులలోను! నామపారాయణశ్రద్ధ కలవారుకూడ చాల తక్కువగానే యున్నారని భావము.

మంత్రరాజజపం చైవ చక్రరాజార్చనం తథా. ౮౭
రహస్యనామపాఠశ్చ నాల్పస్య తపసః ఫలమ్,

తా. శ్రీవిద్యోపాసనయు, శ్రీచక్రార్చనయు, రహస్యనామపారాయణయు, అల్పతపస్సుగలవారికి లభింపవనియు, గొప్పతపఃఫలముచేతనే ఈమూఁడును లభించుననియు, ఈమూఁడును బ్రహ్మప్రాప్తికి సాధనములనియు వీరు జీవన్ముక్తులనియు భావము.

అపఠన్నామసాహస్రం ప్రీణయేద్యో మహేశ్వరీమ్. ౮౮
స చక్షుషావినా రూపం పశ్యేదేవ విమూఢధీః,

తా. ఈరహస్యనామ సహస్రపారాయణచేయక శ్రీదేవికి సంతోషము కలుగఁజేయుట నేత్రములులేనివాఁడు రూపమును చూచినట్లని భావము. నామపాఠము లేనిది శ్రీదేవికి అనుగ్రహము కలుగదని భావము.

రహస్యనామసాహస్రం త్యక్త్వా యస్సిద్ధికాముకః. ౮౯
స భోజనం వినా నూనం తున్నివృత్తిమభీప్సతి,

తా. ఈ రహస్యనామపారాయణలేక మంత్రసిద్ధిని కోరుట భోజనములేక తుండ్రుబ్బ పోవుటకు ప్రయత్నించుటవంటిదని భావము. నామపారాయణచేయుట లలితాప్రీతికి ముఖ్యసాధనము.

యో భక్తోలలితాదేవ్యా స్స నిత్యం కీర్తయేదిదమ్. ౯౦
నాన్యథా ప్రీయతే దేవీ కల్పకోటిశతైరపి,
తస్మా ద్రహస్యనామాని శ్రీమాతుః ప్రయతః పఠేత్. ౯౧

తా, ఎవరు లలితాభక్తులో వారు నిత్యము రహస్యనామపారాయణ చేయవలెను. వందలకొలఁది కోట్లకొలఁది ఇతరపుణ్యములుచేసినను శ్రీదేవియొక్క అనుగ్రహమును బొందలేరని భావము. అందువలన శ్రీదేవియొక్కభక్తులు శ్రద్ధతో ఈ రహస్యనామపారాయణ తప్పక చేయవలెనని భావము.

ఇతి తే కథితం స్తోత్రం రహస్యం కుంభసంభవ,
నావిద్యావేదినే బ్రూయా న్నాభక్తాయ కదాచన. ౯౨

తా. ఓ అగస్త్యమునీ! ఈరహస్యమైన ఈలలితాసహస్రనామస్తోత్రమును నీకొఱకు చెప్పితిని. శ్రీదేవియొక్క ఉపాసకులుకానివారికి, భక్తిలేనివారికిని నీవెప్పుడును ఉపదేశింపఁగూడదు. బాలామంత్రమైన నుపదేశములేనిచే యీ రహస్యనామపారాయణమున కధికారములేదని భావము.

శ్రీచక్రార్చనకు షోడశీమంత్రదీక్ష ఎటులప్రధానమో, అటులే బాలామంత్రపఠనకుఁగాని నామపారాయణయం దధికారములేదని భావము.

యథైవ గోప్యా శ్రీవిద్యా తథా గోప్య మిదం మునే,
పశుతుల్యేషు నో బ్రూయాజ్జనేషు స్తోత్ర ముత్తమం. ౯౩

తా. శ్రీవిద్య యేరీతిని గోప్యమో, అటులే ఈ రహస్యనామములును గోప్యముగా నుంచవలెను. పశుతుల్యులైన మూర్ఖుల కుపదేశింపఁగూడదని భావము.

యో దదాతి విమూఢాత్మా శ్రీవిద్యారహితాయ చ,
తస్మై కుప్యంతి యోగిన్య స్సో ఽనర్థ స్సుమహా న్భవేత్. ౯౪

తా. తెలియనివాఁడై శ్రీవిద్యారహితులకు ఉపదేశించినయెడల వానియందు యోగినుల కాగ్రహము వచ్చును. గొప్పయనర్థము జరుగునని భావము.

రహస్యనామసాహస్రం తస్మా త్నంగోపయే దిదమ్,
స్వాతంత్ర్యేణ మయా నోక్తం తవాపి కలశీసుత.
లలితాప్రేరణేనైవ మయోక్తం స్తోత్రముత్తమమ్,

తా. అందుచే నీరహస్యనామస్తోత్రమును గోప్యముగా నుంచవలెను. నీకుఁగూడ నేను స్వతంత్రించి చెప్పలేదు. శ్రీదేవియొక్క ఆజ్ఞాప్రకారమే నీకు నేను ఉపదేశించినాను. కావున నీవున్ను భక్తిగా విచారించియే తగినవారి కుపదేశింపవలెనని హయగ్రీవులగస్త్యుల కాజ్ఞాపించినారు.

కీర్తనీయ మిదం భక్త్యా కుంభయోనే నిరంతరమ్. ౯౬

తేన తుష్టా మహాదేవీ తవాభీష్టం ప్రదాస్యతి,

తా. అగస్త్యమునీ! నిత్యము నీవు ఈలలితాసహస్రనామస్తోత్రమును పారాయణచేయుము. దానిచే శ్రీదేవి నంతోషించి నీకు సకలాభీష్టములను యిచ్చును.

సూతఉవాచ:—

ఇత్యుక్త్వా శ్రీహయగ్రీవః ధ్యాత్వా శ్రీలలితాంబికామ్. ౮౭
ఆనందమగ్నహృదయ స్సద్యఃపులకితోఽభవత్,

తా. ఇట్లుచెప్పి హయగ్రీవుడు శ్రీలలితాంబికను ధ్యానించినవాడై బ్రహ్మానందమందు లీనమైన అంతఃకరణగలవాడై ఆనందముచేత రోమాంచముఁ గలవాడయ్యెనని సకలఋషులకు సూతుడు చెప్పెను.

ఇతి శ్రీ బ్రహ్మాండపురాణే ఉత్తరఖండే శ్రీహయగ్రీవాగస్త్యసంవాదే
శ్రీలలితారహస్యనామసహస్రఫలనిరూపణంనామ
తృతీయోఽధ్యాయః.

శ్రీ లలితారహస్యనామసహస్రస్తోత్రరత్నం సమాప్తమ్.

ఇతి శ్రీమత్పదవాక్యప్రమాణపారావారపారీణధురీణ సర్వతన్త్రస్వతన్త్ర త్రైలింగదేశస్థసమయాచారజీర్ణోద్ధారక ప్రకాశానందనాథగురు చరణారవింద సేవాపరాయణ సత్యానందనాథకరకమల సంజాతాన్తేవాసులును, కాశికసగో త్రోద్భవ భాగీరథీరాయశాస్త్రులవారిద్వితీయపుత్రులును, జ్ఞానానందనాథదీక్షా నామవిరాజితులును అగు బ్రహ్మశ్రీ సింహంభట్ల రామమూర్తిశాస్త్రులవారిచేత వ్రాయఁబడిన బ్రహ్మాండపురాణాన్తర్గత హయగ్రీవాగస్త్యసంవాదరూప శ్రీలలితాదివ్య నామ సహస్రస్తోత్రరత్నఫలకథనమను మూఁడవయధ్యాయమునకు పరిమళమను నాంధ్రభాషాభాష్యము సంపూర్ణముగా వ్రాయఁబడినది.

శ్రీ లలితా పరదేవతార్పణమస్తు.



శ్రీ రస్తు.

శ్రీ లలితాసహస్రనామావళి.

ఓం-ఐం-హ్రీం-శ్రీం-
ఓం శ్రీమాత్రేనమః
శ్రీమహారాజ్ఞ్యై
శ్రీమత్సింహాసనేశ్వర్యై
చిదగ్నికుండసంభూతాయై
దేవకార్యసముద్యతాయై
ఉద్యద్భానుసహస్రాభాయై
చతుర్బాహుసమన్వితాయై
రాగస్వరూపపాశాఢ్యాయై
క్రోధాకారాంకుశోజ్జ్వలాయై
మనోరూపేక్షుకోదండాయై
పంచతన్మాత్రసాయకాయై
నిజారుణప్రభాపూర మజ్జద్బ్రహ్మాండమండలాయై
చంపకాశోకపున్నాగసౌగంధిక లసత్కచాయై
కురువిందమణిశ్రేణీకనత్కోటీ రమండితాయై
అష్టమీచంద్రవిభ్రాజదళికస్థల శోభితాయై
ముఖచంద్రకళంకాభమృగ నాభివిశేషకాయై

ఓం వదనస్మరమాంగల్యగృహతోరణచిల్లికాయై నమః
వక్త్రలక్ష్మీపరీవాహచలన్మీనాభలోచనాయై
నవచంపకపుష్పాభనాసాదండ విరాజితాయై
తారాకాంతితిరస్కారినాసాభరణభాసురాయై ౨౦
కదంబమంజరీక్లృప్తకర్ణపూరమనోహరాయై
తాటంకయుగళీభూత తపనోడుపమండలాయైనమః
పద్మరాగ శిలాదర్శ పరిభావికపోలభువే
నవవిద్రుమబింబశ్రీ న్యక్కారిరదనచ్ఛదాయై
శుద్ధవిద్యాంకురాకార ద్విజపంక్తిద్వయోజ్జ్వలాయై
కర్పూరవీటికామోదసమాకర్షద్దిగంతరాయై
నిజసల్లాపమాధుర్య వినిర్భర్త్సి తకచ్ఛపై

ఓం మందస్మిత ప్రభాపూర మజ్జ
త్కామేశమానసాయై నమః
అనాకలితసాదృశ్య చుబుకశ్రీ
విరాజితాయై
కామేశబద్ధ మాంగల్యసూత్ర
శోభితకంధరాయై 30
కనకాంగదకేయూరకమనీయ
భుజాన్వితాయై
రత్నగ్రైవేయచింతాక లోల
ముక్తాఫలాన్వితాయై
కామేశ్వరప్రేమరత్నమణిప్రతి
పణస్తనాయై
నాభ్యాలవాలరోమాళి లతా
ఫలకుచద్వయాయై
లక్ష్యరోమలతాధారతాసము
న్నేయమధ్యమాయై
స్తనభారదళన్మధ్య పట్ట
త్రయాయై
అరుణారుణ కౌసుంభవస్త్రభా
స్వత్కటీతటాయై
రత్నకింకిణికారమ్య రశనాదా
మభూషితాయై
కామేశజ్ఞాతసౌభాగ్య మార్దవో
రుద్వయాన్వితాయై
మాణిక్యమకుటాకార జాను
ద్వయవిరాజితాయై 40
ఇంద్రగోపపరిక్షిప్తస్మరతూణా
భజంఘికాయైనమః
గూఢగుల్ఫాయై

ఓం కూర్మ పృష్ఠ జయిష్ణుప్రపదా
న్వితాయై నమః
నఖదీధితి సంఛన్న నమజ్జన
తమోగుణాయై
పదద్వయప్రభాజాలపరాకృత
సరోరుహాయై
శింజాన మణిమంజీర మండిత శ్రీ
పదాంబుజాయై
మరాళీమందగమనాయై
మహాలావణ్య శేవధయే
సర్వారుణాయై
అనవద్యాంగ్యై
సర్వాభరణభూషితాయై
శివకామేశ్వరాంకస్థాయై
శివాయై
స్వాధీనవల్లభాయై
సుమేరుశృఙ్గమధ్యస్థాయై
శ్రీమన్నగరనాయికాయై
చింతామణిగృహాంతస్థాయై
పంచబ్రహ్మాసనస్థితాయై
మహాపద్మాటవీసంస్థాయై
కదంబవనవాసిన్యై 50
సుధాసాగరమధ్యస్థాయై
కామాక్ష్యై
కామదాయిన్యై
దేవర్షిగణసంఘాతస్తూయమా
నాత్మవైభవాయై
భండాసురవధోద్యుక్తశక్తిసే
నాసమన్వితాయై

ఓం సంపత్కరీసమారూఢసింధుర
వ్రజసేవితాయై నమః
అశ్వారూఢాధిష్ఠితాశ్వకోటి
కోటిభిరావృతాయై
చక్రరాజరథారూఢసర్వాయు
ధపరిష్కృతాయైనమః
గేయచక్రరథారూఢమంత్రిణీ
పరిసేవితాయై
కిరిచక్రరథారూఢదండనాథ
పురస్కృతాయై 60
జ్వాలామాలినికాక్షిప్తవహ్ని
ప్రాకారమధ్యగాయై
భండసైన్యవధోద్యుక్తశక్తివి
క్రమహర్షితాయై
నిత్యాపరాక్రమాటోపనిరీక్ష
ణసముత్సుకాయై
భండపుత్రవధోద్యుక్తబాలా
విక్రమనందితాయై
మంత్రిణ్యంబావిరచితవిషంగ
వధతోషితాయై
విశుక్రప్రాణహరణవారాహీ
వీర్యనందితాయై
కామేశ్వరముఖాలోక కల్పిత
శ్రీగణేశ్వరాయై
మహాగణేశ నిర్భిన్న విఘ్నయం
త్రప్రహర్షితాయై
భండాసురేంద్ర నిష్ముక్తశస్త్ర
ప్రత్యస్త్రవర్షిణ్యై
కరాంగుళి నఖోత్పన్న నారా
యణదశాకృత్యై 70

ఓం మహాపాశుపతాస్త్రాగ్ని నిర్దగ్ధ
సురసైనికాయై నమః
కామేశ్వరాస్త్రనిర్దగ్ధ సభండా
సురశూన్యకాయై
బ్రహ్మోపేంద్రమహేంద్రాదిదే
వసంస్తుతవైభవాయై
హరనేత్రాగ్ని సందగ్ధకామసంజీ
వనౌషధ్యై
శ్రీమద్వాగ్భవకూటైకస్వరూ
పముఖపంకజాయై
కంఠాధఃకటిపర్యంతమధ్య
కూటస్వరూపిణ్యై
శక్తికూటైకతాపన్న కట్యధో
భాగధారిణ్యై
మూలమంత్రాత్మికాయై
మూలకూటత్రయకళేబరాయై
కులామృతైకరసికాయై 80
కులసంకేతపాలిన్యై
కులాంగనాయై
కులాంతస్థాయై
కౌలిన్యై
కులయోగిన్యై
అకులాయై
సమయాంతస్థాయై
సమయాచారతత్పరాయై
మూలాధారైకనిలయాయై
బ్రహ్మగ్రంథివిభేదిన్యై 100
మణిపూరాన్తరుదితాయై
విష్ణుగ్రంథివిభేదిన్యై
ఆజ్ఞాచక్రాంతరాళస్థాయై

ఓం రుద్రగ్రంథివిభేదిన్యై నమః
సహస్రారాంబుజారూఢాయై
సుధాసారాభివర్షిణ్యై
తటిల్లతాసమరుచ్యై
షట్చక్రోపరిసంస్థితాయై
మహాసక్త్యై
కుండలిన్యై
బిసతంతుతనీయస్యై
భవాన్యై
భావనాగమ్యాయై
భవారణ్యకుఠారికాయై
భద్రప్రియాయై
భద్రమూర్త్యై
భక్తసౌభాగ్యదాయిన్యై
భక్తి(క్త)ప్రియాయై
భక్తిగమ్యాయై
భక్తివశ్యాయై
భయాపహాయై
శాంభవ్యై
శారదారాధ్యాయై
శర్వాణ్యై
శర్మదాయిన్యై
శాంకర్యై
శ్రీకర్యై
సాధ్వ్యై
శరచ్చంద్రనిభాననాయై
శాతోదర్యై
శాంతిమత్యై
నిరాధారాయై
నిరంజనాయై

ఓం నిర్లేపాయై నమః
నిర్మలాయై
నిత్యాయై
నిరాకారాయై
నిరాకులాయై
నిర్గుణాయై
నిష్కలాయై
శాంతాయై
నిష్కామాయై
నిరుపప్లవాయై
నిత్యముక్తాయై
నిర్వికారాయై
నిష్ప్రపంచాయై
నిరాశ్రయాయై
నిత్యశుద్ధాయై
నిత్యబుద్ధాయై
నిరవద్యాయై
నిరంతరాయై
నిష్కారణాయై
నిష్కళంకాయై
నిరుపాధయే
నిరీశ్వరాయై
నీరాగాయై
రాగమథన్యై
నిర్మదాయై
మదనాశిన్యై
నిశ్చింతాయై
నిరహంకారాయై
నిర్మోహాయై
మోహనాశిన్యై

ఓం నిర్మమాయై నమః
మమతాహంత్ర్యై
నిష్పాపాయై
పాపనాశిన్యై
నిష్క్రోధాయై
క్రోధశమన్యై
నిర్లోభాయై
లోభనాశిన్యై
నిస్సంశయాయై
సంశయఘ్న్యై
నిర్భవాయై
భవనాశిన్యై
నిర్వికల్పాయై
నిరాబాధాయై
నిర్భేదాయై
భేదనాశిన్యై
నిర్నాశాయై
మృత్యుమథన్యై
నిష్క్రియాయై
నిష్పరిగ్రహాయై
నిస్తులాయై
నీలచికురాయై
నిరపాయాయై
నిరత్యయాయై
దుర్లభాయై
దుర్గమాయై
దుర్గాయై
దుఃఖహంత్ర్యై
సుఖప్రదాయై

ఓం దుష్టదూరాయై నమః
దురాచారశమన్యై
దోషవర్జితాయై
సర్వజ్ఞాయై
సాంద్రకరుణాయై
సమానాధికవర్జితాయై
సర్వశక్తిమయ్యై
సర్వమంగళాయై
సద్గతిప్రదాయై
సర్వేశ్వర్యై
సర్వమయ్యై
సర్వమంత్రస్వరూపిణ్యై
సర్వయంత్రాత్మికాయై
సర్వతంత్రరూపాయై
మనోన్మన్యై
మహేశ్వర్యై
మహాదేవ్యై
మహాలక్ష్మ్యై
మృడప్రియాయై
మహారూపాయై
మహాపూజ్యాయై
మహాపాతకనాశిన్యై
మహామాయాయై
మహాసత్త్వాయై
మహాశక్త్యై
మహారత్యై
మహాభోగాయై
మహైశ్వర్యాయై
మహావీర్యాయై
మహాబలాయై

ఓం మహాబుద్ధ్యై నమః
మహాసిద్ధ్యై
మహాయోగేశ్వరేశ్వర్యై
మహాతంత్రాయై
మహామంత్రాయై
మహాయంత్రాయై
మహాసనాయై
మహా యాగక్రమారాధ్యాయై
మహాభైరవపూజితాయై
మహేశ్వరమహాకల్ప మహా
తాండవసాక్షిణ్యై
మహాకామేశమహిష్యై
మహాత్రిపురసుందర్యై
చతుష్షష్ట్యుపచారాఢ్యాయై
చతుష్షష్టికళామయ్యై
మహాచతుష్షష్టికోటియోగినీగ
ణసేవితాయై
మనువిద్యాయై
చంద్రవిద్యాయై
చంద్రమండలమధ్యగాయై
చారురూపాయై
చారుహాసాయై
చారుచంద్రకళాధరాయై
చరాచరజగన్నాథాయై
చక్రరాజ నికేతనాయై
పార్వత్యై
పద్మనయనాయై

ఓం పద్మరాగసమప్రభాయై నమః
పంచప్రేతాసనాసీనాయై
పంచబ్రహ్మస్వరూపిణ్యై
చిన్మయ్యై
పరమానందాయై
విజ్ఞానఘనరూపిణ్యై
ధ్యానధ్యాతృధ్యేయ రూపా
యై
ధర్మాధర్మవివర్జితాయై
విశ్వరూపాయై
జాగరిణ్యై
స్వపంత్యై
తైజసాత్మికాయై
సుప్తాయై
ప్రాజ్ఞాత్మికాయై
తుర్యాయై
సర్వావస్థావివర్జితాయై
సృష్టికర్త్ర్యై
బ్రహ్మరూపాయై
గోప్త్ర్యై
గోవిందరూపిణ్యై
సంహారిణ్యై
రుద్రరూపాయై
తిరోధానకర్యై
ఈశ్వర్యై
సదాశివాయై
అనుగ్రహదాయై
పంచకృత్యపరాయణాయై
భానుమండలమధ్యస్థాయై
భైరవ్యై

ఓం భగమాలిన్యై నమః
పద్మాసనాయై
భగవత్యై
పద్మనాభసహోదర్యై
ఉన్మేషనిమిషోత్పన్న విపన్న భువ
నావళ్యై
సహస్రశీర్షవదనాయై
సహస్రాక్ష్యై
సహస్రపదే
ఆబ్రహ్మకీటజనన్యై
వర్ణాశ్రమవిధాయిన్యై
నిజాజ్ఞారూపనిగమాయై
పుణ్యాపుణ్యఫలప్రదాయై
శ్రుతిసీమంత సిందూరీకృతపా
దాబ్జధూళికాయై
సకలాగమసందోహశుక్తిసంపు
టమౌక్తికాయై
పురుషార్థప్రదాయై
పూర్ణాయై
భోగిన్యై
భువనేశ్వర్యై
అంబికాయై
అనాదినిధనాయై
హరిబ్రహ్మేంద్రసేవితాయై
నారాయణ్యై
నాదరూపాయై
నామరూపవివర్జితాయై
హ్రీంకార్యై
హ్రీమత్యై
హృద్యాయై

ఓం హేయోపాదేయవర్జితాయై
రాజరాజార్చితాయై
రాజ్ఞ్యై
రమ్యాయై
రాజీవలోచనాయై
రంజన్యై
రమణ్యై
రస్యాయై
రణత్కింకిణిమేఖలాయై
రమాయై
రాకేందువదనాయై
రతిరూపాయై
రతిప్రియాయై
రక్షాకర్యై
రాక్షసఘ్న్యై
రామాయై
రమణలంపటాయై
కామ్యాయై
కామకళారూపాయై
కదంబకుసుమప్రియాయై
కల్యాణ్యై
జగతీకందాయై
కరుణారససాగరాయై
కళావత్యై
కళాలాపాయై
కాంతాయై
కాదంబరీప్రియాయై
వరదాయై
వామనయనాయై

ఓం వారుణీమదవిహ్వలాయై నమః
విశ్వాధికాయై
వేదవేద్యాయై
వింధ్యాచలనివాసిన్యై
విధాత్ర్యై
వేదజనన్యై
విష్ణుమాయాయై
విలాసిన్యై
క్షేత్రస్వరూపాయై
క్షేత్రేశ్యై
క్షేత్ర క్షేత్రజ్ఞపాలిన్యై
క్షయవృద్ధివినిర్ముక్తాయై
క్షేత్ర పాలసమర్చితాయై
విజయాయై
విమలాయై
వంద్యాయై
వందారుజనవత్సలాయై
వాగ్వాదిన్యై
వామకేశ్యై
వహ్నిమండలవాసిన్యై
భక్తిమత్కల్పలతికాయై
పశుపాశవిమోచన్యై
సంహృతాశేషపాషండాయై
సదాచారప్రవర్తికాయై
తాపత్రయాగ్నిసంతప్తసమాహ్లాదనచంద్రికాయై
తరుణ్యై
తాపసారాధ్యాయై
తనుమధ్యాయై
తమోఽపహాయై

ఓం చిత్యై నమః
తత్పదలక్ష్యార్థాయై
చిదేకరసరూపిణ్యై
స్వాత్మానందలవీభూతబ్రహ్మాద్యానందసంతత్యై
పరాయై
ప్రత్యక్చితీరూపాయై
పశ్యంత్యై
పరదేవతాయై
మధ్యమాయై
వైఖరీరూపాయై
భక్తమానసహంసికాయై
కామేశ్వరప్రాణనాడ్యై
కృతజ్ఞాయై
కామపూజితాయై
శృంగారరససంపూర్ణాయై
జయాయై
జాలంధరస్థితాయై
ఓడ్యాణపీఠనిలయాయై
బిందుమండలవాసిన్యై
రహోయాగక్రమారాధ్యాయై
రహస్తర్పణతర్పితాయై
సద్యఃప్రసాదిన్యై
విశ్వసాక్ష్యిణ్యై
సాక్షివర్జితాయై
షడంగదేవతాయుక్తాయై
షాడ్గుణ్యపరిపూరితాయై
నిత్యక్లిన్నాయై
నిరుపమాయై

ఓం నిర్వాణసుఖదాయిన్యై నమః
నిత్యాషోడశికారూపాయై
శ్రీకంఠార్ధశరీరిణ్యై
ప్రభావత్యై
ప్రభారూపాయై
ప్రసిద్ధాయై
పరమేశ్వర్యై
మూలప్రకృత్యై
అవ్యక్తాయై
వ్యక్తావ్యక్తస్వరూపిణ్యై
వ్యాపిన్యై
వివిధాకారాయై
విద్యావిద్యాస్వరూపిణ్యై
మహాకామేశనయనకుముదాహ్లాదకౌముద్యై
భక్తహార్దతమోభేదభానుమద్భానుసంతత్యై
శివదూత్యై
శివారాధ్యాయై
శివమూర్త్యై
శివంకర్యై
శివప్రియాయై
శివపరాయై
శిష్టేష్టాయై
శిష్టపూజితాయై
అప్రమేయాయై
స్వప్రకాశాయై
మనోవాచామగోచరాయై
చిచ్ఛక్త్యై
చేతనారూపాయై

ఓం జడశక్త్యై నమః
జడాత్మికాయై
గాయత్ర్యై
వ్యాహృత్యై
సంధ్యాయై
ద్విజబృందనిషేవితాయై
తత్త్వాసనాయై
తస్యై
తుభ్యం
అయ్యై
పంచకోశాంతరస్థితాయై
నిస్సీమమహిమ్నే
నిత్యయౌవనాయై
మదశాలిన్యై
మదఘూర్ణితరక్తాక్ష్యై
మదపాటలగండభువే
చందనద్రవదిగ్ధాంగ్యై
చాంపేయకుసుమప్రియాయై
కుశలాయై
కోమలాకారాయై
కురుకుల్లాయై
కులేశ్వర్యై
కులకుండాలయాయై
కౌళమార్గతత్పరసేవితాయై
కుమారగణనాథాంబాయై
తుష్ట్యై
పుష్ట్యై
మత్యై
ధృత్యై
శాంత్యై

ఓం స్వస్తిమత్యై నమః
కాంత్యై
నందిన్యై ౪౫౦
విఘ్ననాశిన్యై
తేజోవత్యై
త్రినయనాయై
లోలాక్షీకామరూపిణ్యై
మాలిన్యై
హంసిన్యై
మాత్రే
మలయాచలవాసిన్యై
సుముఖ్యై
నళిన్యై ౪౬౦
సుభ్రువే
శోభనాయై
సురనాయికాయై
కాలకంఠ్యై
కాంతిమత్యై
క్షోభిణ్యై
సూక్ష్మరూపిణ్యై
వజ్రేశ్వర్యై
వామదేవ్యై
వయోఽవస్థావివర్జితాయై
సిద్ధేశ్వర్యై ౪౭౦
సిద్ధవిద్యాయై
సిద్ధమాత్రే
యశస్విన్యై
విశుద్ధిచక్రనిలయాయై
ఆరక్తవర్ణాయై
త్రిలోచనాయై

ఓం ఖట్వాంగాదిప్రహరణాయై
నమః
వదనైకసమన్వితాయై
పాయసాన్నప్రియాయై ౪౮౦
త్వక్స్థాయై
పశులోకభయంకర్యై[తాయై
అమృతాది మహాశక్తి సంవృ
డాకినీశ్వర్యై
అనాహతాబ్జనిలయాయై
శ్యామాభాయై
వదనద్వయాయై
దంష్ట్రోజ్జ్వలాయై
అక్షమాలాదిధరాయై
రుధిరసంస్థితాయై ౪౯౦
* కాళరాత్र్యాది శక్త్యౌఘవృతా
యై
స్నిగ్ధౌదనప్రియాయై
మహావీరేంద్రవరదాయై
రాకిణ్యంబాస్వరూపిణ్యై
మణిపూరాబ్జనిలయాయై
వదనత్రయసంయుతాయై
వజ్రాధికాయుధోపేతాయై
డామర్యాదిభిరావృతాయై
రక్తవర్ణాయై
మాంసనిష్ఠాయై ౫౦౦
గుడాన్నప్రీతమానసాయై
సమస్తభక్తసుఖదాయై
లాకిన్యంబాస్వరూపిణ్యై
స్వాధిష్ఠానాంబుజగతాయై
చతుర్వక్త్ర మనోహరాయై

ఓం శూలాద్యాయుధసంపన్నాయై
నమః
పీతవర్ణాయై
అతిగర్వితాయై
మేదోనిష్ఠాయై
మధుప్రీతాయై ౫౧౦
బందిన్యాదిసమన్వితాయై
దధ్యన్నాసక్తహృదయాయై
డాకినీరూపధారిణ్యై
మూలాధారాంబుజారూఢా
యై
పంచవక్త్రాయై
అస్థిసంస్థితాయై
అంకుశాదిప్రహరణాయై
వరదాదినిషేవితాయై
ముద్గౌదనాసక్తచిత్తాయై
సాకిన్యంబాస్వరూపిణ్యై ౫౨౦
ఆజ్ఞాచక్రాబ్జనిలయాయై
శుక్లవర్ణాయై
షడాననాయై
మజ్జాసంస్థాయై [తాయై
హంసవతీముఖ్యశక్తిసమన్వి
హరిద్రాన్నైకరసికాయై
హాకినీరూపధారిణ్యై
సహస్రదళపద్మస్థాయై
సర్వవర్ణోపశోభితాయై
సర్వాయుధధరాయై ౫౩౦
శుక్లసంస్థితాయై
సర్వతోముఖ్యై
సర్వౌదనప్రీతచిత్తాయై

ఓం యాకిన్యంబాస్వరూపిణ్యై నమః
స్వాహాయై
స్వధాయై
అమత్యై
మేధాయై
శ్రుత్యై
స్మృత్యై ౫౪౦
అనుత్తమాయై
పుణ్యకీర్తయే
పుణ్యలభ్యాయై
పుణ్యశ్రవణకీర్తనాయై
పులోమజార్చితాయై
బంధమోచన్యై
బర్బరాలకాయై
విమర్శరూపిణ్యై
విద్యాయై
వియదాదిజగత్ప్రసవే ౫౫౦
సర్వవ్యాధిప్రశమన్యై
సర్వమృత్యునివారిణ్యై
అగ్రగణ్యాయై
అచింత్యరూపాయై
కలికల్మషనాశిన్యై
కాత్యాయన్యై
కాలహంత్र్యై
కమలాక్షనిషేవితాయై
తాంబూలపూరితముఖ్యై
దాడిమీకుసుమప్రభాయై
మృగాక్ష్యై ౫౬౦
మోహిన్యై
ముఖ్యాయై

ఓం మృడానైత్యై నమః
మిత్రరూపిణ్యై
నిత్యతృప్తాయై
భక్తనిధయే
నియంత్రే
నిఖిలేశ్వర్యై ౫౯౫
మైత్ర్యాదివాసనాలభ్యాయై
మహాప్రళయసాక్షిణ్యై నమః
పరాశక్త్యై
పరానిష్ఠాయై
ప్రజ్ఞానఘనరూపిణ్యై
మాధ్వీపానాలసాయై
మత్తాయై
మాతృకావర్ణరూపిణ్యై
మహాకైలాసనిలయాయై
మృణాళమృదుదోర్లతాయై
మహనీయాయై ౬౦౫
దయామూర్త్యై
మహాసామ్రాజ్యశాలిన్యై
ఆత్మవిద్యాయై
మహావిద్యాయై
శ్రీవిద్యాయై
కామసేవితాయై
శ్రీషోడశాక్షరీవిద్యాయై
త్రికూటాయై
కామకోటికాయైనమః
కటాక్షకింకరీభూతకమలాకోటి
సేవితాయైనమః ౬౧౫
శిరస్థితాయై
చంద్రనిభాయై

ఓం ఫాలస్థాయై నమః
ఇంద్రధనుఃప్రభాయై
హృదయస్థాయై
రవిప్రభాయ్యై
త్రికోణాంతరదీపికాయై
దాక్షాయణ్యై
దైత్యహంత్ర్యై
దక్షయజ్ఞవినాశిన్యై ౬౩౦
దరాందోళితదీర్ఘాక్ష్యై
దరహాసోజ్జ్వలన్ముఖ్యై
గురుమూర్తయే
గుణనిధయే
గోమాత్రే
గుహజన్మభువే
దేవేశ్యై
దండనీతిస్థాయై
దహరాకాశరూపిణ్యై
ప్రతిపన్ముఖ్యరాకాంతతిథిమండలపూజితాయై ౬౪౦
కళాత్మికాయై
కళానాథాయై
కావ్యాలాపవినోదిన్యై
సచామరరమావాణీసవ్యదక్షిణసేవితాయై
ఆదిశక్త్యై
అమేయాయై
ఆత్మనే
పరమాయై
పావనాకృతయే
అనేకకోటిబ్రహ్మాండజనన్యై

ఓం దివ్యవిగ్రహాయై నమః
క్లీంకార్యై
కేవలాయై
గుహ్యాయై
కైవల్యపదదాయిన్యై
త్రిపురాయై
త్రిజగద్వంద్యాయై
త్రిమూర్త్యై
త్రిదశేశ్వర్యై
త్ర్యక్షర్యై
దివ్యగంధాఢ్యాయై
సింధూరతిలకాంచితాయై
ఉమాయై
శైలేంద్రతనయాయై
గౌర్యై
గంధర్వసేవితాయై
విశ్వగర్భాయై
స్వర్ణగర్భాయై
అవరదాయై
వాగధీశ్వర్యై
ధ్యానగమ్యాయై
అపరిచ్ఛేద్యాయై
జ్ఞానదాయై
జ్ఞానవిగ్రహాయై
సర్వవేదాన్తసంవేద్యాయై
సత్యానంద స్వరూపిణ్యై
లోపాముద్రార్చితాయై
లీలాక్లృప్తబ్రహ్మాండమండలాయై
అదృశ్యాయై
దృశ్యరహితాయై ౬౫౦

ఓం విజ్ఞాత్ర్యై నమః
వేద్యవర్జితాయై
యోగిన్యై
యోగదాయై
యోగ్యాయై
యోగానందాయై
యుగంధరాయై
ఇచ్ఛాశక్తిజ్ఞానశక్తిక్రియాశక్తిస్వరూపిణ్యై
సర్వాధారాయై
సుప్రతిష్ఠాయై ౬౬౦
సదసద్రూపధారిణ్యై
అష్టమూర్త్యై
అజాజైత్ర్యై
లోకయాత్రావిధాయిన్యై
ఏకాకిన్యై
భూమరూపాయై
నిర్ద్వైతాయై
ద్వైతవర్జితాయై
అన్నదాయై
వసుదాయై
వృద్ధాయై
బ్రహ్మాత్మైక్యస్వరూపిణ్యై
బృహత్యై
బ్రాహ్మణ్యై
బ్రాహ్మ్యై
బ్రహ్మానందాయై
బలిప్రియాయై
భాషారూపాయై

ఓం యజ్ఞరూపాయై నమః
ప్రియవ్రతాయై
దురాధర్షాయై
దురాభర్షాయై
పాటలీకుసుమప్రియాయై
మహత్యై
మేరునిలయాయై
మందారకుసుమప్రియాయై
వీరారాధ్యాయై
విరాడ్రూపాయై
విరజసే
విశ్వతోముఖ్యై ౭౮౦
ప్రత్యగ్రూపాయై
పరాకాశాయై
ప్రాణదాయై
ప్రాణరూపిణ్యై
మార్తాండభైరవారాధ్యాయై
మన్త్రిణీన్యస్తరాజ్యధురే
త్రిపురేశ్యై
జయత్సేనాయై
నిస్త్రైగుణ్యాయై
పరాపరాయై ౭౯౦
సత్యజ్ఞానానన్దరూపాయై
సామరస్యపరాయణాయై
కపర్దిన్యై
కళామాలాయై
కామదుఘే
కామరూపిణ్యై
కళానిధయే
కావ్యకళాయై

ఓం లయకర్యైనమః
లజ్జాయై ౭౮౦
రంభాదివందితాయై
భవదావసుధావృష్ట్యై
పాపారణ్యదవానలాయై
దౌర్భాగ్యతూలవాతూలాయై
జరాధ్వాన్తరవిప్రభాయై
భాగ్యాబ్ధిచన్ద్రికాయై
భక్తచిత్తకేకిఘనాఘనాయై
రోగపర్వతదంభోళయే
మృత్యుదారుకుఠారికాయై
మహేశ్వర్యై ౭౯౦
మహాకాళ్యై
మహాగ్రాసాయై
మహాశనాయై
అపర్ణాయై
చణ్డికాయై
చణ్డముణ్డాసురనిషూదిన్యై
క్షరాక్షరాత్మికాయై
సర్వలోకేశ్యై
విశ్వధారిణ్యై
త్రివర్గదాత్ర్యై ౮౦౦
సుభగాయై
త్ర్యమ్బకాయై
త్రిగుణాత్మికాయై
స్వర్గాపవర్గదాయై
శుద్ధాయై
జపాపుష్పనిభాకృత్యై
ఓజోవత్యై
ద్యుతిధరాయై

ఓం సదాశివపతివ్రతాయై నమః
సంప్రదాయేశ్వర్యైనమః ౮౧౦
సాధ్వ్యై
యై నమః
గురుమణ్డలరూపిణ్యై
కులోత్తీర్ణాయై
భగారాధ్యాయై
మాయాయై
మధుమత్యై
మహ్యై
గణాంబాయై
గుహ్యకారాధ్యాయై ౮౨౦
కోమలాంగ్యై
గురుప్రియాయై
స్వతన్త్రాయై
సర్వతన్త్రేశ్యై
దక్షిణామూర్తిరూపిణ్యై
సనకాదిసమారాధ్యాయై
శివజ్ఞానప్రదాయిన్యై
చిత్కళాయై
ఆనన్దకలికాయై
ప్రేమరూపాయై ౮౩౦
ప్రియంకర్యై
నామపారాయణప్రీతాయై
నన్దివిద్యాయై
నటేశ్వర్యై
మిథ్యాజగదధిష్ఠానాయై
ముక్తిదాయై
ముక్తిరూపిణ్యై
లాస్యప్రియాయై

ఓం బృహత్యైనాయై నమః
భావాభావవివర్జితాయై నమః
సుఖారాధ్యాయై
శుభకర్యై
శోభనాసులభాగత్యై
రాజరాజేశ్వర్యై
రాజ్యదాయిన్యై
రాజ్యవల్లభాయై
రాజత్కృపాయై
రాజపీఠనివేశితనిజాశ్రితాయై
రాజ్యలక్ష్మ్యై
కోశనాథాయై ౮౪౦
చతురంగబలేశ్వర్యై
సామ్రాజ్యదాయిన్యై
సత్యసంధాయై
సాగరమేఖలాయై
దీక్షితాయై
దైత్యశమన్యై
సర్వలోకవశంకర్యై
సర్వార్థదాత్ర్యై
సావిత్ర్యై
సచ్చిదానన్దరూపిణ్యై ౮౫౦
దేశకాలాపరిచ్ఛిన్నాయై
సర్వగాయై
సర్వమోహిన్యై
సరస్వత్యై
శాస్త్రమయ్యై
గుహాంబాయై
గుహ్యరూపిణ్యై
సర్వోపాధివినిర్ముక్తాయై

ఓం రసజ్ఞాయై నమః
ఓం రసశేవధయే
పుష్టాయై
పురాతనాయై
పూజ్యాయై
పుష్కరాయై
పుష్కరేక్షణాయై
పరంజ్యోతిషే
పరంధామ్నే
పరమాణవే
పరాత్పరాయై
పాశహస్తాయై
పాశహంత్ర్యై
పరమంత్రవిభేదిన్యై
మూర్తాయై
అమూర్తాయై
అనిత్యతృప్తాయై
మునిమానసహంసికాయై
సత్యవ్రతాయై
సత్యరూపాయై
సర్వాంతర్యామిన్యై
సత్యై
బ్రహ్మణ్యై
బ్రహ్మణే
జనన్యై
బహురూపాయై
బుధార్చితాయై
ప్రసవిత్ర్యై
ప్రచండాయై
ఆజ్ఞాయై

ఓం ప్రతిష్ఠాయైనమః
ప్రకటాకృత్యై
ప్రాణేశ్వర్యై
ప్రాణదాత్ర్యై
పంచాశత్పీఠరూపిణ్యై
విశృంఖలాయై
వివిక్తస్థాయై
వీరమాత్రే
వియత్ప్రసవే
ముకుందాయై
ముక్తినిలయాయై
మూలవిగ్రహరూపిణ్యై
భావజ్ఞాయై
భవరోగఘ్న్యై
భవచక్రప్రవర్తిన్యై
ఛందస్సారాయై
శాస్త్రసారాయై
తంత్రసారాయై
తలోదర్యై
ఉదారకీర్త్యైనమః
ఉద్దామవైభవాయైనమః
వర్ణరూపిణ్యై
జన్మమృత్యుజరాతప్తజనవిశ్రాంతిదాయిన్యై
సర్వోపనిషదుద్ఘుష్టాయై
శాంత్యతీతకళాత్మికాయై
గంభీరాయై
గగనాంతస్థాయై
గర్వితాయై
గానలోలుపాయై

ఓం కల్పనారహితాయై నమః
కాష్ఠాయై
అకాంతాయై
కాంతార్ధవిగ్రహాయై
కార్యకారణనిర్ముక్తాయై
కామకేళితరంగితాయై
కనత్కనకతాటంకాయై
లీలావిగ్రహధారిణ్యై
అజాయై
క్షయవినిర్ముక్తాయై
ముగ్ధాయై
క్షిప్రప్రసాదిన్యై
అంతర్ముఖసమారాధ్యాయై
బహిర్ముఖసుదుర్లభాయై
త్రయ్యై
త్రివర్గనిలయాయై
త్రిస్థాయై
త్రిపురమాలిన్యై
నిరామయాయై
నిరాలంబాయై
స్వాత్మారామాయై
సుధాసృత్యై
సంసారపంకనిర్మగ్నసముద్ధరణపండితాయై
యజ్ఞప్రియాయై
యజ్ఞకర్త్ర్యై
యజమానస్వరూపిణ్యై
ధర్మాధారాయై
ధనాధ్యక్షాయై
ధనధాన్యవివర్ధిన్యై

ఓం విప్రప్రియాయై నమః
విప్రరూపాయై
విశ్వభ్రమణకారిణ్యై
విశ్వగ్రాసాయై
విద్రుమాభాయై
వైష్ణవ్యై
విష్ణురూపిణ్యై
అయోనయే
యోనినిలయాయై
కూటస్థాయై
కులరూపిణ్యై
వీరగోష్ఠీప్రియాయై
వీరాయై
నైష్కర్మ్యాయై
నాదరూపిణ్యై
విజ్ఞానకలనాయై
కల్యాయై
విదగ్ధాయై
బైందవాసనాయై
తత్త్వాధికాయై
తత్త్వమయ్యై
తత్త్వమర్థస్వరూపిణ్యై
సామగానప్రియాయై
సోమ్యాయై
సదాశివకుటుంబిన్యై
సవ్యాపసవ్యమార్గస్థాయై
సర్వాపద్వినివారిణ్యై
స్వస్థాయై
స్వభావమధురాయై
ధీరాయై

ఓం ధీరసమర్చితాయై నమః
చైతన్యార్ఘ్యసమారాధ్యాయై
చైతన్యకుసుమప్రియాయై
సదోదితాయై
సదాతుష్టాయై
తరుణాదిత్యపాటలాయై
దక్షిణాదక్షిణారాధ్యాయై
దరస్మేరముఖాంబుజాయై
కా(కా)లినీకేవలాయై
అనర్ఘ్యకైవల్యపదదాయిన్యై
స్తోత్రప్రియాయై
స్తుతిమత్యై
శ్రుతిసంస్తుతవైభవాయై
మనస్విన్యై
మానవత్యై
మహేశ్యై
మఙ్గళాకృతయే
విశ్వమాత్రే
జగద్ధాత్ర్యై
విశాలాక్ష్యై
విరాగిణ్యై
ప్రగల్భాయై
పరమోదారాయై
పరామోదాయై
మనోమయ్యై
వ్యోమకేశ్యై
విమానస్థాయై
వజ్రిణ్యై
వామకేశ్వర్యై
పంచయజ్ఞప్రియాయై

ఓం పంచప్రేతమంచాధిశాయిన్యై నమః
పంచమ్యై
పంచభూతేశ్యై
పంచసంఖ్యోపచారిణ్యై
శాశ్వత్యై
శాశ్వతైశ్వర్యాయై
శర్మదాయై
శంభుమోహిన్యై
ధరాయై
ధరసుతాయై
ధన్యాయై
ధర్మిణ్యై
ధర్మవర్ధిన్యై
లోకాతీతాయై
గుణాతీతాయై
సర్వాతీతాయై
శమాత్మికాయై
బంధూకకుసుమప్రఖ్యాయై
బాలాయై
లీలావినోదిన్యై
సుమంగల్యై
సుఖకర్యై
సువేషాఢ్యాయై
సువాసిన్యై
సువాసిన్యర్చనప్రీతాయై
ఆశోభనాయై
శుద్ధమానసాయై
బిందుతర్పణసంతుష్టాయై
పూర్వజాయై

ఓం త్రిపురాంబికాయై నమః
దశముద్రాసమారాధ్యాయై
త్రిపురాశ్రీవశంకర్యై
జ్ఞానముద్రాయై
జ్ఞానగమ్యాయై
జ్ఞానజ్ఞేయస్వరూపిణ్యై
యోనిముద్రాయై
త్రిఖండేశ్యై
త్రిగుణాయై
అంబాయై
త్రికోణగాయై
అనఘాయై
అద్భుతచారిత్రాయై
వాంఛితార్థప్రదాయిన్యై

ఓం అభ్యాసాతిశయజ్ఞాతాయైనమః
షడధ్వాతీతరూపిణ్యై
అవ్యాజకరుణామూర్త్యై
అజ్ఞానధ్వాంతదీపికాయై
ఆబాలగోపవిదితాయై
సర్వానుల్లంఘ్యశాసనాయై
శ్రీచక్రరాజనిలయాయై
శ్రీమత్త్రిపురసుందర్యై
శ్రీశివాయై
శివశక్యైక్యరూపిణ్యై

ఓం-ఐం-హ్రీం-శ్రీం-లలితాంబికాయై నమః ౧౦౦౦

శ్రీ లలితారహస్యసహస్రనామావళిః సమాప్తా.

శ్రీ రస్తు.

శ్రీబాలాత్రిపురసుందర్యై నమః.

శ్రీ దేవీఖడ్గమాలాస్తోత్రరత్నమ్.

శ్లోకః.

హ్రీంకారాసనగర్భితానలశిఖాం సౌఃక్లీంకళాబిభ్రతీం
సౌవర్ణాంబరధారిణీం వరసుధాధౌతాంత్రినేత్రోజ్జ్వలామ్,
వందేపుస్తకపాశమంకుశధరాం స్రగ్భూషితాముజ్జ్వలాం
త్వాంగౌరీం త్రిపురాంపరాత్పరకళాంశ్రీచక్రసంచారిణీమ్.

అస్యశ్రీశుద్ధశక్తిమాలామహామంత్రస్య, ఉపస్థేంద్రియాధిష్ఠాయీ వరుణాదిత్యబుషిః. దైవీగాయత్రీచ్ఛందః, సాత్వికకకారభట్టారకపీఠస్థితకామేశ్వరాంకనిలయామహాకామేశ్వరీ శ్రీలలితాభట్టారికాదేవతా, ఐం బీజం, క్లీం శక్తిః, సౌఃకీలకం, మమ ఖడ్గసిద్ధ్యర్థే సర్వాభీష్టసిద్ధ్యర్థే, జపే వినియోగః, మూలమంత్రేణషడంగన్యాసంకుర్యాత్. ధ్యానమ్. తాదృశోఽఖడ్గమాప్నోతి యేనహస్తేనవై, అష్టాదశమహాద్వీపసమ్రాడ్భోక్తాభవిష్యతి. అరక్తాంత్రినేత్రామరుణిమవసనాంరత్నతాటంకరమ్యాంహస్తాంభోజైస్సపాశాంకుశమదనధనుస్సాయకైర్విస్ఫురంతీం, ఆపీనోత్తుంగవక్షోరుహవిలుఠత్తారహారోజ్జ్వలాంగీం, ధ్యాయేదంభోరుహస్థామరుణిమవసనామీశ్వరిమీశ్వరాణామ్. లమిత్యాదిపంచపూజాంకుర్యాత్, యథాశక్తిమూలమంత్రం జపేత్.

ఓం ఐం హ్రీం శ్రీం ఐం క్లీం సౌఃఓం నమస్త్రిపురసుందరి, హృదయదేవి, శిరోదేవి, శిఖాదేవి, కవచదేవి, నేత్రదేవి, అస్త్రదేవి, కామేశ్వరి,భగమాలిని,నిత్యక్లిన్నే, భేరుండే, వహ్నివాసిని, మహావజ్రేశ్వరి, శివదూతి,త్వరితే,కులసుందరి, నిత్యే, నీలపతాకే, విజయే, సర్వమంగళే, జ్వాలామాలిని,చిత్రే,మహానిత్యే,పరమేశ్వరపరమేశ్వరి, మిత్రేశమయి, షష్ఠీశమయి, ఉడ్డీశమయి, చర్యానాథమయి,లోపాముద్రామయి, అగస్త్యమయి, కాలతాపనమయి, ధర్మాచార్యమయి, ముక్తకేశీశ్వరమయి, దీపకళానాథమయి, విష్ణుదేవమయి, ప్రభాకరదేవమయి, తేజోదేవమయి, మనోజదేవమయి, కల్యాణదేవమయి, వాసుదేవమయి, రత్నదేవమయి, శ్రీరామానందమయి, అణిమాసిద్ధే, లఘిమాసిద్ధే, గరిమాసిద్ధే, మహిమాసిద్ధే, ఈశిత్వసిద్ధే, వశిత్వసిద్ధే, ప్రాకామ్యసిద్ధే, భుక్తిసిద్ధే, ఇచ్ఛాసిద్ధే, ప్రాప్తిసిద్ధే, సర్వకామసిద్ధే, బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, మాహేంద్రి, చాముండే, మహాలక్ష్మీ, సర్వసంక్షోభిణి, సర్వవిద్రావిణి, సర్వాకర్షిణి, సర్వవశంకరి, సర్వోన్మాదిని, సర్వమహాంకుశే, సర్వఖేచరి, సర్వబీజే, సర్వయోనే, సర్వత్రిఖండే, త్రైలోక్యమోహన చక్రస్వామిని, ప్రకటయోగిని, కామాకర్షిణి, బుద్ధ్యాకర్షిణి, అహంకారాకర్షిణి, శబ్దాకర్షిణి, స్పర్శాకర్షిణి, రూపాకర్షిణి, రసాకర్షిణి, గంధాకర్షిణి, చిత్తాకర్షిణి, ధైర్యాకర్షిణి, స్మృత్యాకర్షిణి, నామాకర్షిణి, బీజాకర్షిణి, ఆత్మాకర్షిణి, అమృతాకర్షిణి, శరీరాకర్షిణి, సర్వాశాపరిపూరక చక్రస్వామిని, గుప్తయోగిని, అనంగకుసుమే, అనంగమేఖలే, అనంగమదనే, అనఙ్గమదనాతురే, అనంగరేఖే, అనంగవేగిని, అనంగాంకుశే, అనంగమాలిని, సర్వసంక్షోభణచక్రస్వామిని, గుప్తతరయోగిని, సర్వసంక్షోభిణి, సర్వవిద్రావిణి, సర్వాకర్షిణి, సర్వాహ్లాదిని, సర్వసమ్మోహిని, సర్వస్తంభిని, సర్వజృంభిణి, సర్వవశంకరి, సర్వరంజని, సర్వోన్మాదిని, సర్వార్థసాధికే, సర్వసంపత్తిపూరణి, సర్వమంత్రమయి సర్వద్వంద్వక్షయంకరి, సర్వసౌభాగ్యదాయకచక్రస్వామిని, సంప్రదాయయోగిని, సర్వసిద్ధిప్రదే, సర్వసంపత్ప్రదే,సర్వప్రియంకరి, సర్వమంగళకారిణి, సర్వకామప్రదే, సర్వదుఃఖవిమోచని, సర్వమృత్యుప్రశమని, సర్వవిఘ్ననివారిణి, సర్వాంగసుందరి, సర్వసౌభాగ్యదాయిని, సర్వార్థసాధకచక్రస్వామిని, కుళోత్తీర్ణయోగిని, సర్వజ్ఞే, సర్వశక్తే, సర్వైశ్వర్యప్రదాయిని, సర్వజ్ఞానమయి, సర్వవ్యాధివినాశిని, సర్వాధారస్వరూపే, సర్వపాపహరే, సర్వానందమయి, సర్వరక్షాస్వరూపిణి, సర్వేప్సితఫలప్రదే, సర్వరక్షాకరచక్రస్వా

మిని;నిగర్భయోగిని,వశిని, కామేశ్వరి,మోదిని, విమలే, అరుణే, జయిని, సర్వేశ్వరి, కాళిని;సర్వరోగహరచక్రస్వామిని, రహస్యయోగిని,బాణిని, చాపిని, పాశిని, అంకుశిని, మహాకామేశ్వరి, మహావజ్రేశ్వరి, మహాభగమాలిని, సర్వసిద్ధిప్రదచక్రస్వామిని, అతిరహస్యయోగిని, శ్రీశ్రీమహాభట్టారికే, సర్వానందమయచక్రస్వామిని, పరాపరరహస్యయోగిని, శ్రీపురే, త్రిపురేశి, త్రిపురసుందరి, త్రిపురవాసిని, త్రిపురాశ్రీ;, త్రిపురమాలిని, త్రిపురాసిద్ధే, త్రిపురాంబ, మహాత్రిపురసుందరి, మహామహేశ్వరి, మహామహారాజ్ఞి, మహామహాశక్తే, మహాగుహ్యే, మహామహాజ్ఞప్తే, మహామహానందే, మహామహాస్కంధే, మహామహాశయే, మహామహాశ్రీచక్రనగరసామ్రాజ్ఞి, నమస్తేనమస్తేనమస్తేనమః.

శ్లో. ఏషా విద్యామహాసిద్ధిదాయినీస్మృతిమాత్రతః,
అగ్నివాతమహౌఘే రాజారాష్ట్రస్యవిప్లవే. ౧
లుంఠనేతస్కరభయేసంగ్రామేసలిలప్లవే,
సముద్రయానవిఘ్నౌఘే భూతప్రేతాదికేభయే. ౨
అపస్మారజ్వరవ్యాధిమృత్యుక్షామాదిజేభయే,
శాకినీపూతనాయక్షరక్షఃకూష్మాండజేభయే. ౩
మిత్రభేదేగ్రహభయేవ్యసనేష్వభిచారికే,
అన్యేష్వపిచ దోషేషు మూలామంత్రంస్మరేన్నరః. ౪
సరోపద్రవనిర్ముక్తస్సాక్షాచ్ఛివమయోభవేత్,
ఆపత్కాలే నిత్యపూజాం విస్తారాత్కర్తుమారభేత్. ౫
ఏకవారం జపధ్యానం సర్వపూజాఫలంలభేత్,
నవావరణదేవీనాం లలితాయామహౌజసః. ౬
ఏకత్రగణనారూపో వేదవేదాంగగోచరః,
సర్వాగమరహస్యార్థః స్మరణాత్పాపనాశినీ. ౭
లలితాయామహేశాన్యా మూలావిద్యామహీయసీ,
నరవశ్యం నరేంద్రాణాం వశ్యం నారీవశంకరమ్. ౮

అణిమాదిగుణైశ్వర్యం రంజనం పాపభంజనమ్,
తత్తదావరణస్థాయి దేవతాబృందమంత్రకమ్. ౯
మూలామంత్రం పరంగుహ్యం పఠంతామప్రకీర్తితం,
శక్తిమాలాపంచధాస్యాచ్ఛివమూలాచతాదృశీ,
తస్మాద్గోప్యతరాద్గోప్యంరహస్యం భుక్తిముక్తిదమ్. ౧౦

ఇతి వామకేశ్వరతంత్రే, ఉమామహేశ్వరసంవాదే,
దేవీఖడ్గమాలాస్తోత్రరత్నం సమాప్తమ్.

శ్రీ రస్తు.

శ్రీ బాలా త్రిపురసుందర్యై నమః

శ్రీ దేవీ ఖడ్గమాలా నామావళిః.

ఓం - ఐం - హ్రీం - శ్రీం
త్రిపురసుందర్యై నమః
హృదయ దేవ్యై
శిరో దేవ్యై
శిఖా దేవ్యై
కవచ దేవ్యై
నేత్ర దేవ్యైనమః
అస్త్ర దేవ్యై
కామేశ్వర్యై
భగమాలిన్యై
నిత్యక్లిన్నాయై
భేరుండాయై
వహ్నివాసిన్యై
మహావజ్రేశ్వర్యై
శివదూత్యై
త్వరితాయై
కులసుందర్యై
నిత్యాయై
నీలపతాకాయై
విజయాయై
సర్వమంగళాయై
జ్వాలామాలిన్యై

ఓం చిత్రాయై నమః
మహానిత్యాయై
పరమేశ్వరపరమేశ్వర్యై
మిత్రేశమయ్యై
షష్ఠీశమయ్యై
ఉడ్డీశమయ్యై
చర్యానాథమయ్యై
లోపాముద్రామయ్యై
అగస్త్యమయ్యై
కాలతాపనమయ్యై
ధర్మాచార్యమయ్యై
ముక్తకేశీశ్వరమయ్యై
దీపకళానాథమయ్యై
విష్ణుదేవమయ్యై
ప్రభాకరదేవమయ్యై
తేజోదేవమయ్యై
మనోజదేవమయ్యై
కల్యాణదేవమయ్యై
వాసుదేవమయ్యై
రత్నదేవమయ్యై
శ్రీరామానందమయ్యై
అణిమాసిద్ధయే

ఓం లఘిమ్నాసిద్ధయే
గరిమాసిద్ధయే
మహిమాసిద్ధయే
ఈశిత్వసిద్ధయే
వశిత్వసిద్ధయే
ప్రాకామ్యసిద్ధయే
భుక్తిసిద్ధయే
ఇచ్ఛాసిద్ధయే
ప్రాప్తిసిద్ధయే
సర్వకామసిద్ధయే
బ్రాహ్మ్యై
మాహేశ్వర్యై
కౌమార్యై
వైష్ణవ్యై
వారాహ్యై
మాహేంద్ర్యై
చాముండాయై
మహాలక్ష్మ్యై
సర్వసంక్షోభిణ్యై
సర్వవిద్రావిణ్యై
సర్వాకర్షిణ్యై
సర్వవశంకర్యై
సర్వోన్మాదిన్యై
సర్వమహాంకుశాయై
సర్వఖేచర్యై
సర్వబీజాయై
సర్వయోన్యై
సర్వత్రిఖండాయై

ఓం త్రైలోక్య మోహన చక్రస్వామిన్యై నమః
ప్రకటయోగిన్యై
కామాకర్షిణ్యై
బుద్ధ్యాకర్షిణ్యై
అహంకారాకర్షిణ్యై
శబ్దాకర్షిణ్యై
స్పర్శాకర్షిణ్యై
రూపాకర్షిణ్యై
రసాకర్షిణ్యై
గంధాకర్షిణ్యై
చిత్తాకర్షిణ్యై
ధైర్యాకర్షిణ్యై
స్మృత్యాకర్షిణ్యై
నామాకర్షిణ్యై
బీజాకర్షిణ్యై
ఆత్మాకర్షిణ్యై
అమృతాకర్షిణ్యై
శరీరాకర్షిణ్యై
సర్వాశాపరిపూరకచక్రస్వామిన్యై నమః
గుప్తయోగిన్యై
అనంగకుసుమాయై
అనంగమేఖలాయై
అనంగమదనాయై
అనంగమదనాతురాయై
అనంగరేఖాయై
అనంగవేగిన్యై
అనంగాంకుశాయై
అనంగమాలిన్యై

ఓం సర్వసంక్షోభణచక్రస్వామినై నమః ౧౦౦
సుప్తరతయోగినై
సర్వసంక్షోభిణ్యై
సర్వవిద్రావిణ్యై
సర్వాకర్షిణ్యై
సర్వాహ్లాదినై
సర్వసమ్మోహిన్యై
సర్వస్తంభిన్యై
సర్వజృంభిణ్యై
సర్వవశంకర్యై
సర్వరంజనై ౧౨౦
సర్వోన్మాదినై
సర్వార్థసాధికాయై
సర్వసంపత్తిపూరణ్యై
సర్వమంత్రమయ్యై
సర్వద్వంద్వక్షయంకర్యై
సర్వసౌభాగ్యదాయకచక్ర
స్వామినై
సంప్రదాయయోగినై
సర్వసిద్ధిప్రదాయై
సర్వప్రియంకర్యై
సర్వమంగళకారిణ్యై ౧౩౦
సర్వకామప్రదాయై
సర్వదుఃఖవిమోచనై
సర్వమృత్యుప్రశమన్యై
సర్వవిఘ్ననివారిణ్యై
సర్వాంగసుందర్యై
సర్వసౌభాగ్యదాయినై
సర్వార్థసాధకచక్రస్వామినై

ఓం పులోత్తీర్ణయోగినై నమః
సర్వజ్ఞాయై
సర్వశక్త్యై ౧౪౦
సర్వైశ్వర్యప్రదాయినై
సర్వజ్ఞానమయ్యై
సర్వవ్యాధివినాశిన్యై
సర్వాధారస్వరూపాయై
సర్వపాపహరాయై
సర్వానందమయ్యై
సర్వరక్షాస్వరూపిణ్యై
సర్వేప్సితఫలప్రదాయై
సర్వరక్షాకరచక్రస్వామినై
నిగర్భయోగినై ౧౫౦
వశిన్యై నమః
కామేశ్వర్యై
విమలాయై
మోదిన్యై
అరుణాయై
జయిన్యై
సర్వేశ్వర్యై
క్షేమిన్యై
సర్వరోగహరచక్రస్వామినై
రహస్యయోగిన్యై ౧౬౦
బాణిన్యై
చాపిన్యై
పాశిన్యై
అంకుశిన్యై
మహాకామేశ్వర్యై
మహావజ్రేశ్వర్యై
మహాభగమాలిన్యై

ఓం సర్వసిద్ధిప్రదచక్రస్వామినై
అతిరహస్యయోగిన్యై
శ్రీమహాభట్టారికాయై ౧౭౦
సర్వానందమయచక్రస్వామి
నై
పరాపరరహస్యయోగిన్యై
త్రిపురాయై
త్రిపురేశ్యై
త్రిపురసుందర్యై
త్రిపురవాసిన్యై
త్రిపురాశ్రియై
త్రిపురమాలిన్యై
త్రిపురాసిద్ధయే
త్రిపురాంబాయై ౧౮౦
మహాత్రిపురసుందర్యై
మహామహేశ్వర్యై
మహామహారాజ్ఞ్యై
మహామహాశక్త్యై
మహామహాగుప్తాయై
మహామహానందాయై
మహాభహాస్కంధాయై
మహామహాశయాయై
మహామహా శ్రీచక్రనగరసా
మ్రాజ్ఞ్యై నమః ౧౯౯
నమస్తేనమస్తేనమస్తే నమః.

శ్రీ దేవీఖడ్గమాలానామావళిః
సమాప్తా.

చెన్నపురి: శ్రీ రామా ప్రెస్సున ముద్రితము:—1931.

విష్ణుసహస్రనామస్తోత్రము

శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యభాష్యసహితము.

విజయనగరము మహారాజావారి కళాశాలాపండితులగు

బ్రహ్మశ్రీ భాగవతుల రామమూర్తిశాస్త్రులుగారిచే

వి ర చి త ం బై న

ఆంధ్రటీకాతాత్పర్యసమన్వితము

చెన్నపురి పచ్చయప్పహైస్కూలునందాంధ్రపండితులగు

బ్రహ్మశ్రీ విద్వాన్ సరస్వతుల వేంకటసుబ్బరామశాస్త్రిగారిచే

బరిష్కరింపఁబడినది.

"భారతః పంచమో వేదః" అను ప్రమాణానుసారము ఐదవ వేదమనంబడుచున్న శ్రీమద్వైపాయనమహర్షికృత మహాభారతము. ఆనుశాసనిక పర్వాంతర్గత మోక్షధర్మ పర్వమునం దీ "విష్ణుసహస్రనామములు" భీష్మాచార్యులవారిచేత యుధిష్ఠిరున కుపదేశింపఁబడినవి. మహాభారతమను సముద్రమునందు శ్రీమద్భగవద్గీతయు, విష్ణుసహస్రనామస్తోత్రము అనునీ రెండును రత్నములవంటివి. వైదికమార్గసంరక్షణార్థమవతరించి ప్రస్థానత్రయమునకు భాష్యమునొనర్చిన శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యులవా రీసహస్రనామములకు భాష్యమొనర్చియుండుటచేతనే యీసహస్రనామప్రాశస్త్యము నెఱుంగవచ్చును. ఇది ఐహికాముష్మికఫలప్రదము. 1. శ్రీమద్విష్ణుసహస్రనామస్తోత్రము, 2. శంకరభాష్యము, 3. ఆంధ్రటీకాతాత్పర్యములు, 4. పారాయణోపయోగార్థము ప్రత్యేకముగ విష్ణుసహస్రనామస్తోత్రము, 5. విష్ణుసహస్రనామావళి—యిటుల సమకూర్పఁబడియున్నది.

వెల ప్రతి 1-కి రూ. 2—0—0.

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, లిమిటెడ్

292, ఎన్ప్లనేడ్, చెన్నపురి. ఈ.